# పదవ తరగతి - సాంఘిక శాస్త్రం  పేపర్ –1 & 2

**Material prepared by : K.VENKATA RAO, B.Com., B.A., B.Ed.;**
**School Assistant (Social Studies),**
**Municipal Corporation High School, Kaspa, Vizianagaram**
**PH. NO. 9247166939**

**ఉపాధ్యాయ మిత్రులకు మనవి:**

- **ఈ మెటీరియల్ లో ఎక్కడైనా తప్పులు మీరు గమనించినట్లయితే లేదా ఇంకేమైనా సందేహాలు ఉంటే దయచేసి ఈ ఫోన్ నెంబర్ లో సంప్రదించండి.**

ప్రియమైన విద్యార్థులకు,

2019 – 2020 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాబోతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నా ఆశీస్సులు మరియు శుభాకాంక్షలు.

పాఠ్యపుస్తకంలోని పాఠాన్ని పూర్తిగా చదివిన తరువాత ఈ మెటీరియల్ ని చదివితే బాగా అర్థం అవుతుంది. ఇందులో ఇంచుమించు పాఠం అంతా కవర్ అయ్యే విధంగా వీలైనన్ని ఎక్కువ ప్రశ్నలను ఇవ్వడం జరిగింది. ప్రశ్నలను, జవాబులను వీలైనన్ని ఎక్కువ సార్లు చదవండి. ఒకే రోజు ఎక్కువసార్లు చదవడం కాకుండా వీలైనన్ని ఎక్కువ రోజులు ఎక్కువ సార్లు చదవడం చేయండి. సమయం దొరికినప్పుడల్లా మీరు చదివిన వాటిని గుర్తుకు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయండి. అలాగే చూడకుండా రాయడం ప్రాక్టీస్ చేయండి. కేవలం జవాబులను మాత్రమే కంఠస్థం చేస్తే సరిపోదు. జవాబులతో పాటు ప్రశ్నలను కూడా కంఠస్థం చేయాలి. అలా చేస్తే 1 మార్కు, 2 మార్కుల ప్రశ్నలకు కూడా జవాబులు రాయగలుగుతారు.

| | | |
|---|---|---|
| Read | - | అవగాహనతో చదవాలి. |
| Repeat | - | మాటిమాటికి చదువుతూ ఉండాలి. |
| Reproduce | - | చదివినదానిని గుర్తుకు తెచ్చుకొని రాస్తూ ఉండాలి. |

ఇందులో కొన్ని ప్రశ్నలలో తప్పుగా ఉన్నదానిని గుర్తించండి, సరికాని జతను గుర్తించండి అని అడగడం జరిగింది. వాటికి సంబంధించి ఏది తప్పుగా ఉందో, ఏ జత సరికాదో చెప్పడం జరిగింది. అంతేకాకుండా వాటిని సరిచేసి కూడా ఇవ్వటం జరిగింది. మీరు కంఠస్థం చేసేటప్పుడు సరిచేసి ఇచ్చిన వాటిని కంఠస్థం చేయండి.

మీరందరూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ....

**మీ..**

**కోడూరు వెంకటరావు**

# 1. భారతదేశం : భౌగోళిక స్వరూపాలు

1. భారతదేశం అక్షాంశాల ఆధారంగా ఏ అర్ధగోళం లో ఉంది? జ. ఉత్తరార్ధ గోళం
2. భారతదేశం రేఖాంశాల ఆధారంగా ఏ అర్ధగోళం లో ఉంది? జ. పూర్వార్ధ గోళం
3. భారతదేశం ఏ ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది? జ. 8°4' ఉ. - 37°6' ఉ.
4. భారతదేశం సుమారు ఎన్ని అక్షాంశాల మేర విస్తరించి ఉంది? జ. 30 అక్షాంశాలు
5. భారతదేశం ఏ ఏ రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది? జ. 68°7' తూ. - 97°25' తూ.
6. భారతదేశం సుమారు ఎన్ని రేఖాంశాల మేర విస్తరించి ఉంది? జ. 29 రేఖాంశాలు
7. భారతదేశాన్ని ద్వీపకల్పం అని ఎందుకు అంటారు? జ. మూడువైపులా నీరుచే (సముద్రాలచే) ఆవరించబడి ఉన్నందున
8. ఇందిరా పాయింట్ ఏ అక్షాంశం వద్ద ఉంది? జ. 6°4' ఉ.
9. భారతదేశం మొత్తానికి దక్షిణ అంచులో ఉన్న ప్రదేశం ఏది? జ. ఇందిరా పాయింట్ (నికోబార్ దీవి లో ఉంది)
10. భారతదేశ ప్రధాన భూభాగం యొక్క దక్షిణ అంచులో ఉన్న ప్రదేశం ఏది? జ. కన్యాకుమారి (తమిళనాడు లో ఉంది)
11. ఆంధ్రప్రదేశ్ ఏ ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది? జ. 12°41' ఉ. - 19°55' ఉ.
12. ఆంధ్రప్రదేశ్ ఏ ఏ రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది? జ. 76°45' తూ. - 84°45' తూ.
13. ఆంధ్రప్రదేశ్ తీర రేఖ పొడవు ఎంత? జ. 974 కి.మీ.
14. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఏది? జ. 82°30' తూ.
15. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఏ పట్టణం గుండా పోతుంది?
జ. అలహాబాదు (వివరణ:- ఉత్తరప్రదేశ్ లోని అలహాబాదు దగ్గర గల మీర్జాపూర్ గుండా పోతుంది)
16. IST ని విస్తరింపుము. జ. Indian Standard Time - భారతదేశ ప్రామాణిక కాలమానం
17. భారతదేశ ప్రామాణిక కాలమానానికి ఆధారమైన రేఖాంశం ఏది? జ. 82°30' తూ.
18. GMT ని విస్తరింపుము. జ. Greenwhich Mean Time - గ్రీన్ విచ్ ప్రామాణిక కాలం
19. భారతదేశ ప్రామాణిక కాలం (IST) గ్రీన్ విచ్ ప్రామాణిక కాలానికి (GMT) కి ఎన్ని గంటలు ముందు ఉంటుంది? జ. 5 ½ గంటలు
20. అహమ్మదాబాద్, ఇంఫాల్ లలో ఎక్కడ సూర్యోదయం ముందు అవుతుంది? జ. ఇంఫాల్
21. అహమ్మదాబాద్, ఇంఫాల్ లలో ఎక్కడ సూర్యోదయం ఆలస్యంగా అవుతుంది? జ. అహమ్మదాబాద్
22. అహమ్మదాబాద్, ఇంఫాల్ లలో సూర్యోదయం ముందుగా ఇంఫాల్ లో అవడానికి కారణమేమి?
జ. భారతదేశానికి తూర్పున ఇంఫాల్ ఉంది. పడమరన అహమ్మదాబాద్ ఉంది. భూమి పడమర నుంచి తూర్పుకు తిరుగుతున్నందున ముందుగా తూర్పున ఉన్న ప్రదేశాలలో సూర్యోదయం అవుతుంది.
23. మొదటి జతలోని అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
అహమ్మదాబాద్ : గుజరాత్ : : ఇంఫాల్ : ? జ. మణిపూర్
24. భారతదేశ తూర్పు, పడమరల మధ్య దూరం ఎంత? జ. 2933 కి.మీ.
25. భారతదేశ ఉత్తర, దక్షిణం ల మధ్య దూరం ఎంత? జ. 3214 కి.మీ.
26. కర్కటరేఖ భారతదేశంలో ఏ ఏ రాష్ట్రాల గుండా పోతుంది?
జ. గుజరాత్, రాజస్తాన్, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, జార్ఖండ్; పశ్చిమబెంగాల్, త్రిపుర, మిజోరం
27. భారతదేశాన్ని సుమారుగా రెండు అర్ధభాగాలుగా చేసే రేఖ ఏది? జ. కర్కట రేఖ
28. భారతదేశ ప్రామాణిక రేఖాంశం లేదా 82°30' తూ. రే. ఏ ఏ రాష్ట్రాల గుండా పోతుంది?
జ. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్
29. కర్కటరేఖ మరియూ భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఈ క్రింది ఏ రాష్ట్రం గుండా పోతుంది?
ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్ జ. మధ్య ప్రదేశ్
(వివరణ:- కర్కటరేఖ మరియూ భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఈ రెండురేఖలూ మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల గుండా పోతున్నాయి)
30. భారతదేశంతో భూసరిహద్దు గల దేశాలేవి? జ. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, చైనా, నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్
31. భారతదేశంతో ఎక్కువ భూసరిహద్దు గల దేశమేది? జ. బంగ్లాదేశ్

32. ప్రపంచ భూభాగమంతా రెండు ప్రధాన భూఖండాల నుండి ఏర్పడ్డాయి. అవి 1. అంగారా భూమి 2._____ జ.గోండ్వానా భూమి
33. భారతదేశ ద్వీపకల్పం ఏ ప్రధాన భూ ఖండం నుండి ఏర్పడింది? జ. గోండ్వానా భూమి
34. గోండ్వానా భూభాగం నుండి విడిపోయి, భారతదేశ ద్వీపకల్ప ఫలకం ఏ దిశగా పయనించింది? జ. ఈశాన్య దిశగా
35. భారతదేశ ద్వీపకల్ప ఫలకం దేనితో ఢీకొట్టింది? జ. యూరేసియా ఫలకం
36. యూరేసియా ఫలకం ఏ ప్రధాన భూ ఖండంలోనిది? జ. అంగారా భూమి లేదా లారేసియా భూమి
37. భారతదేశ ద్వీపకల్ప ఫలకం, యూరేసియా ఫలకం తో ఢీకొట్టడం వలన ఏర్పడిన పర్వతాలేవి? జ. హిమాలయాలు
38. హిమాలయాలు ఏ రకమైన పర్వతాలు?
అగ్ని పర్వతాలు; ఖండ పర్వతాలు; అవశిష్ఠ పర్వతాలు; ముడుత పర్వతాలు జ. ముడుత పర్వతాలు
39. హిమాలయాలు ఎన్ని సంవత్సరాల క్రితం ఏర్పడ్డాయి? జ. 20 కోట్ల (200 మిలియన్ల) సంవత్సరాల క్రితం
40. వేట-సేకరణ పై ఆధారపడిన తొలి మానవులు ఎన్ని సంవత్సరాల క్రితం భూమి మీద ఆవిర్భవించారు?
జ. 2 లక్షల (0.2 మిలియన్) సంవత్సరాల క్రితం
41. హిమాలయాల పొడవు ఎంత? జ. 2,400 కి.మీ.
42. హిమాలయాల వెడల్పు పశ్చిమ ప్రాంతంలో 500 కి.మీ. మధ్య, తూర్పు ప్రాంతాలలో ____ కి. మీ. జ. 200 కి.మీ.
43. హిమాలయాలలోని మూడు పర్వతశ్రేణులు ఉన్నాయి.
1. ఉన్నత హిమాలయాలు లేదా హిమాద్రి 2. నిమ్న హిమాలయాలు 3. _______ జ. శివాలిక్ హిమాలయాలు
44. ఉన్నత హిమాలయాల సగటు ఎత్తు ఎంత? జ. 6100 మీటర్లు
45. హిమాద్రికి దక్షిణాన ఉన్న హిమాలయాలేవి? జ. నిమ్న హిమాలయాలు
46. నిమ్న హిమాలయాల సగటు ఎత్తు ఎంత? జ. 3700 – 4500 మీటర్ల మధ్య ఉంటుంది
47. పిర్ పంజాల్, మహాభారత పర్వత శ్రేణులు ఏ హిమాలయ పర్వత శ్రేణి లో ఉన్నాయి? జ. నిమ్న హిమాలయాలు
48. నిమ్న హిమాలయ శ్రేణి లో ప్రఖ్యాతిగాంచిన లోయలు ఏవి? జ. కాశ్మీర్ లోయ, కంగ్ర లోయ, కులు లోయలు
49. కంగ్ర, కులు లోయలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి? జ. హిమాచల్ ప్రదేశ్
50. నిమ్న హిమాలయ శ్రేణి లో వేసవి విడిది ప్రాంతాలేవి? జ. సిమ్లా, ముస్సోరీ, నైనితాల్, రాణిఖేత్
51. వేసవి విడిది ప్రాంతాలకు, సతత హరిత అరణ్యాలకు ప్రఖ్యాతి గాంచిన హిమాలయ శ్రేణి ఏది? జ. నిమ్న హిమాలయాలు
52. క్రింది ప్రాంతాలలో భిన్నమైన దానిని గుర్తించండి.
సిమ్లా; ముస్సోరీ; నైనితాల్; రాణిఖేత్
జవాబు:- సిమ్లా (వివరణ:- సిమ్లా హిమాచల్ ప్రదేశ్ లో ఉంది. మిగిలిన మూడూ ఉత్తరాఖండ్ లో ఉన్నాయి)
53. హిమాలయాలలో అన్నిటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి ఏది? జ. శివాలిక్ శ్రేణి
54. శివాలిక్ శ్రేణి సగటు ఎత్తు ఎంత? జ. 900 – 1100 మీటర్ల మధ్య ఉంటుంది
55. శివాలిక్ శ్రేణి వెడల్పు ఎంత? జ. 10 – 50 కిలో మీటర్లు
56. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి
హిమానీ నదాలు : హిమాద్రి : : వేసవి విడిది ప్రాంతాలు : ? జ. నిమ్న హిమాలయాలు
57. మాక్ డోక్ డింపెప్ లోయ ఏ రాష్ట్రం లో ఉంది? జ. మేఘాలయ
58. డూన్ అంటే ఏమిటి? జ. నిమ్న హిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా డూన్ అంటారు
59. కొన్ని ప్రసిద్ధి చెందిన డూన్ ల పేర్లు చెప్పండి. జ. డెహ్రాడూన్; కోట్లిడూన్; పాట్లిడూన్
60. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి
అరుణాచల్ ప్రదేశ్ : మిష్మి కొండలు : : అస్సాం : ? జ. కచార్ కొండలు
61. దిహాంగ్ లోయ ఏ రాష్ట్రం లో ఉంది? జ. అరుణాచల్ ప్రదేశ్
62. హిమాలయాలకు తూర్పు వైపున సరిహద్దుగా ఉన్న లోయ ఏది? జ. బ్రహ్మపుత్ర లోయ
63. హిమాలయాలు ఎక్కడ జడపిన్ను వంపు తీసుకొని దక్షిణానికి వ్యాపించాయి? జ. దిహాంగ్ లోయ తరువాత
64. ఈశాన్య రాష్ట్రాలలో ఉన్న హిమాలయాలను ఏమంటారు? జ. పూర్వాంచల్

65. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను ఏమంటారు? జ. పూర్వాంచల్

66. ప్రాంతీయంగా పూర్వాంచల్ పర్వతాలను ఏమని పిలుస్తారు?

 జ. పాట్ కాయ్ కొండలు, నాగా కొండలు, మణిపురి కొండలు, ఖాసి కొండలు, మిజోరం కొండలు

67. క్రిందివానిలో సరికాని జతను గుర్తించండి

నాగా కొండలు - నాగాలాండ్; ఖాసి కొండలు - మేఘాలయ

జయంతియా కొండలు - మిజోరం; పాట్ కాయ్ కొండలు - అరుణాచల్ ప్రదేశ్

జవాబు:- జయంతియా కొండలు – మిజోరం (సరియైనది: జయంతియా కొండలు – మేఘాలయ)

68. ఈ క్రింది ఏ రాష్ట్రం లో హిమాలయాలు విస్తరించి లేవు?

ఉత్తర ప్రదేశ్; ఉత్తరాఖండ్; సిక్కిం; మేఘాలయ జ. ఉత్తర ప్రదేశ్

(వివరణ: భారతదేశంలో జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలలో హిమాలయాలు విస్తరించి ఉన్నాయి.)

69. గంగా-సింధూ నది మైదానం 2 కోట్ల సంవత్సరం క్రితం ఏ విధంగా ఉండేది? జ. తక్కువ లోతు ఉన్న పళ్ళెం మాదిరి

70. సింధూ నది కి ఉపనదులేవి? జ. జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్

71. సింధూ నది పరీవాహక ప్రాంతం లోని అధిక భాగం ఏ దేశంలో ఉంది? జ. పాకిస్తాన్

72. సింధూ నది పరీవాహక ప్రాంతం భారతదేశంలోని ఏ ఏ రాష్ట్రాలలో ఉంది? జ. పంజాబ్, హర్యానా

73. అంతర్వేది అంటే ఏమిటి? జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని అంతర్వేది లేదా దో అబ్ (Doab) అంటారు

74. గంగా సింధూ మైదానం యొక్క ఏ భాగం లో అంతర్వేదులు అత్యధికంగా ఉన్నాయి?

పశ్చిమ భాగం; మధ్య భాగం; తూర్పు భాగం జ. పశ్చిమ భాగం

75. గంగా మైదానం గగ్గర (Ghaggar) నది నుండి _______ నది వరకూ విస్తరించి ఉంది. జ. తీస్తా (Teesta)

76. గంగా మైదానం విస్తరించి లేని రాష్ట్రం

ఉత్తర ప్రదేశ్; ఉత్తరాఖండ్; బీహార్; జార్ఖండ్ జ. ఉత్తరాఖండ్

(వివరణ:-గంగా మైదానం ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోను, కొంత హర్యానా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ లోనూ ఉంది)

77. ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది?

గంగా సింధూ మైదానం యొక్క పశ్చిమ భాగం - జమ్ముకాశ్మీర్

గంగా సింధూ మైదానం యొక్క మధ్య భాగం - ఉత్తర ప్రదేశ్

గంగా సింధూ మైదానం యొక్క తూర్పు భాగం - అస్సాం

జవాబు:- గంగా సింధూ మైదానం యొక్క పశ్చిమ భాగం – జమ్ముకాశ్మీర్

(సరియైనది:- గంగా సింధూ మైదానం యొక్క పశ్చిమ భాగం – పంజాబ్ లేదా హర్యానా)

78. గంగా సింధూ మైదానం యొక్క తూర్పు భాగం ప్రధానంగా ఏ నది వల్ల ఏర్పడింది? జ. బ్రహ్మపుత్ర నది వలన

79. భాబర్ (Bhabar) అనే భూస్వరూపం యొక్క వెడల్పు ఎంత? జ. 8 – 16 కి.మీ.

80. భాబర్ అనే భూస్వరూపం ఏ హిమాలయ శ్రేణి పాదభాగం లో ఏర్పడుతుంది? జ. శివాలిక్ పర్వతాల పాద భాగంలో

81. ఈ క్రింది ఏ భూ స్వరూపం లో నదులు, వాగులు కింద నుండి ప్రవహిస్తూ, బయటికి కనిపించకుండా ఉంటాయి?

జ. టేరాయి (Terai); భాబర్ (Bhabar); భాంగర్ (Bhangar); ఖాదర్(Khadar) జ. భాబర్

82. టేరాయి లేదా తరాయి (Terai) ప్రాంతంలోని చాలా వరకు అడవులను ఎందుకు తొలగించారు?

జ. భారతదేశ విభజన సమయంలో వలస వచ్చిన వారి కోసం, తరాయి ప్రాంతంలోని చాలావరకు అడవులను తొలగించి వ్యవసాయ భూముల కింద మార్చారు.

83. క్రింది వాటిలో సరికాని జత ఏది?

భాబర్ (Bhabar) - రాళ్ళు, గులకరాళ్ళు తో కూడిన నేలలు; టేరాయి (Terai) - సచ్ఛిద్రంగా (Porus) ఉండే నేలలు

భాంగర్ (Bhangar) - పురాతన ఒండ్రు మట్టి నేలలు; ఖాదర్ (Khadar) - కొత్త ఒండ్రు మట్టి నేలలు

జవాబు:- టేరాయి (Terai) - సచ్ఛిద్రంగా (Porus) ఉండే నేలలు (సరియైనది:- టేరాయి (Terai) – చిత్తడి నేలలు)

84. ద్వీపకల్ప పీఠభూమి ఏ వైపుకు వాలి ఉంది? జ. తూర్పు వైపుకి

85. క్రింది వాటిలో సరికాని జత ఏది?

ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర అంచు - హిమాలయాలు; ద్వీపకల్ప పీఠభూమి దక్షిణ అంచు - కన్యాకుమారి

ద్వీపకల్ప పీఠభూమి తూర్పు అంచు - తూర్పు కనుమలు; ద్వీపకల్ప పీఠభూమి పడమర అంచు - పడమటి కనుమలు

జవాబు:- ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర అంచు - హిమాలయాలు

(సరియైనది:- ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర అంచు – గంగా మైదానం)

86. ద్వీపకల్ప పీఠభూమిని ప్రధానంగా రెండుగా విభజిస్తారు. అవి 1. మధ్య ఉన్నత భూములు 2. ______ జ. దక్కన్ పీఠభూమి

87. మధ్య ఉన్నత భూములు లో ఉన్న ముఖ్యమైన పీఠభూములు ఏవి?

జ. మాల్వా పీఠభూమి మరియు చోటానాగపూర్ పీఠభూమి

(మధ్య ఉన్నత భూములు లో ఉన్న ఇతర పీఠభూములు:- బుందేల్ ఖండ్ పీఠభూమి, భాగేల్ ఖండ్ పీఠభూమి)

88. క్రింది పీఠభూములను పడమర నుండి తూర్పుకు వ్రాయుము.

బుందేల్ ఖండ్ పీఠభూమి; మాల్వా పీఠభూమి; చోటానాగపూర్ పీఠభూమి; భాగేల్ ఖండ్ పీఠభూమి;

జ. మాల్వా పీఠభూమి; బుందేల్ ఖండ్ పీఠభూమి; భాగేల్ ఖండ్ పీఠభూమి; చోటానాగపూర్ పీఠభూమి

89. చోటానాగపూర్ పీఠభూమి ప్రధానంగా ఏ రాష్ట్రం లో ఉంది? జ. జార్ఖండ్

90. మధ్య ఉన్నత భూములు ఎక్కడ విస్తరించి ఉన్నాయి? జ. గంగా మైదానానికి దక్షిణాన, నర్మదా నదికి ఉత్తరాన

91. ఈ క్రింది పీఠభూములలో ఏది ఖనిజ వనరులకు ప్రసిద్ధి?

మాల్వా పీఠభూమి; చోటానాగపూర్ పీఠభూమి; బుందేల్ ఖండ్ పీఠభూమి; భాగేల్ ఖండ్ పీఠభూమి

జ. చోటానాగపూర్ పీఠభూమి

92. నర్మదా నదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతాన్ని ఏమంటారు? జ. దక్కన్ పీఠభూమి

93. క్రింది వాటిలో సరికాని జత ఏది?

దక్కన్ పీఠభూమి ఉత్తర అంచు - సాత్పురా పర్వతాలు; దక్కన్ పీఠభూమి దక్షిణ అంచు - వింధ్య పర్వతాలు

దక్కన్ పీఠభూమి తూర్పు అంచు - తూర్పు కనుమలు; దక్కన్ పీఠభూమి పడమర అంచు - పడమటి కనుమలు

జ. దక్కన్ పీఠభూమి దక్షిణ అంచు - వింధ్య పర్వతాలు (సరియైనది:- దక్కన్ పీఠభూమి దక్షిణ అంచు -నీలగిరి పర్వతాలు)

94. క్రిందివాటిలో భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి.

పిర్ పంజాల్ శ్రేణి; మహదేవ్ శ్రేణి; కైమూర్ శ్రేణి; మైకాల్ శ్రేణి జ. పిర్ పంజాల్ శ్రేణి

(వివరణ:- పిర్ పంజాల్ శ్రేణి హిమాలయాలకు సంబంధించినది. మిగిలినవి దక్కన్ పీఠభూమికి సంబంధించినవి)

95. దక్కన్ పీఠభూమి ఏ వైపుకు వాలి ఉంది? జ. తూర్పు వైపుకి

96. ఈ క్రిందివానిలో సరికానిది ఏది?

పడమటి కనుమలు అవిచ్చిన్న శ్రేణులు; తూర్పు కనుమలు కంటే పడమటి కనుమల ఎత్తు ఎక్కువ;

పశ్చిమ కనుమలలో గోదావరి, కృష్ణా నదులు పుట్టాయి; పడమటి కనుమలు పొడవు 2600 కిలోమీటర్లు

జవాబు:- పడమటి కనుమలు పొడవు 2600 కిలోమీటర్లు (సరియైనది:- పడమటి కనుమలు పొడవు 1600 కి.మీ.)

97. నీలగిరి పర్వతాలు ఎక్కడ పడమటి కనుమలను కలుస్తాయి? జ. గూడలూరు వద్ద

98. నీలగిరి పర్వతాల సరాసరి ఎత్తు ఎంత? జ. 2000 మీటర్లు

99. నీలగిరి పర్వతాలలో ఉన్న ప్రఖ్యాతి గాంచిన వేసవి విడిది ఏది? జ. ఉదగమండలం లేదా ఊటీ

100. ఉదగమండలం లేదా ఊటీ ఏ రాష్ట్రంలో ఉంది? జ. తమిళనాడు

101. నీలగిరి పర్వతాలలో ఎత్తైన శిఖరం ఏది? జ. దొడబెట్ట

102. పడమటి కనుమలలోని ఎత్తైన శిఖరం ఏది? జ. అనైముడి (అన్నామలై కొండలలో అనైముడి ఉంది)

103. దక్షిణ భారత దేశం లోని ఎత్తైన శిఖరం ఏది? జ. అనైముడి

104. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

పళని కొండలు - కర్ణాటక; కార్డమం కొండలు - కేరళ

జవాబు:- పళని కొండలు - కర్ణాటక; (సరియైనది:- పళని కొండలు – తమిళనాడు)

105. మొదటి జతలోని అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

దొడబెట్ట : 2637 మీటర్లు : : అనైముడి : ? జ. 2695 మీటర్లు.

106. ఉత్తరాన మహానది లోయ నుంచి దక్షిణాన _____ వరకూ తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి. జ. నీలగిరి పర్వతాలు

107. తూర్పు కనుమల సరాసరి ఎత్తు ఎంత? జ. 900 మీటర్లు

108. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం ఏది? జ. అరోమకొండ

109. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం అయిన అరోమ కొండ ఎక్కడ ఉంది? జ. ఆంధ్రప్రదేశ్ లోని చింతపల్లి దగ్గర

110. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం అయిన అరోమకొండ ఎత్తు ఎంత? జ. 1680 మీ.

111. క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

నల్లమల కొండలు; వెలికొండలు; కార్డమం కొండలు; పాలకొండలు; శేషాచలం కొండలు జ. కార్డమం కొండలు

(వివరణ:- కార్డమం కొండలు పడమటి కనుమలలోనివి. మిగిలిన కొండలు తూర్పు కనుమలు లోనివి)

112. ద్వీపకల్ప పీఠభూమిలోని నేలలు ప్రధానంగా ఏ రకమైనవి? జ. నల్లరేగడి నేలలు

113. అగ్నిపర్వత ప్రక్రియల వల్ల ఏర్పడిన నేలలు ఏవి? జ. నల్లరేగడి నేలలు

114. మొదటి జతలోని అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

పడమటి కనుమలు : అవిచ్చిన్న శ్రేణులు : : తూర్పు కనుమలు : ? జ. విచ్చిన్న శ్రేణులు

115. క్రిందివాటిలో భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి.

గోదావరి; యమునా; కృష్ణ; కావేరి; మహానది జ. యమునా

(వివరణ:- యమునా నది హిమాలయ నది. మిగిలినవి ద్వీపకల్ప నదులు)

116. క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

వెలికొండలు; కార్డమం కొండలు; పళని కొండలు; అన్నామలై కొండలు జ. వెలి కొండలు

(వివరణ:- వెలి కొండలు తూర్పు కనుమలలోనివి. మిగిలిన కొండలు పడమటి కనుమలు లోనివి)

117. ఖాళీని పూరించండి

పడమటి కనుమలు - అనైముడి తూర్పు కనుమలు - అరోమ కొండ

నీలగిరి పర్వతాలు - ? జ. దొడబెట్ట

118. క్రింది శిఖరాలను ఎత్తుల ఆధారంగా ఆరోహణ క్రమంలో రాయండి.

అనైముడి; అరోమ కొండ; దొడబెట్ట జ. అరోమ కొండ (1680 మీ.); దొడబెట్ట (2637); అనైముడి (2695 మీ.)

119. తూర్పు కనుమలు, పడమటి కనుమలు కలిసే చోట ఉన్న కొండలు ఏవి? జ. నీలగిరి కొండలు

120. ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉన్న ఎడారి ఏది? జ. థార్ ఎడారి

121. థార్ ఎడారిలో సంవత్సర వర్షపాతం ఎంత? జ. 110 – 150 మి.మీ.

122. థార్ ఎడారిలోని అధిక భాగం ఏ రాష్ట్రం లో ఉంది? జ. రాజస్థాన్

123. థార్ ఎడారిలోని నది ఏది? జ. లూని నది

124. లూని నది ఎక్కడ పుట్టింది? జ. ఆరావళి పర్వతాలలో

125. లూని నది ఎక్కడ కలుస్తుంది? జ. రాన్ ఆఫ్ కచ్ లో

(థార్ ఎడారి లో ఉన్న ఒకే ఒక్క నది "లూనీ". ఇది "అజ్మీర్" సమీపంలోని "ఆరావళి శ్రేణి"లోని "పుష్కర్ లోయ"లో ఉద్భవించి, థార్ ఎడారి గుండా ప్రవహిస్తూ గుజరాత్ లోని " రాన్ ఆఫ్ కచ్ " చిత్తడి భూభాగంలో కలుస్తుంది)

126. ఎడారులలో ప్రవహించే నదులలోని, కాలువలలోని నీరు సముద్రాన్ని చేరకుండా సరస్సులలోకి చేరడాన్ని ఏమంటారు?

జ. అంతస్థలీయ ప్రవాహం అంటారు

127. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? జ. ఇందిరాగాంధీ కాలువ

128. ఇందిరాగాంధీ కాలువ పొడవెంత? జ. 650 కిలోమీటర్లు

129. థార్ ఎడారికి నీళ్ళు అందించే కాలువ ఏది? జ. ఇందిరాగాంధీ కాలువ

130. పడమటి తీర మైదానం __________ వద్ద మొదలయ్యి కన్యాకుమారి వరకూ ఉంటుంది. జ. రాన్ ఆఫ్ కచ్

131. తూర్పు తీర మైదానం కంటే పడమటి తీర మైదానం వెడల్పు ________ జ. తక్కువ

132. పడమటి తీరమైదానం యొక్క భాగాలు

1. కొంకణ్ తీరప్రాంతం 2. కెనరా తీరప్రాంతం 3. _____________ జ. మలబార్ తీరప్రాంతం

133. సరికాని జతను గుర్తించండి.

కొంకణ్ తీరప్రాంతం - మహారాష్ట్ర, గోవా; కెనరా తీరప్రాంతం - కర్ణాటక; మలబార్ తీరప్రాంతం - గుజరాత్

 జ. మలబార్ తీరప్రాంతం – గుజరాత్ (సరియైనది: మలబార్ తీరప్రాంతం – కేరళ)

134. తూర్పు తీర మైదానం ఒడిశా లోని __________ నుంచి మొదలయ్యి తమిళనాడులోని కావేరి డెల్టా వరకూ విస్తరించి ఉంది. జ. మహానది

135. సరికాని జతను గుర్తించండి.

ఉత్కల్ తీరం - పశ్చిమ బెంగాల్; సర్కార్ తీరం - ఆంధ్రప్రదేశ్; కోరమండల్ తీరం - తమిళనాడు

జవాబు:- ఉత్కల్ తీరం - పశ్చిమ బెంగాల్ (సరియైనది:- ఉత్కల్ తీరం – ఒడిశా)

136. చిల్కా సరస్సు ఏ రాష్టం లో ఉంది? జ. ఒడిశా

137. కొల్లేరు, పులికాట్ సరస్సులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి? జ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో

138. భారతదేశంలో రెండు ద్వీప సమూహాలు ఉన్నాయి. 1. అండమాన్, నికోబార్ దీవులు. 2.______ జ. లక్ష ద్వీప దీవులు

139. మయన్మార్ కొండలు ఎక్కడ నుంచి మొదలుకొని సముద్రంలో మునిగి ఉన్నాయి? జ. ఆర్కన్ యోమా

140. సముద్రంలో మునిగిన పర్వతాలలో సముద్రం నుంచి పైకి వచ్చిన శిఖర ప్రాంతాలే ____ దీవులు. జ. అండమాన్, నికోబార్

141. అండమాన్, నికోబార్ దీవులు ఏ సముద్రం లో ఉన్నాయి? జ. బంగాళాఖాతం లో

142. లక్ష ద్వీప దీవులు ఏ సముద్రం లో ఉన్నాయి? జ. అరేబియా సముద్రంలో

143. అండమాన్, నికోబార్ దీవుల లోని ఏ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి? జ.నార్కొండాం, బారెన్ దీవులు

144. ఇందిరా పాయింట్ ఏ దీవిలో ఉంది? జ. నిలోబార్ దీవిలో

145. ఇందిరా పాయింట్ ఏ సంవత్సరంలో సంభవించిన సునామీలో మునిగిపోయింది? జ. 2004 లో

146. ప్రవాళభిత్తికల లేదా పగడపు దిబ్బల (కోరల్ రీఫ్స్) నుండి ఏర్పడిన దీవులు ఏవి? జ. లక్ష ద్వీప దీవులు

147. లక్ష ద్వీప దీవుల విస్తీర్ణం ఎంత? జ. 32 చదరపు కిలోమీటర్లు

148. భారతదేశంలో ఎత్తైన శిఖరం ఏది? జ. కె 2 శిఖరం

149. భారతదేశం నుండి శ్రీలంక ను వేరుచేస్తున్న జలసంధి ఏది? జ. పాక్ జల సంధి

150. భారతదేశంలో మూడు సముద్రాలు ఉన్న ప్రదేశం ఏది? జ. కన్యాకుమారి

# 2. అభివృద్ధి భావనలు

1. అంశము - పూర్తయిన కాలం;

వేట, సేకరణ - 2 లక్షల సంవత్సరాలు

వ్యవసాయం - 12 వేల సంవత్సరాలు;

పారిశ్రామికీకరణ - ? జవాబు:- 400 సంవత్సరాలు

2. కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం ఎక్కడ కలదు? జ. తమిళనాడు లోని తిరుణవెల్లి జిల్లాలోగల కుడంకుళం దగ్గర

3. కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం యొక్క ప్రధానఉద్దేశం ఏమిటి? జ. నిరంతరం పెరుగుతున్న దేశవిద్యుచ్ఛక్తి అవసరాలు తీర్చడం

4. కుడంకుళం ప్రజలు దేనికి వ్యతిరేకంగా పోరాటం చేశారు? జ. కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం స్థాపనకు వ్యతిరేకంగా

5. కుడంకుళం ప్రజలు అణువిద్యుత్ కేంద్ర స్థాపనను ఎందుకు వ్యతిరేకించారు?

జ. భవిష్యత్తులో అణువిద్యుత్ కేంద్రంలో ప్రమాదాలు సంభవిస్తే వారి భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, ప్రస్తుతం వారు జీవనోపాధులు కోల్పోతున్నారని కుడంకుళం ప్రజలు అణువిద్యుత్ కేంద్ర స్థాపనను వ్యతిరేకించారు.

6. కుడంకుళం ప్రజల పక్షాన నిలబడి అణువిద్యుత్ కేంద్ర స్థాపనను వ్యతిరేకించిన వారెవరు?

జ. శాస్త్రజ్ఞులు, పర్యావరణ వేత్తలు, సామాజిక ఉద్యమకారులు

7. క్రింది వాక్యాలను పరిగణించండి

ఎ. వేరు వేరు వ్యక్తులకు వేరు వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు.

బి. ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి కూడా అభివృద్ధి అవుతుంది.

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే  బి) బి మాత్రమే  సి) ఎ మరియు బి  డి) రెండూ కావు.  జ. ఎ మాత్రమే

(వివరణ; ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. అది మరొకరికి విధ్వంసం కూడా కావచ్చు)

8. ఐవరీ కోస్ట్ దేశం ఏ ఖండం లో ఉంది?  జ. ఆఫ్రికా

9. ఒక ఓడ 500 టన్నుల విషపూరిత వ్యర్థ ద్రవ పదార్థాలను "చెత్త పడవేసే బహిరంగ ప్రదేశంలోనూ", పక్కన ఉన్న సముద్రంలోనూ పారవేసింది. ఇది ఐవరీ కోస్ట్ దేశం లోని ఏ పట్టణం లో జరిగింది?  జ. అబిద్ జాన్

10. ప్రజలకు మెరుగైన ఆదాయం పొందడంతో పాటు మరికొన్ని ఇతర లక్ష్యాలు కూడా ఉంటాయి. అవి ఏమిటి?

జ. సమానత, స్వేచ్ఛ, భద్రత, ఇతరుల నుంచి గౌరవం.

11. క్రింది వాక్యాలను పరిగణించండి

ఎ. ఏదో ఒక రకంగా మరింత ఆదాయాన్ని పొందాలని ప్రజలు కోరుకుంటారు.

బి. ప్రజలకు మరింత ఆదాయాన్ని పొందాలనే లక్ష్యం తప్ప ఇతర లక్ష్యాలు ఉండవు.

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే  బి) బి మాత్రమే  సి) ఎ మరియు బి  డి) రెండూ కావు.  జ. ఎ మాత్రమే

(వివరణ: ఏదో ఒక రకంగా మరింత ఆదాయాన్ని పొందదమే కాకుండా ప్రజలు సమానత, స్వేచ్ఛ, భద్రత, ఇతరుల నుంచి గౌరవం పొందడం వంటి అంశాలను కోరుకుంటున్నారు.)

12. విభిన్న వ్యక్తులకు అభివృద్ధి పట్ల విభిన్న భావనలు ఉండుటకు కారణం

వ్యక్తులు వేరు కాబట్టి;  జీవన పరిస్థితులు వేరు కాబట్టి;

అభిప్రాయాలలో భేదాలు ఉండడం;  ఆలోచనలో మార్పు ఉండడం  జ. జీవన పరిస్థితులు వేరు కాబట్టి

13. ఒక వ్యక్తికి ఆదాయం కంటే భద్రత ముఖ్యం. అప్పుడు ఈ క్రిందివాటిలో ఏమి కోరుకుంటాడు?

తక్కువ జీతమైనా క్రమం తప్పకుండా దొరికే పని;  ఎక్కువ జీతంతో కూడిన తాత్కాలిక పని;

ప్రమాదకరమైనది అయినా ఎక్కువ జీతంతో కూడిన పని.  (జ. తక్కువ జీతమైనా క్రమం తప్పకుండా దొరికే పని)

14. దేశాలను పోల్చటానికి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవడానికి కారణమేమిటి?

జ. ఎక్కువ ఆదాయం ఉంటే ప్రజలకు అవసరమైనవి ఎక్కువగా ఉంటాయి అంటే అవసరమైన వాటిని ఎక్కువగా సమకూర్చుకోవచ్చు అనే అభిప్రాయం.

15. ఒక దేశం లోని మొత్తం ప్రజల ఆదాయాన్ని కలిపితే వచ్చే ఆదాయాన్ని ఏమంటారు?  జ. జాతీయ ఆదాయం

16. దేశాలను పోల్చటానికి జాతీయ ఆదాయం ఎందుకు ఉపయోగపడదు?  జ. వివిధ దేశాల జనాభా వేరువేరుగా ఉంటుంది కాబట్టి

17. జాతీయాదాయాన్ని లేదా దేశం మొత్తం ఆదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చే ఆదాయాన్ని ఏమంటారు?

జ. తలసరి ఆదాయం లేదా సగటు ఆదాయం.

18. దేశాలను పోల్చడానికి క్రిందివాటిలో దేనిని ప్రామాణికంగా తీసుకొంటారు?

దేశ ప్రజలందరి ఆదాయం;  దేశ ప్రజల సగటు ఆదాయం;

దేశంలోని ప్రజల సంఖ్య;  దేశంలో చలామణిలో ఉన్న ద్రవ్యం  జ. దేశ ప్రజల సగటు ఆదాయం

19. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంకు రూపొందించిన నివేదిక ఏది?  జ. ప్రపంచ అభివృద్ధి నివేదిక

20. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదికలో దేనిని ప్రామాణికంగా తీసుకొంది?

జ. తలసరి ఆదాయం

21. ప్రపంచ అభివృద్ధి నివేదిక 2012 ప్రకారం ఏవి అధిక ఆదాయ దేశాలు లేదా ధనిక దేశాలు?

జ. సంవత్సరానికి 12600 అమెరికన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం గల దేశాలు

22. ప్రపంచ అభివృద్ధి నివేదిక 2012 ప్రకారం ఏవి మధ్య ఆదాయ దేశాలు?

జ. సంవత్సరానికి 1,035 నుండి 12,599 అమెరికన్ డాలర్లు వరకూ తలసరి ఆదాయం గల దేశాలు

23. ప్రపంచ అభివృద్ధి నివేదిక 2012 ప్రకారం ఏవి తక్కువ ఆదాయ దేశాలు?

జ. సంవత్సరానికి 1035 అమెరికన్ డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం గల దేశాలు

24. ఆదాయరీత్యా ప్రస్తుతం భారతదేశపు స్థితి

ఎక్కువ ఆదాయం గల దేశం; తక్కువ ఆదాయం గల దేశం;

మధ్యస్థ ఆదాయం గల దేశం; అత్యధిక ఆదాయం గల దేశం జ. మధ్యస్థ ఆదాయం గల దేశం

(వివరణ:- మానవ అభివృద్ధి నివేదిక-2013 ప్రకారం భారతదేశ తలసరి ఆదాయం 3285 అమెరికన్ డాలర్లు)

25. దేశాలను పోల్చడంలో తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవడంలో ఉన్న పరిమితి ఏమిటి?

జ. తలసరి ఆదాయం ప్రజల మధ్య ఆదాయం ఎలా పంపిణీ అయిందో తెలియచేయదు లేదా ప్రజల మధ్య అంతరాలను వెల్లడి చేయదు.

26. దేశాలను పోల్చడంలో తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవడంలో ఉన్న పరిమితి

ప్రజల సంఖ్యను తెలియచేయదు; ప్రజల కొనుగోలు శక్తిని తెలియచేయదు;

ప్రజల మధ్య అంతరాలను తెలియచేయదు; ప్రజల అక్షరాస్యతా స్థాయిని తెలియచేయదు.

జవాబు:- ప్రజల మధ్య అంతరాలను తెలియచేయదు

27. క్రింది వానిలో సరికాని జత ఏది?

| రాష్ట్రం | 2012 సం. లో తలసరి ఆదాయం |
|---|---|
| పంజాబ్ | 78,000 రూ. |
| హిమాచల్ ప్రదేశ్ | 74,000 రూ. |
| బీహార్ | 35,000 రూ. |

జవాబు:- బీహార్ – 35,000 రూ. (సరియైనది:- బీహార్ – 25,000)

28. పుట్టినప్పటి నుండి ఎంత వయసులోపు చనిపోతే శిశుమరణంగా పరిగణిస్తారు? జ. ఒక సంవత్సరం లోపు

29. అక్షరాస్యత శాతాన్ని లెక్కించేటపుడు ఎన్ని సంవత్సరాల లోపు వారిని పరిగణనలోకి తీసుకోరు? జ. 7 సం. లోపు

30. క్రింది ఖాళీని పూరించండి

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) |
|---|---|
| పంజాబ్ | ? |
| హిమాచల్ ప్రదేశ్ | 36 |
| బీహార్ | 62 |

జవాబు:- 42

31. క్రింది ఖాళీని పూరించండి

| రాష్ట్రం | అక్షరాస్యత (2011) |
|---|---|
| పంజాబ్ | 77 |
| హిమాచల్ ప్రదేశ్ | ? |
| బీహార్ | 64 |

జవాబు:- 84

32. ఈ క్రిందివాటిలో ఏది ప్రజా సదుపాయం కాదు?

ప్రజా పంపిణీ వ్యవస్థ; ప్రభుత్వ పాఠశాలలు,

స్వంత ఇంటి భద్రత; ప్రభుత్వ వైద్యశాలలు జ. స్వంత ఇంటి భద్రత

33. ప్రజాసదుపాయాలు అంటే ఏమిటి?

జ. ప్రజలందరికీ సామూహికంగా కల్పించవలసిన సదుపాయాలను అనగా ఆరోగ్యం, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్తు, విద్య, ప్రజారవాణా, భద్రత మొదలైన వాటిని ప్రజాసదుపాయాలు అంటారు.

34. కొన్ని రాష్ట్రాలలో శిశుమరణాలు తక్కువగా ఉండడానికి కారణమేమి?
జ. ఆ రాష్ట్రాలలో మౌళిక ఆరోగ్య సదుపాయాలు, విద్యా సౌకర్యాలు తగినంతగా ఉన్నందువల్ల

35. PDS ను విస్తరింపుము. జ. ప్రజా పంపిణీ వ్యవస్థ – Public Distribution System

36. ప్రజా పంపిణీ వ్యవస్థ కి ప్రజల ఆరోగ్యం, పోషకాహార స్థాయికి గల సంబంధం ఏమిటి?
జ. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే, ప్రజల ఆరోగ్యం, పోషకాహార స్థాయి మెరుగ్గా ఉంటుంది.

37. పస్తుతం దేశాలను పోల్చటానికి ఆదాయంతో పాటు వేటిని ఉపయోగిస్తున్నారు? జ. ఆరోగ్యం, విద్యా సూచికలను

38. UNDP ని విస్తరింపుము. జ. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం – United Nations Development Programme

39. మానవ అభివృద్ధి నివేదిక 2013 ను ఎవరు ప్రచురించారు? జ. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP)

40. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) దేశాలను ఏ ప్రామాణికాలను ఉపయోగించి పోల్చింది?
జ. విద్యాస్థాయి, ఆరోగ్య స్థితి, తలసరి ఆదాయం

41. మానవ అభివృద్ధి నివేదిక-2013 లో మొత్తం ఎన్ని దేశాలను పోల్చారు? లేదా మానవ అభివృద్ధి సూచిక-2013 లో మొత్తం ఎన్ని దేశాలకు స్థానాలు (ర్యాంకులు) కేటాయించారు? జ. 177 దేశాలు

42. మానవ అభివృద్ధి నివేదిక-2013 లో భారతదేశ స్థానం ఎంత? జ. 136

43. మానవ అభివృద్ధి నివేదిక-2013 లో ఈ క్రింది దేశాలలో భారతదేశం కంటే మెరుగైన స్థానంలో ఉన్న దేశమేది?
శ్రీలంక; పాకిస్తాన్; మయన్మార్; బంగ్లాదేశ్; నేపాల్ జ. శ్రీలంక

44. మానవ అభివృద్ధి నివేదిక-2013 లో ఈ క్రింది దేశాలలోని ఏ దేశాలు ఒకే స్థానాన్ని కలిగి ఉన్నాయి?
శ్రీలంక; భారత దేశం; పాకిస్తాన్; మయన్మార్; బంగ్లాదేశ్; నేపాల్
జ. పాకిస్తాన్ (146 వ స్థానం) మరియు బంగ్లాదేశ్ (146 వ స్థానం)

45. మానవ అభివృద్ధి నివేదిక-2013 లో 92 వ స్థానాన్ని పొందిన దేశమేది? జ. శ్రీలంక

46. మానవ అభివృద్ధి నివేదిక-2013 ఆధారంగా మొదటిజత లోని అంశాల మధ్య గల సంబంధం ను పరిశీలించి, రెండవ జతను పూరించండి.
మయన్మార్ : 149 వ స్థానం : : నేపాల్ : ? జ. 157

47. మానవ అభివృద్ధి నివేదిక-2013 లో తలసరి ఆదాయాన్ని ఏ కరెన్సీ లో లెక్కించారు? జ. అమెరికన్ డాలర్ల లో

48. ఈ క్రింది దేశాలలోని ఏ దేశం లో సగటు ఆయు:ప్రమాణం ఎక్కువగా ఉంది?
శ్రీలంక; భారతదేశం; పాకిస్తాన్; మయన్మార్; బంగ్లాదేశ్; నేపాల్ జ. శ్రీలంక

49. సగటు ఆయు:ప్రమాణం విషయంలో ఈ క్రింది వాటిలో భారతదేశం కంటే మెరుగైన స్థితిలో ఉన్న దేశాలేవి?
శ్రీలంక; భారతదేశం; పాకిస్తాన్; మయన్మార్; బంగ్లాదేశ్; నేపాల్ జ. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్

50. ఈ క్రింది దేశాలలో ఏది అత్యల్ప తలసరి ఆదాయం గల దేశం?
శ్రీలంక; భారతదేశం; పాకిస్తాన్; మయన్మార్; బంగ్లాదేశ్; నేపాల్ జ. నేపాల్

51. ఈ క్రింది దేశాలలో ఏది అత్యధిక తలసరి ఆదాయం గల దేశం?
శ్రీలంక; భారతదేశం; పాకిస్తాన్; మయన్మార్; బంగ్లాదేశ్; నేపాల్ జ. శ్రీలంక

52. అభివృద్ధి కి ముందు "మానవ" అని చేర్చటంలోని ముఖ్య ఉద్దేశం ఏమిటి?
జ. మానవుల ఆరోగ్యం, విద్య మొదలైన విషయాలకు ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో అభివృద్ధి కి ముందు "మానవ" అనే పదం చేర్చారు.

53. ఏ రాష్ట్రంలో "పాఠశాల విద్యా విప్లవం" వచ్చింది? జ. హిమాచల్ ప్రదేశ్

54. 2011 సెన్సస్ ప్రకారం హిమాచల ప్రదేశ్ జనసాంద్రత ఎంత? జ. 123 మంది ప్రతి చదరపు కి. మీ.కి

55. హిమాచల ప్రదేశ్ లో జనసాంద్రత తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి? జ. కొండ ప్రాంతం ఎక్కువగా ఉండడం

56. 2005 సం. లో భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై సగటున ప్రతి విద్యార్థి పై ఎంత ఖరు చేసెను? జ.1049 రూ.

57. 2005 సం.లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యపై సగటున ప్రతి విద్యార్థి పై ఎంతఖర్చు చేసెను? జ.2,005 రూ.

58. పాఠశాల విద్యలో ఎన్ని సంవత్సరాలు గడపటం అనేది హిమాచల్ ప్రదేశ్ లోని పిల్లలకు నియమంగా మారింది?

జ. పది సంవత్సరాలు గడపటం (ప్రతి ఒక్కరూ 10 సంవత్సరాలు చదువుతారని అర్థం)

59. హిమాచల్ ప్రదేశ్ లో లింగ వివక్షత తక్కువగా ఉందని చెప్పడానికి ఒక ఆధారాన్ని పేర్కొండి.

జ. 13-18 వయసు ఆడపిల్లల్లో అత్యధిక శాతం 8 వ తరగతి పూర్తి చేసి ఇంకా పై తరగతులలో కొనసాగడం

60. హిమాచల్ ప్రదేశ్ లో లింగ వివక్షత తక్కువగా ఉందని చెప్పడానికి ఒక ఆధారాన్ని పేర్కొండి.

జ. హిమాచల్ ప్రదేశ్ లో పుట్టిన కొన్నినెలల్లో చనిపోయే పిల్లల్లో మగపిల్ల కంటే ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉండడం.

61. లింగ వివక్షత అంటే ఏమిటి?

జ. స్త్రీలను తక్కువగా చూడడం లేదా స్త్రీలను పురుషులతో సమానంగా చూడకపోవడం

62. 20006 లో భారతదేశంలో ఆరు సంవత్సరాలు మించిన ఆడపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 40 శాతం

63. 20006 లో హిమాచల్ ప్రదేశ్ లో ఆరు సంవత్సరాలు మించిన ఆడపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 60 శాతం

64. 20006 లో భారతదేశంలో ఆరు సంవత్సరాలు మించిన మగపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 57 శాతం

65. 20006 లో హిమాచల్ ప్రదేశ్ లో ఆరు సంవత్సరాలు మించిన మగపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 75 శాతం

66. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రము మానవాభివృద్ధిలో ముందున్నది ఎందుకంటే

i) తక్కువ శిశుమరణాలు ii) తక్కువ అక్షరాస్యతా శాతం iii) ఎక్కువ నికర హాజరు శాతం

ఎ) (i) మరియు (ii) బి) (i) మరియు (iii) సి) (ii) మరియు (iii) డి) (i) (ii) మరియు (iii) జ. (i) మరియు (iii)

67. హిమాచల్ ప్రదేశ్ లో అధిక అక్షరాస్యతకు కారణం కానిది

విద్య ఉచితం లేదా తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు; కనీస సౌకర్యాలు కల్పించడం;

ఉపాధ్యాయుల నియామకం; పాఠశాలలో కఠిన శిక్ష జ. పాఠశాలలో కఠిన శిక్ష

68. క్రిందివానిలో వేటిని UNDP అభివృద్ధికి కొలమానంగా తీసుకున్నది?

ఎ) వలస బి) ప్రజల ఆరోగ్యస్థాయి సి) తలసరి ఆదాయం డి) బి మరియు సి జ. బి మరియు సి

69. ఈ క్రింది ఏ అంశం ఆధారంగా ఒక రాష్ట్రాన్ని వెనుకబడిన రాష్ట్రంగా పేర్కొనవచ్చు?

ఎ) ఎక్కువ శిశుమరణాలు బి) తక్కువ అక్షరాస్యతా శాతం

సి) తక్కువ నికర హాజరు శాతం డి) పైవన్నీ జ. పై వన్నీ

70. హిమాచల్ ప్రదేశ్ లో బాలికా విద్య మెరుగ్గా ఉండడానికి కారణం కానిది

లింగ వివక్షత ఎక్కువగా ఉండడం; కూతుళ్ళ చదువుపట్ల తల్లిదండ్రులు ఆసక్తి కనబరచడం;

మహిళలు ఉద్యోగాలు చేయడం; పాఠశాలల్లో బాలికలకు సౌకర్యాలు కల్పించడం.

జవాబు: లింగ వివక్షత ఎక్కువగా ఉండడం

# 3. ఉత్పత్తి, ఉపాధి

1. ఆర్థిక కార్యకలాపాలను ఎన్ని రంగాలుగా విభజించారు? అవి ఏవి?

జ. 1. ప్రాథమిక రంగం లేదా వ్యవసాయ రంగం; 2.ద్వితీయరంగం లేదా పారిశ్రామిక రంగం; 3. తృతీయ రంగం లేదా సేవారంగం

2. ఏ ఏ ఆర్థిక కార్యకలాపాలను **ప్రాథమిక రంగం లేదా వ్యవసాయ రంగం** గా పరిగణిస్తారు?

జ. ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి (సహజ వనరులు) ప్రధాన పాత్ర వహించే వ్యవసాయం, పాడిపరిశ్రమ (పాల ఉత్పత్తి), మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులను **ప్రాథమిక రంగం లేదా వ్యవసాయ రంగం** గా పరిగణిస్తారు

3. ఏ ఏ ఆర్థిక కార్యకలాపాలు ద్వితీయరంగం లేదా పారిశ్రామిక రంగం కిందకి వస్తాయి?

   జ. యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయడం, పరిశ్రమలలో వస్తువులు ఉత్పత్తి చేయడానికి సంబంధించిన పనులను ద్వితీయరంగం లేదా పారిశ్రామిక రంగం గా విభజించారు.

4. సేవారంగం కిందకి వచ్చే ఆర్థిక కార్యకలాపాలు ఏవి?

   జ. వస్తువులను నేరుగా తయారు చేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు అందించే కార్యకలాపాలన్నీ తృతీయ రంగం లేదా సేవారంగం కిందకి వస్తాయి.

5. ఈ క్రిందివాటిలో ఏది సేవారంగం?

   బట్టలు కుట్టేవారు; బుట్టలు అల్లేవారు; కుండలు చేసేవారు; మతబోధకులు / పూజారులు

   జవాబు:- మతబోధకులు / పూజారులు (వివరణ:- మిగిలిన మూడూ పారిశ్రామిక రంగానికి చెందినవి)

6. ఈ క్రిందివాటిలో ఏది పారిశ్రామిక రంగం?

   పూల సాగు చేసేవారు; పాలు అమ్మేవారు; చేపలు పట్టేవారు; అగ్గిపెట్టెల కర్మాగారంలో పనిచేసేవారు

   జవాబు:- అగ్గిపెట్టెల కర్మాగారంలో పనిచేసేవారు (వివరణ:- మిగిలిన మూడూ వ్యవసాయ రంగానికి చెందినవి)

7. ఈ క్రిందివాటిలో ఏది వ్యవసాయ రంగం?

   వడ్డీ వ్యాపారి; తోటమాలి; వ్యోమగామి; కాల్ సెంటర్ ఉద్యోగులు

   జవాబు:- తోటమాలి (వివరణ:- మిగిలిన మూడూ సేవా రంగానికి చెందినవి)

8. క్రిందివాటిలో భిన్నంగా ఉన్నదానిని గుర్తించండి.

   ఉత్తరాలు బట్వాడా చేసే కొరియర్; తేనెటీగలను పెంచేవారు; ఉపాధ్యాయులు; కిరాణా వ్యాపారి

   జవాబు:- తేనెటీగలను పెంచేవారు (వివరణ:- మిగిలిన మూడూ సేవా రంగానికి చెందినవి)

9. ఈ రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చేయరు.

   వ్యవసాయ రంగం; పారిశ్రామిక రంగం; సేవారంగం; ద్వితీయ రంగం. జ. సేవారంగం

10. ఎక్కువగా సహజ ప్రక్రియలను ఉపయోగించుకొని _______ రంగంలో వస్తువులు ఉత్పత్తి చేస్తారు.

    ప్రాథమిక; ద్వితీయ; తృతీయ; సమాచార సాంకేతిక జ. ప్రాథమిక

11. ప్రాథమిక రంగంలో లేని అంశం

    వ్యవసాయం; అడవులు; రవాణా; గనుల తవ్వకం జ. రవాణా

12. స్థూలదేశీయోత్పత్తి అంటే ఏమిటి?

    జ. ఒక దేశంలో, ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తువులు, సేవల విలువను (మార్కెట్ విలువను) స్థూలదేశీయోత్పత్తి అంటారు.

13. స్థూలదేశీయోత్పత్తి అంటే

    అన్ని వస్తువులు, సేవల విలువ; అన్ని అంతిమ వస్తువులు, సేవల విలువ;

    అన్ని సేవల అంతిమ విలువ; అన్ని వస్తువుల అంతిమ విలువ జ. అన్ని అంతిమ వస్తువులు, సేవల విలువ

14. తుది ఉత్పాదకం లేదా అంతిమ వస్తువు అంటే ఏమిటి?

    జ. ఏదైనా ఒక వస్తువును నేరుగా వినియోగదారుడు తన అవసరం కోసం వినియోగిస్తే ఆ వస్తువును తుది ఉత్పాదకం లేదా అంతిమ వస్తువు అంటారు.

15. మధ్యదశ ఉత్పాదకం లేదా మాధ్యమిక ఉత్పాదకం అంటే ఏమిటి?

    జ. ఏదైనా ఒక వస్తువు ను ఇతర వస్తువుల తయారీకి ఉపయోగిస్తే అది మధ్యదశ ఉత్పాదకం లేదా మాధ్యమిక ఉత్పాదకం అవుతుంది.

16. క్రిందివాటిలో మాధ్యమిక వస్తువు కానిది

    ఇడ్లీ; వడ్లు; ఊక; బియ్యం జ. ఇడ్లీ

17. ఆర్థిక సంవత్సరం అంటే ఏమిటి?

    జ. ఏప్రిల్ 1 వ తేదీ నుండి మార్చి 31 వ తేదీ వరకూ గల కాలాన్ని ఆర్థిక సంవత్సరం అంటారు.

18. స్థూలదేశీయోత్పత్తికి సంబంధించి సరియైనది ఏది?

ఒక అర్థిక సంవత్సరానికి లెక్కిస్తారు; ఒక క్యాలెండర్ సంవత్సరానికి లెక్కిస్తారు;

ఆరు నెలలకొక సారి లెక్కిస్తారు; మూడు నెలలకొకసారి లెక్కిస్తారు జ. ఒక అర్థిక సంవత్సరానికి లెక్కిస్తారు

19. స్థూలదేశీయోత్పత్తిని లెక్కించడంలో పరిగణించని అంశాలేవి?

జ. మహిళలు చేసే పనులైన వంట చేయటం, ఇల్లు తుడవటం, ఇల్లు సర్దటం, పిల్లల్ని పెంచటం, మొక్కలను, పశువులను పోషించడం వంటి గృహ సంబంధ పనులను స్థూలదేశీయోత్పత్తిని లెక్కించడం లో పరిగణించరు.

20. స్థూలదేశీయోత్పత్తిని లెక్కించడంలో మహిళలు చేసే గృహ సంబంధ పనులను ఎందుకు పరిగణించరు?

జ. మహిళలు చేసే గృహ సంబంధ పనులకు ద్రవ్య పరమైన చెల్లింపులు ఉండవు. కాబట్టి వీటిని స్థూలదేశీయోత్పత్తిని లెక్కించడంలో పరిగణించరు.

21. ఈ క్రింది వాటిలో దేనిని స్థూలదేశీయోత్పత్తిని లెక్కించడంలో పరిగణించరు?

మహిళ పోలీసుగా నిర్వర్తించే సేవలు; మహిళ ఉపాధ్యాయురాలిగా చేసే సేవలు;

మహిళ తన పిల్లల సంరక్షణ కొరకు చేసే సేవలు ; మహిళ వ్యవసాయ కూలీగా చేసే సేవలు

జవాబు:- పిల్లల సంరక్షణ కొరకు చేసే సేవలు

22. క్రింది ఖాళీని పూరించండి.

| ఆర్థిక సంవత్సరం | స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రేటు |
|---|---|
| 2010 – 2011 | 9.32% |
| 2011 – 2012 | 6.22% |
| 2012 - 2013 | ? |

జవాబు:- 4.98%

23. అభివృద్ధి చెందిన దేశాల అభివృద్ధి తొలిదశల్లో వాటి స్థూలదేశీయోత్పత్తి పెరుగుదలకు ఏ రంగం దోహదపడింది?

జ. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు

24. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయ రంగం నుంచి ఏ రంగానికి ప్రాముఖ్యత మారింది? జ. పారిశ్రామిక రంగానికి

25. అభివృద్ధి చెందిన దేశాలలో పారిశ్రామిక రంగం నుంచి ఏ రంగానికి ప్రాముఖ్యత మారుతోంది? జ. సేవా రంగానికి

(వివరణ:- స్థూల దేశీయోత్పత్తి లో పెరుగుదల "అభివృద్ధిని" సూచిస్తుంది. ప్రస్తుతం అభివృద్ధి చెందినవిగా పరిగణింపబడుతున్న దేశాల చరిత్రను పరిశీలించి నట్లయితే, ఈ దేశాలలో తొలిదశలో వ్యవసాయరంగం లో ( వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు) పెరుగుదల కనిపించింది. తరువాతి దశలో (అంటే 100 కంటే ఎక్కువ సంవత్సరాల తర్వాత) పారిశ్రామిక రంగం లో పెరుగుదల కనిపించింది, ఆ తర్వాతి దశలో (అంటే గత 50 సంవత్సరాల నుండి) సేవారంగం లో పెరుగుదల జరుగుతూ ఉంది. అంటే రంగాల ప్రాముఖ్యతలో మార్పు వస్తూ ఉంది. మొదట్లో వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యత ఉండేది. ఆ తర్వాత పారిశ్రామిక రంగం ప్రధాన రంగం అయింది. ప్రస్తుతం పారిశ్రామిక రంగం నుంచి సేవా రంగానికి ప్రాముఖ్యత మారుతోంది.)

26. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు అనే మూడురంగాలలోని ఉత్పత్తిని కలిపితే ____ వస్తుంది. జ. స్థూల దేశీయోత్పత్తి

27. సేవలలో తిరిగి మూడు రకాలు ఉన్నాయి. అవి

a) ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు b) ఆర్థిక, భీమా, స్థిరాస్తి సేవలు c) ____________________.

జ. వ్యాపారం, హోటళ్ళు, రవాణా, ప్రసారాలు

28. స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా 1972–73లో 43% నుండి 2009–10లో ఎంతశాతానికి తగ్గిపోయింది? జ. 17%

29. స్థూల దేశీయోత్పత్తిలో 2009–10 లో ఏరంగం వాటా సగం కంటే ఎక్కువగా ఉంది? జ. సేవారంగం వాటా (57%)

30. 2009-10 స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం వాటా ______

20-30 శాతం మధ్య; 30-40 శాతం మధ్య;

50-60 శాతం మధ్య; 70 శాతం; జ. 50-60 శాతం మధ్య

31. స్థూల దేశీయోత్పత్తిలో ఏ రంగం వాటా 1972–73 నుండి 2009–10 నాటికి గణనీయంగా తగ్గింది?

వ్యవసాయ రంగం; పారిశ్రామిక రంగం; సేవారంగం; ద్వితీయ రంగం. జ. వ్యవసాయ రంగం

32. స్థూల దేశీయోత్పత్తిలో ఏ రంగం వాటా 1972–73 నుండి 2009–10 నాటికి కొద్దిగా పెరిగింది?

వ్యవసాయ రంగం;    పారిశ్రామిక రంగం;    సేవారంగం;    తృతీయ రంగం.    జ. పారిశ్రామిక రంగం

వివరణ కోసం ఈ క్రింది పట్టికను పరిశీలించండి

స్థూల దేశీయోత్పత్తి లో వివిధ రంగాల వాటా

| రంగం | 1972 – 73 | 2009 – 10 |
|---|---|---|
| వ్యవసాయ రంగం | 43% | 17% |
| పరిశ్రమల రంగం | 22% | 26% |
| సేవల రంగం | 35% | 57% |

33. భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు, 2009 – 10 (%)

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం కార్మికులు |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

a) వ్యవసాయ రంగం లోని అత్యధిక మంది కార్మికులు ఎక్క డ నివసిస్తున్నారు?    జ. గ్రామీణ ప్రాంతంలో

b) చాలా మంది ఏ పనివారు వ్యవసాయ రంగం లో ఉపాధి పొందుతున్నారు?    జ. స్త్రీలు

c) 90% కంటే అధికంగా పట్టణ ప్రాంత పనివారు ఏఏ రంగాలలో ఉపాధి పొందుతున్నారు?    జ. పారిశ్రామిక, సేవా రంగాల్లో

d) స్త్రీ, పురుషుల నిష్పత్తి  పోలిస్తే స్త్రీలు ఏఏ రంగాలలో కొద్దిశాతం మాత్రమే ఉపాధి పొందుతున్నారు? జ. పారిశ్రామిక, సేవా

34. 2009-10 సం. లో  "మొత్తం  వస్తు, సేవల ఉత్పత్తి" దృష్ట్యా,  తక్కువ వాటా కలిగి ఉండి, ఉపాధి దృష్ట్యా ఎక్కువ వాటా కలిగిన రంగం ఏది?    జ. వ్యవసాయ రంగం

(వివరణ:- 2009 – 10 లో స్థూల దేశీయోత్పత్తి లో వ్యవసాయ రంగం వాటా 17% కాగా,  ఉపాధిలో వ్యవసాయ రంగం వాటా 53%).

35. స్థూల దేశీయోత్పత్తి లో వ్యవసాయ రంగం వాటా తగ్గినప్పటికీ, ఉపాధిలో దాని వాటా తగ్గక పోవటానికి కారణం ఏమిటి?

జ. పారిశ్రామిక, సేవా రంగాలలో తగినంత ఉపాధి కల్పించబడకపోవడం

36. 1972-73, 2009-10 మధ్య కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 9 రెట్లు పెరిగింది, కానీ పారిశ్రామిక ఉపాధి ____ రెట్లు మాత్రమే పెరిగింది.    జ. మూడు

37. 1972-73, 2009-10 మధ్య కాలంలో సేవల రంగంలో ఉత్పత్తి 14 రెట్లు పెరిగింది, కానీ సేవల రంగంలో ఉపాధి ____ రెట్లు మాత్రమే పెరిగింది.    జ. ఐదు

38. పని చేస్తున్న వాళ్లకి,  వారి పూర్తి సామర్ధ్యానికి తగినట్టుగా పని దొరకని పరిస్థితిని ఏమంటారు?    జ. అల్ప ఉపాధి

39. అల్ప ఉపాధి ని ప్రచ్ఛన్న నిరుద్యోగం అని ఎందుకు అంటారు?

జ. నిరుద్యోగి ఏ పనీ లేక ఖాళీగా ఉంటాడు. కాబట్టి నిరుద్యోగం కనిపిస్తుంది. కాని అల్ప ఉపాధి ఎవ్వరికీ కనపడదు. కారణం వీళ్ళు పనిచేస్తున్నట్లు కనిపిస్తారు. అందుకే దీనిని ప్రచ్ఛన్న నిరుద్యోగం అని కూడా అంటారు.

40. క్రింది వాక్యాలను పరిగణించండి

ఎ. అల్ప ఉపాధి వ్యవసాయ రంగం లో మాత్రమే ఉంటుంది.    బి. అల్ప ఉపాధి ఏ రంగంలో నైనా ఉండవచ్చు.

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే    బి) బి మాత్రమే    సి) ఎ మరియు బి    డి) రెండూ కావు.    జ. బి మాత్రమే

(వివరణ:- అల్ప ఉపాధి వ్యవసాయ రంగంలో ఎక్కువగా ఉంది. ఇతర రంగాలలో కూడా ఉండవచ్చు. సేవారంగంలో రంగులు వేయటం అనే పని రోజు ఉండకపోవచ్చు. పారిశ్రామిక రంగంలో తాత్కాలిక కార్మికుడికి రోజు పని ఉండకపోవచ్చు)

41. క్రింది వాక్యాలను పరిగణించండి

ఎ. భారత దేశంలో సేవా రంగం లో అన్ని కార్యకలాపాలు సమానంగా పెరగటం లేదు.

బి. భారతదేశంలో సేవారంగంలో బాగా చదువుకున్న, నైపుణ్యాలున్న వ్యక్తులకు ఉపాధి ఇచ్చే సేవలు కొద్దిగా ఉన్నాయి.

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే బి) బి మాత్రమే సి) ఎ మరియు బి డి) రెండూ కావు. జ. ఎ మరియు బి

42. భారతదేశంలో సేవా రంగమునకు సంబంధించిన వాక్యములలో సత్యమైనది.

సేవారంగం అభివృద్ధి చెందుతుండగా ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి.

సేవారంగం అభివృద్ధిచెందుతున్నప్పటికీ ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా అభివృద్ధి చెందటం లేదు.

సేవారంగం ఉన్నత విద్యావంతులకు మాత్రమే ఉపాధిని కల్పిస్తున్నది.

G.D.P. లో సేవారంగం యొక్క వాటా చాలా తక్కువగా ఉంది.

జవాబు:- సేవారంగం అభివృద్ధిచెందుతున్నప్పటికీ ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా అభివృద్ధి చెందటం లేదు.

(వివరణ:- భారతదేశంలో సేవా రంగం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, సేవల రంగంలోని అన్నిరకాల సేవలు ఒకేలా అభివృద్ధి చెందటం లేదు. బాగా చదువుకున్న, నైపుణ్యాలున్న వ్యక్తులకు ఉపాధి ఇచ్చే సేవలు కొద్దిగా ఉన్నాయి. వీళ్ళ పని పరిస్థితులు, జీతాలు బాగా ఉంటాయి. ఇంకోవైపున చిన్న చిన్న దుకాణాలు నడిపేవాళ్ళు, మరమ్మతులు చేసేవాళ్ళు, రవాణా సేవలు అందించే వాళ్ళు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీళ్ళ జీవనం అతికష్టం మీద సాగుతుంది. అంటే సేవారంగంలో ఒక భాగానికి మాత్రమే ప్రాధాన్యత పెరుగుతోంది.)

43. ఉపాధికి సంబంధించిన పని పరిస్థితులను, సమస్యలను తెలుసుకోవడానికి వీలుగా ఆర్థిక కార్యకలాపాలను ఎన్ని రకాలుగా విభజించారు? అవి ఏవి?

జ. ఉపాధికి సంబంధించిన పని పరిస్థితులను, సమస్యలను తెలుసుకోవడానికి వీలుగా ఆర్థిక కార్యకలాపాలను రెండు రంగాలుగా విభజించారు. అవి 1. వ్యవస్థీకృత రంగం, 2. అవ్యవస్థీకృత రంగం.

44. ఉపాధి షరతులు ఉండి, నమ్మకంగా పని ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను ఏ రంగంగా వ్యవహరిస్తారు?

జ. వ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు

45. ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలను పాటించని చిన్న చిన్న వ్యాపారాలను ఏ రంగంగా వ్యవహరిస్తారు?

జ. అవ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు

46. 2004 – 05 సంవత్సరంలో ఉపాధిలో వ్యవస్థీకృత రంగం వాటా ఎంత? జ. 8%

47. 2004 – 05 సంవత్సరంలో ఉపాధిలో అవ్యవస్థీకృత రంగం వాటా ఎంత? జ. 92%

48. ఈ క్రింది వారిలో ఎవరికి ఉద్యోగ భద్రత ఉంటుంది.

భవన నిర్మాణ కూలి; వ్యవసాయ కూలి; కూరగాయల వ్యాపారి; బ్యాంకు ఉద్యోగి జ. బ్యాంకు ఉద్యోగి

(వివరణ:- బ్యాంకు ఉద్యోగి వ్యవస్థీకృత రంగానికి చెందిన వాడు. మిగిలిన వారు అవ్యవస్థీకృత రంగానికి చెందినవారు)

వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉంటుంది)

49. వేరుగా ఉన్నదానిని గుర్తించండి.

టీచరు, డాక్టరు, కూరగాయలు అమ్మే వ్యక్తి; న్యాయవాది జ. కూరగాయలు అమ్మే వ్యక్తి

(వివరణ:- కూరగాయలు అమ్మే వ్యక్తి అవ్యవస్థీకృత రంగానికి చెందిన వాడు. మిగిలిన వారు వ్యవస్థీకృత రంగానికి చెందినవారు)

50. వేరుగా ఉన్నదానిని గుర్తించండి.

పోస్టుమాన్, చెప్పులుకుట్టే వ్యక్తి, సైనికుడు, పోలీసు కానిస్టేబులు జ. చెప్పులుకుట్టే వ్యక్తి

(వివరణ:- చెప్పులుకుట్టే వ్యక్తి అవ్యవస్థీకృత రంగానికి చెందిన వాడు. మిగిలిన వారు వ్యవస్థీకృత రంగానికి చెందినవారు)

51. క్రిందివానిలో అవ్యవస్థీకృత రంగానికి చెందినది ........

రైల్వేలు; ప్రభుత్వ పాఠశాల, చిన్న రైతు వ్యవసాయం, బ్యాంకులు జ. చిన్న రైతు వ్యవసాయం

52. క్రిందివానిలో అవ్యవస్థీకృత రంగానికి చెందినది కాదు ........

భవన నిర్మాణం; చిన్నతరహా పరిశ్రమ; వ్యవసాయ కార్మికులు; ప్రభుత్వ రంగం జ. ప్రభుత్వ రంగం

53. అందరికీ వ్యవస్థీకృత రంగంలో పని దొరకకపోవుటకు కారణం

పోటీ తీవ్రంగా ఉండటం; అవ్యవస్థీకృత రంగంలో అవకాశాలు ఎక్కువగా ఉండటం;
వ్యవస్థీకృత రంగంలో వేతనాల రేటు ఎక్కువగా ఉండటం; పైవేవీ కావు జ. పోటీ తీవ్రంగా ఉండటం

54. కిందివారిలో వ్యవస్థీకృత రంగానికి చెందని వారు
తహశీల్దార్; కమ్మరి; బ్యాంక్ ఉద్యోగి; సాఫ్ట్ వేర్ ఇంజనీర్ జ. కమ్మరి

55. కిందివారిలో అవ్యవస్థీకృత రంగానికి చెందిన వారు
బ్యాంకు ఉద్యోగులు; ప్రభుత్వ ఉపాధ్యాయులు; వ్యవసాయ కూలీలు; రైల్వే ఉద్యోగులు జ. వ్యవసాయ కూలీలు

56. వ్యవస్థీకృత రంగం యొక్క లక్షణం కానిది
వేతనంతో కూడిన సెలవు; ఆరోగ్య సౌకర్యాలు; ఉద్యోగ భద్రత లేకపోవడం; నిర్ణీత పనిగంటలు జ. ఉద్యోగ భద్రత లేకపోవడం

57. ఇది వ్యవస్థీకృత రంగం యొక్క లక్షణం కాదు
నిర్ధారిత పని గంటలు ఉంటాయి; శ్రమ దోపిడీ ఉంటుంది;
నిర్ధారిత జీతాలు ఉంటాయి; వేతనంతో కూడిన సెలవులు ఉంటాయి. జ. శ్రమ దోపిడీ ఉంటుంది

58. క్రిందివాటిలో వ్యవస్థీకృత రంగంకి సంబంధించి సరికానిది ఏది?
చట్టాలలోని నియమ నిబంధనలను అనుసరిస్తాయి;
ఏ కార్మికుడినైనా ఉద్యోగం నుండి తీసివేయాలంటే చట్టాలలో పేర్కొన్న విధానాన్ని అనుసరిస్తాయి.
నిర్ధారిత గంటలు కంటే ఎక్కువ పనిచేస్తే, ఎక్కువ పనిచేసిన దానికి అదనపు వేతనం చెల్లిస్తారు.
భద్రతతో కూడిన పని వాతావరణం ఉండదు. జ. భద్రతతో కూడిన పని వాతావరణం ఉండదు

59. క్రిందివాటిలో అవ్యవస్థీకృత రంగంకి సంబంధించి సరికానిది ఏది?
సాధారణంగా ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలను అనుసరించవు;
కార్మికులకు తక్కువ జీతాలు ఇచ్చినా, వాటిని క్రమం తప్పకుండా ఇస్తారు.
కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు
ఎంత ఎక్కువ పని చేసినా అదనపు జీతం ఇవ్వరు.
జ. కార్మికులకు తక్కువ జీతాలు ఇచ్చినా, వాటిని క్రమం తప్పకుండా ఇస్తారు.

# 4. భారత దేశ శీతోష్ణస్థితి

1. **వాతావరణం (Weather) అంటే ఏమిటి?**
**జ.** ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట సమయంలోని వాతావరణ పరిస్థితులను వాతావరణం అంటారు.
2. శీతోష్ణస్థితి అంటే ఏమిటి?
జ. ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాలపాటు ఒక క్రమాన్ని కనపరిచే వాతావరణ పరిస్థితులను శీతోష్ణస్థితి అంటారు.
3. శీతోష్ణస్థితిని అంచనా వేయటానికి ఎన్ని సంవత్సరాల వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటారు? జ. 30 సం.
4. క్రింది వాటిలో సరికానిది ఏది?
వాతావరణ పరిస్థితులు తక్కువ సమయంలో కూడా మారుతూ ఉంటాయి.
వాతావరణంలో కొద్దిగా మార్పులు చోటుచేసుకున్నా మొత్తం మీద శీతోష్ణస్థితిలో ఏర్పడే క్రమం మారదు.
వాతావరణం ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు.
30 సంవత్సరాల వాతావరణ పరిస్థితుల ఆధారంగా శీతోష్ణస్థితిని అంచనా వేస్తారు.
జవాబు:- వాతావరణం ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు.
(సరియైనది:- శీతోష్ణస్థితి ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు)
5. **క్లైమోటో గ్రాఫ్ లేదా క్లైమో గ్రాఫ్ అంటే ఏమిటి?**
జ. ఒక ప్రాంతం లోని సగటు ఉష్ణోగ్రతలు (సగటు అత్యధిక ఉష్ణోగ్రత, సగటు అత్యల్ప ఉష్ణోగ్రత), సగటు వర్షపాతం లను చూపించే గ్రాఫ్ ను **"క్లైమోటో గ్రాఫ్" లేదా "క్లైమో గ్రాఫ్" అంటారు.**
6. వాతావరణంలోని అంశాలేవి? జ. ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, గాలివేగం, గాలిలో తేమ, వర్షపాతం

7. క్రిందివాటిలో సరికాని జతగా ఏది?

కొత్త ఢిల్లీ యొక్క ఉనికి - $28.6^0$ ఉ. అ.; $77.2^0$ తూ. రే.

లెహ్ (LEH) యొక్క ఉనికి - $34.8^0$ ఉ. అ.; $77.34^0$ తూ. రే.

జైపూర్ (Jaipur) యొక్క ఉనికి - $16.9^0$ ఉ. అ.; $75.8^0$ తూ. రే.

చెన్నై (Chennai) యొక్క ఉనికి - $13.1^0$ ఉ. అ.; $80.3^0$ తూ. రే.

జవాబు:- జైపూర్ (Jaipur) యొక్క ఉనికి - $16.9^0$ ఉ. అ.; $75.8^0$ తూ. రే.

(సరియైనది:-జైపూర్ (Jaipur) యొక్క ఉనికి - $26.9^0$ ఉ. అ.; $75.8^0$ తూ. రే.)

8. ఈ క్రింది ప్రదేశాలను దక్షిణం నుండి ఉత్తరంకి వ్రాయండి.

కొత్త ఢిల్లీ; లెహ్; జైపూర్; చెన్నై

జవాబు:- చెన్నై ($13.1^0$ ఉ. అ.); జైపూర్ ($26.9^0$ ఉ. అ); కొత్త ఢిల్లీ ($28.6^0$ ఉ. అ.); లెహ్ ($34.8^0$ ఉ. అ.)

9. ఈ క్రింది వాటిలో సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి గల నగరం ఏది?

కొత్త ఢిల్లీ; చెన్నై; లెహ్; జైపూర్; జ. చెన్నై

10. ఈ క్రింది వాటిలో అత్యధిక ఉష్ణోగ్రత గల నగరం ఏది?

కొత్త ఢిల్లీ; చెన్నై; లెహ్; జైపూర్; జ. జైపూర్

11. ఏ ఋతుపవనాల వలన కొత్తఢిల్లీ, జైపూర్ లలో వర్షాలు ఎక్కువగా పడతాయి? జ. నైరుతి ఋతుపవనాలు

12. లెహ్ లో వర్షపాతం తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?

జ. లెహ్ ప్రాంతం చుట్టూ పర్వతాలు ఉండడం వల్ల, ఇది వర్షాచ్ఛాయ ప్రాంతంలో ఉంది. అందువల్ల ఇక్కడ వర్షాలు తక్కువ.

13. ఏ ఋతుపవనాల వలన చెన్నైలో వర్షాలు ఎక్కువగా పడతాయి? జ. ఈశాన్య ఋతుపవనాల వలన

14. వర్షపాతం దృష్ట్యా మొదటి జతలోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జత లో ఖాళీని పూరించండి.

జైపూర్ : జులై, ఆగస్టు : : చెన్నై : ? జ. అక్టోబర్, నవంబరు

15. ఉష్ణోగ్రత లో అంత ఎక్కువగా వ్యత్యాసం లేని నగరం ఏది?

కొత్త ఢిల్లీ; లెహ్; జైపూర్; చెన్నై జ. చెన్నై

(వివరణ:- చెన్నై సముద్రపు తీరం లో ఉండడం వలన ఉష్ణోగ్రతలలో పెద్ద వ్యత్యాసం ఉండదు)

16. శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను ఏమంటారు? జ. శీతోష్ణస్థితి కారకాలు

17. "శీతోష్ణస్థితి కారకాలు" ఏవి? జ. 1.అక్షాంశం; 2.భూమికి – నీటికి గల సంబంధం; 3.భౌగోళిక స్వరూపం; 4.ఉపరితల గాలి ప్రసరణ

18. "ఉష్ణోగ్రత" ఆధారంగా భూమిని 3 మండలాలుగా విభజించారు. అవి 1. ఉష్ణ మండలం 2. సమశీతోష్ణ మండలం 3. _________

 జ. ధృవ మండలం లేదా శీతల మండలం

19. సూర్యపుటం అంటే ఏమిటి? జ. భూమి ఉపరితలానికి చేరుకొనే సౌర వికిరణాన్ని సూర్యపుటం (insolation) అంటారు.

20. సౌర వికిరణం అంటే ఏమిటి? జ. సూర్యుని నుండి నిరంతరాయంగా వెలువడే శక్తిని సౌర వికిరణం అంటారు.

21. భారతదేశాన్ని ఇంచుమించు ఏ రేఖ రెండు సమభాగాలుగా చేస్తుంది? జ. కర్కాట రేఖ

22. దక్షిణ భారతదేశం (కర్కాట రేఖకు దక్షిణాన ఉన్న భారతదేశం) ఏ శీతోష్ణ మండలంలో ఉంది? జ. ఉష్ణమండలం లో

23. ఉత్తర భారతదేశం (కర్కాట రేఖకు ఉత్తరాన ఉన్న భారతదేశం) ఏ శీతోష్ణ మండలంలో ఉంది? జ. సమశీతోష్ణ మండలం

24. ఉత్తర భారతదేశం కంటే దక్షిణ భారత దేశంలో సగటు ఉష్ణోగ్రతలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి?

జ. దక్షిణ భారత దేశంలోని ప్రాంతాలు భూమధ్య రేఖకు దగ్గరగా ఉండడం వలన

25. ఉష్ణోగ్రత యొక్క తీవ్రత దేనిపై ఆధారపడుతుంది.

అక్షాంశం; రేఖాంశం; భూమి యొక్క అక్షం; అక్షం వంగి ఉండడం జ. అక్షాంశం

26. సూర్యరశ్మి గ్రహింపబడడం, తిరిగి ప్రసరింపబడడం అనేది దేనిపై ఆధారపడి ఉంటుంది? జ. ఉపరితలం తీరుపై

27. ఎటువంటి ప్రాంతాలు సూర్యరశ్మిని బాగా గ్రహిస్తాయి? జ. బాగా పచ్చదనం, చెట్లు ఉండే ప్రాంతాలు

28. ఎటువంటి ప్రాంతాలు సూర్యరశ్మిని ఎక్కువగా తిరిగి వాతావరణంలోకి ప్రసరిస్తాయి? జ. మంచుతో కప్పబడి ఉన్న ప్రాంతాలు

29. కింది వాక్యాలను పరిగణించండి.

ఎ) బాగా పచ్చదనం, చెట్లు ఉండే ప్రాంతాలు సూర్యరశ్మిని బాగా గ్రహిస్తాయి.

బి) మంచుతో కప్పబడి ఉన్న ప్రాంతాలు సూర్యరశ్మిని తక్కువగా గ్రహిస్తాయి.

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే బి) బి మాత్రమే సి) ఎ మరియు బి డి) రెండూ కావు. జ. ఎ మరియు బి

30. కింది వాక్యాలను పరిగణించండి.

ఎ) భూమధ్య రేఖ నుంచి ధృవాలవైపు వెళుతున్న కొద్దీ సగటు వార్షిక ఉష్ణోగ్రతలు తగ్గుతూ ఉంటాయి.

బి) భూమితో పోలిస్తే సముద్రం చాలా వేగంగా వేడెక్కుతుంది. వేగంగా చల్లబడుతుంది.

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే బి) బి మాత్రమే సి) ఎ మరియు బి డి) రెండూ కావు. జ. ఎ మాత్రమే

(వివరణ:- భూమితో పోలిస్తే సముద్రం చాలా నిదానంగా వేడెక్కుతుంది. నిదానంగా చల్లబడుతుంది.)

31. "నేల మీద నుంచి వీచే గాలులు" (Land Breezes), "సముద్రం మీద నుంచి వీచే గాలులు" (Sea Breezes) ఏర్పడటానికి కారణం ఏమిటి? జ. భూమి, సముద్రాలు వేడెక్కడంలో, చల్లబడడంలో తేడాలు ఉండడం వల్ల

32. భారతదేశంలో సముద్ర ప్రభావానికి ఎక్కువగా గురి అయ్యే ప్రాంతం

ఉత్తర ప్రాంతం; దక్షిణ ప్రాంతం; వాయవ్య ప్రాంతం; ఈశాన్య ప్రాంతం జ. దక్షిణ ప్రాంతం

33. పగలు, రాత్రుల ఉష్ణోగ్రతలలో, అదేవిధంగా వేసవి, శీతాకాల ఉష్ణోగ్రతలలో తక్కువ తేడా ఉండే శీతోష్ణస్థితిని ఏమంటారు? జ. సమ శీతోష్ణస్థితి

34. ఈ క్రింది ఏ ప్రాంతంలో సమ శీతోష్ణస్థితి ఉండదు?

చెన్నై; ముంబాయి; డిల్లీ; విశాఖపట్నం జ. డిల్లీ (సముద్రం కి చాలా దూరంగా ఉండడం వలన)

35. సముద్రమట్టం నుంచి ఎత్తుకి వెళుతున్నకొద్దీ ప్రతీ 1000 మీ. కి ( 1 కి.మీ.కి) ఎంత ఉష్ణోగ్రత తగ్గుతుంది? జ.6.4$^{0}$ సె. గ్రే.

36. సరి కాని జతను గుర్తించండి.

సిమ్లా – హిమాచల్ ప్రదేశ్; గుల్మార్గ్ – జమ్మూ అండ్ కాశ్మీర్;

నైనితాల్ - ఉత్తర ప్రదేశ్ డార్జిలింగ్ - పశ్చిమ బెంగాల్

జ. నైనితాల్ – ఉత్తర ప్రదేశ్ ( సరియైనది:- నైనితాల్ – ఉత్తరాఖండ్)

37. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

ఉదగమండలం (ఊటీ) : తమిళనాడు : : కొడైకెనాల్ : ? జ. తమిళనాడు

38. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

ఉదగమండలం (ఊటీ) : నీలగిరి పర్వతాలు : : కొడైకెనాల్ : ? జ. పశ్చిమ కనుమలు

39. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

ఉదగమండలం (ఊటీ) : నీలగిరి పర్వతాలు : : డార్జిలింగ్ : ? జ. హిమాలయ పర్వతాలు

40. క్రింది వాటిలో భిన్నమైనదానిని గుర్తించండి.

సిమ్లా; నైనితాల్; కొడైకెనాల్; డార్జిలింగ్ జ. కొడైకెనాల్

(వివరణ:- ఈ నాలుగూ వేసవి విడిది ప్రాంతాలు. వీటిలో కొడైకెనాల్ అనేది పశ్చిమ కనుమలలో ఉంది. మిగిలినవి హిమలయాలలో ఉన్నాయి.)

41. ఉత్తరార్ధ గోళంలో వ్యాపార పవనాలు (ట్రేడ్ విండ్స్) ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతం వైపు కు వీస్తాయి?

జ. ఉప అయన రేఖా అధిక పీడన ప్రాంతం నుంచి భూమధ్య రేఖా అల్ప పీడన ప్రాంతం వైపు

42. ఉత్తరార్ధ గోళంలో వ్యాపార పవనాలు (ట్రేడ్ విండ్స్) ఏ దిశ నుంచి వీస్తాయి? జ. ఈశాన్య దిశ నుంచి

43. ఉత్తరార్ధ గోళంలో వీచే వ్యాపార పవనాలను "ఈశాన్య వ్యాపార పవనాలు" అని ఎందుకు అంటారు?

జ. ఉత్తరార్ధ గోళంలో వ్యాపార పవనాలు ఈశాన్య దిశ నుంచి వీయడం వలన

44. వ్యాపార పవనాలు ఈ రకానికి చెందినవి.

ఋతు పవనాలు; ప్రపంచ పవనాలు; స్థానిక పవనాలు; చినూక్ పవనాలు జ. ప్రపంచ పవనాలు

45. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

ఉత్తరార్ధ గోళం : ఈశాన్య వ్యాపార పవనాలు : : దక్షిణార్ధ గోళం : ? జ. ఆగ్నేయ వ్యాపార పవనాలు

46. "ట్రేడ్ విండ్స్" లోని "ట్రేడ్" అనేది ఏ భాషా పదం?

ఇంగ్లీషు; జర్మన్; లాటిన్; గ్రీక్ జ. జర్మన్

47. "ట్రేడ్ విండ్స్" లోని "ట్రేడ్" అన్న జర్మన్ పదానికి అర్థం ఏమిటి?

జ. "ట్రేడ్" అన్న జర్మన్ పదానికి "ట్రాక్" అని అర్థం, అంటే ఒకే దిశలో స్థిరంగా పయనించే గాలులని అర్థం

48. భారతదేశం ఈ క్రింది పాంతంలో ఉంది.

ఆర్ద్ర ఈశ్యాన్య పవనాల మేఖల; ఆర్ద్ర ఆగ్నేయ పవనాల మేఖల;

శుష్క ఈశాన్య పవనాల మేఖల; శుష్క ఆగ్నేయ పవనాల మేఖల. జ. శుష్క ఈశాన్య పవనాల మేఖల

49. నేలనుంచి 12,000 మీ. (12 కి.మీ.) ఎత్తులో సన్నటి మేఖలలో వేగంగా ప్రవహించే గాలులను ఏమంటారు? జ. జెట్ ప్రవాహం

50. జెట్ ప్రవాహం యొక్క వేగం వేసవికాలంలో ఎంత ఉంటుంది? జ. గంటకి 110 కి.మీ.

51. జెట్ ప్రవాహం యొక్క వేగం శీతాకాలంలో ఎంత ఉంటుంది? జ. గంటకి 184 కి.మీ.

52. "తూర్పు జెట్ ప్రవాహం" భారతదేశంలో ఏ అక్షాంశం వద్ద ఏర్పడుతుంది? జ. $25^0$ ఉత్తర అక్షాంశం వద్ద

53. "తూర్పు జెట్ ప్రవాహం" వలన భారతదేశ శీతోష్ణస్థితిలో కలిగే మార్పేమిటి?

జ. "తూర్పు జెట్ ప్రవాహం" వలన చుట్టూ ఉన్న ఉష్ణోగ్రత చల్లబడి, అక్కడ ఉన్న మేఘాలు వర్షిస్తాయి.

54. భారతదేశ కాలాలను వరుస క్రమంలో రాయండి.

శీతాకాలం; ఋతుపవనాల కాలం; వేసవి కాలం; తిరోగమన ఋతుపవనాల కాలం

జ. శీతాకాలం; వేసవి కాలం; ఋతుపవనాల కాలం; తిరోగమన ఋతుపవనాల కాలం

55. భారతదేశంలో ఉష్ణోగ్రతలు ఎప్పటి నుంచి గణనీయంగా తగ్గడం మొదలవుతుంది? జ. నవంబరు మధ్య నుండి

56. భారతదేశంలో శీతాకాలం ఏ నెల నుంచి ఏ నెల వరకూ ఉంటుంది? జ. నవంబరు మధ్య నుండి ఫిబ్రవరి మధ్య వరకూ

57. భారత దేశంలో అత్యంత చలిగా ఉండే నెల ఏది? జ. జనవరి

58. భారతదేశంలోని పలుప్రాంతాలలో శీతాకాలంలో ఉష్ణోగ్రత ఎంత ఉంటుంది? జ. $10^0$ సెం. కంటే తక్కువ

59. శీతాకాలంలో భారతదేశంలోని ఏ ప్రాంతాలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి? జ. ఉత్తర భారత దేశం లో

60. శీతాకాలంలో భారతదేశంలోని ఏ ప్రాంతాలలో ఉష్ణోగ్రత మధ్యస్తంగా ఉండి ఆహ్లాదకరంగా ఉంటుంది? జ. కోస్తా ప్రాంతాలలో

61. శీతాకాలంలో భారతదేశంలోని కోస్తా ప్రాంతాలలో ఉష్ణోగ్రత ఎంత ఉంటుంది? జ. $20^0$ సెం. కంటే ఎక్కువ

62. భారతదేశంలో శీతాకాలంలోని వాతావరణం కి సంబంధించి తప్పుగా ఉన్నది ఏది?

నిర్మలమైన ఆకాశం; గాలిలో ఎక్కువ తేమ శాతం; చల్లటి గాలులు; ఏదీ కాదు

జ. గాలిలో ఎక్కువ తేమ శాతం (సరియైనది:- గాలిలో తక్కువ తేమ శాతం)

63. మధ్యధరా సముద్రం నుండి వచ్చే తుఫాను వాయుగుండాలను ఏమంటారు? జ. పశ్చిమ విక్షోభాలు

64. పశ్చిమ విక్షోభాలు ఏ కాలంలో వీస్తాయి? జ. శీతాకాలంలో

65. పశ్చిమ విక్షోభాలు ఏ సముద్రం మీద నుండి వీస్తాయి? జ. మధ్యధరా సముద్రం మీద నుండి

66. పశ్చిమ విక్షోభాలు భారతదేశంలోని ఏ ప్రాంతంలో వీస్తాయి? జ. ఉత్తర భారత దేశంలో

67. ఉత్తర భారతదేశంలో శీతాకాలంలో వర్షపాతానికి కారణమయ్యే గాలులు ఏవి? జ. పశ్చిమ విక్షోభాలు

68. పశ్చిమ విక్షోభాల వల్ల కురిసే వర్షం ఏ పంటకు దోహదపడుతుంది? జ. గోధుమ పంటకు

69. గోధుమ పంట ఏ "పంట కాలపు" పంట? జ. రబీ కాలపు పంట

(వివరణ:- పంట కాలాలు మూడు. అవి. 1. ఖరీఫ్ 2. రబీ 3. జయాద్ )

70. వేసవి కాలంలో దేశ దక్షిణ ప్రాంతం నుంచి ఉత్తర ప్రాంతం వైపుకి వెళుతుంటే సగటు ఉష్ణోగ్రతలు ఎందుకు పెరుగుతుంటాయి?

జ. మార్చి 21 తర్వాత సూర్యుడు భూమధ్య రేఖను దాటి ఉత్తరార్ధ గోళం లో ప్రవేశించి, ఉత్తరం వైపుకి ప్రయాణించడం వలన

71. మే నెల మధ్య నాటికి వాయవ్య మైదానంలోనూ, మధ్య భారతదేశంలోనూ పగటి ఉష్ణోగ్రతలు ఎంత ఉంటాయి?

జ. $41^0 - 42^0$ సెం. లు

72. మే నెల మధ్య నాటికి $41^0 - 42^0$ సెం. లు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే ప్రాంతాలేవి? జ. వాయవ్య మైదానం, మధ్య భారతదేశం
73. ఉత్తరాది మైదానాలలో పొడిగా, వేడిగా ఉండే స్థానిక పవనాలు వీస్తాయి. వీటిని ఏమంటారు? జ. "లూ" పవనాలు
74. "లూ" పవనాలు ఎక్కడ వీస్తాయి? జ. భారతదేశంలోని ఉత్తర మైదానాల్లో
75. "లూ" పవనాలు ఏ కాలంలో వీస్తాయి? జ. వేసవికాలంలో
76. "లూ" పవనాలు ఈ రకానికి చెందినవి.
ఋతు పవనాలు; ప్రపంచ పవనాలు; ఉష్ణ స్థానిక పవనాలు; శీతల స్థానిక పవనాలు జ. ఉష్ణ స్థానిక పవనాలు
77. లూ పవనాలు ఈ విధంగా ఉంటాయి.
పొడిగా, శీతలంగా; పొడిగా, వేడిగా; తేమగా, శీతలంగా; తేమగా, వేడిగా జ. పొడిగా, వేడిగా
78. దక్కన్ పీఠభూమిలో వేసవి ముగిసే సమయంలో కురిసే వర్షాన్ని ఏమంటారు? జ. తొలకరి జల్లులు
79. "తొలకరి జల్లులను" ఆంధ్ర ప్రదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. మామిడి జల్లులు
80. తొలకరి జల్లుల వల్ల ఉపయోగమేమి?
జ. భారత దేశ ద్వీపకల్ప ప్రాంతంలో మామిడి, ఇతర పండ్లు త్వరగా పండటానికి ఉపయోగపడతాయి.
81. భారతదేశపు శీతోష్ణస్థితి దేనివల్ల ఎక్కువగా ప్రభావితమవుతుంది? జ. ఋతుపవనాల వలన
82. కాలానుగుణంగా గాలుల దిశ మారటాన్ని ఏమంటారు? జ. ఋతుపవనాలు (మాన్ సూన్స్)
83. "కాలానుగుణంగా గాలుల దిశ మారటానికి" మాన్ సూన్ అనే పేరు ఎవరు పెట్టారు? జ. అరబ్ వర్తకులు
84. "మాన్ సూన్" అనే ఆంగ్ల పదం ఏ పదం నుండి వచ్చింది? జ. "మౌసమ్" అనే అరబిక్ భాషా పదం నుండి
85. "మౌసమ్" అనే అరబిక్ పదానికి అర్థం ఏమిటి? జ. ఋతువు
86. అరబ్ నావికులు ఏ గాలుల సహాయంతో భారత దేశ తీరం వైపుకి ప్రయాణించే వారు? జ. ఋతుపవనాల సహాయంతో
87. ఋతుపవనాలు ఎక్కడ ఏర్పడతాయి? జ. $20^0$ ఉ. $- 20^0$ ద. అక్షాంశాల మధ్య
88. దక్షిణార్ధ గోళంలో భూమధ్య రేఖా అల్ప పీడన ప్రాంతం వైపు వీచే గాలులను ఏమంటారు?
జ. ఆగ్నేయ వ్యాపార పవనాలు లేదా ఆగ్నేయ ఋతుపవనాలు
89. దక్షిణార్ధ గోళంలో వీచిన ఆగ్నేయ ఋతుపవనాలు భూమధ్య రేఖను దాటిన తర్వాత ఏ వైపుకు వంగుతాయి? జ. కుడివైపుకి
(వివరణ:- గాలులు ఉత్తరార్ధ గోళంలో కుడివైపుకి, దక్షిణార్ధ గోళంలో ఎడమవైపుకి కోరియాలిస్ ప్రభావం వల్ల వంగుతాయి)
90. దక్షిణార్ధ గోళంలో వీచిన ఆగ్నేయ ఋతుపవనాలు భూమధ్య రేఖను దాటి భారతదేశం వైపుకి వీయడానికి కారణమేమిటి?
జ. మధ్య భారతం, గంగానదీ మైదాన ప్రాంతం మరియూ టిబెట్ పీఠభూమిలలో అల్ప పీడన ప్రాంతం ఏర్పడడం వలన
91. టిబెట్ పీఠభూమిలో ఎంత ఎత్తులో అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది? జ. 9 కి.మీ. ల ఎత్తులో
92. దక్షిణార్ధ గోళంలో వీచిన ఆగ్నేయ ఋతుపవనాలు భూమధ్య రేఖను దాటిన తర్వాత ఏ ఋతుపవనాలు గా మారుతాయి?
జ. నైరుతి ఋతుపవనాలు
93. నైరుతి ఋతుపవనాలు ఎన్ని శాఖలుగా విభజింపబడుతుంది? అవి ఏవి?
జ. రెండు శాఖలు అవి.1. అరేబియా సముద్ర శాఖ. 2. బంగాళాఖాతం శాఖ
94. అరేబియా సముద్ర శాఖ మొదటగా భారత పడమటి తీరాన్ని చేరి, తర్వాత ఏ దిశగా కదులుతుంది? జ. ఉత్తర దిశగా
95. బంగాళాఖాతం శాఖ మొదటిగా ఏ ప్రాంతాన్ని తాకుతుంది? జ. బెంగాల్ తీరాన్ని, షిల్లాంగ్ పీఠభూమిని
96. గంగాలోయ గుండా (గంగా నదీ మైదాన ప్రాంతం గుండా) పశ్చిమం వైపు వీచే నైరుతి ఋతుపవనాల శాఖ ఏది?
జ. బంగాళాఖాతం శాఖ
97. నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు భారతదేశానికి చేరుకుంటాయి? జ. జూన్ మొదట్లో
98. నైరుతి ఋతుపవనాలు మొదటగా ఏ రాష్ట్రాన్ని తాకుతాయి? జ. కేరళ
99. నైరుతి ఋతుపవనాలు భారత దేశం అంతా వ్యాపించడానికి ఎంత కాలం పడుతుంది? జ. నాలుగు నుండి అయిదు వారాలు
100. భారతదేశంలో అత్యధిక వర్షపాతం ఏ పవనాల వలన కలుగుతుంది? జ. నైరుతి ఋతుపవనాల వలన
101. నైరుతి ఋతుపవనాల వలన భారత దేశంలో ఎక్కువ వర్షపాతం పడే ప్రాంతాలేవి? జ. పశ్చిమ తీర ప్రాంతం, ఈశాన్య ప్రాంతం

102. నైరుతి ఋతుపవనాల వలన పశ్చిమ తీరంలో ఎక్కువగా వర్షపాతం కలగడానికి కారణం ఏమిటి?

జ. పశ్చిమ కనుమలు అడ్డుగా ఉండడం వలన

103. నైరుతి ఋతుపవనాల వలన ఈశాన్య ప్రాంతంలో ఎక్కువగా వర్షపాతం కలగడానికి కారణం ఏమిటి?

 జ. ఎత్తైన కొండలు (మేఘాలయ లో ఉన్న గారో, ఖాసీ, జయంతియా కొండలు) అడ్డుగా ఉండడం వల్ల

104. నైరుతి ఋతుపవనాల వలన కోరమాండల్ తీరంలో వర్షం కురవకపోవడానికి కారణమేమిటి?

 జ. అరేబియా సముద్ర శాఖకి వర్షచ్ఛాయా ప్రాంతంలోను, బంగాళాఖాతం శాఖకి సమంతరంగానూ ఉండటం వలన

105. ఈ క్రింది ఏ ప్రాంతంలో నైరుతి ఋతుపవనాల వలన వర్షం కురవదు?

పశ్చిమ తీర ప్రాంతం; ఈశాన్య ప్రాంతం; కోరమాండల్ ప్రాంతం; వాయవ్య ప్రాంతం జ. కోరమాండల్ ప్రాంతం

106. "వేడిమి పెరుగుతున్న నెలల" నుండి "పొడిగా ఉండే చలి పరిస్థితులకు" మారే క్రమంలో, ఈ రెండు పరిస్థితులకు మధ్య సంధి కాలం ఏది? జ. అక్టోబరు, నవంబరు నెలలు

107. తిరోగమన ఋతుపవనాల కాలం ఏది? జ. అక్టోబరు, నవంబరు నెలలు

108. తిరోగమన ఋతుపవనాలకు మరొక పేరేమిటి? జ. ఈశాన్య ఋతుపవనాలు

109. అక్టోబరులో అధిక ఉష్ణోగ్రత, గాలిలో అధిక తేమ కారణంగా వాతావరణం చాలా ఉక్కపోతగా ఉండే పరిస్థితిని ఏమంటారు?

 జ. అక్టోబరు వేడిమి

110. అక్టోబరు, నవంబర్ నెలల్లో ఉష్ణోగ్రత పెరగడానికి కారణం ఏమిటి? జ. ఆకాశం నిర్మలంగా ఉండడం

(వివరణ:- తిరోగమన ఋతుపవనాల సమయంలో ఆకాశం నిర్మలంగా ఉంటుంది. అంటే మేఘాలు ఉండవు. మేఘాలు లేకపోవడం వల్ల సౌరపుటం ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి)

111. అక్టోబరు, నవంబర్ నెలల్లో గాలిలో అధిక తేమ ఉండడానికి కారణం ఏమిటి? జ. నేల తేమగా ఉండడం

(వివరణ:- వర్షాకాలంలో కురిసిన వర్షాల వల్ల నేల ఇంకా తేమగా ఉంటుంది. అధిక ఉష్ణోగ్రత వల్ల నేల లోని తేమ ఆవిరి అవుతూ, గాలిలోకి తేమ చేరుతూ ఉంటుంది.)

112. బంగాళాఖాతం లో అల్ప పీడన పరిస్థితులు ఎప్పుడు ఏర్పడతాయి? జ. నవంబరు ఆరంభం నాటికి

(వివరణ:- నవంబరు ఆరంభం నాటికి మధ్య బంగాళాఖాతం లో అల్ప పీడన పరిస్థితులు ఏర్పడి, క్రమంగా దక్షిణ బంగాళాఖాతంకి మారుతాయి.)

113. నవంబరు లో తుఫానులు, వాయుగుండాలు ఎక్కడ ఏర్పడతాయి? జ. అండమాన్ ప్రాంతంలో

114. బంగాళాఖాతంలోని అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన తుఫానులను ఏమంటారు? జ. ఉష్ణ ప్రాంత తుఫానులు

115. అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన ఉష్ణ ప్రాంత తుఫానుల వలన ప్రతీ సంవత్సరం విధ్వంసానికి గురి అయ్యే ప్రాంతాలేవి?

 జ. గోదావరి, కృష్ణా, కావేరీ నదుల డెల్టా ప్రాంతాలు

116. అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన ఉష్ణ ప్రాంత తుఫానుల వలన అప్పుడప్పుడూ విధ్వంసానికి గురి అయ్యే ప్రాంతాలేవి?

 జ. సుందరవనాలు, బంగ్లాదేశ్

117. అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన ఉష్ణ ప్రాంత తుఫానుల వలన అధిక వర్షపాతం పొందే ప్రాంతం ఏది? జ. కోరమాండల్ ప్రాంతం

118. కోరమాండల్ ప్రాంతం లో వర్షపాతానికి కారణమయ్యేవి

నైరుతి ఋతుపవనాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానులు;

ఈశ్యాన్య ఋతుపవనాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానులు;

ఈశ్యాన్య ఋతుపవనాలు, అరేబియా సముద్రంలో ఏర్పడిన తుఫానులు;

నైరుతి ఋతుపవనాలు, అరేబియా సముద్రంలో ఏర్పడిన తుఫానులు

 జ. ఈశ్యాన్య ఋతుపవనాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానులు;

119. భూమి చుట్టూ వాతావరణం పొర ఏర్పడడానికి కారణమేమిటి?

జ. భూ గోళం ఏర్పడినపుడు వెలువడిన వాయవులు భూమికున్న గురుత్వాకర్షణ శక్తి వలన రోదసీలోకి తప్పించుకోలేకపోయాయి. ఇవే భూమి చుట్టూ పొర లా ఏర్పడ్డాయి. ఈ విధంగా వాతావరణ పొర ఏర్పడింది.

120. అతి నీలలోహిత కిరణాల నుంచి కాపాడే పొర ఏది? జ. ఓజోన్ పొర

121. మాంసకృత్తులు తయారు చేసుకోవటానికి మొక్కలు వినియోగించుకొనే వాయువేది? జ. నత్రజని

122. హరితగృహ ప్రభావం (Green house effect) అంటే ఏమిటి?

జ. భూమిని చేరుకునే సౌర శక్తి అంతా తిరిగి రోదసీలోకి వికిరణం చెందకుండా వాతావరణం కొంత శక్తిని పట్టి ఉంచుతుంది. దీనిని హరితగృహ ప్రభావం (Green house effect) అంటారు.

123. "మానవ కారణంగా భూగోళం వేడెక్కటం" అంటే ఏమిటి?

జ. పారిశ్రామిక విప్లవం తరువాత భూమి వేడెక్కటానికి కారణం మానవ చర్యలే. కాబట్టి ప్రస్తుతం భూమి వేడెక్కటాన్ని "**మానవ కారణంగా భూగోళం వేడెక్కటం**" ( AGW – Anthropogenic Global Warming) అంటారు.

124. AGW ని విస్తరింపుము. జ. Anthropogenic Global Warming

125. ఉత్తర రష్యా లోని టండ్రాల క్రింద పెద్ద మొత్తంలో ఉన్న వాయువు ఏది? జ. మిథేన్

126. "హరితగృహ వాయువు"ల (Green House Gases) లో ముఖ్యమైనవి ఏవి? జ. కార్బన్ డై ఆక్సైడ్, మిథేన్ మొదలైనవి

127. "హరితగృహ వాయువు"లలో కార్బన్ డై ఆక్సైడ్ కంటే శక్తిమంతంగా పని చేసే వాయువేది? జ. మిథేన్

128. IPCC ని విస్తరించండి. జ. Inter-governmental Panel on Climate Change

129. శీతోష్ణస్థితి మార్పు పై ప్రపంచ దేశాల మధ్య అంతర ప్రభుత్వ సంఘం (IPCC) ఎందుకు ఏర్పడింది?

జ. హరిత గృహ వాయువుల ఉద్గారాలను (విడుదలను) అన్ని దేశాలలో తగ్గించటానికి ఒప్పందం కుదుర్చుకోవటానికి

130. శీతోష్ణస్థితి మార్పు పై ప్రపంచ దేశాల మధ్య అంతర ప్రభుత్వ సంఘం (IPCC) 2013 లో ఎక్కడ సమావేశమయింది?

జ. పోలాండ్ లోని వార్సా లో

131. శిలాజ ఇంధనాలు ఏవి? జ. చమురు, బొగ్గు

132. భూగోళ సగటు ఉష్ణోగ్రతలు ఎంతమేర పెరుగుతున్నాయి? జ. $2^0$ సెంటీగ్రేడ్ లు

133. సగటు ఉష్ణోగ్రతలు $2^0$ సెంటీగ్రేడ్ లు పెరగడం వల్ల వచ్చే శతాబ్దం నాటికి సముద్ర మట్టం ఎంత మేర పెరుగుతుంది?

జ. ఒక మీటరు

134. 2009 లో వచ్చిన తుఫాను ఏది? జ. ఐలా తుఫాను

135. 2009 లో సుందర్ బన్ ప్రాంతం విధ్వంసం కావడానికి కారణమేమిటి? జ. ఐలా తుఫాను

136. క్రిందివానిలో భూగోళం వేడెక్కడాన్ని నియంత్రించదానికి ఉపయోగపడే చర్య

చెట్లు పెంచడం; సేంద్రీయ వ్యవసాయాన్ని అనుసరించడం

ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించడం; పై వన్నీ జ. పైవన్నీ

# 5. భారతదేశ నదులు, నీటివనరులు

1. భారతదేశ నదీ వ్యవస్థ ఏ ఏ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ. హిమాలయాలు, ద్వీపకల్ప పీఠభూమి, సింధూ-గంగా మైదానం అనే మూడు భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది.

2. పుట్టుక ఆధారంగా భారత దేశ నదీ జల వ్యవస్థను ఎన్ని భాగాలుగా విభజించవచ్చు?

జ. రెండు భాగాలుగా విభజించవచ్చు. అవి 1) హిమాలయ నదులు 2) ద్వీపకల్ప నదులు

3. హిమాలయ నదులను ఎన్ని వ్యవస్థల కింద విభజించవచ్చు?

జ. i) సింధూ నదీ వ్యవస్థ, ii) గంగా నదీ వ్యవస్థ iii) బ్రహ్మపుత్ర నదీ వ్యవస్థ అనే మూడు వ్యవస్థల కింద విభజించవచ్చు

4. హిమాలయ నదులు మొదట పర్వతాల ప్రధాన అక్షానికి ___________ ప్రవహిస్తాయి. జ. సమాంతరంగా

5. హిమాలయ నదులు మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహించి, తరువాత ఏ వైపుకి మలుపు తిరుగుతూ ప్రవహిస్తాయి? జ. దక్షిణం వైపుకి

6. హిమాలయ నదులు పర్వతాల గుండా ప్రవహిస్తూ ఏర్పరచిన లోయలను ఏమంటారు? జ. V ఆకారపు లోయలు

7. "V" ఆకారపు లోయలు ఏర్పడడం అనేది ఎక్కువగా ఏ హిమాలయ నదులలో కనిపిస్తుంది? జ. సింధూ, బ్రహ్మపుత్ర నదులలో

(వివరణ:- గంగా నదిలో కూడా “V” ఆకారపు లోయలు ఏర్పడతాయి. కాని సింధూ, బ్రహ్మపుత్ర నదులలో “V” ఆకారపు లోయలు ఎక్కువగా ఏర్పడతాయి)

8. హిమాలయ నదులను జీవనదులుగా ఎందుకు పిలుస్తారు ?
 జ. వర్షపాతం ద్వారా మరియు శిఖరాలపై ఉన్న మంచు కరగటం ద్వారా ఎప్పుడూ ఈ నదులలో నీళ్ళు ప్రవహించడం వలన

9. హిమాలయ నదులను జీవనదులని పిలుస్తారు. ఎందుకంటే
అవి భారతీయులకు జీవనాధారం; అవి సంవత్సరం పొడవునా ప్రవహిస్తాయి;
వ్యవసాయానికి ఉపకరిస్తాయి; అనేక ఉపనదులు వాటిలో కలుస్తాయి.
 జ. అవి సంవత్సరం పొడవునా ప్రవహిస్తాయి;

10. హిమాలయ నదులు జీవనదులని పిలువబడటానికి కారణం
ఇవి ద్వీపకల్ప పీఠభూమిలో జన్మించాయి; ఇవి సంవత్సరం పొడవునా ప్రవహించవు
ఇవి V ఆకారపు లోయలను ఏర్పరుస్తాయి; వర్షపాతం, మంచుతో వీటికి నీళ్ళు అందుతాయి.
 జ. వర్షపాతం, మంచుతో వీటికి నీళ్ళు అందుతాయి.

11. సింధూనది ఎక్కడ పుట్టింది? జ. టిబెట్ లోని మానససరోవరం దగ్గర కైలాస పర్వతాలలో
12. సింధూనది టిబెట్ గుండా ఏ దిశగా ప్రవహిస్తుంది? జ. వాయవ్య దిశ గా
13. సింధూనది భారతదేశంలోని ఏ ప్రాంతం గుండా ప్రవహిస్తుంది? జ. “లడఖ్” కేంద్రపాలిత ప్రాంతం గుండా
14. సింధూనది ఏ ఏ దేశాల గుండా ప్రవహిస్తుంది? జ. చైనా, భారతదేశం, పాకిస్తాన్
15. సింధూనది ఏ సముద్రంలో కలుస్తుంది? జ. అరేబియా సముద్రంలో
16. సింధూనదికి భారత దేశంలో ఉన్న ప్రధానమైన ఉపనదులేవి? జ. జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లేజ్
17. ఈ దిగున నదులలో సింధూనదికి ఉపనది కానిదేది?
సట్లేజ్; తీస్టా; రావి; చీనాబ్ జ. తీస్టా

18. సింధూ నదీ వ్యవస్థ భారత దేశంలోని ఏ ఏ ప్రాంతాలలో ప్రవహిస్తుంది?
 జ. కేంద్రపాలిత ప్రాంతాలైన లడఖ్, జమ్మూ అండ్ కాశ్మీర్, రాష్ట్రాలైన హిమాచల ప్రదేశ్, పంజాబ్ లలో ప్రవహిస్తుంది.
(వివరణ:- సింధూ నదీ వ్యవస్థ అంటే సింధూ నదీ, దాని ప్రధాన ఉపనదులు అని అర్థం)

19. క్రింద ఇవ్వబడిన నదులలో భిన్నమైనదానిని గుర్తించండి.
జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లేజ్ జ. బియాస్
(బియాస్ నది భారతదేశంలో మాత్రమే ప్రవహిస్తుంది. ఈ నది హిమాచల్ ప్రదేశ్ లో పుట్టి పంజాబ్ లో సట్లేజ్ నదిలో కలుస్తుంది. )

20. క్రింద ఇవ్వబడిన నదులలో భిన్నమైనదానిని గుర్తించండి.
జీలం, రావి, సట్లేజ్. చీనాబ్, జ. సట్లేజ్
(జీలం, చీనాబ్, రావి నదులు భారతదేశం, పాకిస్తాన్ లలో ప్రవహిస్తాయి. సట్లేజ్ చైనా, భారతదేశం, పాకిస్తాన్ లలో ప్రవహిస్తుంది.)

21. “భగీరథి” నది ఎక్కడ పుడుతుంది? జ. గంగోత్రి హిమానీ నదం దగ్గర (ఉత్తరాఖండ్)
22. “అలకనంద” నది ఎక్కడ పుడుతుంది? జ. సతప్ నాథ్ హిమానీ నదం దగ్గర (ఉత్తరాఖండ్)
23. సతప్ నాథ్ హిమానీ నదం ఎక్కడ ఉంది? జ. బదరీనాథ్ కి వాయవ్య దిశలో
24. “భగీరథి”, “అలకనంద” నదులు ఎక్కడ కలుస్తున్నాయి? జ. దేవప్రయాగ వద్ద (ఉతరాఖండ్)
25. ఏ రెండు నదుల కలయిక వల్ల గంగానది ఏర్పడింది? జ. “భగీరథి”, “అలకనంద” నదులు
26. రెండు నదుల కలయిక వల్ల ఏర్పడిన నది ఏది?
గంగా; యమునా; బ్రహ్మపుత్రా; సింధూ జ. గంగా

27. క్రింది వానిలో గంగా నది ఉపనది కానిది
సట్లెజ్; సోన్; యమున; గండక్ జ. సట్లెజ్

28. గంగానది పర్వతాలను వదిలి, మైదానంలోకి ఎక్కడ ప్రవేశిస్తుంది? జ.. హరిద్వార్ (ఉత్తరాఖండ్)
(వివరణ:- గంగా నది హరిద్వార్ వరకూ పర్వతాల గుండా ప్రవహిస్తుంది. హరిద్వార్ నుంచి మైదానం గుండా ప్రవహిస్తుంది)

29. హిమాలయాల్లో పుట్టి గంగా నదిలో కలిసే ఉపనదులలో ముఖ్యమైనవి ఏవి? జ. యమునా, గోమతి, గగ్గర, గండక్, కోసి
30. ద్వీపకల్ప పీఠభూమి లో పుట్టి యమునా నదిలో కలిసే ఉపనదులలో ముఖ్యమైనవి ఏవి? జ. చంబల్, సింద్, బేత్వా, కేన్
31. ద్వీపకల్ప పీఠభూమి లో పుట్టి గంగా నదిలో కలిసే ఉపనదులలో ముఖ్యమైనవి ఏవి? జ. తమ్సా, సోన్
32. గంగానది ఏ ఏ దేశాల గుండా ప్రవహిస్తుంది? జ. భారతదేశం, బంగ్లాదేశ్ ల గుండా
33. గంగానదిని బంగ్లాదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. పద్మా నది
34. గంగానది ఏ సముద్రంలో కలుస్తుంది? జ. బంగాళాఖాతంలో
35. గంగానది భారతదేశంలో ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్
36. బ్రహ్మపుత్ర నదిని టిబెట్ లో ఏమంటారు? జ. "**సాంగ్ పో**"
37. బ్రహ్మపుత్ర నది ఎక్కడ పుడుతుంది? జ. మానససరోవరం దగ్గర కైలాస పర్వతాలలోని "చెమ యుంగ్ డంగ్" హిమానీనదం దగ్గర
38. బ్రహ్మపుత్ర నది దక్షిణ టిబెట్ గుండా ఏ వైపుకు ప్రవహిస్తుంది? జ. తూర్పువైపుకు
39. బ్రహ్మపుత్ర నది జలప్రయాణానికి అనువుగా ఉండే వెడల్పైన నదిగా ఎక్కడ మారుతుంది? జ. లోట్సేత్సాంగ్ దగ్గర
40. బ్రహ్మపుత్ర నది టిబెట్ గుండా ప్రవహించి, భారతదేశంలోని ఏ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది? జ. అరుణాచల ప్రదేశ్ లోకి
41. బ్రహ్మపుత్ర నది అరుణాచల ప్రదేశ్ లోకి ప్రవేశించేటప్పుడు ఏ వైపుకు మలుపు తీసుకుంటుంది? జ. నైరుతి వైపు
42. బ్రహ్మపుత్ర నదిని అరుణాచల ప్రదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. సియాంగ్, దిహాంగ్ అనే రెండు పేర్లుతో పిలుస్తారు
43. అస్సాం లోయలోకి బ్రహ్మపుత్ర నది వచ్చినపుడు దానిలో కలిసే ఉపనదులేవి? జ. దిబంగ్, లోహిత్
44. బ్రహ్మపుత్ర నదిని బ్రహ్మపుత్ర నది గా ఎక్కడ పిలుస్తారు? జ. అస్సాం రాష్ట్రంలో
వివరణ: అస్సాం లోయలో బ్రహ్మపుత్రలో దిబంగ్, లోహిత్ ఉపనదులు కలిసిన తర్వాత నుండి దీనిని బ్రహ్మపుత్ర అని పిలుస్తారు
45. బ్రహ్మపుత్ర కి గల వివిధ పేర్లేవి? జ. సాంగ్ పో (టిబెట్ లో), సియాంగ్, దిహాంగ్ (అరుణాచలప్రదేశ్ లో) బ్రహ్మపుత్ర (అస్సాం లో)
46. బ్రహ్మపుత్ర నది భారతదేశంలోని ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. అరుణాచల్ ప్రదేశ్, అసోం
47. బ్రహ్మపుత్ర ఏ ఏ దేశాల గుండా ప్రవహిస్తుంది? జ. చైనా, భారతదేశం, బంగ్లాదేశ్ ల గుండా
48. బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. జమున
49. బంగ్లాదేశ్ లో పద్మా నది (గంగానది) లో, జమున నది (బ్రహ్మపుత్ర నది) కలిసిన తర్వాత దాని పేరేమిటి? జ. మేఘున
50. ఈ క్రిందివానిలో హిమాలయ నది కానిది.
గంగా; సింధు; బ్రహ్మపుత్ర; మహానది జ. మహానది
51. బంగాళాఖాతం లో కలిసే ద్వీపకల్ప నదులకు, అరేబియా సముద్రం లో కలిసే చిన్న నదులకు మధ్య "**జల విభాజక క్షేత్రం**" గా ఏవి ఉన్నాయి? జ. పశ్చిమ కనుమలు
(వివరణ:- పశ్చిమ కనుమలకు తూర్పు వైపున కొన్ని నదులు పుట్టి బంగాళాఖాతం లో కలుస్తాయి. పశ్చిమ కనుమలకు పడమర వైపున కొన్ని నదులు పుట్టి అరేబియా సముద్రం లో కలుస్తాయి. ఈ రెండు వైపులా పుట్టిన నదులను విభజించేది పశ్చిమ కనుమలు. ఇలా విభజించేదానినే జలవిభాజక క్షేత్రం అంటారు.)
52. నర్మదా, తపతి నదులు కాకుండా, ద్వీపకల్పనదులన్నీ ఏవైపు నుంచి ఏవైపుకి ప్రవహిస్తాయి? జ.పడమర నుంచి తూర్పువైపుకు
53. ద్వీపకల్పనదులలో ఏవి తూర్పు నుంచి పడమర వైపుకి ప్రవహిస్తాయి? జ. నర్మదా, తపతి నదులు
54. ద్వీపకల్ప నదులలో ఏవి గంగా నదీ వ్యవస్థకు చెందుతాయి? జ. చంబల్, సింద్, బేత్వా, కేన్, సోన్ నదులు
55. ద్వీపకల్ప నదులలో పెద్ద నది ఏది? జ. గోదావరి
56. క్రిందివాటిని పరిశీలించండి.
ఎ) ద్వీపకల్ప నదుల ప్రవాహమార్గం మారుతూ ఉంటుంది. బి) ద్వీపకల్ప నదులలో వక్రతలు (meanders) ఉండవు.
సి) ద్వీపకల్ప నదులలో సంవత్సరమంతా నీళ్ళు ఉండవు.
పై వాటిలో ఏది సరియైనది ?
ఎ) బి, సి లు మాత్రమే బి) ఎ, సి లు మాత్రమే సి) సి మాత్రమే డి) అన్నీ సరైనవే
జ. బి, సి లు మాత్రమే (వివరణ:- ద్వీపకల్ప నదుల ప్రవాహమార్గం మారాదు)
57. గోదావరి నది ఎక్కడ జన్మించింది? జ. మహారాష్ట్ర లోని నాసిక్ వద్ద గల త్రయంబకం పీఠభూమి వద్ద

58. గోదావరి నది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్
59. తూర్పుకి ప్రవహించే ద్వీపకల్ప నదులలో రెండవ పెద్ద నది ఏది? జ. కృష్ణా నది
60. కృష్ణా నది ఎక్కడ పుడుతుంది? జ. మహారాష్ట్ర లోని మహాబలేశ్వరం వద్ద
61. కృష్ణా నది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్
62. మహానది ఎక్కడ పుడుతుంది? జ. ఛత్తీస్ గఢ్ లోని సిహావా దగ్గర
63. మహానది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. ఛత్తీస్ గఢ్, ఒరిస్సా (ఒడిశా)
64. నర్మదా నది ఎక్కడ పుడుతుంది? జ. మధ్యప్రదేశ్ లోని అమర కంటక్ వద్ద
65. నర్మద నది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
66. తపతీ నది ఎక్కడ పుడుతుంది? జ. మధ్యప్రదేశ్ లోని ముల్తాయ్ వద్ద
67. తపతీ నది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
68. దక్షిణ భారత నదులు తూర్పువైపు ప్రవహించుటకు కారణం

బంగాళాఖాతం తూర్పున ఉండటం; అవి తూర్పు కనుమలలో ఉండటం

దక్కన్ పీఠభూమి తూర్పువైపుకు వాలి ఉండటం; అవి జీవనదులు కాకపోవడం

జ. దక్కన్ పీఠభూమి తూర్పువైపుకు వాలి ఉండటం;

69. వాటర్ షెడ్ అంటే ఏమిటి?

జ. ఒక ప్రాంతం లో పడిన వర్షపు నీరంతా వివిధ మార్గాల ద్వారా ఉదాహరణకు చిన్న చిన్న వాగుల ద్వారా ఒక నది లోకి వచ్చి చేరుతుంది. ఒక నదిలోకి ఎక్కడెక్కడి నుంచైతే నీరు వచ్చి చేరుతుందో, ఆ ప్రాంతమంతటినీ కలిపి వాటర్ షెడ్ అంటారు. సాధారణంగా చిన్న నదుల యొక్క పరీవాహక ప్రాంతాన్ని వాటర్ షెడ్ అంటారు.

70. అంతర్గత ప్రవాహాలు = __________ + ఉపరితల ప్రవాహం + భూగర్భ ప్రవాహం. జ. అవపాతం
71. బాహ్య ప్రవాహాలు = భాష్పీభవనం + ________+ ఉపరితల ప్రవాహాలు + భూగర్భ ప్రవాహాలు. జ. భాష్పోత్సేకం
72. నీటి వినియోగం లో సుస్థిరత అంటే ఏమిటి?

జ. భవిష్యత్ తరాలకు కూడా భూగర్భజలాలు అందుబాటులో ఉండగలిగేటట్లు, ప్రస్తుతం నీటిని వాడుకోవడం

73. తుంగభద్ర నది ఏ నదికి ఉపనది? జ. కృష్ణా నదికి
74. తుంగభద్ర నది ఎక్కడ పుడుతుంది? జ. కర్ణాటక రాష్ట్రం లోని పశ్చిమ కనుమలలో

(వివరణ:-తుంగ నది, భద్ర నది అనే రెండు నదులు కర్నాటక రాష్ట్రం లోని పశ్చిమ కనుమలలో పుట్టాయి. ఈ రెండు నదులు కర్నాటక రాష్ట్రం లోని కూడ్లి (Koodli) అనే ప్రదేశం వద్ద కలుస్తాయి. అక్కడి నుంచి దీనిని తుంగభద్ర నది అని పిలుస్తారు)

75. తుంగభద్ర నది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్
76. తుంగభద్ర నది కృష్ణానదిలో కలిసే చోటు ఏది? జ. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిలాలోని సంగమేశ్వరం వద్ద
77. తుంగభద్ర నది యొక్క మొత్తం పరీవాహక ప్రాంతం ఎంత? జ. 71,417 చదరపు కిలోమీటర్లు
78. తుంగభద్ర నది యొక్క మొత్తం పరీవాహక ప్రాంతం లో ఎంత కర్ణాటక లో ఉంది? జ. 57,671 చదరపు కిలోమీటర్లు
79. 50 సంవత్సరాల క్రితం తుంగభద్ర ఆనకట్ట సామర్థ్యం ఎంత? జ. 376.6 కోట్ల ఘనపు మీటర్లు (3,766 మిలియన్ క్యూబిక్ మీ.)
80. ఇప్పుడు తుంగభద్ర ఆనకట్ట సామర్థ్యం ఎంత మేర తగ్గిపోయింది? జ. 84.9 కోట్ల ఘనపు మీటర్లు (849 మిలియన్ క్యూ. మీ.)
81. ప్రస్తుతం తుంగభద్ర ఆనకట్ట సామర్థ్యం ఎంత? జ. 291.7 కోట్ల ఘనపు మీటర్లు (2917 మిలియన్ క్యూ. మీ.)
82. తుంగభద్ర ఆనకట్ట తన నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోవటానికి గల కారణం

సరిపడినంత వర్షపాతం లేకపోవడం; రిజర్వాయర్ నిర్వహణ సక్రమంగా ఉండటం

పూడిక చేరడం; పైవేవీ కాదు. జ. పూడిక చేరడం

83. మొదటి జత లోని అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

కుద్రేముఖ్ : ఇనుప గనులు : : శాండూర్ : ? జ. మాంగనీసు గనులు

84. తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతంలో ఎన్ని పారిశ్రామిక సంస్థలు ఉన్నాయి? జ. 27భారీ, 2543 చిన్న పారిశ్రామిక సంస్థలు
85. ఎప్పటి నుంచి పరిశ్రమలు శుద్ధి చేసిన జలాలను మాత్రమే నదిలోకి వదలాలి అనే చట్టాలను ప్రభుత్వం చేసింది?

 జ. 1984 లో నదిలోకి వదిలిన బెల్లపు మడ్డి వల్ల పెద్ద ఎత్తున చేపలు చనిపోవటంతో ప్రజలు ఆందోళన చేసినప్పటినుండి

86. "రాలేగావ్ సిద్ధి" అనే గ్రామం ఎక్కడ ఉంది? జ. మహారాష్ట్ర లోని అహమ్మద్ నగర్ జిల్లాలో

87. "అన్నా హజారే" అనే వ్యక్తి ఏ గ్రామానికి సర్పంచ్ గా ఉండేవారు? జ. "రాలేగావ్ సిద్ధి" గ్రామానికి

88. "రాలేగావ్ సిద్ధి" గ్రామ అభివృద్ధికి కారణమైన నాలుగు నిషేధాలు ఏవి?

జ. చెట్లను నరకడం నిషేధం (కుర్హద్ బంది ); పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం (చరాయి బంది);

మత్తుపానీయాల నిషేధం (నస్ బంది); అధిక సంతానం నిషేధం (నషా బంది)

89. మహారాష్ట్రలోని ఆదర్శ గ్రామ యోజన లోని నాలుగు నిషేదాలలో "నషా బంది" అనేది

అధిక సంతానం నిషేధం; మత్తుపానీయాల నిషేధం

చెట్లను నరకడం నిషేధం పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం

జ. అధిక సంతానం నిషేధం

90. నస్ బంది అనగా

అధిక సంతానం నిషేధం; పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం

మత్తుపానీయాల నిషేధం చెట్లను నరకడం నిషేధం

జ. మత్తుపానీయాల నిషేధం

91. "ఆదర్శ గ్రామ పథకం" ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టబడింది? జ. మహారాష్ట్ర లో

92. "ఆదర్శ గ్రామ పథకం" కి ప్రేరణ కలిగించిన అంశమేది?

జ. "రాలేగావ్ సిద్ధి" లో నాలుగు నిషేధాలను విజయవంతంగా అమలు చేయడం వలన జరిగిన అభివృద్ధి

93. "హివారే బజార్" అనే గ్రామం ఎక్కడ ఉంది? జ. మహారాష్ట్ర లోని అహమ్మద్ నగర్ జిల్లాలో

94. మహారాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామ పథకం కింద ఏ గ్రామాన్ని ఎంపిక చేసింది? జ. హివారే బజార్ గ్రామాన్ని

95. మహారాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన ఆదర్శ గ్రామ పథకం ఉద్దేశం ఏమిటి? జ. గ్రామ పరీవాహక, సమగ్రాభివృద్ధి

96. మహారాష్ట్ర, గోవాల లో విస్తరించి ఉన్న తీరప్రాంతాన్ని ఏమంటారు? జ. కొంకణ తీర ప్రాంతం

97. పశ్చిమ కనుమలకు గల మరొక పేరేమిటి? జ. సహ్యాద్రి పర్వత శ్రేణి

98. అహమ్మద్ నగర్ జిల్లా ఏ పర్వత శ్రేణికి వర్షచ్ఛాయా ప్రాంతం లో ఉంది? జ. సహ్యాద్రి పర్వత శ్రేణికి

99. అహమ్మద్ నగర్ జిల్లా కరువు పీడిత ప్రాంతం గా ఉండడానికి కారణం ఏమిటి? జ. వర్షపాతం తక్కువగా ఉండడం

100. అహమ్మద్ నగర్ జిల్లా లో సాంవత్సరిక వర్షపాతం ఎంత? జ. 400 మి.మీ.

101. కొండవాలుల్లో నేలకోతకు గురికాకుండా ఉండడం కోసం హివారేబజార్ లో ఏమి చేసారు?

జ. వరస సమతల కందకాలు తవ్వారు

102. CCTs ని విస్తరించండి. జ. Continuous Contour Trenches (వరస సమతల కందకాలు)

103. హివారేబజార్ లో చేసిన కార్యక్రమాలకు సంబంధించి సరికానిది ఏది?

సాగునీటికి బోరుబావులు తవ్వటం నిషేధించారు; మంచినీళ్ళకోసం బోరుబావులు తవ్వటం నిషేధించారు

చెరకు, అరటి వంటి పంటలను సాగు చేయటం నిషేధించారు; బయటివాళ్లకు భూమి అమ్మటం నిషేదించారు.

జ. మంచినీళ్ళకోసం బోరుబావులు తవ్వటం నిషేధించారు (సరియైనది:- మంచినీళ్ళకోసం బోరుబావులు తవ్వుకోవచ్చు)

104. నీటిని అధికంగా తీసుకొనే పంటలు ఏవి?

మొక్కజొన్న; సజ్జ; చెరకు; జొన్న; అరటి జ. చెరకు, అరటి

105. హివారేబజార్ లో "ఆదర్శ గ్రామ పథకం" అమలు చేయడం వలన కలగని ఫలితమేది?

వేసవిలో నీళ్ళు అందే భూమి 7 హెక్టార్ల నుంచి 72 హెక్టార్లకు పెరిగింది; గతంలో కంటే పంటల వైవిధ్యత తగ్గింది.

రోజుకి పాల ఉత్పత్తి 140 లీటర్ల నుంచి 3,000 లీటర్లకు పెరిగింది; ఉత్పాదకత (పంట దిగుబడి) పెరిగింది.

జ. గతంలో కంటే పంటల వైవిధ్యత తగ్గింది. (సరియనది:- గతంలో కంటే పంటల వైవిధ్యత పెరిగింది)

106. హివారేబజార్ లో "సజ్జ" పంటను ఏ పంటకాలపు పంటగా పండిస్తున్నారు? జ. ఖరీఫ్

107. హివారేబజార్ లో "జొన్న" పంటను ఏ పంటకాలపు పంటగా పండిస్తున్నారు? జ. రబీ

108. హివారేబజార్ లో "కూరగాయలను" పంటను ఏ పంటకాలపు పంటగా పండిస్తున్నారు? జ. జయాద్

109. ప్రస్తుతం ప్రజలకు ఏది ప్రధానమైన నీటి వనరుగా ఉంది? జ. భూగర్భ జలం

110. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలలో ఉన్న లోపం ఏమిటి?
జ. భూమి హక్కుకీ, భూగర్భ జలాలపై హక్కుకీ సంబంధం కలపటం.

111. భవిష్యత్ తరాలకు నీరు అందించాలన్నా, ప్రజలందరికీ నీరు అందుబాటులో ఉండాలన్నా ఏమి చేయాలి?
జ. నీటిని ప్రజలందరికీ చెందిన ఉమ్మడి వనరుగా పరిగణించాలి. భూమి మీద హక్కుకి, భూగర్భ జలాల మీద హక్కుకి సంబంధం లేకుండా చేయాలి.

112. భవిష్యత్ తరాలకు నీటిని అందించాల్సిన దృష్ట్యా
జలవనరులను ప్రైవేటు ఆస్తిగా పరిగణించాలి; లోతైన బోరుబావులను త్రవ్వవలెను;
నీటిని అధికంగా తీసుకునే పంటలు వేయాలి. జలవనరులను ఉమ్మడివనరుగా పరిగణించాలి.
జ. జలవనరులను ఉమ్మడివనరుగా పరిగణించాలి.

113. పెరుమట్టి అనే గ్రామ పంచాయితీ ఏ రాష్ట్రం లో ఉంది? జ. కేరళ లో

114. కోకా కోలా కంపెనీకి భూగర్భజలాలను వాడుకోవటానికి మొదట్లో ఎవరు లైసెన్సు ఇచ్చారు?
జ. "పెరుమట్టి గ్రామ పంచాయితీ"

115. పెరుమట్టి గ్రామ పంచాయితీ లో నీరు కలుషితమైపోవడానికి కారణమేమిటి? జ. కోకా కోలా కంపెనీ చేపట్టిన పనుల వలన

116. పెరుమట్టి గ్రామ పంచాయితీ లోని నీరు తాగటానికి అనువైనవి కాదని ఎవరు నిర్ణయించారు? జ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

117. పెరుమట్టి గ్రామ పంచాయితీ తను కోకా కోలా కంపెనీకి ఇచ్చిన లైసెన్సును ఎప్పుడు రద్దు చేసింది? జ. 2003 లో

118. కోకా కోలా కంపెనీ ఏ కోర్టులో కేసు వేసింది? జ. కేరళ హై కోర్టులో

119. 2014 నాటికి కోకా కోలా కంపెనీ కేసు యొక్క స్థితి ఏమిటి? జ. సుప్రీం కోర్టు విచారణ లో ఉంది

120. "ప్రజా ఆస్తి" లేదా "ప్రజా వనరు" గా వేటిని పరిగణించాలి? జ. రోడ్లు, నదులు, ఉద్యానవనాలు, అంతర్జాలం

121. క్రిందివానిలో జలసంరక్షణకు తోడ్పడే చర్య
అనుమతిలేనిదే సాగునీటి కోసం బోరువావులు త్రవ్వరాదు; నీరు అధికంగా అవసరమయ్యే పంటలు పండించరాదు;
త్రాగు, సాగు నీటిని పొదుపుగా వాడాలి; పై వన్నీ
జ. పై వన్నీ

# 6. ప్రజలు

1. జనగణన అంటే ఏమిటి?
జ. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయటాన్నే జనగణన అంటారు.
2. భారతదేశంలో జనగణన ను ఎన్ని సంవత్సరాలకు ఒకసారి చేపడతారు? జ. 10 సంవత్సరాలకు
3. భారతదేశంలో జనగణన ను నిర్వహించే సంస్థ ఏది? జ. సెన్సస్ ఆఫ్ ఇండియా
4. సెన్సస్ ఆఫ్ ఇండియా అనేది
రాష్ట్ర ప్రభుత్వ సంస్థ; అంతర్జాతీయ సంస్థ; కేంద్ర ప్రభుత్వ సంస్థ; బహుళజాతి సంస్థ జ. కేంద్ర ప్రభుత్వ సంస్థ
5. భారతదేశంలో మొదటి జనగణన ఎప్పుడు జరిగింది? జ. 1872 లో
6. భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణన ఎప్పుడు జరిగింది? జ. 1881 లో
7. చివరిసారిగా సెన్సస్ (జనగణన) ఎప్పుడు జరిగింది? జ. 2011 లో
8. రాబోయే సెన్సస్ (జనగణన) ఎప్పుడు జరుగుతాది? జ. 2021 లో
9. 2011 సెన్సస్ (జనగణన) ప్రకారం భారత దేశ జనాభా ఎంత? జ. 121, 05, 69, 573 (1210, 569, 573)
10. 2011 సెన్సస్ (జనగణన) ప్రకారం పురుషులు ఎంతమంది? జ. 62, 31, 21, 843 (623, 121, 843)
11. 2011 సెన్సస్ (జనగణన) ప్రకారం స్త్రీ జనాభా ఎంత? జ. 58, 74, 47, 730 (587, 447, 730)
12. జనాభా కు సంబంధించి ఏది అత్యంత మౌలికమైన లక్షణం? జ. జనాభాలో ఉన్న వివిధ వయస్సుల వారు

13. జనాభా సామాజిక ఆర్థిక నిర్మాణాన్ని ప్రధానంగా ఏవి నిర్ణయిస్తాయి?
జ. పిల్లలు, పనిచేసే వయస్సు, వృద్ధులు అనే వర్గీకరణలలో ఉన్న ప్రజల సంఖ్య, శాతం
14. జనగణన జనాభాను వయస్సు ప్రాతిపదికగా ఎన్ని వర్గాలుగా విభజించింది? అవి ఏవి?
 జ. మూడు వర్గాలుగా విభజించింది. అవి 1. పిల్లలు 2. పనిచేసే వయస్సు 3. వృద్ధులు
15. ఎన్ని సంవత్సరాలలోపు వారిని “పిల్లలు” గా జనగణన వర్గీకరించింది? జ. 15 సంవత్సరాలలోపు
16. జనగణన వర్గీకరణ ప్రకారం “పని చేసే వయస్సు” లో ఏ వయస్సు వారు ఉంటారు? జ. 15-59 సంవత్సరాల వారు
17. ఎన్ని సంవత్సరాలు దాటిన వారిని “వృద్ధులు” గా జనగణన వర్గీకరించింది? జ. 59 సంవత్సరాలు దాటిని వారిని
18. సొంత ఆదాయం కలిగి ఉండని వర్గం ఏది? జ. పిల్లలు
19. కుటుంబ సంరక్షణ అవసరమైన వర్గం ఏది? జ. పిల్లలు
20. గౌరవ ప్రదమైన ఆదాయం, ఉద్యోగ భద్రత కోరుకునే వర్గం ఏది? జ. “పని చేసే వయస్సు” వర్గం
21. పునరుత్పత్తి వయస్సు లో ఉన్న వర్గం ఏది? జ. “పని చేసే వయస్సు” వర్గం
22. పిల్లలు, వృద్ధులు చాలా సందర్భాలలో ఏ వర్గం వారిపై ఆధారపడతారు? జ. “పని చేసే వయస్సు” వర్గం వారిపై
23. వైద్య ఖర్చులు చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న వర్గం ఏది? జ. వృద్ధులు’
24. “పిల్లలు” కి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలేవి? జ. మధ్యాహ్న బోజన పథకం, అంగన్ వాడీ కార్యక్రమం
25. జనాభా లో ప్రతి వెయ్యిమంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియచేసే దాన్ని ఏమంటారు? జ. లింగ నిష్పత్తి
26. ఒక సమాజంలో, ఒక నిర్దిష్ట కాలంలో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ఎంత ఉందో తెలుసుకోవటానికి ఉపయోగపడే ముఖ్యమైన సామాజిక సూచిక ఏది? జ. లింగ నిష్పత్తి
27. “లింగ నిష్పత్తి” లేదా “స్త్రీ, పురుష నిష్పత్తి” దేనిని తెలియజేస్తుంది?
 జ. ఒక సమాజంలో “స్త్రీ, పురుషుల మధ్య గల సమానత్వ స్థాయిని” లేదా “స్త్రీల పట్ల ఉన్న వివక్షతను” తెలియచేస్తుంది.
28. భారతదేశంలో ఎప్పుడూ పురుషుల కంటే స్త్రీల సంఖ్య ______ ఉంది. జ. తక్కువగానే
29. భారతదేశంలో ఎప్పుడూ స్త్రీల కంటే పురుషుల సంఖ్య ______ ఉంది. జ. ఎక్కువగానే
30. బాలికలు ఏ విషయాల్లో వివక్షత గురి అవుతున్నారు? జ. పోషకాహారం, శిశు సంరక్షణ, విద్య, వైద్యం
31. ఒకే పరిస్థితులు ఉంటే మగపిల్లల కంటే ఆడపిల్లలు ఎక్కువ మనగలుగుతారని ఏ విధంగా తెలిసింది? జ.వైద్య పరిశోధనల ద్వారా
32. భారతదేశంలో ప్రతి 100 మంది మగపిల్లలకు ఎంతమంది ఆడపిల్లలు పుడుతున్నారు? జ. 103 మంది
33. 0-5 వయస్సులో మగ పిల్లలు కంటే ఆడపిల్లలు ఎక్కవగా చనిపోవడానికి కారణం ఏమిటి?
జ. పోషణ, సంరక్షణ లలో ఆడపిల్లలు వివక్షతకు గురిఅవుతున్నారు కాబట్టి
34. అమెరికా లో లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 1050
(గమనిక: లింగ నిష్పత్తి లో ఎప్పుడూ మొదటి సంఖ్య పురుషులను, తరువాతి సంఖ్య స్త్రీలను సూచిస్తుంది)
క్రింది రాష్ట్రాల లింగ నిష్పత్తులను పరిశీలించండి.
హర్యానా – 1000 : 879; పంజాబ్ - 1000 : 895; ఆంధ్రప్రదేశ్ - 1000 : 993; కేరళ - 1000 : 1034
35. లింగ నిష్పత్తి మెరుగ్గా ఉన్న రాష్ట్రమేది? జ. కేరళ
36. లింగ వివక్షత తక్కువగా ఉన్న రాష్ట్రమేది? జ. కేరళ
37. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రమేది? జ. హర్యానా
38. ఏ రాష్ట్రంలో స్త్రీల కు సమానత్వం, సమాన అవకాశాలు కలిస్తున్నారు? జ. కేరళ
39. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారు? జ. 933 మంది
40. ఏ రాష్ట్రంలో స్త్రీల పట్ల వివక్షత ఎక్కువగా ఉంది? జ. హర్యానా
41. లింగ నిష్పత్తి అసమానంగా ఉండడానికి కారణం ఏమిటి? జ. స్త్రీల పట్ల వివక్షతతో వ్యవహరించడం
42. లింగ నిష్పత్తి మెరుగ్గా ఉండడానికి కారణం ఏమిటి? జ. స్త్రీల కు సమానత్వం, సమాన అవకాశాలు కల్పించడం
43. లింగ వివక్షత కు ఒక ఉదాహరణ ఇవ్వండి. జ. ఆడపిల్ల కంటే మగ పిల్లవాడు పుట్టాలని కోరుకోవడం
44. లింగ వివక్షత అనగా .........

స్త్రీలు మరియు పురుషులు; స్త్రీలు మాత్రమే; పురుషులు మాత్రమే; స్త్రీలను అసమానంగా చూడడం

జ. స్త్రీలను అసమానంగా చూడడం

45. ఆడపిల్లల పట్ల "నిశ్శబ్ద హింస" అంటే ఏమిటి?

జ. మగపిల్లలకు ఇచ్చే సంరక్షణ, శ్రద్ధల తో పోలిస్తే ఆడపిల్లల ఆరోగ్యం, జబ్బుల గురించి పట్టించుకోకపోవడం

46. ఆడ శిశువుల భ్రూణ హత్య అంటే ఏమిటి? జ. గర్భంలో ఉన్న ఆడ శిశువును హత్య చేయడం

47. మహిళల పట్ల వివక్షతను తగ్గించటానికి ఉపయోగపడే బలమైన శక్తి ఏది? జ. మహిళల చదువు

48. ఎవరిని అక్షరాస్యులుగా పరిగణిస్తారు? జ. 7 ఏళ్ళు పైన ఉండి ఏ భాషలోనైనా అర్ధవంతంగా చదవడం, రాయడం వచ్చిన వారిని

49. అక్షరాస్యత శాతం అంచనాకు పిల్లలకు నిర్ధారించిన వయస్సు ఎంత? జ. 7 సంవత్సరాలు

50. ఒక దేశం యొక్క అక్షరాస్యతను లెక్కించడానికి ఈ వయస్కులు పరిగణనలోకి తీసుకోబడరు.

7 సం.లు - ఆ పైన; 9 సం.లు - ఆ పైన; 0-6 సం.లు; 14 సం.లు - ఆ పైన; జ. 0-6 సం.లు

51. సామజిక, ఆర్ధిక ప్రగతికి కీలకమైనది ఏది? జ. అక్షరాస్యత

52. 1947 లో అక్షరాస్యతా శతం ఎంత? జ. 12%

53. 2001 లో అక్షరాస్యతా శతం ఎంత? జ. 64.84%

54. 2011 లో అక్షరాస్యతా శతం ఎంత? జ. 74.04%

55. 2011 లో పురుషుల అక్షరాస్యతా శతం ఎంత? జ. 82.14%

56. 2011 లో స్త్రీల అక్షరాస్యతా శతం ఎంత? జ. 65.46%

57. శ్రామిక జనాభా అని ఏ వయస్సు సమూహాన్ని అంటారు? జ. 15 నుండి 59 సంవత్సరాలు

58. శ్రామిక జనాభా ను భారత జనాభా గణన ఎన్ని భాగాలుగా వర్గీకరించింది? జ. నాలుగు భాగాలుగా

జనగణన-2011 ప్రకారం వివిధ పనులు చేసేవారి వివరాలు

| పనిచేసేవారు | పనిచేసే వారి శాతం |
|---|---|
| రైతులు | 25 |
| వ్యవసాయకూలీలు | 30 |
| గృహ సంబంధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు | 04 |
| ఇతర పనులు చేసేవారు | 41 |

59. వ్యవసాయ రంగం లో పనిచేసున్నవారి శాతం ఎంత? జ. 55%

60. జనగణన ఇచ్చిన నిర్వచనం ప్రకారం రైతులు అంటే ఎవరు?

జ. సొంత భూమిని లేదా కౌలుకు తీసుకున్న భూమిని సాగుచేస్తున్న వారు

61. వ్యవసాయ కూలీలు అంటే ఎవరు? జ. ఇతరుల వ్యవసాయ భూములలో కూలికి పనిచేసే వారు

62. గృహ సంబంధ మరియు చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేసే వారి శాతం ఎంత? జ. 4 %

(వివరణ:- గృహ సంబంధ పరిశ్రమలలోను, రైసు మిల్లలలోను, బీడీలు చుట్టేవారిగాను, కుండలు తయారుచేయడం, బుట్టలు, బట్టలు అల్లడం, పాదరక్షలు తయారుచేయడం, అగ్గిపుల్లలు, బొమ్మల తయారీ మొదలైన చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసేవారు 4 శాతంగా ఉన్నారు)

63. ఇతర పనులు చేసేవారు కింద ఎవరు వస్తారు? జ. ఫ్యాక్టరీలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, రోజు కూలీలు, ఇతర వృత్తుల వారు

64. జనాభా అంశాలు మారుతూ ఉండడానికి కారణమైన మూడు ప్రక్రియలేవి? జ. 1. జననాలు 2. మరణాలు 3. వలసలు

65. జనాభా లో మార్పు అంటే ఏమిటి?

జ. ఒక దేశంలో లేదా ప్రాంతంలో ఒక నిర్దిష్ట కాలంలో ఉదాహరణకు పది సంవత్సరాలలో ప్రజల సంఖ్యలో మార్పుని జనాభాలో మార్పు అంటారు.

66. జనాభా మార్పు (అంకెలలో) = (తరువాతి కాలం నాటి జనాభా) – (?) జ. ముందు కాలం నాటి జనాభా

67. భారత దేశంలో ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరం పెరుగుతోంది? జ. 1931 నుండి

68. జనాబా పెరగడానికి కారణమేమిటి? జ. మరణాల కంటే జననాలు ఎక్కువగా ఉండడం
69. ఒక ప్రాంతంలో జనాభాలో మార్పు = (జననాల సంఖ్య+ప్రాంతంలోకి వలస వచ్చిన వాళ్ళ సంఖ్య) – ( _________ + ప్రాంతం నుంచి బయటకు వలస వెళ్ళిన వాళ్ళ సంఖ్య) జ. మరణాల సంఖ్య
70. జననాల రేటు అంటే ఏమిటి??
జ. ఒక సంవత్సరంలో వెయ్యి మంది జనాభాకి ఎంత మంది సజీవ పిల్లలు పుట్టారో దానిని జననాల రేటు అంటారు.
71. మరణాల రేటు అంటే ఏమిటి? జ. ఒక సంవత్సరంలో ప్రతి వెయ్యి మందికి చనిపోయిన వాళ్ళ సంఖ్య
72. 1992 లో భారత దేశంలో జననాల రేటు ఎంత? జ. 29
(వివరణ:- 1992 లో దేశంలో ప్రతి వెయ్యి మంది జనాభాకి 29 జననాలు ఉన్నాయని అర్థం)
73. 1992 లో భారత దేశంలో మరణాల రేటు ఎంత? జ. 10
(వివరణ:- 1992 సంవత్సరానికి అప్పటి జనాభాలో ప్రతి వెయ్యి మందికి 10 మంది చనిపోయారని అర్థం)
74. 1992 సంవత్సరంలో ప్రతి వెయ్యిమందికి ఎంత మంది అదనంగా చేరారు? జ. 19 మంది
(వివరణ:-జననాల రేటు – మరణాల రేటు అంటే 29 – 10 = 19)
75. 1992 లో జనాభా ఎంత శాతం పెరిగింది? జ.. 1.9%
(వివరణ:- 1000 మందికి 19 మంది పెరిగితే 100 మందికి 1.9 పెరిగినట్టు)
76. మరణాల శాతం తగ్గడానికి కారణం కానిది
కరువు సహాయక చర్యలు చేపట్టక పోవడం; అంటురోగాలను నియంత్రించడం;
మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం; మెరుగైన చౌక ధరల దుకాణాల నిర్వహణ
జ. కరువు సహాయక చర్యలు చేపట్టక పోవడం (సరియైనది:- కరువు సహాయక చర్యలు చేపట్టడం)
77. దంపతులు ఎంతమంది పిల్లల్ని కావాలనుకుంటున్నారు అనేదానిని ప్రభావితం చేయని అంశం
పుట్టిన పిల్లల్లో ఎంతమంది బతుకుతారు; ప్రజలకు ఉండే సామాజిక భద్రత;
సమాజంలో మగ పిల్లవాడికి ఉన్న ప్రాధాన్యత పై వేవీ కాదు జ. పై వేవీ కాదు
(అంటే పై మూడు అంశాలూ దంపతులు ఎంతమంది పిల్లల్ని కావాలనుకుంటున్నారు అనేదానిని ప్రభావితం చేస్తాయి.)

భారతదేశ జనాభా పెరుగుదల స్వరూపం

| సంవత్సరం | మొత్తం జనాభా (మిలియన్లలో) | జనాభా పెరుగుదల వృద్ధి శాతం | దశాబ్ద కాలంలో మార్పు శాతం |
|---|---|---|---|
| 1951 | 361 | --- | ----- |
| 1961 | 439 | 78 | 21.61% |
| 1971 | 548 | 109 | 24.83% |
| 1981 | 683 | 135 | 24.64% |
| 1991 | 846 | 163 | 23.87% |
| 2001 | 1029 | 183 | 21.63% |
| 2011 | 1210 | 181 | 17.59% |

78. పై పట్టికను పరిశీలించి, ఎప్పటి నుండి జననాల శాతం తగ్గుతుందో చెప్పండి. జ.1981 నుండి
79. కింది వాక్యాలను పరిశీలించండి.
ఎ) భారతదేశంలో జననాల శాతం తగ్గుతోంది.
బి) భారతదేశంలో జనాభా పెరుగుతోంది.
పై వాక్యాలలో సరైనదేది?
ఎ) ఎ మాత్రమే బి) బి మాత్రమే సి) ఎ మరియు బి డి) రెండూ కావు జ. ఎ మరియ బి
(జననాల శాతం తగ్గుతోంది అంటే జనాభా తగ్గుతోంది అని అర్థం కాదు. జనాభా పెరగడం తగ్గుతోంది అని అర్థం)
80. 2001 – 2011 దశాబ్ద కాలంలో జనాభా వృద్ధి శాతం ఎంత? జ. 17.59%
81. 2001 – 2011 దశాబ్ద కాలంలో జనాభా ఎంత పెరిగింది? జ. సుమారు 18.1 కోట్లు(181 మిలియన్లు)
(2001లో జనాభా సుమారు 102.9 కోట్లు (1029 మ్లియన్లు); 2011 లో జనాభా సుమారు121 కోట్లు (1210 మిలియన్లు) )
82. ఫెర్టిలిటీ శాతం అంటే ఏమిటి?

జ. ఒక మహిళ పునరుత్పత్తి వయస్సు చివరి వరకూ జీవించి ఉండి, ప్రస్తుత తీరు ప్రకారం పిల్లలను కంటే పుట్టే మొత్తం పిల్లలను ఫెర్టిలిటీ శాతం అంటారు.

83. భారతదేశంలో ఫెర్టిలిటీ రేటు 1961 నుండి 2011 వరకూ .....

క్రమంగా పెరుగుతూ ఉంది; క్రమంగా తగ్గుతూ ఉంది; మార్పులేదు; పెరుగుతూ, తగ్గుతూ ఉంది.

జ. క్రమంగా తగ్గుతూ ఉంది

84. భారతదేశ ఫెర్టిలిటీ శాతం ఎంత? జ. 2.7 శాతం

85. ఆంధ్రప్రదేశ్ ఫెర్టిలిటీ శాతం ఎంత? జ. 1.9 శాతం

86. వలస వెళ్ళే ప్రాంతాన్ని బట్టి వలసలు ఎన్ని రకాలు? జ. రెండు రకాలు 1. అంతర్గత వలసలు, 2. అంతర్జాతీయ వలసలు

87. ఏ రకపు వలసల వల్ల దేశ జనాభా మారదు కానీ దేశంలోని జనభాతీరు, విస్తరణలు మారుతాయి? జ. అంతర్గత వలసలు

88. జనాభా విస్తరణ ను తెలియజేసే అంశం ఏది? జ. జన సాంద్రత

89. జనసాంద్రత అనగా .........

జనాభా పెరుగుదల; మొత్తం జనాభా; నిర్దిష్ట వైశాల్యంలో గల ప్రజల సంఖ్య; అల్ప జనాభా

జ. నిర్దిష్ట వైశాల్యంలో గల ప్రజల సంఖ్య

90. జన సాంద్రత అంటే ఏమిటి?

జ. ఒక ప్రాంత జనాభా ను ఆ ప్రాంత వైశాల్యం తో భాగిస్తే వచ్చే దానిని జన సాంద్రత అంటారు.

91. జన సాంద్రత ను ఎంత వైశాల్యానికి తెలియజేస్తారు? జ. చదరపు కిలోమీటరు కి

92. 2011 జనగణన ప్రకారం భారతదేశ జన సాంద్రత ఎంత? జ. 382

(వివరణ:- భారతదేశంలో ప్రతి చదరపు కిలోమీతరుకి 382 మంది ఉన్నారని అర్థం. భారతదేశ జనాభా ను భారతదేశ వైశాల్యంతో భాగిస్తే ఇది వస్తుంది)

93. అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రమేది? జ. బీహార్

94. అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రమేది? జ. అరుణాచల్ ప్రదేశ్

95. 2011 జనగణన ప్రకారం బీహార్ రాష్ట్ర జన సాంద్రత ఎంత? జ. 1106

96. 2011 జనగణన ప్రకారం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర జన సాంద్రత ఎంత? జ. 17

97. అరుణాచల్ ప్రదేశ్ లో తక్కువ జనసాంద్రత ఉండడానికి కారణమేమిటి? జ. భూభాగంలో ఎక్కువగా కొండలు ఉండడం

98. బీహార్ లో ఎక్కువ జనసాంద్రత ఉండడానికి కారణమేమిటి?

జ. గంగానది ప్రవహిస్తున్న కారణంగా బీహార్ లో సారవంతమైన నేల, సాగునీటి సౌకర్యం ఉండడం వలన జనసాంద్రత ఎక్కువ.

99. తక్కువ జనసాంద్రతకు కారణం కానిది

భూభాగం కొండలు, రాళ్ళతో కూడి ఉండడం; వర్షపాతం తక్కువగా ఉండడం;

నిస్సారమైన నేలలు; చదునైన మైదానాలు జ. చదునైన మైదానాలు

(వివరణ:- మైదానాలలో ప్రజలు ఎక్కువగా జీవిస్తారు. కాబట్టి మైదానాలలో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది)

100. 2011 సెన్సస్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో ఆత్యధిక జనసాంద్రత గల జిల్లా ఏది? జ. కృష్ణా (519 మంది చ.కి.మీ.కి)

101. 2011 సెన్సస్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో ఆత్యల్ప జనసాంద్రత గల జిల్లా ఏది? జ. వై.యస్.ఆర్. కడప (188 చ.కి.మీ.కి)

102. 2011 సెన్సస్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో "దేశ జనసాంద్రత" కంటే ఎక్కువ జనసాంద్రత గల జిల్లాలెన్ని? జ. 6 జిల్లాలు

(కృష్ణా-519; పశ్చిమగోదావరి-508; తూర్పుగోదావరి-477; శ్రీకాకుళం-462; గుంటూరు-429; విశాఖపట్నం-384)

103. 2011 సెన్సస్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో "దేశ జనసాంద్రత" కంటే తక్కువ జనసాంద్రత గల జిల్లాలెన్ని? జ. 7 జిల్లాలు

(విజయనగరం-358; చిత్తూరు-275; కర్నూలు-229; నెల్లూరు-227; అనంతపురం-213; ప్రకాశం-192; కడప-188)

104. ఒక రాష్ట్ర జన సాంద్రతను ప్రభావితం చేసేవి .......

వైశాల్యం - ప్రజల సంఖ్య; సహజవనరులు – వైశాల్యం;

ప్రజలు – సహజవనరులు; సహజవనరులు- వస్తూత్పత్తి జ. వైశాల్యం - ప్రజల సంఖ్య

# 7.ప్రజలు – నివాసప్రాంతాలు

1. నివాస ప్రాంతం అంటే ఏమిటి?
   జ. ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతినే నివాస ప్రాంతం అంటారు.
2. సిమ్లా పట్టణం ఎంతమంది జనాభాకి ఉద్దేశించినది? జ. 25,000 మంది జనాభాకి
3. సిమ్లా పట్టణం లో ప్రస్తుతం ఎంతమంది జనాభా ఉంటున్నారు? జ. రెండు లక్షల మంది జనాభా
4. నుబ్రా లోయ ఎక్కడ ఉంది? జ. లడఖ్ కేంద్రపాలిత ప్రాంతంలో
5. తొలిమానవులు ఏ విధంగా ఆహారాన్ని సమకూర్చుకొనేవారు? జ. వేట, సేకరణ ద్వారా
6. తొలిమానవులు ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి ప్రయాణం చేస్తూ వేట, సేకరణ చేసేవారు కాబట్టి వీరిని ఏమని పిలిచేవారు?
   జ. సంచార జీవులు
7. తొలిమానవులు వేటితో చేసిన పరికరాలను ఉపయోగించేవారు? జ. రాళ్ళతో చేసిన పరికరాలను
8. మానవులు ఎన్ని సంవత్సరాలపాటు వేట-సేకరణ ద్వారా జీవించారు? జ. సుమారు 2 లక్షల సంవత్సరాల పాటు
9. మానవులు వ్యవసాయం చేయడం ఎప్పుడు మొదలు పెట్టారు? జ. సుమారు 12,000 సంవత్సరాల క్రితం
10. మొదటి జతలోని అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
    సేకరణ, వేట : సంచార జీవనం : : వ్యవసాయం : ? జ. స్థిర జీవనం
11. భీంబేడ్కా అనే ప్రాంతం యొక్క ప్రాముఖ్యత ఏమిటి? జ. ఆదిమానవులు నివసించిన రాతిగుహ కలదు
12. భీంబేడ్కా అనే ప్రాంతం ఏ రాష్ట్రంలో కలదు? జ. మధ్యప్రదేశ్ రాష్ట్రం లో
13. భారతదేశాన్ని పాలించిన అనేక రాజ్య వంశాలకు ఏది రాజధానిగా ఉండేది? జ. ఢిల్లీ
14. భారతదేశ రాజధాని ఏది? జ. ఢిల్లీ
15. 1951 లో ఢిల్లీ జనాభా ఎంత? జ. 20 లక్షలు
16. 2011 లో ఢిల్లీ జనాభా ఎంత? జ. 1 కోటి 60 లక్షలు
17. 1951 నుంచి 2011 వరకూ గల 60 సంవత్సరాల కాలంలో ఢిల్లీ జనాభా ఎన్ని రెట్లు పెరిగింది? జ. 8 రెట్లు
18. భారతదేశంలో జనాభా రీత్యా అతి పెద్ద నగరం ఏది? జ. ముంబాయి
19. భారతదేశంలో జనాభా రీత్యా రెండవ అతి పెద్ద నగరం ఏది? జ. ఢిల్లీ
20. ఢిల్లీ జనాభా పెరుగుదలకు ప్రధాన కారణం ఏది? జ. వలసలు
21. 2000 సంవత్సరంలో ఢిల్లీ జనాభా (అంచనా) ఎంత? జ. 139.64 లక్షలు
    (వివరణ:- Text Book లో 139.64 వేలు అని ఇవ్వడం జరిగింది. ఇది తప్పు. 139.64 లక్షలు అనేది సరియైనది)
22. జుగ్గి జోప్డి అంటే ఏమిటి? జ. గుడిసె
23. చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెలు ఉండే ప్రాంతాలను ఏమంటారు? జ. జుగ్గి జోప్డి ప్రాంతాలు
24. ఢిల్లీ లో పూర్తి చట్టబద్ధ కాలనీలలో నివసిస్తున్న జనాభా శాతం ఎంత? జ. 23.7 శాతం లేదా సుమారు 24 శాతం
25. ఢిల్లీ కి ఎన్ని సార్లు మాస్టర్ ప్రణాళికలు తయారుచేసారు? జ. మూడు సార్లు
26. DDA ని విస్తరించండి. జ. Delhi Development Authority ఢిల్లీ అభివృద్ధి సంస్థ
27. నివాసప్రాంతం గురించి అర్ధం చేసుకోవడానికి ఏ ఏ మౌళిక విషయాలను పరిశీలించాలి?
    జ. మూడు మౌళిక విషయాలను పరిశీలించాలి. అవి. 1. ప్రదేశం 2. పరిస్థితి 3. ఆ ప్రదేశం యొక్క చరిత్ర
28. ఛత్రపతి శివాజి మహారాష్ట్రంలోని ఏ ప్రదేశంలో కోట కట్టాడు? జ. ప్రతాప్ గడ్
29. ఛత్రపతి శివాజీ ప్రతాప్ గడ్ లో కోటను కట్టడానికి కారణం ఏమిటి? జ. సైనిక పరంగా భద్రత కోసం
30. ఇతర దేశాలతో విశాఖపట్నంకి సంబంధాలు ఉండడానికి కారణం ఏమిటి? జ.విశాఖపట్నం సముద్రతీర ప్రాంతంలో ఉండడం
31. విశాఖపట్నం పై ఆధిపత్యం కోసం 19 వ శతాబ్దంలో ఏ ఏ దేశాల మధ్య యుద్ధం జరిగింది? జ. బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల మధ్య
32. విశాఖపట్నం పై ఏ వలస పాలక దేశం ఆధిపత్యం వహించింది? జ. బ్రిటన్

33. శతాబ్ద కాలంగా విశాఖపట్టణం జనాభా గణనీయంగా పెరగటానికి ప్రధాన కారణం ఏమిటి? జ. ఇక్కడ రేవుపట్టణం ఉండడం
34. వలస పాలకులు తీరప్రాంత ప్రదేశాలకు ఎక్కువ ప్రాధ్యాన్యత ఇవ్వడానికి కారణం ఏమిటి? జ. రేవులు నిర్మించే అవకాశం ఉండటం
35. భారతదేశంలో ఎంతమంది నగరాలు, పట్టణాలలో నివసిస్తున్నారు? జ. 35 కోట్ల మంది లేదా జనాభా లో మూడింట ఒక వంతు
36. భారతదేశంలో పట్టణ జనాభా ........ శాతం
33%; 23%; 40%; 25% జ. 33%
(వివరణ:- పట్టణ జనాభా "మొత్తం జనాభా" లో మూడింట ఒక వంతు అంటే 1/3 వ వంతు. 1/3 ను శాతం లోకి మారిస్తే 33%)
37. భారతదేశంలో ఎంతమంది గ్రామాలలో నివసిస్తున్నారు? జ. 85కోట్లు మంది లేదా జనాభాలో మూడింట రెండు వంతులు
(భారతదేశ జనాభా సుమారు 121 కోట్లు. అయితే ఇక్కడ జనాభాను సుమారు 120 కోట్లు కూడా తీసుకొని 35 కోట్లు పట్టణాలలో, 85 కోట్లు గ్రామాలలో ఉంటున్నారని ఇవ్వడం జరిగింది)
38. పట్టణీకరణ అంటే ఏమిటి?
జ.ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర పనులు చేపడుతూ నగరాలు,పట్టణాలలో నివాసం ఏర్పరచుకోవడాన్ని పట్టణీకరణ అంటారు
39. 1950 లలో భారతదేశంలో ఎన్ని గ్రామాలు ఉండేవి? జ. 5.6 లక్షల గ్రామాలు
40. ప్రస్తుతం భారతదేశంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి? జ. 6.4 లక్షల గ్రామాలు
41. 1950 లలో 10 లక్షల జనాభా దాటిన నగరాలు ఎన్ని ఉండేవి? జ. 5
42. ప్రస్తుతం 10 లక్షల జనాభా దాటిన నగరాలు ఎన్ని ఉన్నాయి? జ. 50 కి పైగా
(అదనపు సమాచారం: ప్రస్తుతం 10 లక్షల జనాభా దాటిన నగరాలు 53 ఉన్నాయి)
43. 1950 లలో 1 లక్ష దాటిన పట్టణాలు ఎన్ని ఉండేవి? జ. 40
(అదనపు సమాచారం:- ప్రస్తుతం 1 లక్ష దాటిన పట్టణాలు 468 ఉన్నాయి)
44. భారతదేశంలో కోటి జనాభా దాటిన నగరాలు ఎన్ని ఉన్నాయి? జ. 3
45. పట్టణ జనాభా పెరుగుదల లో అధిక భాగం దేని వలన పెరిగింది? జ. సహజ వృద్ధి లేదా సహజ పెరుగుదల వలన
( పట్టణంలో ఎప్పటినుంచో నివసిస్తున్న ప్రజలకు కలిగిన పిల్లల వలన పెరిగిన జనాభాను సహజ పెరుగుదల అంటారు)
46. పట్టణ జనాభా వృద్ధి లో వలసల వలన ఎంత పెరుగుతుంది? జ. అయిదింట ఒక వంతు (1 / 5 వ వంతు)
47. పట్టణ మౌళిక సదుపాయాలేవి? జ. రోడ్లు, మురుగునీటిపారుదల, విద్యుత్తు, నీళ్లు, వైద్య సదుపాయాలు మొ.
48. ఏ పట్టణ మౌళిక సదుపాయాన్ని మెరుగుపరచటంలో కొంతవరకూ ప్రభుత్వం ఫలితాలను సాధిస్తోంది? జ. రోడ్డు రవాణా
49. ఏ పట్టణ మౌళిక సదుపాయాలను పొందడంలో పట్టణాలలోని పేద ప్రజల పరిస్థితి దారుణంగా ఉంది? జ. విద్యుత్, నీళ్ళు, వైద్యం
50. పట్టణ ప్రాంతాలలో ఏ ఏ ఆర్థిక కార్యకలాపాలు ముఖ్యంగా కొనసాగించబడుతున్నాయి?
జ. ఆర్థిక, భీమా, స్థిరాస్తి వంటి సేవా రంగం కార్యకలాపాలు, రవాణా, నిల్వ, సమాచార ప్రసారాల వంటి సేవల కార్యకలాపాలు.
51. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో పేదరిక స్థాయి _________ ఉంది. జ. తక్కువగా
52. పట్టణ ప్రాంతాలలో అధిక ఆదాయం, తక్కువ ఆదాయం గల కుటుంబాల మధ్య వ్యత్యాసం చాలా _______ ఉంది. జ. ఎక్కువగా
53. పట్టణ ప్రాంతాలలో ఏ సామాజిక వర్గాల వారి ఆదాయాలు చాలా తక్కువగా ఉన్నాయి? జ. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు
54. 2009-10 లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు **చెందని** పట్టణ ప్రాంత ప్రజలలో పేదరికం ఎంత ఉంది?
జ. ఆరింట ఒక వంతు ( 1 / 6 వ వంతు). అంటే ప్రతీ ఆరుగురిలో ఒకరు పేదవారు అని అర్థం.
55. 2009-10 లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు **చెందిన** పట్టణ ప్రాంత ప్రజలలో పేదరికం ఎంత ఉంది?
జ. ఆరింట రెండు వంతులు ( 2 / 6 వ వంతు) లేదా మూడింట ఒక వంతు ( 1 / 3 )
అంటే ప్రతీ ఆరుగురిలో ఇద్దరు పేదవారు లేదా ప్రతీ ముగ్గురి లో ఒకరు పేదవారు అని అర్థం.
56. 2009-10 లో పట్టణ ప్రాంత ప్రజలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు **చెందిని వారి** పేదరికం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు **చెందని వారి** పేదరికంతో పోలిస్తే ఏ విధంగా ఉంది? జ. రెట్టింపుగా ఉంది
57. భారత దేశ జనాభా గణన వర్గీకరించిన నివాసప్రాంతాలలో అతి చిన్న నివాస ప్రాంతం ఏది? జ. ఆవాస ప్రాంతం లేదా హామ్లెట్
58. భారత దేశ జనాభా గణన వర్గీకరించిన నివాసప్రాంతాలలో అతి పెద్ద నివాస ప్రాంతం ఏది? జ. మహానగరం లేదా మెగా సిటీ
59. ఎంత జనాభా కు మించి ఉన్న నగరాలను మహానగరాలు లేదా మెగా సిటీలు అంటారు? జ. కోటి జనాభాకి మించి

60. భారతదేశంలో మహానగరాలు లేదా మెగా సిటీలు (Mega Cities) ఎన్ని ఉన్నాయి? జ. 3

61. 2011 జన గణన ప్రకారం "ముంబయి మహానగర ప్రాంతం" యొక్క జనాభా ఎంత? జ. 1.84 కోట్లు లేదా 18.4 మిలియన్లు

62. 2011 జన గణన ప్రకారం "ఢిల్లీ మహానగర ప్రాంతం" యొక్క జనాభా ఎంత? జ. 1.63 కోట్లు లేదా 16.3 మిలియన్లు

63. 2011 జన గణన ప్రకారం "కోల్ కతా మహానగర ప్రాంతం" యొక్క జనాభా ఎంత? జ. 1.41 కోట్లు లేదా 14.1 మిలియన్లు

64. మహానగరానికి ఉదాహరణ

హైదరాబాదు; అహ్మదాబాదు; కోల్ కతా; చెన్నై జ. కోల్ కతా

65. భారతదేశంలో జనాభా రీత్యా అతి పెద్ద నగరం ఏది? జ. "ముంబయి మహానగర ప్రాంతం"

66. భారతదేశంలో జనాభా రీత్యా రెండవ అతి పెద్ద నగరం ఏది? జ. "ఢిల్లీ మహానగర ప్రాంతం"

67. మెట్రోపాలిటన్ నగరాలు (Metropolitan Cities) అని వేటిని అంటారు?

జ. పది లక్షలు – కోటి మధ్య జనాభా ఉన్న నగరాలను లేదా 1 మిలియన్ – 10 మిలియన్లు మధ్య జనాభా ఉన్న నగరాలను

68. 2011 జన గణన ప్రకారం జనాభా

చెన్నై - 86 లక్షలు లేదా 8.6 మిలియన్లు

హైదరాబాదు - 78 లక్షలు లేదా 7.8 మిలియన్లు

అహమ్మదాబాదు - ? జ. 62 లక్షలు లేదా 6.2 మిలియన్లు

69. హైదరాబాదు ను మెట్రోపాలిటన్ నగరం అనడానికి కారణం

కోటి కంటే జనాభా ఎక్కువ; జనాభా 10 లక్షలకు ఎక్కువ, కోటికి తక్కువ

అనేక పరిశ్రమలుండడం; అధిక ఉపాధి అవకాశాలుండడం; జ. జనాభా 10 లక్షలకు ఎక్కువ, కోటికి తక్కువ

70. క్లాస్ I నగరాలు (Cities) అంటే ఏమిటి?

1 లక్ష – 10 లక్షల మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు లేదా 1 లక్ష – 1 మిలియన్ మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు

71. ఎంత జనాభా గలిగిన ప్రాంతాలను పట్టణాలు (Towns) అంటారు? జ. 5 వేలు నుండి 1 లక్ష మధ్య గల జనాభా

72. రెవెన్యూ గ్రామం అంటే ఏమిటి? జ. నిర్దిష్ట సరిహద్దులు ఉన్న గ్రామం

73. ఆవాస ప్రాంతం (హామ్లెట్ – Hamlet) అంటే ఏమిటి?

జ. రెవెన్యూ గ్రామం లోపల కొన్ని ఇళ్ళ సముదాయం

(వివరణ: రెవెన్యూ గ్రామం లో కొన్ని సందర్భాలలో ఒక ప్రదానమైన (పెద్ద) గ్రామం ఉంటుంది. దానికి కొద్ది దూరంలో తక్కువ ఇల్లు గల ఒక చిన్న గ్రామం ఉంటుంది. ఈ చిన్న గ్రామాన్నే ఆవాస ప్రాంతం (హామ్లెట్ – Hamlet) అంటారు)

74. జెట్ యుగం లో ఏర్పడుతున్న కొత్త రకపు నివాసప్రాంతాలేవి? జ. విమానాశ్రయ నగరాలు (ఏరోట్రోపొలిస్)

75. పెద్ద పెద్ద విమానాశ్రయాల చుట్టూ ఏర్పడుతున్న నివాసప్రాంతాలను ఏమంటారు? జ. విమానాశ్రయ నగరాలు (ఏరోట్రోపొలిస్)

76. "విమానాశ్రయ నగరాల"లోని విమానాశ్రయం లో గల సదుపాయాలేవి?

జ. హోటళ్లు, దుకాణాలు, వినోదం, ఆహారం, వ్యాపార సమావేశ మందిరాలు వంటివి

77. బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. కర్ణాటక రాష్ట్రంలో ని బెంగుళూరు లో

78. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. ఢిల్లీ లో

79. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. తెలంగాణా రాష్ట్రం లోని హైదరాబాద్ లో

80. సువర్ణ భూమి అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ లో

81. దుబాయి అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. "యు. ఎ. ఇ." దేశం లోని దుబాయి లో

82. కైరో అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. ఈజిప్టు దేశంలోని కైరో లో

83. లండన్ హీత్రో విమానాశ్రయం ఎక్కడ ఉంది? జ. యు. కె. దేశం లోని లండన్ లో

84. కిందివానిలో విమానాశ్రయ నగరం (ఏరోట్రోపొలిస్) కానిది

ఢిల్లీ; బెంగుళూరు; విజయవాడ; హైదరాబాదు. జ. విజయవాడ

85. ఏరోట్రోపొలిస్ నగరానికి ఉదాహరణ కానిది

హైదరాబాదు; ముంబాయి; ఆగ్రా; చెన్నై జ. ఆగ్రా

(హైదరాబు, ముంబాయి, చెన్నై లలో International Air Ports ఉన్నాయి)

86. కింది వానిలో మన దేశానికి చెందని విమానాశ్రయ నగరానికి ఉదాహరణ

సువర్ణ భూమి అంతర్జాతీయ విమానాశ్రయం; ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం; బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయం

జ. సువర్ణ భూమి అంతర్జాతీయ విమానాశ్రయం

87. U.A.E. ని విస్తరించండి. జ. United Arab Emirates - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

88. U.K. ని విస్తరించండి. జ యునైటెడ్ కింగ్ డమ్ – United Kingdom

89. United Arab Emirates - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ యొక్క రాజధాని ఏది? జ. అబూ ధాబీ –Abu Dhabi

(వివరణ: దుబాయి అనేది U.A.E. లోని ఒక ప్రాంతం. అబూ ధాబీ అనేది U.A.E. లోని మరొక ప్రాంతం. రెండూ ఒకటి కాదు)

90. యునైటెడ్ కింగ్ డమ్ – United Kingdom యొక్క రాజధాని ఏది? జ. లండన్

91. ఈజిప్ట్ దేశం యొక్క రాజధాని ఏది? జ. కైరో

92. థాయిలాండ్ దేశం యొక్క రాజధాని ఏది? జ. బ్యాంకాక్

93. పట్టణీకరణ వలన లాభమేమిటి? జ. ప్రజల అవకాశాలు పెరుగుతాయి, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి

94. పట్టణీకరణ వలన సమస్యలేమిటి?

జ. గృహవసతి, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, వ్యర్థ పదార్థాల తొలగింపులలో సమస్యలు ఏర్పడతాయి

95. బి. ఎం. సి. ని విస్తరించండి. జ. బరంపురం నగరపాలిక సంస్థ - Berhapur Municipal Corporation

96. బరంపురం నగరపాలిక సంస్థ మొదట్లో ఎక్కడ చెత్త శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలనుకున్నారు?

జ. నగర శివార్లలోని చందానియా కొండ పైన

97. చందానియా కొండ పైన ఎంత స్థలాన్ని చెత్త శుద్ధి కర్మాగారం కోసం కేటాయించారు? జ. 20 ఎకరాలు

98. చందానియా కొండపైన చెత్తశుద్ధి కర్మాగారం కోసం కేటాయించిన స్థలంచుట్టూ ప్రహరీ గోడ కోసం బి. ఎం. సి. ఎంత ఖర్చు పెట్టింది?

జ. 50 లక్షలు

99. చందానియా కొండపైన చెత్త శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడాన్ని బి. ఎం. సి. ఎందుకు విరమించుకొంది?

జ. చందనియా కొండప్రాంతం ఆటవీభూమి కింద ఉండడం వలన

(వివరణ:- చందనియా కొండప్రాంతం ఆటవీభూమి కిందకి వస్తుంది. ఈ భూమిని అటవీశాఖ నుండి రెవెన్యూ శాఖకు బదిలీ చేసి, తరువాత బరంపురం నగర పాలిక సంస్థ కు బదిలీ చేయాలి. అటవీశాఖ నుంచి స్థలాన్ని బదిలీ చేయాలంటే అటవీ చట్టం లోని నిబంధనలను పాటించాలి, ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. అందుకే బి. ఎం. సి. ఇక్కడ చెత్త శుద్ధికర్మాగారాన్ని ఏర్పాటు చేయడాన్ని విరమించుకొంది)

100. బరంపురం నగరపాలిక సంస్థ రెండవసారి ఎక్కడ "ఘన వ్యర్థ పదార్థ శుద్ధి కర్మాగారాన్ని" ఏర్పాటు చేయటానికి ప్రతిపాదించింది?

జ. మొహుదా గ్రామ ప్రాంతం వద్ద

101. మొహుదా గ్రామ ప్రాంతం వద్ద బి.ఎం.సి. చెత్త శుద్ధి కర్మాగారం కోసం ఎంత ప్రభుత్వ స్థలాన్ని సేకరించింది?

జ. 30 ఎకరాలు

102. మొహుదా గ్రామ ప్రజలు చెత్త శుద్ధి కర్మాగారాన్ని ఎందుకు వ్యతిరేకించారు?

జ. మొహుదా గ్రామ ప్రాంతం వద్ద చెత్త శుద్ధి కర్మాగారాన్నిఏర్పాటు చేయడం వల్ల తమ ప్రాంతంలోని 30, 000 ప్రజలే కాకుండా, పదివేల పశువులు కూడా ప్రభావితం అవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు.

103. అప్పటి మొహుదా గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎవరు? జ. సాధనా మొహంతి

104. 2009 లో నిర్వ హించిన ఒక సర్వే ప్రకారం బరంపురం లో ప్రతి రోజు ఎంత ఘన వ్యర్థ పదార్థాలు ఉత్పన్నం అవుతున్నాయి? జ. 150 టన్నులు

105. బరంపురం నగర పాలక సంస్థ ఏర్పాటు చెయ్యనున్న "ఘన వ్యర్థ పదార్థ శుద్ధి కర్మాగారానికి" సాంకేతిక, విధానపర మద్దతు అందిస్తున్న సంస్థ ఏది? జ. అంతర్జాతీయ ద్రవ్య సంస్థ – International Finance Corporation

(వివరణ:- World Bank Group లో ఐదు సంస్థలు ఉంటాయి. అందులో ఒకటి International Finance Corporation)

# 8.ప్రజలు – వలసలు

1. ఒక వ్యక్తిని వలస వెళ్ళిన వాళ్ళుగా గుర్తించటానికి జనాభా గణన ఉపయోగిస్తున్న ప్రామాణికాలేవి?
   జ. 1. జన్మస్థానం – ఒక వ్యక్తి పుట్టిన ప్రదేశం
   2. ఇంతకుముందు నివాసం ఉన్న స్థలం – ఒక వ్యక్తి ఆరు నెలలు లేదా అంతకు మించి ఎక్కువ కాలం పాటు ఉన్న ప్రదేశం.
2. స్త్రీలు వలస వెళ్ళటానికి ప్రధాన కారణం ఏది? జ. వివాహం
3. పురుషులు వలస వెళ్ళటానికి ప్రధాన కారణం ఏది? జ. ఉపాధి లేదా ఉపాధికోసం అన్వేషణ
4. ప్రజలు వలస వెళ్ళడానికి ప్రధాన కారణం .....
   గ్రామాలలో పని దొరకకపోవడం; గ్రామాలలో ఫ్యాక్షన్ రాజకీయాలు; పట్టణాలలో నివాస సమస్యలు ఉండవు; పైవన్నియు
   జ. గ్రామాలలో పని దొరకకపోవడం
5. జనగణన సర్వే లో వలసకు వేటిని కారణాలుగా పేర్కొన్నారు?
   జ. ఉన్న ఊరిలోని ఉపాధి అవకాశాలపై అసంతృప్తి, విద్యకు మెరుగైన అవకాశాలు, వ్యాపారంలో నష్టాలు, కుటుంబ తగాదాలు.
6. 2001 జనగణన ప్రకారం భారతదేశ జనాభా ఎంత? జ. సుమారు 102.8 కోట్లు లేదా 1028 మిలియన్లు
   (వివరణ: 2001 జనాభా ఖచ్చితంగా 102,86,10,328 = 102 కోట్ల 86 లక్షల 10 వేల 328 లేదా
   1,028,610,328 = 1 బిలియన్ 28 మిలియన్ల 610 వేల 328 లేదా 1028 మిలియన్ల 610 వేల 328 )
7. 2001 జనాభా లెక్కల ప్రకారం ఎంత మంది వలస వెళ్ళారు? జ. 30.7 కోట్ల మంది లేదా 307 మిలియన్ల మంది
8. 2001 జనగణన ప్రకారం జన్మస్థలం నుంచి వలస వెళ్ళినవారి శాతం ఎంత? జ. 29.9 శాతం
   (వివరణ:- మొత్తం జనాభా 1028 మిలియన్లలో వలస వెళ్ళిన 307 మిలియన్లు యొక్క శాతం 29.9)
9. 2001 జనగణన ప్రకారం వలస వెళ్ళిన వాళ్ళల్లో రాష్ట్రం లోని ఒక భాగం నుంచి మరొక భాగానికి వలస వెళ్ళినవారి సంఖ్య ఎంత?
   జ. 25.9 కోట్లు లేదా 259 మిలియన్లు
10. 2001 జనగణన ప్రకారం వలస వెళ్ళిన వాళ్ళల్లో రాష్ట్రం లోని ఒక భాగం నుంచి మరొక భాగానికి వలస వెళ్ళినవారి శాతం ఎంత?
    జ. 84.2 శాతం
    (వివరణ:- మొత్తం వలస వెళ్లిన 307 మిలియన్లలో రాష్టం లోని ఒక భాగం నుంచి మరొక భాగానికి వలస వెళ్ళిన 259 మిలియన్లు యొక్క శాతం 84.2)
11. 2001 జనగణన ప్రకారం వలస వెళ్ళిన వాళ్ళల్లో ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వలస వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 13.8%
12. 2001 జనగణన ప్రకారం భారతదేశానికి ఇతర దేశాలనుంచి వలస వచ్చిన వారి శాతం ఎంత? జ. 2%
13. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళటానికి ప్రధాన కారణం ఏమిటి?
    జ. గ్రామీణ ప్రాంతాలలో తగినన్ని ఉపాధి అవకాశాలు లేనందున, గ్రామీణ ఉపాధిలో తగినంత ఆదాయం లేనందున
14. పట్టణాలకు వలస వెళ్ళే వాళ్ళల్లో ఎక్కువ మంది ఏ రంగంలో పనిచేస్తున్నారు? జ. అవ్యవస్థీకృత రంగంలో
15. లింగ, కుల ఆధారిత వివక్షత ఏవిధంగా పట్టణ వలసలకు ఒక కారణం అవుతుంది?
    జ. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో లింగ, కుల ఆధారిత వివక్షత తక్కువగా ఉండడం.
    (వివరణ:- గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో స్త్రీలు పనికి వెళ్ళటాన్ని వ్యతిరేకించడం తక్కువ. కాబట్టి పట్టణ ప్రాంతాలలో స్త్రీలు పనికి వెళ్ళటానికి సంకోచించరు. కులం కారణంగా గ్రామీణ ప్రాంతాలలో కొంతమందికి ఉపాధి అవకాశాలు దొరకవు. పట్టణ ప్రాంతాలలో కులాన్ని పట్టించుకోరు. కాబట్టి ఏ కులం వారికైనా పట్టణ ప్రాంతాలలో ఉపాధి దొరికే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో లింగ, కుల ఆధారిత వివక్షత ఎక్కువగా ఉన్న కారణంగా కొంతమంది పట్టణాలకు వలస వెళుతున్నారు)
16. పట్టణాలలో ఉద్యోగాలు సంపాదించుకోవటానికి కీలకమైన అంశం ఏది? జ. పట్టణాలలో ఉన్న వారితో పరిచయాలు, సంబంధాలు
    (వివరణ:- తమ గ్రామం నుంచి పట్టణానికి వలస వచ్చి పని చేసుకుంటున్న వారితో పరిచయాలు, సంబంధాలు కొనసాగిస్తారు. వారి ద్వారా ఉద్యోగ సమాచారం తెలుసుకుంటారు. ఒక్కోసారి వారి సిఫారసు మేరకు ఉద్యోగం సంపాదించుకుంటారు)

17. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళిన వాళ్ళు పట్టణ అవకాశాలను గ్రామీణ ప్రాంతాలకు బదిలీ చేస్తుంటారు అనేదానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

జ. కొంత మంది పట్టణాలకు వలస వచ్చి కొన్ని నైపుణ్యాలను నేర్చుకుంటారు. ఉదా: ఆటో రిపేర్ చేయడం. ఆ తరువాత వారు తమ గ్రామానికి వెళ్లిపోయి, తమ గ్రామంలోనే ఆ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతారు.

18. 1961 – 71 ల మధ్య పట్టణ ప్రాంతాల జనాభా ఎంత పెరిగింది? జ. 3 కోట్లు (30 మిలియన్లు)

19. 1961 – 71 ల మధ్య వలసల వలన పట్టణ ప్రాంతాల జనాభా ఎంత పెరిగింది?

జ. 60 లక్షలు (6 మిలియన్లు) లేదా అయిదింట ఒక వంతు

20. 2001 – 11 మధ్యకాలంలో పట్టణ జనాభా ఎంత పెరిగింది? జ. 9.1 కోట్లు (91 మిలియన్లు)

21. 2001 – 11 మధ్యకాలంలో పట్టణ జనాభా సహజ పెరుగుదల వలన ఎంత పెరిగింది? జ. 4 కోట్లు (40 మిలియన్లు)

22. పట్టణ జనాభా పెరుగుదలకు ప్రధాన కారణం ఏది? జ. పట్టణాలలో ఉంటున్న ప్రజల సహజ పెరుగుదల

(వివరణ:- 2001 – 11 మధ్యకాలంలో సహజ పెరుగుదల వలన పట్టణ జనాభా 44% పెరిగింది)

23. పట్టణ జనాభా పెరుగుదలకు రెండవ ప్రధాన కారణం ఏది?

జ. గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించడం, పట్టణ ప్రాంతాలు విస్తరించడం

(వివరణ:- 2001 – 11 మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించడం, పట్టణ ప్రాంతాలు విస్తరించడం వలన పట్టణ జనాభా 32% పెరిగింది)

24. పట్టణ జనాభా పెరుగుదలకు మూడవ ప్రధాన కారణం ఏది? జ. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళటం

(వివరణ:- 2001–11 మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళటం వలన పట్టణ జనాభా 24% పెరిగింది)

25. 2001–11 మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళటం వలన పట్టణ జనాభా ఎంత పెరిగింది?

1/3 వ వంతు; 1/5 వ వంతు; 1/4 వ వంతు; 1/6 వ వంతు జ. 1/4 వ వంతు

(వివరణ: 2001–11 మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళటం వలన పట్టణ జనాభా 24% పెరిగింది. 24% అనేది 1/4 వ వంతు కు దగ్గరగా ఉంటుంది)

26. జనగణన ప్రకారం భారతదేశంలో ప్రతి నలుగురిలో ఎంతమంది వలస వచ్చిన వాళ్ళుగా ఉన్నారు? జ. ఒకరు

(మరొక విధంగా చెప్పాలంటే - జాతీయ జనాభా గణన ప్రకారం భారతదేశంలో ప్రతి నాల్గవ వ్యక్తి వలస వచ్చిన వాళ్ళే.)

27. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే వలసలు ఎంత కాలం లోపు ఉంటాయి? జ. ఆరు నెలలలోపు

28. జాతీయ సర్వేలలో తాత్కాలికంగా వలస వెళ్ళే వాళ్ళ సంఖ్య ఎందుకు తక్కువగా చూపించబడుతోంది?

జ. "వలస వెళ్ళిన వ్యక్తి" అన్న పదానికి ఉన్న నిర్వచన పరిమితి వల్ల అనగా 6 నెలల లోపు వలసలను వలసలుగా గుర్తించకపోవడం వలన

(వివరణ:- ఒక వ్యక్తి ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి వేరే ప్రాంతం నుంచి వచ్చినట్లయితే, అలా వచ్చి ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ అయితేనే దానిని వలసగా జాతీయ సర్వేలు గుర్తిస్తాయి. ఒక వేళ ఆ వ్యక్తి ప్రస్తుత నివాస ప్రాంతానికి వచ్చి ఆరు నెలలు కాకపోతే దానిని వలస గా గుర్తించవు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే వలసలు ఆరు నెలలోపు లోపు ఉంటాయి. ఈ వలసలను "జాతీయ సర్వేలు" మరియు "జనగణన" వలసలుగా గుర్తించవు. కాబట్టి జాతీయ సర్వేలలో తాత్కాలికంగా వలస వెళ్ళే వాళ్ళ సంఖ్య తక్కువగా చూపించబడుతోంది)

29. దేశంలో పంచదారను ఉత్పత్తి చేసే అతి పెద్ద రాష్ట్రం ఏది? జ. ఉత్తరప్రదేశ్

30. దేశంలో పంచదారను ఉత్పత్తి చేసే రెండవ అతి పెద్ద రాష్ట్రం ఏది? జ. మహారాష్ట్ర

31. మహారాష్ట్ర లో సహకార చక్కెర కర్మాగారాలు ఎన్ని ఉన్నాయి? జ. 186

32. కొయినా ఆనకట్ట ఏ నది పై గలదు? జ. కొయినా నదిపై

(అదనపు సమాచారం:- కొయినా నది కృష్ణా నదికి ఉపనది. కొయినా నది మహారాష్ట్ర లో పుట్టి, మహారాష్ట్ర లోనే కృష్ణా నదిలో కలుస్తుంది. కొయినా నది పై ఆనకట్ట నిర్మాణం 1964 నాటికి పూర్తి అయింది)

33. కొయినా ఆనకట్ట మహారాష్ట్రలోని ఏ జిల్లాలో ఉంది? జ. సతారా జిల్లా లో

34. మహారాష్ట్ర లో పెద్ద ఎత్తున చెరకు సాగు చెయ్యటం ఎప్పటి నుండి మొదలు అయింది?

జ. 1970 దశాబ్ద ఆరంభం నుంచి లేదా కొయినా ఆనకట్ట నిర్మాణం పూర్తి అయిన తరువాత నుంచి

35. 1970 దశాబ్ద ఆరంభం నుంచి మహారాష్ట్ర లో పెద్ద ఎత్తున చెరకు సాగు చెయ్యటానికి కారణం ఏమిటి? జ. కొయినా ఆనకట్ట వల్ల
36. ప్రతి సంవత్సరం చెరుకు నరకటానికి మధ్య మహారాష్ట్ర నుంచి పశ్చిమ మహారాష్ట్ర కు వలస వెళ్ళే వారి సంఖ్య ఎంత?
జ. 6,50,000
37. మధ్య మహారాష్ట్ర నుంచి పశ్చిమ మహారాష్ట్ర కు వలస వెళ్ళే వారిలో 6 – 14 సంవత్సరాల పిల్లలు ఎంత మంది ఉంటారు?
జ. 2,00,000
38. మహారాష్ట్ర లో చెరకు నరకటానికి జరిగిన వలసలను “జనగణన” ఎందుకు వలసలు గా గుర్తించదు?
జ. చెరకు నరకటానికి వలస వచ్చిన వారు 6 నెలలలోపు తిరిగి వారి గ్రామాలకు వెళ్ళిపోతారు. కాబట్టి వీటిని వలసలు గా జనగణన గుర్తించదు.
39. మహారాష్ట్రలో చెరకు నరికిపేతకు వలస వచ్చిన వారు నివసించే “గుడిసె” ను ఏమంటారు? జ. కోపి
40. “కోపి” లను వేటితో నిర్మిస్తారు? జ. బొంగులు, వెదురు తడికలు తో
41. “కోపి” లను ఏ ఆకారంలో నిర్మిస్తారు? జ. శంఖు ఆకారం లో (cone shape)
42. “కోపి” లు ఏ రాష్ట్రం లో ఉంటాయి? జ. మహారాష్ట్ర లో
43. “గాడి” కేంద్ర నివాస ప్రాంతాలలో ఎన్ని కోపి లు ఉంటాయి? జ. 50 – 100 కోపి లు
44. “టైర్” కేంద్ర నివాస ప్రాంతాలలో ఎన్ని కోపి లు ఉంటాయి? జ. 200 – 500 కోపి లు
45. పరిమాణం దృష్ట్యా క్రింది వాటిని చిన్న నుంచి పెద్ద వరకూ అమర్చండి
“టైర్”; “కోపి”; “గాడి” జ. “కోపి”; “గాడి”; “టైర్”
( “కోపి గాడి టైరు” అనే వాక్యం గుర్తుంచుకుంటే “కోపి”; “గాడి”; “టైర్” అనే పదాలు సులువుగా గుర్తుకు వస్తాయి)
46. మహారాష్ట్ర లో “పంచదార పట్టీ” గా పిలవబడే జిల్లాలేవి?
జ. నాసిక్, అహమ్మద్ నగర్, పూనా, సతారా, సాంగ్లి, కొల్హాపూర్, షోలాపూర్ (7 జిల్లాలు)
47. “పంచదార పట్టీ” ఎక్కడి నుంచి ఎంతవరకూ విస్తరించి ఉంది? జ. గుజరాత్ లోని సూరత్ నుంచి కర్ణాటక లోని బెల్గాం వరకూ
48. “పంచదార పట్టీ” ఏ ఏ రాష్ట్రాలలో విస్తరించి ఉంది? జ. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో
49. మహారాష్ట్ర లోని కరువు పీడిత ప్రాంతమేది? జ. మరట్వాడా ప్రాంతం
50. మహారాష్ట్రలో గల మరట్వాడా ప్రాంతం లోని ఏ జిల్లాల నుంచి చెరకు నరకటానికి వలస వెళ్తారు?
జ. బీడ్, జల్ గావ్, అహ్మద్ నగర్, నాసిక్, జల్నా ల నుంచి
51. క్రింది జిల్లాలలో భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి.
అహ్మద్ నగర్; సతారా, బర్ధమాన్; షోలాపూర్ జ. బర్ధమాన్
(వివరణ:- బర్ధమాన్ జిల్లా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో ఉంది. మిగిలిన జిల్లాలు మహారాష్ట్ర లో ఉన్నాయి)
52. పశ్చిమ బెంగాల్ లోని ఏ జిల్లాకు వరికోతల కాలంలో కూలీలు వలస వెళతారు? జ. బర్ధమాన్ జిల్లాకు
53. పశ్చిమబెంగాల్ లోని బర్ధమాన్ జిల్లాకు వరికోతలకాలంలో ఎంతమంది కూలీలు వలసవెళతారు?జ.5 లక్షల కంటే ఎక్కువ మంది
54. పశ్చిమబెంగాల్ లో వరికోతలకు వలస వెళ్ళే వారిలో అధిక శాతం ఎవరున్నారు? జ. గిరిజనులు, ఇతర తక్కువ కులాల వాళ్ళు
55. సవర గిరిజన జాతికి చెందిన మగవాళ్ళు ఏ పనికి వలస వెళుతుంటారు? జ. అస్సాం లోని తోటల పనికి
56. ఒడిశా లోని గనులలో పని చెయ్యటానికి ఏ ఏ గిరిజన జాతుల పురుషులు వలస వెళతారు? జ. ముండ, సంతాల్
57. మహారాష్ట్ర లోని చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పని చెయ్యటానికి ఏ రాష్ట్రం నుంచి మహిళలు వలస వెళతారు? జ. కేరళ
58. కేరళ నుంచి ఎంత మంది మహిళలు మహారాష్ట్ర లోని చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పని చెయ్యటానికి వలస వెళతారు?
జ. 50,000 మంది మహిళలు
59. క్రింది వానిలో సరికాని జత ఏది?

బర్ధమాన్ జిల్లా - చెరకు నరికిపేతకు వలసలు

అస్సాం - తోటల పనికి వలసలు

ఒడిశా - గనులలో పనికి వలసలు

మహారాష్ట్ర - చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పనికి వలసలు

జ. బర్ధమాన్ జిల్లా - చెరకు నరికిపేతకు వలసలు (సరియైనది : బర్ధమాన్ జిల్లా - వరికోతలకు వలసలు)

60. క్రింది వానిలో సరికాని జత ఏది?

బర్ధమాన్ జిల్లా - వరికోతలకు గిరిజనులు, ఇతర తక్కువ కులాల వాళ్ళ వలసలు

అస్సాం - తోటల పనికి "సవర" గిరిజన జాతి పురుషుల వలసలు

ఒడిశా - గనులలో పనికి "ముండ", "సంతాల్" గిరిజన జాతి పురుషుల వలసలు

మహారాష్ట్ర - చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పనికి కేరళ పురుషుల వలసలు

జ. మహారాష్ట్ర - చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పనికి కేరళ పురుషుల వలసలు

(సరియైనది:- మహారాష్ట్ర - చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో పనికి కేరళ మహిళల వలసలు)

61. గ్రామీణ కార్మికులపై జాతీయ కమిషన్ 1990 లలో ఇచ్చిన నివేదికలో కాలానుగుణ వలసలకు పేర్కొన్న కారణమేది?

జ. అసమాన అభివృద్ధి, ప్రాంతాల మధ్య అసమానతలు

62. 2007-08 లో భారతదేశంలో కాలానుగుణ వలసదారులలో షెడ్యూల్డ్ కులాల (SC) వారి శాతమెంత? జ. 19%

63. 2007-08 లో భారతదేశంలో కాలానుగుణ వలసదారులలో షెడ్యూల్డ్ తెగల (ST)వారి శాతమెంత? జ. 23%

64. 2007-08 లో భారతదేశంలో కాలానుగుణ వలసదారులలో ఇతర వెనుకబడిన తరగతుల (OBC) వారి శాతమెంత? జ. 40%

65. 2007-08 లో భారతదేశంలో కాలానుగుణ వలసదారులలో ఇతర కులాల (OC) శాతమెంత? జ. 18%

66. గుత్తేదారులు (ఏజెంట్లు) కు యజమానులు ఎందుకు ప్రతిఫలం ఇస్తారు?

జ. వలస కార్మికులతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి గుత్తేదారులు యజమానులకు సహకరించడం వలన

67. వలస కూలీలు తమకు వచ్చే దాంట్లో కొంత మొత్తాన్ని ఏజెంట్లకు ఎందుకు ఇస్తారు? జ. తమకి పని చూపించినందుకు

68. గుత్తేదారులకు ఎన్ని విధాలుగా లాభం చేకూరుతోంది?

జ. యజమానుల నుంచి ప్రతిఫలం అందుతుంది. వలస కూలీల నుంచి కొంత మొత్తం అందుతుంది. తాము పర్యవేక్షకులుగా పనిచేసినందుకు వేతనం లభిస్తుంది.

69. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) పకారం అంతర్జాతీయ వలసల సంఖ్య ఎంత? జ. 20 కోట్లు (200 మిలియన్లు)

70. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) పకారం ఒక అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి మరొక అభివృద్ధి చెందుతున్న దేశానికి వలస వెళ్తున్న వారెంతమంది? జ. 7 కోట్ల (70 మిలియన్లు) కంటే తక్కువ మంది

71. భారతదేశం నుంచి అంతర్జాతీయ వలసలు రెండు రకాలు. అవి ఏవి?

జ. 1)భారతదేశం నుంచి అభివృద్ధి చెందిన దేశాలకు వలసలు 2) భారతదేశం నుంచి పశ్చిమ ఆసియా దేశాలకు వలసలు

72. భారతదేశంనుంచి అభివృద్ధిచెందిన దేశాలకు ఎటువంటి వారు వలస వెళ్తారు?జ.సాంకేతిక నైపుణ్యం, వృత్తి అనుభవం ఉన్నవారు

73. భారతదేశం నుంచి అభివృద్ధి చెందిన దేశాలకు వలస వెళ్లేవారికి ఉదాహరణలు ఇవ్వండి.

జ. ఐటి నిపుణులు, డాక్టర్లు, మేనేజ్ మెంట్ నిపుణులు

74. భారతదేశం నుంచి ఏ అభివృద్ధి చెందిన దేశాలకు వలసలు ఉంటున్నాయి? జ. అమెరికా, కెనడా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియా

75. ఇటీవల కాలంలో భారతదేశ వృత్తి నిపుణులు ఏ ఏ దేశాలకు కూడా వలస వెళుతున్నారు?

జ. జర్మనీ, నార్వే, జపాన్, మలేషియా

76. 1990 లలో భారతదేశం నుంచి అభివృద్ధి చెందిన దేశాలకు సంవత్సరానికి ఎంతమంది వలస వెళ్ళేవారు? జ. 60,000 మంది

77. భారతదేశంనుంచి పశ్చిమ ఆసియా దేశాలకు ఎటువంటి వారు వలస వెళ్తారు? జ. నైపుణ్యం లేని, కొంత నైపుణ్యం ఉన్నవారు

78. పశ్చిమ ఆసియా దేశాలు ప్రధానంగా దేనిని ఎగుమతి చేస్తాయి? జ చమురు ను

79. భారతదేశం నుంచి పశ్చిమ ఆసియాకి వలస వెళుతున్నవారి లో ఎక్కువమంది ఏ దేశాలకు వలస వెళుతున్నారు?

జ. సౌదీ అరేబియా, యు.ఏ.ఇ. (United Arab Emirates)

80. భారతదేశం నుంచి పశ్చిమ ఆసియాకి ప్రతీ సంవత్సరం ఎంతమంది వలస వెళుతున్నారు? జ. 3 లక్షల మంది

81. భారతదేశం నుంచి పశ్చిమ ఆసియాకి వలస వెళుతున్న వారిలో అయిదింట ముగ్గురు ఏ ఏ రాష్ట్రాలకు చెందినవారు?

జ. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు

82. పశ్చిమ ఆసియాకు వలస వెళ్ళే భారతీయ కార్మికులు ఎక్కువగా ఏ ఏ రంగాలలో పనిచేయుచున్నారు?

జ. భవన నిర్మాణం, మరమ్మతుల నిర్వహణ, సేవలు, రవాణా, టెలికమ్యూనికేషన్ రంగాలలో

83. పశ్చిమ ఆసియాలో పనిచేస్తున్న కేరళీయులు పంపించే డబ్బు కేరళ మొత్తం ఆదాయంలో ఎన్నవ వంతు?

జ. అయిదింట ఒక వంతు (1/5 వ వంతు)

84. 1970 లలో కేరళ లో "తలసరి సగటు వినియోగం" దేశ సగటు కంటే ___________ గా ఉండేది. జ. తక్కువ

85. 2000 లలో కేరళలో "తలసరి సగటు వినియోగం" దేశ సగటు కంటే _____ శాతం ఎక్కువగా ఉంది. జ. 40

86. కేరళ నుంచి విదేశాలకు వలస వెళ్ళే వారు ఎంతమంది ఉన్నారు? జ. 25 లక్షల మంది

87. కేరళ రాష్ట్ర GDP (Gross Domestic Product) లో ప్రవాస కేరళీయుల వాటా ఎంత? జ. 35 శాతం

88. రూపాయి బలహీనపడితే ప్రవాస కేరళీయులు సంతోషంగా ఉండడానికి కారణమేమిటి?

జ. ప్రవాస కేరళీయులు భారత దేశంలో ఉన్న తమ బంధువులకు డబ్బులు డాలర్ల రూపం లో పంపిస్తూ ఉంటారు. తమ బంధువులు వాటిని రూపాయిలలోకి మార్చుకుంటూ ఉంటారు. రూపాయి బలహీనపడినపుడు, డాలర్లను రూపాయిలలోకి మార్చినపుడు వీరికి ఎక్కువ డబ్బులు వస్తాయి. కాబట్టి ప్రవాస కేరళీయులు సంతోషంగా ఉంటారు.

89. కేరళ లో ప్రధాన పండుగ ఏది? జ. ఓనం పండుగ

90. వలసల చట్టం (Emigration Act) ను పార్లమెంట్ ఏ సంవత్సరంలో చేసింది? జ. 1983 లో

91. భారతదేశీయులు విదేశాలకు వలస వెళ్లి పనిచేయటాన్ని పర్యవేక్షించే చట్టం ఏది? జ. వలసల చట్టం, 1983

92. వలసల చట్టం, 1983 ఎందుకు చేయబడింది? జ. విదేశాలకు వలస వెళ్ళే వాళ్ళ ప్రయోజనాలను కాపాడటానికి

93. విదేశాలలో ఉన్న భారతీయ వలస కార్మికులు తమకు కష్టాలు కలిగినపుడు ఎవరిని సంప్రదించాలి?

 జ. ఆ దేశంలో ఉన్న భారతీయ దౌత్య కార్యాలయాన్ని

# 9. రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

1. భారతదేశ గ్రామాలలో ప్రధాన ఉత్పత్తి కార్యకలాపం ఏది? జ. వ్యవసాయం
2. వ్యవసాయం కాకుండా ఇతర ఉత్పత్తి కార్యకలాపాలను ఏమంటారు? జ. వ్యవసాయేతర కార్యకలాపాలు
3. భారతదేశంలో వ్యవసాయపరంగా సంపన్నమైన కొన్ని ప్రాంతాలను తెలపండి. జ. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తర ప్రదేశ్
4. వ్యవసాయ ఉత్పత్తికి చాలా కీలకమైన అంశం ఏది? జ. భూమి
5. భూమిని కొలవటానికి దేనిని ప్రామాణిక కొలమానం గా ఉపయోగిస్తారు? జ.హెక్టారు
6. భూమిని కొలవటానికి గ్రామాలలో ఉపయోగించే స్థానిక కొలమానాలేవి? జ. సెంట్లు, గుంటలు, ఎకరాలు

   (అదనపు సమాచారం:- 2 ½ సెంట్లు = 1 గుంట; 40 గుంటలు = 1 ఎకరం; 100 సెంట్లు = 1 ఎకరం )
7. ఒక హెక్టారు కి ఎన్ని ఎకరాలు? జ. రెండున్నర ఎకరాలు
8. ఒక హెక్టారు కి ఎన్ని చదరపు మీటర్లు? జ. 10,000 చదరపు మీటర్లు
9. రాంపురం లో ఖరీఫ్ లో ఏ పంటలు పండిస్తారు? జ. జొన్న, సజ్జ
10. రాంపురంలో అక్టోబరు-డిసెంబరు నెలల మధ్య ఏ పంట పండిసారు? జ. బంగాళాదుంప
11. రాంపురం లో రబీ లో ఏ పంట పండిస్తారు? జ. గోధుమ
12. శీతాకాలపు పంట ఋతువు

    ఖరీఫ్; రబీ; జయాద్; ఏదీకాదు జ. రబీ
13. వర్షాకాలపు పంట ఋతువు

    ఖరీఫ్; రబీ; జయాద్; ఏదీకాదు జ. ఖరీఫ్
14. చెరకు పంట పండడానికి ఎంతకాలం పడుతుంది? జ. ఒక సంవత్సరం
15. ఈ క్రిందివానిలో ఖరీఫ్ పంట కానిది.

    వరి; గోధుమ; జొన్న; సజ్జ. జ. గోధుమ
16. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రదేశాన్ని ఏమంటారు? జ. మార్కెట్ యార్డు

17. A.M.Y. ని విస్తరింపుము. జ. Agriculture Market Yard - వ్యవసాయ మార్కెట్ యార్డు

18. బహుళ పంటల సాగు అంటే ఏమిటి? జ. ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చెయ్యటం

19. భూమి నుంచి ఉత్పత్తిని (దిగుబడిని) పెంచటానికి అత్యంత సాధారణమైన పద్ధతి ఏది? జ. బహుళ పంటల సాగు

20. రాంపురం కి విద్యుత్ రాకపూర్వం బావుల నుంచి నీళ్ళు తోడటానికి ఉపయోగించిన పరికరం ఏమిటి? జ. పర్షియన్ వీల్

21. రాంపురం లో విద్యుత్ వచ్చిన తరువాత సాగునీటి విస్తీర్ణం పెరగడానికి కారణం ఏమిటి?

జ. విద్యుత్ ను ఉపయోగించి బోరుబావుల ద్వారా తేలికగా నీటిని తోడి సాగు నీరు అందించడానికి వీలయినందున

22. దేశంలో సాగునీటి సదుపాయాలు బాగా ఉన్న ప్రాంతాలు ఏవి? జ. నదీమైదానాలు, కోస్తా ప్రాంతాలు

23. దేశంలో సాగునీటి సదుపాయాలు తక్కువ గా ఉన్న ప్రాంతాలేవి? జ. దక్కన్ పీఠభూమి వంటి పీఠభూమి ప్రాంతాలు

24. దేశంలోని సాగు విస్తీర్ణంలో ఎంత విస్తీర్ణానికి సాగునీటి సదుపాయం ఉంది? జ. 40 శాతం కంటే తక్కువ (సుమారు 40%)

25. దేశంలోని సాగు విస్తీర్ణంలో ఎంత విస్తీర్ణం వర్షాధారంగా ఉంది? జ. 60 శాతం కంటే ఎక్కువ (సుమారు 60%)

26. రసాయనిక ఎరువులు, పురుగుమందులను అధికంగా వాడడం వలన ఏమి జరుగుతోంది? జ. భూసారం తగ్గుతోంది

(అదనపు సమాచారం:- రసాయనిక ఎరువులు, పురుగుమందులను అధికంగా వాడడం వలన, ఇవి నేలలోని బాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులను చంపేస్తాయి. సూక్ష్మజీవులు అన్ని రకాల పోషకాలను మొక్కలకు అందిస్తాయి. ఇవి తగ్గినపుడు ఆయా పోషకాలు అందవు. అంటే నెల సారం తగ్గిపోతుంది.)

27. భారతదేశంలో సాగునీటికి ప్రధానంగా దేనిమీద ఆధారపడుతున్నారు? జ. భూగర్భ జలం మీద

28. భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయికి పడిపోతుండడానికి కారణమేమిటి? జ. సాగునీటికి భూగర్భ జలాలను ఎక్కువగా వాడడం

29. భారతదేశంలో ఎప్పటి నుంచి సాగుభూమి విస్తీర్ణం స్థిరంగా ఉంది? జ. 1970 నుండి

30. 1970 లో భారతదేశంలో సాగుభూమి విస్తీర్ణం ఎంత? జ. 140 మిలియన్ హెక్టార్లు

31. 2010 లో భారతదేశంలో సాగుభూమి విస్తీర్ణం ఎంత? జ. 140 మిలియన్ హెక్టార్లు

32. 2 హెక్టార్ల కంటే తక్కువ సాగు భూమి విస్తీర్ణం కలిగిన రైతులను ఏమంటారు? జ. చిన్న రైతులు

33. 2 హెక్టార్ల కంటే ఎక్కువ సాగు భూమి విస్తీర్ణం కలిగిన రైతులను ఏమంటారు? జ. మధ్య తరగతి, పెద్ద రైతులు

34. దేశంలో ని మొత్తం రైతులలో చిన్న రైతుల శాతం ఎంత? జ. 87%

35. దేశంలో ని మొత్తం రైతులలో మధ్య తరగతి, పెద్ద రైతుల శాతం ఎంత? జ. 13%

36. దేశంలోని మొత్తం సాగు భూమిలో చిన్న రైతుల సాగు భూమి ఎంత శాతంగా ఉంది? జ. 48%

37. దేశంలోని మొత్తం సాగు భూమిలో మధ్య తరగతి, పెద్ద రైతుల సాగు భూమి ఎంత శాతంగా ఉంది? జ. 52%

38. దేశంలో సాగు భూమి పంపిణీ లో అసమానతలు ఉన్నాయని ఎలా చెప్పగలవు?

జ. 87% చిన్న రైతులు 48% సాగుభూమిని సాగు చేయడం, 13% మధ్య తరగతి, పెద్ద రైతులు 52% సాగుభూమిని సాగు చేయడం అనేది దేశంలో సాగు భూమి పంపిణీ లో అసమానతలు ఉన్నాయని సూచిస్తుంది.

39. దేశంలో అనేకమంది రైతులకు చిన్న కమతాలు (చిన్న పొలాలు) ఉండడానికి కారణం ఏమిటి?

జ. వ్యవసాయం తప్ప మిగతా రంగాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా లేకపోవడం మరియూ ఇతర కారణాల వలన ఎక్కువ మంది వ్యవసాయం పై ఆధారపడుతున్నారు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చే భూమినే కుమారులు పెద్ద అయిన తరువాత పంచుకుంటున్నారు. అందువల్ల పెద్ద కమతాలు చిన్న కమతాలుగా మారుతున్నాయి.

40. ఉత్పతి యొక్క ఉద్దేశం ఏమిటి? జ. ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను అందించటం

41. వస్తువులు లేదా సేవలను ఉత్పత్తి చేయటానికి కావలసినవాటిని ఏమంటారు? జ. ఉత్పత్తి కారకాలు

42. ఉత్పత్తి కారకాలు ఎన్ని? అవి ఏవి?

జ ఉత్పత్తి కారకాలు నాలుగు. అవి 1. భూమి, 2. శ్రమ, 3. మూలధనం లేదా పెట్టుబడి, 4. జ్ఞానం, వ్యాపార దక్షత

43. ఉత్పత్తికి అవసరమైన సహజవనరులేవి? జ. భూమి, నీళ్ళు, అడవులు, ఖనిజ లవణాలు మొదలైనవి

44. వ్యవసాయ రంగం లో ఉత్పత్తి కారకాలలో ప్రధానమైనది ఏది? జ. భూమి

45. శ్రమ అంటే ఏమిటి?

జ. శ్రమ అంటే కేవలం శారీరక శ్రమే కాకుండా ఉత్పత్తికి అవసరమైన మానవ ప్రయత్నాలన్నింటినీ శ్రమగానే భావించాలి.

46. శ్రమ కు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.

జ. ఇంజనీర్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, సూపర్ వైజర్లు, యంత్ర ఆపరేటర్లు, సేల్స్ రిప్రజెంటేటివ్లు, రోజువారీ కూలీలు మొదలైన వారు చేసే పనులన్నీ శ్రమ కిందకే వస్తాయి.

47. మూలధనం లేదా పెట్టుబడి అంటే ఏమిటి?

జ. ఉత్పత్తి యొక్క అన్ని దశలలో అవసరమైన రకరకాల వస్తువులకోసం ఖర్చు పెట్టిన సొమ్మును పెట్టుబడి అంటారు.

48. పెట్టుబడిని ఎన్ని రకాలుగా వర్గీకరించవచ్చు? అవి ఏవి?

జ. పెట్టుబడి రెండు రకాలు. అవి 1. స్థిర పెట్టుబడి లేదా భౌతిక పెట్టుబడి 2. నిర్వాహక పెట్టుబడి లేదా నిర్వహణ పెట్టుబడి

49. స్థిర పెట్టుబడి లేదా భౌతిక పెట్టుబడి అంటే ఏమిటి?

జ. ఉత్పత్తిలో అనేక సంవత్సరాలపాటు ఉపయోగపడే పనిముట్లు, యంత్రాలు, భవనాలు వంటి వాటిని స్థిర పెట్టుబడి లేదా భౌతిక పెట్టుబడి అంటారు.

50. స్థిర లేదా భౌతిక పెట్టుబడికి ఉదాహరణ

వేతనాలపై ఖర్చు; ముడి సరుకులపై ఖర్చు; యంత్రాలపై ఖర్చు; మార్కెటింగ్ పై ఖర్చు జ. యంత్రాలపై ఖర్చు

51. నిర్వాహక పెట్టుబడి లేదా నిర్వహణ పెట్టుబడి అంటే ఏమిటి?

జ. ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకులను, ఇతర సరుకులను కొనటానికి, ఉత్పత్తి పూర్తి చేయటానికి, ఉత్పత్తి అయిన వస్తువులు, సేవలను మార్కెట్లో అమ్మటానికి అవసరమైన డబ్బును నిర్వాహక పెట్టుబడి లేదా నిర్వహణ పెట్టుబడి అంటారు.

52. స్థిర పెట్టుబడి కి నిర్వాహక పెట్టుబడి కి గల తేడా ఏమిటి?

జ. స్థిర పెట్టుబడి వస్తువులు ఉత్పత్తి ప్రక్రియతో అయిపోవు. అనేక సంవత్సరాలపాటు ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగపడతాయి. నిర్వాహక పెట్టుబడి వస్తువులు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తిగా వినియోగింపబడి చివరకు మిగలవు.

53. ఉత్పత్తి కారకమైన జ్ఞానం, వ్యాపార దక్షత అంటే ఏమిటి?

జ. భూమి, శ్రమ, భౌతిక పెట్టుబడి ఉపయోగించుకొని సరుకులు లేదా సేవలు ఉత్పత్తి చేయటానికి ఉత్పత్తి ప్రక్రియకు సంబంధించిన జ్ఞానాన్ని కలిగి ఉండడాన్నే జ్ఞానం, వ్యాపార దక్షత అంటారు.

54. రోజువారీ కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం కంటే తక్కువ కూలీ లభించడానికి కారణం ఏమిటి?

జ. కూలీల మధ్య తీవ్రమైన పోటీ ఉండడం అనగా తక్కువ కూలీకైనా పనిచెయ్యటానికి కూలీలు సిద్ధపడడం

55. MNGREGA ని విస్తరించండి.

జ. Mahatma Gandhi National Rural Employment Gurantee Act – మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (వివరణ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద అమలు చేస్తున్న పథకాన్ని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం Mahatma Gandhi National Rural Employment Gurantee Scheme అంటారు)

56. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను ఎప్పుడు చేసారు? జ. 2005 లో

57. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది? జ. 2006 ఫిబ్రవరి నుండి

58. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం కింద సంవత్సరానికి ఎన్ని రోజులు పని కల్పించాలి? జ. 100 రోజులు

59. రాష్ట్రంలోని యజమానులందరూ (ప్రభుత్వ, ప్రైవేట్) చెల్లించవలసిన కనీస కూలీరేట్లను ఎవరు నిర్ణయిస్తారు? జ. ప్రభుత్వం

60. ఒక పనికి ఆడవాళ్ళ కంటే మగవాళ్ళకు ఎక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది?

జ. మగవాళ్ళు ఆడవాళ్ళ కంటే ఎక్కువ శారీరక శ్రమ ఉపయోగించి పనులు బాగా చేస్తారనే నమ్మకం, లింగ వివక్షత

61. చాలా మంది చిన్న రైతులు నిర్వహణ పెట్టుబడిని ఏవిధంగా సమకూర్చుకుంటారు? జ. అప్పు చేసి

62. చిన్న రైతులు నిర్వహణ పెట్టుబడి కోసం ఎవరి దగ్గర అప్పులు చేస్తారు?

జ. పెద్దరైతులు, వడ్డీవ్యాపారస్తులు, సాగుకు అవసరమయ్యే వివిధ ఉత్పాదకాలను సరఫరాచేసే వ్యాపారస్తుల దగ్గర అప్పు చేస్తారు.

63. రైతులకు ఏ ఏ పనులకు నిర్వహణ పెట్టుబడి అవసరమవుతుంది?

జ. విత్తనాలు, రసాయనిక ఎరువులు, పురుగుమందులు, సాగు నీళ్ళు కొనటానికి, వ్యవసాయ పరికరాల మరమ్మతులకు, కూలీలకు చెల్లింపులు మొదలైనవి.

(వివరణ:- ట్రాక్టరు కొంటే అది స్థిర పెట్టుబడి. ఆ ట్రాక్టరు కు చిన్న చిన్న మరమ్మతులు చేయిస్తే అది నిర్వహణ పెట్టుబడి)

64. మధ్య తరగతి, పెద్ద రైతులు నిర్వహణ పెట్టుబడిని ఏవిధంగా సమకూర్చుకుంటారు?

జ. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంలోని మిగులును నిర్వహణ పెట్టుబడిగా ఉపయోగిస్తారు

65. వ్యవసాయంలో భౌతిక పెట్టుబడి వేటికి అవసరం అవుతుంది?

 జ. ట్రాక్టర్లు, నూర్పిడి యంత్రాలు, పంటకోత యంత్రాలు, బోరుబావులు మొదలైన వాటికోసం పెట్టిన పెట్టుబడి భౌతిక పెట్టుబడి

66. ఉత్పత్తి – వినియోగం = ________________ జ. మిగులు

(వివరణ:- ఒక రైతు 100 బస్తాల గోధుమలు పండించాడనుకుంటే, వాటిలో 40 బస్తాలను సొంతానికి వినియోగించుకుంటే అప్పుడు మిగులు 60 బస్తాలు. ఉత్పత్తి 100 – వినియోగం 40 = మిగులు 60)

67. రాంపురం లో రెండవ సాధారణ కార్యకలాపం ఏది? జ. పాడి పరిశ్రమ

68. పాల ఉత్పత్తికి కావలసిన ఉత్పత్తి కారకాలేవి?

జ. భూమి - షెడ్డు నిర్మించడానికి; శ్రమ – గేదెలపోషణకు; భౌతిక పెట్టుబడి – గేదెలు కొనడానికి;
నిర్వహణ పెట్టుబడి – పశువుల మేత, మందులు కొనడానికి

69. రాంపురంలో నిర్వహించే వ్యవసాయేతర కార్యకలాపాలేవి?

జ. పాడి పరిశ్రమ(పాల ఉత్పత్తి), బెల్లం తయారీ, కిరాణా దుకాణాలు నడపడం, పిండిమర నిర్వహించడం, సరుకుల రవాణా మొ.

70. మీకు తెలిసిన కొన్ని వ్యవసాయేతర కార్యకలాపాలను తెలుపండి.

జ. కోళ్ళ పెంపకం, రవాణా, బుట్టల తయారీ, పాడి పరిశ్రమ, వడ్రంగం పని, ఇటుకల తయారీ, దుకాణాల ఏర్పాటు, చేపల పెంపకం, బట్టల తయారీ మొదలైనవి.

71. 2009-2010 లో భారతదేశం లోని ప్రతి 100 మంది గ్రామీణ కార్మికులలో ఎంత మంది వ్యవసాయేతర పనులలో ఉంటున్నారు?

జ. 32 మంది

72. గ్రామాలలో వ్యవసాయేతర కార్యకలాపాలు పెరగాలంటే ఏమి చెయ్యాలి?

తక్కువ వడ్డీకి అప్పులు అందుబాటులో ఉండాలి; వస్తువులు, సేవలు అమ్మటానికి మార్కెటు ఉండాలి;
మంచి రోడ్లు, రవాణా, టెలిఫోన్ సౌకర్యం ఉండాలి; పైవన్నీ జ. పైవన్నీ

73. గ్రామాలలో వ్యవసాయేతర కార్యకలాపాలు పెరగాల్సిన ఆవశ్యకత ఏమిటి?

జ. గ్రామాల నుంచి పట్టణాలకు వలసలను అరికట్టడానికి, వ్యవసాయ రంగంలో అదనంగా ఉన్నవారికి ఉపాధి కల్పించడానికి

74. వ్యవసాయ కార్యకలాపానికి ఉదాహరణ

దుకాణాల నిర్వహణ; రవాణా; నూర్పిడి చేయడం; గనుల త్రవ్వకం జ. నూర్పిడి చేయడం

75. వ్యవసాయ ప్రాముఖ్యత గురించి నినాదాలు రాయండి.

జ. రైతు లేనిదే – ఆహారం లేదు; గ్రామానికి రైతు – వెన్నెముక; పంటల సాగు – ప్రజల బాగు

# . 10. ప్రపంచీకరణ

1. అంతర్జాతీయ ఆర్థిక మార్పిడిల యొక్క మూడు ప్రవాహాలను పేర్కొనండి?

జ. 1.వస్తువులు, సేవల ప్రవాహం, 2.శ్రమ ప్రవాహం మరియు 3.పెట్టుబడి ప్రవాహం

2. ప్రపంచీకరణకు రాజకీయ కోణం ఉంది అనే దానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

 జ. పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలో ట్యునీషియా, ఈజిప్టు వంటి దేశాలలో నియంతల పాలనను తొలగించటానికి చోటుచేసుకున్న విప్లవాలు ప్రపంచీకరణ యొక్క రాజకీయ కోణానికి ఉదాహరణ.

3. అరబ్ వసంతం అంటే ఏమిటి?

జ. పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలో ట్యునీషియా, ఈజిప్టు వంటి దేశాలలో నియంతల పాలనను తొలగించటానికి అక్కడి ప్రజలు చేస్తున్న ఉద్యమాలకు విదేశీయుల యాజమాన్యం లో నడుపబడుతున్న ప్రసార మాధ్యమాలు మద్దతు ఇచ్చాయి. చివరకు నియంతల పాలన అంతమయింది. ఈ విధంగా చోటుచేసుకున్న విప్లవాలను అరబ్ వసంతం అంటారు.

4. అరబ్ వసంతం లో ఎవరు కీలకపాత్ర పోషించారు? జ. విదేశీయుల యాజమాన్యం లో నడుపబడుతున్న ప్రసార మాధ్యమాలు

5. అరబ్ వసంతం సంభవించిన రెండు దేశాలను పేర్కొనండి. జ. ట్యునీషియా, ఈజిప్టు

6. ప్రపంచీకరణకు సాంస్కృతిక కోణం ఉంది అనే దానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

   జ. 19 వ శతాబ్దంలో భారతదేశం నుంచి కార్మికులు కరేబియన్ దీవులకు, మారిషస్, ఫిజీ, మలయా, శ్రీలంక వంటి దేశాలకు వెళ్ళారు. ఇలా వలస వెళ్ళిన వాళ్ళల్లో చాలా మంది ఆయా దేశాలలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఈ విధంగా సాంస్కృతిక మేళవింపులు అనేకం జరిగాయి.

7. బహుళ జాతి సంస్థ అంటే ఏమిటి?

   జ. ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తిని చేపట్టే లేదా ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను బహుళజాతి సంస్థ అంటారు.

8. కాల్ సెంటర్ చేసే పని ఏమిటి? జ. వినియోగ దారులకు సేవలు (Customer care) అందించటం

   (వివరణ-కంపెనీ ఉత్పత్తిచేసే వస్తువు లేదా సేవకు సంబంధించిన సమాచారాన్ని కాల్ సెంటర్ లో వినియోగదారులకు చెబుతారు)

9. విదేశీ పెట్టుబడి అంటే ఏమిటి?

   జ. భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర పరికరాలు వంటి వాటి కోసం బహుళ జాతి సంస్థలు ఖర్చు పెట్టే మొత్తాన్ని విదేశీ పెట్టుబడులు అంటారు.

10. బహుళ జాతి సంస్థలు పని ప్రదేశాన్ని ఎంచుకోటానికి ఉపయోగించే సాధారణ సూచిక కానిది.

    మార్కెట్లకు దగ్గరగా ఉండడం;

    ఎక్కువఖర్చుతో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని కార్మికుల లభ్యత;

    ఇతర ఉత్పత్తి కరాకాల అందుబాటు;

    తమ ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వ విధానాలు ఉండటం

    జ. ఎక్కువఖర్చుతో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని కార్మికుల లభ్యత;

    (సరియనైది: తక్కువఖర్చుతో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని కార్మికుల లభ్యత)

11. సాధారణంగా బహుళ జాతి సంస్థల ప్రాధాన్య అంశము కానిది

    చౌకగా లభించే నిర్మాణ ప్రాంతాలను అన్వేషించుట; ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందించుట;

    ఒకటి కన్నా ఎక్కువ దేశాలలో కార్యకలాపాలు నిర్వహించుట; కార్మిక సంక్షేమ చర్యలను చేపట్టుట

    జ. కార్మిక సంక్షేమ చర్యలను చేపట్టుట

12. బహుళ జాతి సంస్థలు ఆయా దేశాల స్థానిక కంపెనీలతో కలిసి ఉత్పత్తిని చేపట్టడాన్ని ఏమంటారు? జ. జాయింట్ వెంచర్

13. బహుళజాతి సంస్థలతో జాయింట్ వెంచర్ ఏర్పరచుకున్న స్థానిక కంపెనీలు ఏవిధంగా లాభపడతాయి?

    జ. బహుళ జాతి సంస్థలు తెచ్చే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్లా, అదనపు పెట్టుబడుల వల్లా స్థానిక కంపెనీలు ప్రయోజనం పొందుతాయి.

14. బహుళజాతి సంస్థలు భారతదేశంలో ఏర్పరచుకున్న జాయింట్ వెంచర్ కి ఉదాహరణ ఇవ్వండి.

    జ. అమెరికా బహుళజాతి కంపెనీ అయిన "కార్గిల్ ఫుడ్స్" భారతదేశ స్థానిక కంపెనీ అయిన "పారఖ్ ఫుడ్స్" తో జాయింట్ వెంచర్

15. పారఖ్ ఫుడ్స్ గురించి రాయండి.

    జ. పారఖ్ ఫుడ్స్ కు నాలుగు నూనె శుద్ధి కర్మాగారాలు, భారతదేశమంతటా పెద్ద మార్కెటింగ్ నెట్ వర్క్, తమ బ్రాండుకు మంచిపేరు ఉన్నాయి. ఈ కంపెనీ అమెరికా కు చెందిన "కార్గిల్ ఫుడ్స్" తో జాయింట్ వెంచర్ ఏర్పరచుకుంది.

16. భారతదేశంలో వంటనూనెలలో పెద్ద ఉత్పత్తిదారు గా ఉన్నది ఏది? జ. కార్గిల్ ఫుడ్స్

    (వివరణ:-"పారఖ్ ఫుడ్స్" తో "కార్గిల్ ఫుడ్స్" ముందుగా జాయింట్ వెంచర్ ఏర్పరచుకుంది. రెండు సంవత్సరాల తర్వాత దానిని కార్గిల్ ఫుడ్స్ కొనేసింది. అప్పటినుండి భారత దేశంలో వంటనూనెలలో కార్గిల్ ఫుడ్స్ పెద్ద ఉత్పత్తిదారు గా పరిణమించింది)

17. బహుళజాతి కంపెనీలు వివిధ దేశాలలో ఉత్పత్తిని ఏవిధంగా చేపడతాయి? లేదా

    బహుళజాతి కంపెనీలు దేశాల మధ్య ఉత్పత్తిని ఏవిధంగా అనుసంధానం చేస్తాయి?

    జ. ఆయా దేశాల స్థానిక కంపెనీలతో జాయింట్ వెంచర్ ఏర్పరచుకోవడం, ఆయా దేశాలలోని స్థానిక కంపెనీలను కొనేయడం, ఆయా దేశాలలోని చిన్న ఉత్పత్తి దారులకు ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వడం మొదలైన విధానాల ద్వారా ఉత్పత్తిని చేపడతాయి.

18. బహుళజాతి సంస్థలు భారతదేశంలో ఏర్పరచుకున్న జాయింట్ వెంచర్ కి ఉదాహరణ ఇవ్వండి.

జ. అమెరికా బహుళజాతి కంపెనీ అయిన "ఫోర్డ్ మోటార్స్" భారతదేశ కంపెనీ అయిన "మహీంద్రా & మహీంద్రా కంపెనీ" తో 1995 లో జాయింట్ వెంచర్ ఏర్పరచుకుంది.

19. మహీంద్రా & మహీంద్రా కంపెనీ గురించి రాయండి.

జ. మహీంద్రా & మహీంద్రా కంపెనీ భారతదేశంలో జీపులు, లారీలను ఉత్పత్తి చేసే అతిపెద్ద కంపెనీ. ఇది 1995 లో ఫోర్డ్ మోటార్స్ అనే అమెరికా బహుళ జాతి కంపెనీ తో కార్లను ఉత్పత్తి చేయడానికి జాయింట్ వెంచర్ ఏర్పరచుకొంది.

20. ఫోర్డ్ మోటార్స్ భారతదేశానికి ఎప్పుడు వచ్చింది? జ. 1995 లో

21. ఫోర్డ్ మోటార్స్ ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని దేశాలలో ఉత్పత్తి సౌకర్యాలు కలిగి ఉంది? జ. 26 దేశాలలో

22. 1995 లో ఫోర్డ్ మోటార్స్ భారతదేశంలో 1700 కోట్ల రూపాయలతో ఎక్కడ కర్మాగారాన్ని నెలకొల్పింది? జ. చెన్నై లో

23. 2004 నాటికి ఫోర్డ్ మోటార్స్ భారతదేశంలో ఎన్ని కార్లు అమ్ముతోంది? జ. 27,000

24. 2004 నాటికి ఫోర్డ్ మోటార్స్ 24,000 కార్లను ఇండియా నుండి ఏ ఏ దేశాలకు ఎగుమతి చేసేది?

జ. దక్షిణ ఆఫ్రికా, మెక్సికో, బ్రెజిల్

25. బ్రిటిష్ వారు భారతదేశం లో వ్యాపారం చేయడానికి స్థాపించిన కంపెనీ ఏది? జ. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ

26. విదేశీ వాణిజ్యం అంటే ఏమిటి?

జ. వివిధ దేశాల మధ్య జరిగే వ్యాపారాన్ని విదేశీ వాణిజ్యం అంటారు. మరో విధంగా చెప్పాలంటే ఒక దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులను, సేవలను ఇతర దేశాలలో అమ్మటాన్ని విదేశీ వాణిజ్యం అంటారు.

27. విదేశీ వాణిజ్యం వలన ఉత్పత్తిదారులకు కలిగే లాభమేమి?

జ. ఉత్పత్తిదారులకు దేశీయ మార్కెట్లకు మించిన అవకాశాలను విదేశీ వాణిజ్యం అందిస్తుంది. అంటే తమ దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా తమ ఉత్పత్తులను అమ్ముకొనే అవకాశం వస్తుంది.

28. విదేశీ వాణిజ్యం వలన వినియోగదారులకు లేదా కొనుగోలుదారులకు కలిగే లాభమేమి?

జ. కొనుగోలుదారులకు స్థానికంగా ఉత్పత్తి అయిన వస్తువులే కాకుండా మరిన్ని వస్తువులు అందుబాటులోకి వస్తాయి.

29. ప్రపంచీకరణ అంటే ఏమిటి?

జ. అధిక విదేశీ పెట్టుబడులు, అధిక విదేశీ వాణిజ్యం వల్ల వివిధ దేశాల ఉత్పత్తి, మార్కెట్ల మధ్య అనుసంధానం పెరిగింది. వేగంగా పెరుగుతున్న ఈ దేశాల అనుసంధానం, అంతఃసంబంధాలే ప్రపంచీకరణ.

30. ప్రపంచీకరణ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సంస్థలేవి?? జ. బహుళజాతి సంస్థలు

31. దేశాలను అనుసంధాన పరిచే వివిధ మార్గాలేవి?

జ. దేశాల మధ్య ఉత్పత్తిని అనుసంధానం చేయడం, దేశాల మధ్య వాణిజ్యాన్ని, మార్కెట్లను అనుసంధానం చేయడం.

32. సరికాని జతను గుర్తించండి.

| బహుళజాతి కంపెనీ | దేశం | |
|---|---|---|
| నైక్ | అమెరికా | |
| కోకాకోలా | అమెరికా | |
| పెప్సి | అమెరికా | |
| హోండా | చైనా | జవాబు: హోండా – చైనా (సరియైనది : హోండా – జపాన్) |

33. సరికాని జతను గుర్తించండి.

| బహుళజాతి కంపెనీ | దేశం | |
|---|---|---|
| నోకియా | అమెరికా | |
| ఫోర్డ్ మోటార్స్ | అమెరికా | |
| కార్గిల్ ఫుడ్స్ | అమెరికా | |
| ఇన్ఫోసిస్ | భాతర దేశం | జవాబు: నోకియా - అమెరికా (సరియైనది : నోకియా – ఫిన్ లాండ్) |

34. క్రింది వాటిలో భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి

హోండా; టాటా మోటార్స్; నోకియా; పెప్సి జ. టాటా మోటార్స్ (మిగిలినవి విదేశీ బహుళ జాతి కంపెనీలు)

35. ప్రపంచీకరణ దేశాలను అనుసంధానం చేయటం వల్ల

ఉత్పత్తిదారుల మధ్య పోటీని తగ్గిస్తుంది.

ఉత్పత్తిదారుల మధ్య పోటీని పెంచుతుంది.

ఉత్పత్తిదారుల మధ్య పోటీలో తేడా ఉండదు. జవాబు:- ఉత్పత్తిదారుల మధ్య పోటీని పెంచుతుంది.

36. ప్రపంచీకరణకు దోహదం చేసిన అంశాలేవి?

జ. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరించడం, విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల విధానాల సరళీకరణ, ప్రపంచ వాణిజ్య సంస్థ లాంటి అంతర్జాతీయ సంస్థల మద్దతు

37. ప్రపంచీకరణ ప్రక్రియకు ముఖ్య కారణం ఏది? జ. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరించడం

38. వాణిజ్య అవరోధానికి ఒక ఉదాహరణ ఇవ్వండి. జ. పన్ను

39. వాణిజ్య అవరోధాలను ప్రభుత్వం ఎందుకు ఉపయోగిస్తుంది?

జ. విదేశీ వాణిజ్యాన్ని పెంచటానికి, లేదా తగ్గించటానికి (నియంత్రించడానికి) ప్రభుత్వం వాణిజ్య అవరోధాలను ఉపయోగిస్తుంది.

40. స్వాతంత్ర్యం పొందిన తరువాత భారత ప్రభుత్వం విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవరోధాలు కల్పించింది?

జ. దేశంలోని ఉత్పత్తిదారులకు విదేశీ పోటీ నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వం భావించడం.

41. స్వాతంత్ర్యం పొందిన తొలినాళ్ళలో ఎటువంటి వస్తువుల దిగుమతిని మాత్రమే ప్రభుత్వం అనుమతించింది?

జ. యంత్రాలు, రసాయనిక ఎరువులు, ముడి చమురు వంటి వాటి దిగుమతిని మాత్రమే ప్రభుత్వం అనుమతించింది.

42. ప్రభుత్వం విధించిన అవరోధాలను, పరిమితులను తొలగించటాన్ని ఏమంటారు?

జ. ఆర్థిక సరళీకరణ లేదా సరళీకృత ఆర్థిక విధానం

43. భారతదేశంలో ఆర్థిక సరళీకరణ లేదా సరళీకృత ఆర్థిక విధానం ఎప్పటి నుంచి మొదలయింది? జ. 1991 నుంచి

44. ఆర్థిక సరళీకృత విధానంలో ప్రభుత్వం

ఎక్కువ పరిమితులను విధిస్తుంది; తక్కువ పరిమితులను విధిస్తుంది;

ఎగుమతులను నిషేధిస్తుంది; దిగుమతులను నిషేధిస్తుంది

జవాబు:- తక్కువ పరిమితులను విధిస్తుంది

45. WTO ని విస్తరించండి జ. World Trade Organisation – ప్రపంచ వాణిజ్య సంస్థ

46. ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క ఉద్దేశం ఏమిటి?

జ. అంతర్జాతీయ వాణిజ్యంలో సరళీకృత విధానాలు ఏర్పడేలా చూడడం అనగా విదేశీ వాణిజ్యానికి, పెట్టుబడులకు ఎటువంటి అవరోధాలు లేకుండా స్వేచ్ఛగా ఉండేటట్లు చూడడం.

47. అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన నియమాలను రూపొందించే అంతర్జాతీయ సంస్థ ఏది? జ. ప్రపంచ వాణిజ్య సంస్థ

48. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) లో సభ్య దేశాలు ఎన్ని? జ. దాదాపు 150 దేశాలు (ఖచ్చితంగా 164 దేశాలు)

49. ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క ఉద్దేశం

అంతర్జాతీయ వాణిజ్యాన్ని సరళీకృతం చేయుట; విదేశీ పెట్టుబడులకు అవరోధాలు విధించుట

ప్రపంచీకరణను నిరుత్సాహపరచుట; వెనుకబడిన దేశాలకు ప్రత్యేక లబ్దిని చేకూర్చుట

జవాబు:- అంతర్జాతీయ వాణిజ్యాన్ని సరళీకృతం చేయుట

50. ప్రపంచ వాణిజ్య సంస్థకు సంబంధించి ఇది నిజం కాదు

అన్ని దేశాలు స్వేచ్ఛా వాణిజ్యం చేపట్టేలా అనుమతిస్తుంది;

వ్యాపార అవరోధాలను ప్రోత్సహిస్తుంది;

అంతర్జాతీయ వాణిజ్యంలో సరళీకృత విధానాలు ఏర్పడేలా చూస్తుంది;

అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి నియమాలను రూపొందిస్తుంది

జవాబు:- వ్యాపార అవరోధాలను ప్రోత్సహిస్తుంది (సరియైనది – వ్యాపార అవరోధాలను లేకుండా చూస్తుంది)

51. సమాచారాన్ని పూరించండి

భారతదేశ GDP లో వ్యవసాయ రంగం వాటా - 17 %

అమెరికా GDP లో వ్యవసాయ రంగం వాటా - 01 %

భారతదేశం మొత్తం ఉపాధి లో వ్యవసాయ రంగం వాటా - 53 %

అమెరికా మొత్తం ఉపాధిలో వ్యవసాయ రంగం వాటా - ? జవాబు: 0.5 %

52. అమెరికా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను చాలా తక్కువ ధరలకు అమ్మగలగడానికి కారణం ఏమిటి?

జ. అమెరికా ప్రభుత్వం తన దేశంలోని రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇవ్వడం వలన

53. అమెరికా ప్రభుత్వం రైతులకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వడం అనేది ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలకు విరుద్ధమని మీరు భావిస్తున్నారా? ఎందుకు?

జ. అమెరికా ప్రభుత్వం రైతులకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వడం వలన, వారు తమ వ్యవసాయ ఉత్పత్తులను చాలా తక్కువ ధరలకు ఇతర దేశాలలో అమ్మగలుగుతున్నారు. ఇది ఆ దేశాలలోని రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంటే ఆ దేశాలలోని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల ధరల కంటే ఎక్కువగా ఉండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున అమెరికా తన రైతులకు చేసే ఆర్థిక సహాయం ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలకు విరుద్ధం.

54. ప్రపంచీకరణ వలన భారతదేశంలో వినియోగదారులు ఏవిధంగా లాభం పొందారు?

జ. ప్రపంచీకరణ వల్ల భారతదేశంలో వినియోగదారులు, ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది. వీళ్ళు ఎంచుకోటానికి ఇప్పుడు ఎన్నో వస్తువులు లభిస్తున్నాయి. అనేక ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి.

55. ప్రపంచీకరణ ప్రయోజనాలుఎవరికి వెంటనే అందుతున్నాయి?

i) సంపన్న వినియోగదారులకు ii) నైపుణ్యం, విద్య, సంపద ఉన్న వాళ్లకు iii) రైతులకు iv) పేద ప్రజలకు

ఎ) i మరియు ii బి) iii మరియు iv సి) i మరియు iii డి) i మరియు iv జవాబు:- i మరియు ii

56. ప్రపంచీకరణ ఫలితం

దేశాల మధ్య పోటీ పెరగడం; చిన్న ఉత్పత్తిదారులు లాభాలు పొందడం

దేశాల మధ్య సంబంధాలు తగ్గడం; వస్తువులు అందుబాటులో లేకపోవడం జ. దేశాల మధ్య పోటీ పెరగడం

57. భారత దేశం పై ప్రపంచీకరణ ప్రభావం కి సంబంధించి సరికానిది.

వినియోగదారులకు మేలు జరిగింది; చిన్న ఉత్పత్తి దారులు లాభపడ్డారు;

IT తో కూడిన సేవలు అందించే కంపెనీలలో ఉద్యోగాలు పెరిగాయి; కొన్ని భారతీయ కంపెనీలు MNC లుగా ఎదిగాయి

జవాబు:- చిన్న ఉత్పత్తిదారులు లాభ పడ్డారు. (సరియైనది : చిన్న ఉత్పత్తిదారులు పెను సవాళ్ళను ఎదుర్కొన్నారు)

58. భారత దేశంలో ప్రపంచీకరణ ప్రభావాలు ఏవి?

i) ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది

ii) కార్మికులు, ఉత్పత్తిదారులపై ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు.

iii) బహుళజాతి సంస్థలు వచ్చాయి

iv) ఎంచుకోవటానికి ఎన్నో వస్తువులు లభిస్తున్నాయి.

ఎ) (i), (iii) మరియు (iv) మాత్రమే బి) (ii), (iii) మరియు (iv) మాత్రమే

సి) (i), (ii) మరియు (iii) మాత్రమే డి) (i), (ii), (iii) మరియు (iv) మాత్రమే

జవాబు:- (i), (ii), (iii) మరియు (iv) మాత్రమే

59. బహుళ జాతి సంస్థలు భారతదేశంలో ఎటువంటి కంపెనీలలో పెట్టుబడులు పెట్టాయి?

జ. సెల్ ఫోన్లు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్, శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్స్ వంటి పరిశ్రమలలోనూ, బ్యాంకింగ్ వంటి సేవలలోనూ

60. సమాచారాన్ని పూరించండి.

| భారతీయ బహుళజాతి కంపెనీ | ఉత్పత్తి చేస్తున్న వస్తు, సేవలు |
|---|---|
| టాటా మోటార్స్ | వాహనాలు |
| ఇన్ఫోసిస్ | IT (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) |
| రాన్ బాక్సీ | మందులు |
| ఏషియన్ పెయింట్స్ | రంగులు |

సుందరం ఫాస్టెనర్స్ ? జవాబు: నట్టులు, బోల్టులు

61. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేలా విదేశీ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం నెలకొల్పుతున్న పారిశ్రామిక ప్రాంతాలేవి?
జ. ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (SEZs)

62. SEZ ని విస్తరించండి. జ. ప్రత్యేక ఆర్థిక మండలి – Special Economic Zone

63. ప్రత్యేక ఆర్థిక మండలి (SEZ) లో ఉండే ప్రపంచస్థాయి సౌకర్యాలు ఏమిటి?
జ. విద్యుత్తు, నీళ్ళు, రోడ్లు, రవాణా, గిడ్డంగులు, విద్య, వినోద సదుపాయాలు మొదలైనవి.

64. ప్రత్యేక ఆర్థిక మండళ్ళ (SEZ) లో కర్మాగారాలను స్థాపించే కంపెనీలకు పన్నుల విషయంలో ఇచ్చే రాయితీ ఏమిటి?
జ. మొదటి అయిదేళ్ళ పాటు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన పనిలేదు

65. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం కార్మిక చట్టాలను ఏవిధంగా సడలించింది?
జ. కార్మికులను దీర్ఘకాలిక ప్రాతిపదికన కాకుండా పని ఒత్తిడిని బట్టి తక్కువ కాల వ్యవధికి నియమించుకునే అవకాశం ఇచ్చింది.

66. న్యాయమైన ప్రపంచీకరణ అంటే ఏమిటి?
జ. ప్రపంచీకరణ వలన అందరికీ అవకాశాలు సృష్టించబడాలి. దాని ప్రయోజనాలు మరింత బాగా పంచుకోబడాలి.

67. న్యాయమైన ప్రపంచీకరణలో ఎవరి పాత్ర ప్రధానమైనది? జ. ప్రభుత్వం పాత్ర

68. WB ని విస్తరించండి. జ. ప్రపంచ బ్యాంకు World Bank

69. IBRD ని విస్తరించండి.
జ. పునర్నిర్మాణం, అభివృద్ధికి అంతర్జాతీయ బ్యాంకు International Bank for Reconstruction and Development

70. IDA ని విస్తరించండి. జ. అంతర్జాతీయ అభివృద్ధి సంఘం International Development Association

71. ఏ ఏ సంస్థలను కలిపి ప్రపంచ బ్యాంకుగా వ్యవహరిస్తారు? జ. IBRD మరియు IDA లను కలిపి

72. IBRD మరియు IDA లలో ఎన్ని సభ్యదేశాలు ఉన్నాయి? జ. 170 కి పైగా
(వివరణ:- IBRD లో 189 సభ్యదేశాలు, IDA లో 173 సభ్యదేశాలు ఉన్నాయి)

73. ప్రపంచ బ్యాంకు లో అమెరికా ఓటు విలువ ఎంత? జ. 16%

74. ప్రపంచ బ్యాంకు లో జపాన్, జర్మనీ, యుకె, ఫ్రాన్స్ వంటి దేశాల ఒక్కొక్క దేశం యొక్క ఓటు విలువ ఎంత? జ. 3-6%

75. IMF ని విస్తరించండి. జ. అంతర్జాతీయ ద్రవ్య నిధి International Monitoring Fund

# 11. ఆహార భద్రత

1. ఆహార భద్రత లోని మూడు ముఖ్యమైన అంశాలేవి? జ. ఆహారధాన్యాల ఉత్పత్తి, ఆహారధాన్యాల లభ్యత. ఆహార అందుబాటు
(వివరణ: 1. దేశం మొత్తానికి సరిపోయేటంత ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాలి. 2. దేశం మొత్తానికి సరిపోయేటంత ఆహార ధాన్యాల లభ్యత ఉందోలేదో చూడాలి. అంటే దేశంలో “తలసరి సగటు ఆహార ధ్యాన్యాల లభ్యత” సరిపడా ఉండాలి. 3. దేశంలో ప్రతి ఒక్కరూ ఆహారాన్ని కొని, వినియోగించే స్థితిలో ఉండాలి. కనీసంగా అవసరమైన ఆహారం ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండాలి)
2. ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచాలంటే ఏమి చేయాలి? జ. సాగు విస్తీర్ణం, హెక్టారుకు దిగుబడులను పెంచాలి
3. సాగు కింద ఉన్న భూమి స్థిరంగా ఉన్నపుడు ఉత్పత్తిని పెంచాలంటే ఏమి చేయాలి? జ. దిగుబడిని పెంచాలి
4. హెక్టారుకు లభించే పంట దిగుబడిని పెంచటానికి ఏ విధానాలు అవలంబించాలి?
జ. అధిక దిగుబడినిచ్చే వంగడాలను (High Yielding Varieties), ఎరువులను (Fertilizers), క్రిమిసంహారక మందులను (Pesticides) వాడడం, సాగు నీటి వసతిని పెంచటం, బహుళ పంటల సాగు వంటి నూతన పద్ధతులను ఉపయోగించడం.
5. తక్కువ దిగుబడి ఉన్న పంటలను ప్రధానంగా ఎటువంటి ప్రాంతాలలో సాగుచేస్తారు? జ. వర్షాధార ప్రాంతాలలో
6. వర్షాభావ పంట రకాల దిగుబడులను పెంచే మార్గాలేవి?
జ. వర్షాభావ పంట రకాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విత్తటం, వర్షపు నీటిని నిల్వచేయటం, పంట మార్పిడి వంటి పద్ధతుల ద్వారా దిగుబడులు పెంచాలి.
7. భారతదేశంలో వరి, గోధుమలను పండిస్తున్న విధానం “సుస్థిర పద్ధతి” కాదని కొంతమంది భావించడానికి కారణమేమి?

జ. రసాయనిక ఎరువులను, పురుగుమందులను అశాస్త్రీయంగా, విచక్షణారహితంగా వాడటంవల్ల దిగుబడులు అయితే పెరిగాయి. కాని ఈపద్ధతుల వల్ల నేలక్షీణతకు గురయ్యింది, భూగర్భజల వనరులు అంతరించిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే దిగుబడులు పెరగటం అటుంచి పడిపోవటం మొదలవుతుంది. అందువల్ల ఇది సుస్థిర పద్ధతి కాదని అంటున్నారు.

8. ఆహారధాన్యాల ఉత్పత్తి, లభ్యతల మధ్య తేడా ఎందుకు ఉంటుంది?
జ. ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలలో కొంత వృధా అవుతుంది. కొంత పశువుల దాణాకు, కొంత విత్తనాలకు ఉపయోగిస్తారు. ఆహారధాన్యాలలో కొంత భాగాన్ని ఎగుమతి చేస్తారు. కొంత భాగాన్ని ప్రభుత్వం నిల్వ ఉంచుతుంది. అంటే ఉత్పత్తి అయినదంతా లభ్యతలో ఉండదు అని అర్థం.

9. సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలను ఏవిధంగా లెక్కిస్తారు?
జ. సంవత్సరంలో లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలు = *సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి + **నికర దిగుమతులు – ***ప్రభుత్వ నిల్వలలో తేడా
(*ఉత్పత్తి లో నుంచి విత్తనం, దాణా, వృధా లను తీసివేస్తే సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి వస్తుంది. **దిగుమతులు లో నుంచి ఎగుమతులను తీసివేస్తే నికర దిగుమతులు వస్తాయి. ***సంవత్సరం ముగిసేనాటికి ఉన్న నిల్వలులో నుంచి సంవత్సరం ఆరంభం నాటికి ఉన్న నిల్వలు తీసివేస్తే ప్రభుత్వ నిల్వలలో తేడా వస్తుంది)

10. సగటున ప్రతి వ్యక్తికీ, ప్రతి రోజు లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలను ఏవిధంగా లెక్కిస్తారు?
జ. సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహార ధ్యాన్యాలను జనాభా తో భాగిస్తే వస్తుంది

11. ఉత్పత్తి కాకుండా ఆహారధాన్యాల లభ్యత పెంచటానికి ఉన్న మార్గాలేవి?
జ. దిగుమతులు పెంచటం, ప్రభుత్వ నిల్వలను ఉపయోగించుకోవటం

12. భారత దేశంలో "తలసరి ఆహార ధాన్యాల లభ్యత" కు సంబంధించిన సమాచారాన్ని పూరించండి.

| సంవత్సరం | తలసరి ఆహార ధాన్యాల లభ్యత |
|---|---|
| 1971 | 469 గ్రాములు |
| 1991 | 510 గ్రాములు |
| 2011 | ? |

జ. 463 గ్రాములు

13. ఆహారధాన్యాలు అంటే ఏమిటి? జ. వంటనూనె, ధాన్యాలు, పప్పు దినుసులను కలిపి ఆహార ధాన్యాలు అంటారు
14. ధాన్యాలు ను ఎన్నిరకాలుగా వర్గీకరించవచ్చు? అవి ఏవి? జ. 2 రకాలు అవి 1. ప్రధాన ధాన్యాలు 2. చిరు లేదా తృణ ధాన్యాలు
15. ప్రధాన ధాన్యాలకు ఉదాహరణలు ఇవ్వండి. జ. వరి, గోధుమ మొదలైనవి
16. చిరు లేదా తృణ ధాన్యాలకు ఉదాహరణలు ఇవ్వండి. జ. జొన్న, రాగి, సజ్జ మొదలైనవి
17. ఏ ఆహారధాన్యాలు లో పోషక విలువలు ఎక్కువ ఉంటాయి? జ. చిరు లేదా తృణ ధాన్యాలలో
18. వర్షాధార ప్రాంతాలలో ఏ రకం ఆహారధాన్యాలు పండుతాయి? జ. చిరు లేదా తృణ ధాన్యాల పంటలు
19. తృణ ధాన్యాలు అనే పేరు ఎందుకు వచ్చింది?
జ. వలసపాలకులైన బ్రిటిష్ వారు తెల్లగా ఉండే వరి, గోధుమ లను ఇష్టపడే వారు. జొన్న, రాగి, సజ్జ వంటి పంటలను ఇష్టపడేవారు కాదు. అంతేకాకుండా వాళ్ళు స్థానిక ఆహారాన్ని, సాంస్కృతిక ఆచారాలను చిన్న చూపు (తృణప్రాయంగా) చూసేవారు. కాబట్టి వీటికి తృణ ధాన్యాలు అనే పేరు వచ్చింది.
20. ప్రస్తుతం చిరు లేదా తృణ ధాన్యాలను ఏమని పిలుస్తున్నారు? జ. పోషక ధాన్యాలు
21. పోషక ఆహార ధాన్యాలకు ఉదాహరణలు ఇవ్వండి. జ. జొన్న, రాగి, సజ్జ మొదలైనవి
22. చిరు లేదా తృణ ధాన్యాలను "పోషక ధాన్యాలు" గా పిలవడానికి కారణం ఏమిటి? జ. వీటిలో పోషక విలువలు ఎక్కువ ఉండడం
23. జొన్న, రాగి, గోధుమ, సజ్జ లలో భిన్నంగా ఉన్నదానిని గుర్తించండి. జ. గోధుమ
24. భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి.
వరి, గోధుమ, పత్తి, జొన్న, రాగి జ. పత్తి (పత్తి వాణిజ్య పంట, మిగిలినవి ఆహార పంటలు)
25. సమాచారాన్ని పూరించండి. జ. 210 మిల్లీ లీటర్లు

| ఇతర ఆహార పదార్థం | వ్యక్తులు | కాలం | కావలసిన పరిమాణం | లభిస్తున్న పరిమాణం |
|---|---|---|---|---|

| | | | | |
|---|---|---|---|---|
| కూరగాయలు | 1 వ్యక్తికీ | 1 రోజుకి | 300 గ్రాములు | 180 గ్రాములు |
| పళ్ళు | 1 వ్యక్తికీ | 1 రోజుకి | 100 గ్రాములు | 58 గ్రాములు |
| గుడ్లు | 1 వ్యక్తికీ | 1 సంవత్సరానికి | 180 గుడ్లు | 30 గుడ్లు |
| మాంసం | 1 వ్యక్తికీ | 1 సంవత్సరానికి | 11 కిలోలు | 3.2 కిలోలు |
| పాలు | 1 వ్యక్తికీ | 1 రోజుకి | 300 మిల్లీ లీటర్లు | ? |

26. ఆహారధాన్యాలను పండించే రైతులు తమ ఆదాయాలను ఏవిధంగా పెంచుకోవచ్చు?
జ. పత్తి వంటి వాణిజ్య పంటలు పండిస్తే రైతులు సంక్షోభానికి గురి అయ్యే అవకాశం ఉంది. వీటికి బదులుగా రైతులు కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ వంటి అనుబంధ పనులను చేపట్టవచ్చు. ప్రస్తుతం ప్రజల ఆహార వినియోగంలో మార్పులు వచ్చి పళ్ళు, కూరగాయలు, పాలు, మాంసం, కోడి మాంసం, చేపలను ప్రజలు కోరుకుంటున్నారు. కాబట్టి ఈ పనులను చేపడితే రైతుల ఆదాయాలు మెరుగవుతాయి.
27. ఇతర ఆహార పదార్థాల ఉత్పత్తి చేపట్టటానికి రైతులకు ప్రభుత్వం ఎటువంటి మద్దతు ఇవ్వాలి?
జ. ఉత్పాదకాలు (విత్తనాలు, ఎరువులు మొదలైనవి), మార్కెట్ అవకాశాల రూపంలో మద్దతు ఇవ్వాలి. కొత్త పరిస్థితులలో రైతులు ఎదుర్కొనే మార్కెటు ఒడిదుడుకుల నుంచి రైతులకు రక్షణ, మద్దతు అవసరం అవుతాయి.
(వివరణ: విత్తనాలు,ఎరువులు మొదలైనవాటిని సబ్సిడీ ధరకు సరఫరా చేయాలి. తక్కువ వడ్డీ కి రుణాలు ఇవ్వాలి. ఉత్పత్తిని అమ్ముకోవటానికి మార్కెట్ సౌకర్యాలు కల్పించాలి. నష్టాలొస్తే ప్రభుత్వం ఆదుకోవాలి.)
28. వ్యవసాయ వైవిధ్యీకరణ అంటే ఏమిటి?
జ. వివిధ రకాలైన ఆహార పంటలు (వరి, గోధుమ, పప్పుదినుసులు మొదలైనవి), వివిధ రకాలైన వాణిజ్య పంటలు (పత్తి, చెరకు, బంగాళాదుంప మొదలైనవి) వివిధ రకాలైన కూరగాయలను పండించడం, వ్యవసాయ భూమిని ఇతర పనులకు అంటే పాడి పరిశ్రమకు, చేపల పెంపకం వంటి పనులకు వినియోగించడం వంటి వాటిని వ్యవసాయ వైవిధ్యీకరణ అంటారు.
29. వ్యవసాయ వైవిధ్యీకరణ ఆహారధాన్యాల ఉత్పత్తిని ఏవిధంగా ప్రభావితం చేస్తుంది?
జ. ఆహారేతర పంటలకు వనరులను మళ్లించటం వలన ఆహార ధ్యాన్యాల ఉత్పత్తి తగ్గి ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉంది.
30. సమాచారాన్ని పూరించండి.

| ఖండం/దేశం | తలసరి ఆహార ధాన్యాల లభ్యత |
|---|---|
| యూరపు | 700 గ్రాములు |
| అమెరికా | 850 గ్రాములు |
| భారతదేశం | ? |

జ. 463 గ్రాములు
31. శక్తిని దేంట్లో కొలుస్తారు? జ. కాలరీ లలో
32. మొదటిజత లోని అంశాల మధ్య గల సంబంధం ను పరిశీలించి, రెండవ జతను పూరించండి.
పట్టణ ప్రాంతాల ప్రజలు : 2100 కాలరీలు ; ; గ్రామీణ ప్రాంతాల ప్రజలు : ? జ. 2400 కాలరీలు
33. గ్రామీణ ప్రాంతాలలో ఎంతశాతం ప్రజలు కాలరీల దృష్ట్యా తినవలసినదాని కంటే తక్కువ ఆహారం తింటున్నారు? జ. 80%
(వివరణ : రేఖా చిత్ర పటం 3 ఇచ్చి పై ప్రశ్న ఇస్తే 75% అని రాయాలి. నేరుగా పై ప్రశ్న వస్తే 80% అని రాయాలి.)
34. తీసుకోవలసిన కాలరీల కంటే (2400 కాలరీల కంటే) గ్రామీణ ప్రాంతాల జాతీయ సగటు ఏ విధంగా ఉంది?
ఎక్కువగా; సమానంగా; తక్కువగా జ. తక్కువగా
35. తీసుకోవలసిన కాలరీల కంటే (2100 కాలరీల కంటే) పట్టణ ప్రాంతాల జాతీయ సగటు ఏ విధంగా ఉంది?
ఎక్కువగా; సమానంగా; తక్కువగా జ. తక్కువగా
36. తక్కువ కాలరీల వినియోగానికి ముఖ్యమైన కారణం ఏమిటి? జ. ప్రజల కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం
37. ఆహారధాన్యాలు ప్రజలకు అందుబాటులో ఉండడానికి ఏవి ముఖ్యమైనవి? జ. చౌక ధరల దుకాణాలు
38. PDS ని విస్తరించుము. జ. ప్రజా పంపిణీ వ్యవస్థ Public Distribution System
39. బలహీన వర్గాలకు ఆహార పదార్థాలను అందజేసేది
బహుళ జాతి సంస్థ; ప్రపంచ ఆరోగ్య సంస్థ; ప్రజా పంపిణీ సంస్థ; ప్రభుత్వ రక్షణ సంస్థ జ. ప్రజా పంపిణీ సంస్థ

40. భారతదేశంలో ఏ రాష్ట్రాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ బాగుంది? జ. దక్షిణాది రాష్ట్రాలలో (ఉదా: తమిళనాడు, ఆంధ్రప్రదేశ్)

41. ప్రజా పంపిణీ వ్యవస్థ బాగా పనిచేస్తే ప్రధానంగా ఈ అంశం మెరుగుపడుతుంది.
తలసరి ఆదాయం; పోషకాహార స్థాయి; విద్యాస్థాయి; ఉపాధి అవకాశాలు జ. పోషకాహార స్థాయి

42. అంత్యోదయ కార్డు ఉన్న వాళ్లకు ప్రతి కుటుంబానికి, నెలకు ఎన్ని కిలోల ఆహారధాన్యాలు అందుతాయి? జ. 35 కిలోలు

43. క్రిందివానిలో ప్రజా పంపిణీ వ్యవస్థతో సంబంధం గలది
స్వయం సహాయక బృందాలు; బ్యాంకులు; రైతు బజార్; చౌక ధరల దుకాణం జ. చౌక ధరల దుకాణం

44. FCI ని విస్తరించుము. జ. భారత ఆహార సంస్థ Food Corporation of India

45. భారత ఆహార సంస్థ ఇది చేస్తుంది
ఆహార ధాన్యాల కొనుగోలు; కనీస మద్దతు ధర ప్రకటన;
రైతులకు విత్తనాల సరఫరా; వ్యవసాయానికి నిధులు కేటాయించడం జ. ఆహార ధాన్యాల కొనుగోలు

46. బఫర్ నిల్వలు అంటే ఏమిటి?
జ. భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ (FCI) ద్వారా కొని నిల్వ చేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అంటారు

47. MSP ని విస్తరించుము. జ. కనీస మద్దతు ధర - Minimum Support Price

48. కనీస మద్దతు ధర అంటే ఏమిటి?
జ. రైతుల వద్ద నుంచి ఆహార ధాన్యాలను ప్రభుత్వం కొనుగోలు చేసే ధరను కనీస మద్దతు ధర అంటారు

49. ప్రతి సంవత్సరానికి MSP ని ఎవరు ప్రకటిస్తారు? జ. ప్రభుత్వం / ప్రభుత్వ సంస్థ
(వివరణ: ఇక్కడ ప్రభుత్వ సంస్థ అంటే FCI కాదు. Department of Agriculture and Cooperation కు చెందిన CACP - Commission for Agricultural Costs and Prices అనే సంస్థ MSP ని నిర్ణయిస్తుంది)

50. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత మొత్తంలో ఆహారధాన్యాలను రైతులనుంచి కొనుగోలు చేస్తారు?
జ. మూడింట ఒక వంతు (1/3 లేదా 33%)

51. "ప్రభుత్వ నిల్వలు" కి "ఆహారధాన్యాల లభ్యత" కు గల సంబంధం ఏమిటి?
జ. "ప్రభుత్వ నిల్వలు" పెరుగుతుంటే "ఆహారధాన్యాల లభ్యత" తగ్గుతుంది

52. భారత ప్రభుత్వం / పార్లమెంట్ జాతీయ ఆహార భద్రత చట్టం ను ఎప్పుడు చేసింది? జ. 2013 లో

53. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 కు సంబంధించి సరికానిది ఏది?
ఇది ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కుకు చట్టబద్ధత ఇచ్చింది;
దేశంలోని ప్రజలందరికీ ఇది వర్తిస్తుంది;
తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలలోని ప్రతి వ్యక్తికీ సబ్సిడీ ధరకు నెలకు 5 కిలోల ఆహార ధాన్యాలు అందుతాయి.
పేదవాళ్ళల్లో అత్యంత పేదలకు నెలకు 35 కిలోల ఆహార ధాన్యాలు అందుతాయి.
జవాబు: దేశంలోని ప్రజలందరికీ ఇది వర్తిస్తుంది
(సరియైనది: దేశంలోని మూడింట రెండు వంతుల జనాభాకు ఈ చట్టం వర్తిస్తుంది)

54. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 ప్రకారం కేంద్ర ప్రభుత్వం కొన్ని సంవత్సరాలపాటు బియ్యం, గోధుమ, చిరుదాన్యాలను ఎంత ఖరీదుకు అందిస్తుంది?
జ. కిలో బియ్యం ని 3 రూ.లకి, కిలో గోధుమ లను 2 రూ.కి కిలో చిరుదాన్యాలను 1 రూ. కి అందిస్తుంది.

55. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 కు సంబంధించి సరికానిది ఏది?
గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా 75 శాతం జనాభాకి ప్రజాపంపిణీ వ్యవస్థ నుంచి ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే హక్కు ఉంది;
పట్టణ ప్రాంతాల్లో అత్యధికంగా 50 శాతం జనాభాకి ప్రజాపంపిణీ వ్యవస్థ నుంచి ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే హక్కు ఉంది;
ఈ చట్టం ప్రకారం పేద కుటుంబాలలోని స్త్రీలందరికీ మధ్యాహ్న భోజనం పెట్టాలి;
ప్రభుత్వం ఆహార ధాన్యాలను అందించే పరిస్థితిలో లేకపోతే ప్రజలు వాటిని కొనుక్కోవటానికి నగదు ఇవ్వాలి.
జవాబు: ఈ చట్టం ప్రకారం పేద కుటుంబాలలోని స్త్రీలందరికీ మధ్యాహ్న భోజనం పెట్టాలి
(సరియైనది: ఈ చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీలకూ, పాలిచ్చే తల్లులకు మధ్యాహ్న భోజనం పెట్టాలి)

56. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 ప్రకారం ఎవరికి మధ్యాహ్న భోజనం పెట్టాలి?

జ. ఈ చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీలకూ, పాలిచ్చే తల్లులకు, అంగన్ వాడీ కి వచ్చే 1-6 సంవత్సరాల పిల్లలకు, బడికి వచ్చే 6-14 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టాలి.

57. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 తో సంబంధం లేని పథకం

మధ్యాహ్న భోజన పథకం; సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ICDS);

ప్రజా పంపిణీవ్యవస్థ (PDS) స్వయం సహాయక సంఘాలు జ. స్వయం సహాయక సంఘాలు

58. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 ప్రజల యొక్క ఈ హక్కుకు చట్టబద్ధత కల్పిస్తుంది.

ఓటుహక్కు; పని హక్కు; ఉద్యోగ హక్కు; ఆహారం పొందే హక్కు జ. ఆహారం పొందే హక్కు

59. మధ్యాహ్న భోజన పథకాన్ని మొట్టమొదట అమలు చేసిన రాష్ట్రం ఏది? జ. తమిళనాడు

60. పాఠశాల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ కోర్టు ఆదేశించింది? జ. సుప్రీం కోర్టు

61. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి న్యాయస్థానం చేసిన సిఫారసు కానిది

స్థానికంగా పండించిన ఆహారధాన్యాలను ఉపయోగించి వేడిగా, వండి పెట్టాలి;

భోజనం శుభ్రంగా, పోషకాహారంగా (సిఫారసు చేసిన కాలరీలు ఉండేలా)ఉండాలి;

ఆహారం వండటంలో స్వచ్ఛంద సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలి;

వారంలో ప్రతిరోజు వేర్వేరు పదార్థాలు వండి పెట్టాలి.

జవాబు: ఆహారం వండటంలో స్వచ్ఛంద సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలి;

(సరియైనది:- ఆహారం వండటంలో దళితులకు, విధవలకు, ఏ ఆధారం లేని మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి)

62. మధ్యాహ్న భోజన పథకం గురించి సరికానిది

ప్రపంచంలో కెల్లా ఇది అత్యంత పెద్ద పాఠశాల భోజన పథకం;

పాఠశాలల్లో చదువుతున్న 4 కోట్ల మంది పిల్లలు మధ్యాహ్న భోజనం తింటున్నారు;

దీనికి డబ్బులు సమకూర్చుకోవటానికి పన్నులు విధించమని న్యాయస్థానం ఆదేశించింది;

ఈ పథకం అమలు కాక ముందు రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార ధాన్యాలు లేదా తినుబండారాలు ఇచ్చేవి.

జవాబు:- పాఠశాలల్లో చదువుతున్న 4 కోట్ల మంది పిల్లలు మధ్యాహ్న భోజనం తింటున్నారు

(సరియైనది: పాఠశాలల్లో చదువుతున్న 14 కోట్ల మంది పిల్లలు మధ్యాహ్న భోజనం తింటున్నారు)

63. ఆహార భద్రత అమలయ్యేలా చూడటంలో భారత న్యాయ వ్యవస్థ కూడా చురుకైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల పిల్లలకు ఎలాంటి ఉపయోగాలు కలుగుతున్నాయి?

జ. పిల్లలకు పౌష్ఠిక ఆహారం లభిస్తుంది. పిల్లల హాజరు పెరిగింది. విద్యాస్థాయి పెరిగింది.

64. పిండి పదార్థాలను అందించే ఆహార పదార్థాలు ఏవి?

జ. గోధుమలు, బియ్యం, రాగులు, జొన్నలు, నూనెలు, పంచదార, కొవ్వుపదార్థాలు

65. పిండి పదార్థాలు మనకు ఎందుకు అవసరం? జ. ఇవి శక్తిని అందిస్తాయి

66. మాంసకృత్తులను అందించే ఆహార పదార్థాలు ఏవి? జ. చిక్కుళ్ళు, పప్పులు, మాంసం, గుడ్లు, బియ్యం, గోధుమలు

67. మనకు మాంసకృత్తులు ఏవిధంగా ఉపయోగపడతాయి? జ. శారీరక ఎదుగుదలకు, కణజాల పునరుద్ధరణకు

68. ఏ ఏ ఆహార పదార్థాలలో విటమిన్లు ఉంటాయి? జ. పళ్ళు, ఆకుకూరలు, మొలకలు, ముడి బియ్యం

69. విటమిన్ల ఉపయోగమేమి? జ. శరీరానికి రక్షణ ఇచ్చి అనేక కీలక వ్యవస్థలు పనిచెయ్యటానికి

70. ఖనిజ లవణాలు లభించే ఆహారపదార్థాలు ఏవి? జ. ఆకుకూరలు, రాగులు వంటివి

71. రక్తం ఏర్పడటానికి ఏ ఖనిజ లవణం అవసరం? జ. ఇనుము

72. మాంసకృత్తులు అధికంగా గల దానికి ఉదాహరణ

పప్పులు; జొన్నలు; రాగులు; పంచదార జ. పప్పులు

73. ప్రజల పోషకాహార స్థాయి ని అంచనా వేయటానికి ఉపయోగించే సూచిక ఏది? జ. ఎత్తుకు తగ్గ బరువు

74. NIN ని విస్తరించుము. జ. జాతీయ పోషకాహార సంస్థ - National Institute of Nutrition

75. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడ ఉంది? జ. హైదరాబాద్ లో

76. జాతీయ పోషకాహార సంస్థ సర్వే పేర్కొనని విషయం

మొత్తంగా 45% పిల్లలు తక్కువ బరువు ఉన్నారు;

అన్నిరాష్ట్రాలకంటే కర్ణాటక లో "తక్కువ బరువు ఉన్న పిల్లలు" తక్కువగా ఉన్నారు.

బరువు చాలా తక్కువగా ఉన్న తీవ్ర పరిస్థితి మొత్తం మీద 16% పిల్లల్లో ఉంది.

అన్నిరాష్ట్రాలకంటే గుజరాత్ లో "తక్కువ బరువు ఉన్న పిల్లలు" ఎక్కువగా ఉన్నారు.

జవాబు: అన్నిరాష్ట్రాలకంటే కర్ణాటక లో "తక్కువ బరువు ఉన్న పిల్లలు" తక్కువగా ఉన్నారు.

(సరియైనది: అన్నిరాష్ట్రాలకంటే కేరళ లో "తక్కువ బరువు ఉన్న పిల్లలు" తక్కువగా ఉన్నారు)

77. తక్కువ బరువుగా ఉండడం అనేది 1-3 సంవత్సరాల పిల్లలతో పోలిస్తే, 3-5 సం.రాల పిల్లల్లో చాలా _____ ఉంది. జ. ఎక్కువగా

78. సరికాని జతను గుర్తించండి.

| రాష్ట్రం | మొత్తం పిల్లల్లో తక్కువ బరువు ఉన్న పిల్లల శాతం |
|---|---|
| గుజరాత్ | 68.0% |
| మధ్యప్రదేశ్ | 56.9% |
| ఉత్తరప్రదేశ్ | 53.2% |
| కేరళ | 24.0% |

జవాబు: గుజరాత్ - 68.0% (గుజరాత్ – 58%)

79. దేశంలోని పిల్లల్లో వయసుకు తగ్గ బరువు లేనివాళ్ళు ఎంత శాతం ఉన్నారు? జ.45%

80. దేశంలోని పిల్లల్లో వయసుకు తగ్గ ఎత్తు లేనివాళ్ళు ఎంత శాతం ఉన్నారు? జ.41%

81. దేశంలోని పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేనివాళ్ళు ఎంత శాతం ఉన్నారు? జ.21%

82. BMI ని విస్తరించండి. జ. శరీర బరువు సూచిక Body Mass Index

83. BMI = (బరువు కిలోలలో / ? ) జ. మీటర్లలో ఎత్తు వర్గం

84. ఎవరిని తీవ్రశక్తి లోపం తో ఉన్నారని అంటారు? జ. BMI 18.5 కంటే తక్కువ ఉన్నవారిని

85. ఎవరిని అధిక బరువు / ఊబకాయం తో ఉన్నారని అంటారు? జ. BMI 25 కంటే ఎక్కువ ఉన్నవారిని

86. జాతీయ పోషకాహార సర్వే ప్రకారం ఏది సరియైనది కాదు?

పురుషులలో తీవ్ర శక్తి లోపం 25% గా ఉంది.

పురుషులలో అధిక బరువు/ఊబకాయం 10% గా ఉంది.

స్త్రీలలో తీవ్ర శక్తి లోపం 35% గా ఉంది;

స్త్రీలలో అధిక బరువు/ఊబకాయం 14% గా ఉంది.

జవాబు: పురుషులలో తీవ్ర శక్తి లోపం 25% గా ఉంది. (సరియైనది : పురుషులలో తీవ్ర శక్తి లోపం 35% గా ఉంది)

87. ఆహార భద్రతకు సంబంధించినవి

రేషన్ షాపులు; మధ్యాహ్న భోజన పథకం; అంగన్ వాడీ కేంద్రాలు; పైవన్నీ జ. పై వన్నీ

# 12. సమానత – సుస్థిర అభివృద్ధి

1. GDP ని విస్తరించుము. జ. స్థూల దేశీయోత్పత్తి GROSS DOMESTIC PRODUCT
2. HDI ని విస్తరించుము. జ. మానవాభివృద్ధి సూచిక – Human Development Index
3. తలసరి ఆదాయం (per capita income) లేదా సగటు ఆదాయాన్ని (average income) అంటే ఏమిటి?

   జ. జాతీయాదాయాన్ని లేదా దేశం మొత్తం ఆదాయాన్ని ఆ దేశ ప్రజల సంఖ్య చే భాగించగా వచ్చే ఆదాయం
4. స్థూలదేశీయోత్పత్తి అంటే ఏమిటి?

   జ. ఒక దేశంలో, ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తువులు, సేవల విలువను స్థూలదేశీయోత్పత్తి అంటారు.

5. అభివృద్ధికి కొలబద్దగా ఈ క్రింది వాటిలో ఏది మెరుగైనది?
తలసరి ఆదాయం; స్థూల దేశీయోత్పత్తి, మానవ అభివృద్ధి సూచిక జ. మానవ అభివృద్ధి సూచిక
6. మానవ అభివృద్ధి సూచిక (HDI) లో ఉన్న సామాజిక సూచిక లేవి? జ. విద్య, వైద్యం
7. భారత దేశంలో కార్మిక వర్గంలో అవ్యవస్థీకృత రంగంలో ఉన్న వారి శాతం ఎంత? జ. 90 శాతానికి పైగా లేదా 92 శాతం
8. శ్రామిక వర్గంలో అధిక శాతం "తక్కువ ఆదాయం" వచ్చే ఉపాధిలో ఉన్నప్పుడు GDP పెరుగుతూ ఉంటే దాని అర్థం ఏమిటి?
జ. పెరుగుతున్న అనేక వసువులు, సేవల వల్ల కొందిమంది మాత్రమే ప్రయోజనం పొందుతున్నారని అర్థం. అంటే ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని అర్థం.
9. భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (2010 సర్వే) యొక్క గ్రాఫ్ ను పట్టిక రూపంలో రాయండి.
జ. భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (2010 సర్వే)

| వార్షిక ఆదాయం (రూపాయలలో) | కుటుంబాల సంఖ్య |
|---|---|
| 17 లక్షల పైన | 30 లక్షలు |
| 3.4 – 17 లక్షల మధ్య | 3 కోట్ల 10 లక్షలు |
| 1.5 – 3.4 లక్షల మధ్య | 7 కోట్ల 10 లక్షలు |
| 1.5 లక్షల కంటే తక్కువ | 13 కోట్ల 50 లక్షలు |

10. భారతదేశంలో శతకోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య, వారికున్న సంపద లకు సంబంధించి ఉన్న గ్రాఫులను పట్టిక రూపంలో రాయండి.

భారతదేశంలో శతకోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య, వారికున్న సంపద

| సంవత్సరం | శతకోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య | శతకోటీశ్వరుల (బిలియనీర్ల) సంపద |
|---|---|---|
| 1996 | 212 | 3 బిలియన్ రూపాయలు |
| 2004 | 1,157 | 9 బిలియన్ రూపాయలు |
| 2011 | 11,000 | 55 బిలియన్ రూపాయలు |

11. ధారవి మురికివాడ గురించి రాయండి.
జ. ధారవి మురికివాడ ముంబాయిలో ఉంది. భారతదేశంలో పట్టణ ప్రాంత పేదలు నివసించే అతి పెద్ద కాలనీల్లో ఇది ఒకటి.
12. పర్యావరణం చేసే ముఖ్యమైన రెండు విధులేవి?
జ. 1. "పర్యావరణ వనరుల సరఫరా విధి" 2. "పర్యావరణ శుద్ధి చేసే విధి"
13. "పర్యావరణ వనరుల సరఫరా విధి" (Environment's Source Function) అంటే ఏమిటి?
జ. ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలూ వివిధ స్థాయిలలో సహజవనరుల మీద ఆధారపడి ఉన్నాయి. ఈ సహజ వనరులను అందిచడంలో పర్యావరణ సామర్థ్యాన్ని పర్యావరణ వనరుల సరఫరా విధి అంటారు.
14. "పర్యావరణ శుద్ధి చేసే విధి" (Environment's Sink Function) అంటే ఏమిటి?
జ. వివిధ కార్యక్రమాల ద్వారా విడుదలయ్యే వ్యర్థాలను (కాలుష్యాన్ని ) పర్యావరణం గ్రహించి, శుద్ధి చేసి, ప్రమాదరహితంగా మార్చే శక్తిని "పర్యావరణ శుద్ధి చేసే విధి" అంటారు.
15. భూగర్భ జలాల పునరుద్ధరణ అంటే ఏమిటి? జ. ఉపరితలంపైన ఉన్న నీళ్ళు భూమిలోపలికి ఇంకడం
16. సుమారుగా 300 జిల్లాల్లో గత 20 సంవత్సరాలలో భూగర్భ జలాలు 4 మీటర్ల మేర పడిపోయాయి. దీనికి కారణం ఏమిటి?
జ. భూగర్భ జలాల పునరుద్ధరణ కంటే ఆ నీటి వినియోగం ఎక్కువగా ఉండడం
17. భూగర్భ జలాలు తగ్గిపోవటమే కాదు, వాటి నాణ్యత కూడా తగ్గిపోతోంది. వ్యాఖ్యానించండి.
జ. భారతదేశంలోని 59% జిల్లాల్లో చేతిపంపులలోని నీళ్ళు తాగటానికి పనికిరావు. పరిశ్రమలు, వవసాయం నుండి వచ్చే రసాయనిక వ్యర్థాలు భూగర్భ జలాలను కలుషితం చెయ్యటం వలన ఇలా జరుగుతోంది. అన్ని, వ్యర్థ, విషపూరిత పదార్థాలను నీటిలో పడేస్తున్నారు.
18. సుస్థిర అభివృద్ధి అంటే ఏమిటి?

జ. సుస్థిర అభివృద్ధి అంటే భవిష్యత్తు తరాలు తమ అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చుకోవటం, వేరేమాటల్లో చెప్పాలంటే సుస్థిర అభివృద్ధి అందరికీ – ప్రస్తుత, రాబోయే తరాలకు నాణ్యమైన జీవనాన్ని కోరుకుంటుంది.

19. ఆధునిక వ్యవసాయ పద్ధతులలో అధిక దిగుబడులను పొందటానికి పంటలకు రసాయనిక పురుగుమందులు వాడటం చాలా ముఖ్యం. వీటిని అతిగా వాడితే పర్యావరణం యొక్క ఏ విధి మీద ప్రభావితం చూపుతుంది? జ. పర్యావరణ శుద్ధి చేసే విధి

20. DDT ని దేనికి వాడుతారు? జ. దోమల నియంత్రణ కోసం

(వివరణ: **D**ichloro**d**iphenyl**t**richloroethane - డై క్లోరో డై ఫెన్ ట్రైక్లోరోఎథెన్)

21. 1962 లో సైలెంట్ స్ప్రింగ్ (నిశ్శబ్ద వసంతం) అనే పుస్తకాన్ని ఎవరు రాసారు? జ. "రాచెల్ కార్సన్" అనే మహిళ

22. నిశ్శబ్ద వసంతం (సైలెంట్ స్ప్రింగ్) లోని ఇతివృత్తం ఏది?

జ. దోమల నియంత్రణ కోసం డిడిటి పిచికారి చెయ్యటం వల్ల మనుషులపై, పక్షులపై పడే ప్రభావం గురించి ఈ పుస్తకంలో ఉంది.

23. DDT పక్షుల మరణానికి ఏవిధంగా కారణమవుతుందని రాచెల్ కార్సన్ పేర్కొన్నారు?

జ. DDT ఉన్న నీళ్ళు చెరువుల్లోకి చేరి కలుషితం చేసినప్పుడు DDT లోని విషపదార్థం ఆ చెరువుల్లోని చేపల్లో పేరుకోవటం మొదలవుతుంది. ఈ విష మోతాదు తక్కువగా ఉండి చేపలు చనిపోవు. కాని ఒక పక్షి అనేక చేపలను తిన్నప్పుడు వాటన్నిటిలో ఉండే విషమోతాదు ఆ పక్షిని చంపటానికి సరిపోతుంది.

24. మొదటిజత లోని అంశాల మధ్య గల సంబంధం ను పరిశీలించి, రెండవ జతను పూరించండి.

దోమల నియంత్రణకు : డిడిటి : : జీడిమామిడి తోటలను పురుగునుంచి రక్షించటానికి : ? జ. ఎండోసల్ఫాన్

25. భారతదేశంలో ఎండోసల్ఫాన్ అనే రసాయనిక పురుగుమందు యొక్క హానికారక ప్రభావం గురించి సరికానిది

1976 లో కేరళ రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్లతో ఈ మందును 150000 ఎకరాల్లో పిచికారీ చేయించింది;

కేరళ లోని ఉత్తర ప్రాంతమైన కాసర్ గోడ్ జిల్లాలో ఈ మందును పిచికారీ చేసారు;

ఈ మందును పిచికారీ చేయటం అనేది 25 సంవత్సరాలపాటు జరిగింది;

దీని వల్ల కనీసం 5000 మంది చనిపోయారు.

జవాబు: 1976 లో కేరళ రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్లతో ఈ మందును 150000 ఎకరాల్లో పిచికారీ చేయించింది.

(సరియైనది:- 1976 లో కేరళ రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్లతో ఈ మందును **15000** ఎకరాల్లో పిచికారీ చేయించింది)

26. ఇటీవల కాలంలో ఎండోసల్ఫాన్ పిచికారీని ఎందుకు ఆపివేశారు? జ. ఆపివేయమని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినందున

27. రాజ్యాంగం లో జీవించే హక్కు కు సంబంధించిన అధికరణ ఏది? జ.. 21 వ అధికరణ

28. న్యాయస్థానం ఎండోసల్ఫాన్ వాడకాన్ని ఎందుకు ఆపివేయమంది?

జ. ఎండోసల్ఫాన్ వాడకం జీవించే హక్కుకు భంగం కలిగించడం వలన

29. నర్మదా లోయ అభివృద్ధి పథకం వలన ప్రయోజనం కానిది

విద్యుదుత్పత్తి పెరుగుతుంది; సాగునీటి వసతి పెరుగుతుంది;

పర్యావరణ రక్షణకు వీలవుతుంది; వరదల నియంత్రణకు వీలవుతుంది; జ. పర్యావరణ రక్షణకు వీలవుతుంది

30. నర్మదా లోయ అభివృద్ధి పథకం లో భాగంగా నిర్మించిన ఆనకట్టలలో కెల్లా పెద్దది ఏది? జ. సర్దార్ సరోవర్ ఆనకట్ట

31. సర్దార్ సరోవర్ ఆనకట్ట వలన ఎంత భూమి ముంపునకు గురి అవుతుంది? జ. 37,000 హెక్టార్ల భూమి

32. సర్దార్ సరోవర్ ఆనకట్ట వలన ఎంత మంది నిర్వాసితులు అవుతున్నారు? జ. 5 లక్షలకు పైగా

33. సర్దార్ సరోవర్ ఆనకట్ట వలన నిర్వాసితులైన వాళ్ళల్లో ఎక్కువ మంది ఎవరు ఉన్నారు? జ. ఆదివాసీలు, దళితులు

34. సర్దార్ సరోవర్ ఆనకట్ట వలన ఫలితం కానిది

అటవీ ప్రాంతం ముంపుకు గురి అయింది; అనేకమంది నిర్వాసితులయ్యారు;

జీవ వైవిధ్యత మెరుగుపడింది; సారవంతమైన నేలలు నాశనం అయ్యాయి

జ. జీవ వైవిధ్యత మెరుగుపడింది. (వివరణ:- జీవ వైవిధ్యత ధ్వంసం అయింది)

35. బావా మహలియా ఏ గ్రామానికి చెందిన వాడు? జ. మధ్యప్రదేశ్ లోని ఝబువా జిల్లా, జలసింధి గ్రామానికి

36. బావా మహలియా మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి కి 1994 లో ఏ భాషలో ఉత్తరం రాసాడు? జ. భిలాలా భాష (ఇది గిరిజన భాష)

37. 1994 లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరు? జ. దిగ్విజయ్ సింగ్

38. జలసింధి గ్రామం ఏ నదీ తీరాన ఉంది? జ. నర్మదా నదీ తీరాన

39. సర్దార్ సరోవర్ కు, నర్మదా లోయలో ఇవే పరినామాలున్న ఇతర ఆనకట్టలకు వ్యతిరేకంగా రూపుదాల్చిన ఉద్యమమేది?
జ. నర్మదా బచావో ఆందోళన్ (నర్మదను కాపాడండి)

40. చిప్కో ఉద్యమం ఎక్కడ మొదలైంది? జ. ఉత్తరాఖండ్ లోని గడ్ వాల్ కొండలలో

41. 1970 ఆరంభంలో చిప్కో ఉద్యమం ఎందుకు మొదలయింది? జ. అడవులను నరికివేయకుండా ఉండడం కోసం

42. చిప్కో అంటే అర్ధం ఏమిటి? జ. హత్తుకోవటం

43. చిప్కో ఉద్యమం గురించి సరికానిది
హింసాయుత పద్ధతిలో జరిగింది; పర్యావరణ సుస్థిరత గురించి ఆలోచింపచేసింది;
గ్రామీణ మహిళలు ప్రధానంగా పాల్గొన్నారు; చెట్లను హత్తుకొని గుత్తేదార్ల గొడ్డళ్ళకు అడ్డుగా నిలిచారు.
జవాబు: హింసాయుత పద్ధతిలో జరిగింది. (సరియైనది:- అహింసాయుత పద్ధతిలో జరిగింది)

44. చిప్కో ఉద్యమ లక్ష్యం కానిది
నేల, నీటి సంరక్షణ; అడవుల రక్షణ; ఖనిజాల రక్షణ; పర్యావరణ రక్షణ జ. ఖనిజాల రక్షణ

45. ఈ క్రింది పట్టిక చదివి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి

పట్టిక: భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాల తవ్వకం (వేల టన్నులలో)

| ఖనిజం | 1997-98 | 2008-09 |
|---|---|---|
| బాక్సైట్ | 6,108 | 15,250 |
| బొగ్గు | 2,97,000 | 4,93,000 |
| ఇనుప ఖనిజం | 75,723 | 2,23,544 |
| క్రోమైట్ | 1,515 | 3,976 |

ప్రశ్న:- ఖనిజాల తవ్వకం వేగంగా పెరగడానికి కారణం ఏమిటి?
జ. భారతదేశ ఆర్థిక విధానంలో సరళీకరణ, ప్రపంచీకరణ చోటు చేసుకున్న తర్వాత స్థానిక అవసరాలకు, ఎగుమతులకు ఖనిజాల తవ్వకం వేగంగా పెరిగింది.

46. 1991 లో సుప్రీం కోర్టు ప్రాథమిక హక్కు లోని జీవించే హక్కు గురించి ఇచ్చిన తీర్పు ఏమిటి?
జ. జీవించే హక్కు లో భాగంగా జీవితాన్ని పూర్తిగా ఆనందించటానికి కాలుష్య రహిత నీటిని, గాలిని పొందే హక్కు ఉంటుందని సుప్రీం కోర్టు 1991 లో తీర్పు చెప్పింది.

47. CNG ని విస్తరించండి. జ. పీడనానికి గురి చేసిన సహజవాయువు – Compressed Natural Gas

48. దీనివల్ల కాలుష్యం తక్కువ
డీజిల్; CNG; పెట్రోల్; జ. CNG

49. హరిత గృహ వాయువులకు రెండు ఉదాహరణలు ఇవ్వండి. జ. కార్బన్ డై ఆక్సైడ్, మిథేన్

50. సేంద్రియ వ్యవసాయం లో వేటిని వినియోగించరు? జ. రసాయనిక ఎరువులు, రసాయనిక పురుగుమందులు

51. సేంద్రియ వ్యవసాయం లో ఎటువంటి సహజ పద్ధతులు ఉపయోగిస్తారు?
జ. పంట మార్పిడి, పెంట పోగు ఎరువు, పురుగుల జైవిక నియంత్రణ వంటి సహజ పద్ధతులను ఉపయోగిస్తారు

52. సేంద్రియ వ్యవసాయం లో ముఖ్యమైన ఒక లక్షణం స్థానిక వనరులను వినియోగించడం. దీనికి ఒక ఉదాహరణ ఇవ్వండి.
జ. హానికరమైన పురుగులను తినే జీవులను (పక్షులు, సాలీళ్ళు, మేలు చేసే పురుగులను) ప్రోత్సహించడం

53. సేంద్రియ వ్యవసాయం లో ముఖ్యమైన ఒక లక్షణం స్థానిక వనరులను వినియోగించడం. దీనికి ఒక ఉదాహరణ ఇవ్వండి.
జ. పోషకాలను మొక్కలకు అందుబాటులోకి తెచ్చే నేలలోని సూక్ష్మజీవులను (రైజోబియం, అజటోబాక్టర్ వంటివి) పెంపొందించటం

54. సేంద్రియ వ్యవసాయం వల్ల జీవ వైవిధ్యత పెరుగుతుంది. ఎందుకు?

జ. సేంద్రియ వ్యవసాయం లో ఒకటి రెండు పంటలు మాత్రమే కాకుండా అనేక పంటలను సాగుచేయ్యటం వల్ల జీవ వైవిధ్యత పెరుగుతుంది.

55. 2015 నాటికి మొత్తంగా సేంద్రియ వ్యవసాయానికి మారాలని నిర్ణయించుకున్న మొట్టమొదటి రాష్ట్రం ఏది? జ. సిక్కిం
56. సిక్కిం తర్వాత 100 శాతం సేంద్రియ రాష్ట్రంగా మారే పంథాను అనుసరిస్తున్న రాష్ట్రం ఏది? జ. ఉత్తరాఖండ్
57. వాళ్ళు అంతరించిపోయే ముందు (Before they pass away) అనే బొమ్మలపుస్తకం ఎప్పుడు ప్రచురితంఅయ్యింది? జ. 2013లో
58. సమాచారాన్ని పూరించండి

| దేశం / ఖండం | అంతరించి పోయే ప్రమాదమున్న సంచార జాతి |
|---|---|
| కెన్యా | మస్సాయి యోధులు |
| ఖజకిస్తాన్ | యుర్తా గిరిజనులు |
| టిబెట్ | కియాంగ్ గిరిజనులు |
| దక్షిణ అమెరికా | ? |

జ. గౌచౌ తెగ వారు


59. కొన్ని సంచార జాతులు అంతరించి పోతున్నాయని రచయిత ఎందుకు భావించారు?
జ. ఆనకట్టలు కట్టడం వలన ఈ సంచార జాతులు నివసించే ప్రదేశాలు ముంపుకు గురికావడం, అడవుల నరికిపేత ఎక్కువగా జరగడం, ఆధునిక నాగరికతా ప్రభావం మొదలైన కారణాల వలన కొన్ని సంచార జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది.
60. సుస్థిర పద్ధతులలో ఆహార ఉత్పత్తికి ఒక ఉదాహరణ ఇవ్వండి. జ. సేంద్రియ వ్యవసాయం
61. సుస్థిర పద్ధతులలో ఆహార ఉత్పత్తి, దాని సమాన పంపిణీ కి ఒక ఉదాహరణ ఇవ్వండి.
జ. తెలంగాణా రాష్ట్రం లోని జహీరాబాద్ ప్రాంతం లో చేపట్టిన ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ
62. భారతదేశంలో మొత్తం సాగుభూమిలో వర్షాధారం కింద ఉన్న భూమి ఎంత? జ. 9.2 కోట్ల హెక్టార్ల భూమి
63. భారతదేశంలో మొత్తం సాగుభూమిలో సాగునీటి కింద ఉన్న భూమి ఎంత? జ. 5.1 కోట్ల హెక్టార్ల భూమి
(వివరణ : మొత్తం సాగుభూమి = 9.2 + 5.1 = 14.3 కోట్లు హెక్టార్లు. మొత్తం భూమి లో వర్షాధారం కింద ఉన్న భూమిని భిన్నం లో చెబితే 9.2 / 14.3 దీనిని సుమారుగా వేసుకుంటే 10 / 15 అవుతుంది. దీనిని సూక్ష్మీకరిస్తే 2 / 3 వస్తుంది. అంటే మొత్తం సాగుభూమి లో మూడింట రెండు వంతుల భూమి వర్షాధారంగా ఉండి సాగునీటి వ్యవసాయానికి అనువైనది కాదు)
64. వర్షాధార ప్రాంతాలలో సాంప్రదాయంగా వర్షాధారంగా పండే అనేక పంటలను కలిపి సాగు చేసేవారు. ఒక ఉదాహరణ ఇవ్వండి.
జ. దక్కన్ పీఠభూమి లో 16 రకాల పంటలను కలిపి ఒకేసారి పండించేవారు
65. ఒకేసారి అనేక పంటలు పండించడం వలన కలిగే లాభాలేవి?
జ. ఇవి పంటకు వచ్చే కాలాలు వేరువేరుగా ఉండటం వల్ల పని దినాలు పొడిగింపబడి ఆదాయాలు / ఆహార ధాన్యాల సరఫరా ఎక్కువ కాలం పాటు ఉంటుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కనీసం ఒక పంట అయినా దిగుబడినిస్తుంది. మిశ్రమ పంటల వల్ల ఒక పురుగు తీవ్ర నష్టం కలిగించే స్థాయికి చేరకుండా నిరోధించబడుతుంది.
66. హరిత విప్లవం ప్రధానంగా ఏ పంటలకు సంబంధించినది? జ. వరి, గోధుమ
67. హరిత విప్లవం తర్వాత వర్షాధార పంటలైన చిరుదాన్యాల (జొన్న, సజ్జ, రాగి వంటివి) దిగుబడులు తగ్గడానికి కారణం ఏమిటి?
జ. రోజువారీ ఆహారంలో బియ్యం, గోధుమల వాడకం పెరగడంతో స్థానిక ఆహార ధాన్యాలకు గిరాకీ పడిపోయింది. ప్రభుత్వం కూడా చిరుధాన్యాల సాగుకు ఎటువంటి మద్దతు, ప్రోత్సాహం ఇవ్వలేదు. వీటి దిగుబడులను పెంచటానికి తగినసంత పరిశోధన కూడా జరగలేదు.
68. తెలంగాణా రాష్ట్రంలోని జహీరాబాద్ ప్రాంత ప్రజలు చిరుధాన్యాలను సాగు చేయడానికి ప్రోత్సహించిన సంస్థ ఏది?
జ. DDS – డెక్కన్ డెవలప్ మెంట్ సొసైటీ
69. జహీరాబాద్ మండలంలో గ్రామ స్థాయి లో ప్రజలకు చిరుధాన్యాలను సరఫరా చేయడానికి దేనిని ఏర్పాటు చేసారు?
జ. ప్రజా ధాన్య బ్యాంకు
ప్రజా ధాన్య బ్యాంకు దేని మాదిరిగా పనిచేస్తుంది? జ. ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పంపిణీ వ్యవస్థ" మాదిరిగా

# 13. ప్రపంచ యుద్దాల మధ్య ప్రపంచం 1900 – 1950 : భాగం -1

1. 20 వ శతాబ్దపు ఆరంభంలో ప్రపంచ జనాభా ఎంత? జ. 160 కోట్లు

2. 20 వ శతాబ్దాన్ని "తీవ్ర సంచలనాల యుగం"గా ఎవరు పేర్కొన్నారు? జ. ఎరిక్ హాబ్స్ బామ్

3. ప్రపంచంలోని ఇతర ప్రజల పట్ల ద్వేషం, అవధులు లేని అధికారంతో కూడిన భావజాలాన్ని ఏమంటారు? జ. ఫాసిజం



4. ఇది పార్టీ ప్రదర్శన? జ. నాజీ పార్టీ ప్రదర్శన



5. ఈమె ఎవరు? జ. ఫ్లోరెన్స్ ఓవెన్స్



6. ఇది అణుబాంబు వేసిన పట్టణం. ఆ పట్టణం పేరేమి? జ. నాగసాకి



7. ఈ చిత్రాన్ని ఎవరు గీసారు? జ. కుస్తోదీవ్




8. ఈ చిత్రంలో "_______ నుంచి కొనండి, మీ ప్రజలకు ద్రోహం చెయ్యండి" అనే వ్యాఖ్యానం ఉంది. ఖాళీని పూరించండి. జ. యూదులు

9. మొదటి ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైంది? జ. 1914 జూలై 28 న

10. మొదటి ప్రపంచ యుద్ధంలో చనిపోయిన భారతీయ సైనికులెంతమంది? జ. 75000

11. ఈ క్రిందివాటిలో భిన్నంగా ఉన్నదానిని గుర్తించండి.

హోలోకాస్ట్ (Holocaust); నాగసాకి (Nagasaki); ఔష్విడ్జ్(Auschwitz); హిరోషిమా (Hiroshima)

జవాబు:- హోలోకాస్ట్ (Holocaust)

(వివరణ:-ఎక్కువసంఖ్యలో ఒకేవర్గానికి చెందినవారిని చంపడాన్ని హోలోకాస్ట్ అంటారు. మిగతామూడు ప్రదేశాలపేర్లు)

12. యుద్ధాలవల్ల 16 వ శతాబ్దంలో ప్రతి వెయ్యిమందికీ ఎంతమంది చనిపోయారు? జ. నలుగురి కంటే తక్కువ (3.2 మంది)
13. యుద్ధాలవల్ల 20 వ శతాబ్దంలో ప్రతి వెయ్యిమందికీ ఎంతమంది చనిపోయారు? జ. సుమారు 44 మంది (44.4 మంది)
14. భారతదేశం – పాకిస్తాన్ ల మధ్య 1971 లో యుద్ధం ఎంతకాలం కొనసాగింది?
    జ. 13 రోజులు (తేది. 03.12.1971 నుండి తేది.16.12.1971 వరకూ)
15. 19 వ శతాబ్దం చివరి నాటికి యూరపులో వివిధ దేశాలు ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుని రెండు ప్రధాన కూటములు ఏర్పడ్డాయి. వాటిలో ఒకటి కేంద్ర రాజ్యాల కూటమి. మరొకటి _________ జ. మిత్రరాజ్యాల కూటమి
16. అక్ష రాజ్యాల కూటమి (కేంద్ర రాజ్యాల కూటమి) కి నాయకత్వం వహించిన దేశం ఏది? జ. జర్మనీ
17. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?
    వర్సయిల్స్ ఒప్పందం - 1918
    రష్యా విప్లవం - 1917
    నానాజాతి సమితి ఏర్పాటు _ 1919
    మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు - 1918
    జ. సరికాని జత : - వర్సయిల్స్ ఒప్పందం – 1918 (సరియైనది : వర్సయిల్స్ ఒప్పందం - 1919)
18. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?
    జర్మనీలో హిట్లర్ ప్రాభవం - 1933 జనవరి
    రష్యా పై జర్మన్ దండెత్తటం - 1941 జూన్
    ఐక్యరాజ్య సమితి ఏర్పాటు - 1945 సెప్టెంబర్
    రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు - 1945 ఆగస్టు
    జ. సరికాని జత : - ఐక్యరాజ్య సమితి ఏర్పాటు - 1945 సెప్టెంబర్ (సరియైనది 1945 అక్టోబర్ )
19. రెండవ ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైంది? జ. 1939 సెప్టెంబర్ 1 న
20. మొదటి ప్రపంచ యుద్ధంలో ని కూటముల ఆధారంగా ఈ క్రిందివానిలో భిన్నంగా ఉన్నదానిని గుర్తించండి.
    బ్రిటన్; ఆస్ట్రియా-హంగరీ; ఫ్రాన్స్; రష్యా
    జవాబు:- ఆస్ట్రియా-హంగరీ (ఆస్ట్రియా-హంగరీ కేంద్రరాజ్యాల కూటమిలోనిది. మిగిలినవి మిత్రరాజ్యాల కూటమిలోనివి)
21. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య వ్యవధి ఎంత? జ. 21 సంవత్సరాలు
22. 1914 జూన్ 28 న హత్య గావించబడిన ఆస్ట్రియా యువరాజు ఎవరు? జ. ఆర్చ్ డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్
23. ఆస్ట్రియా ఏ దేశంపై యుద్ధాన్ని ప్రకటించడంతో మొదటి ప్రపంచ యుద్ధం మొదలయింది? జ. సెర్బియా
24. జర్మనీ 1939 సెప్టెంబర్ 1 న పోలాండ్ పై యుద్ధాన్ని ప్రకటించడానికి కారణమైన రేవుపట్టణమేది? జ. డాంజింగ్
25. డాంజింగ్ రేవుపట్టణం ఏ దేశంలో ఉంది? జ. పోలాండ్ లో
26. ఈ క్రిందివాటిలో మొదటి ప్రపంచ యుద్ధానికి కారణం కానిది ఏది?
    సామ్రాజ్యవాదం, రహస్య ఒప్పందాలు, వర్సయిల్స్ ఒప్పంద షరతులు; సైనికవాదం
    జవాబు:- వర్సయిల్స్ ఒప్పంద షరతులు
27. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
    జర్మనీ : నాజీజం : : ఇటలీ : ? జవాబు:- ఫాసిజం
28. 1870 – 1871 ఫ్రాంకో-ప్రష్యా యుద్ధం లో గెలిచిన దేశమేది? జ. ప్రష్యా (ప్రస్తుత జర్మనీ)
29. 1870 – 1871 ఫ్రాంకో-ప్రష్యా యుద్ధం సమయంలో జర్మనీ చాన్స్ లర్ ఎవరు? జ. బిస్మార్క్
30. జర్మనీ చాన్స్ లర్ అయిన బిస్మార్క్ ఆస్ట్రియాతో ఎప్పుడు రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాడు? జ. 1879 లో
31. జర్మనీ చాన్స్ లర్ అయిన బిస్మార్క్ ఇటలీతో ఎప్పుడు రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాడు? జ. 1882 లో
32. బిస్మార్క్ ఆస్ట్రియా, ఇటలీలతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ క్రిందివాటిలో ఏది కారణం కాదు?
    ఫ్రాన్స్ దేశాన్ని ఒంటరి చేయడం; రష్యానుంచి ఆస్ట్రియా ను కాపాడటం;

ఫ్రాన్స్ దేశాన్ని ఆక్రమించడం; ఫ్రాన్స్ నుంచి ఇటలీని కాపాడటం

జవాబు:- ఫ్రాన్స్ దేశాన్ని ఆక్రమించడం;

33. 1891 లో ఫ్రాన్స్ ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకొంది? జ. రష్యా తో
34. 1904 లో ఫ్రాన్స్ ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకొంది? జ. బ్రిటన్ తో
35. మిత్రదేశాల కూటమి ఎప్పుడు ఏర్పడింది? జ. 1907 లో
36. త్రైపాక్షిక కూటమి, మిత్రదేశాల కూటమి ఏర్పడటం వల్ల ఏర్పడని ఫలితం?

ఐరోపా దేశాలు ఒకదానినొకటి శంకించసాగాయి; యూరప్ లో నిజమైన శాంతికి దారితీసింది;

యూరప్ లో సాయుధ శాంతికి దారితీసింది; ప్రపంచయుద్ధానికి దారితీసింది.

జవాబు:- యూరప్ లో నిజమైన శాంతికి దారితీసింది;

37. భద్రతకు సైనిక శక్తి మంచి మార్గమని, సమస్యల పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మటాన్ని ఏమంటారు?

జ. సైనిక వాదం.

38. 1880 నుంచి 1914 నాటికి ఆరు ప్రధాన శక్తుల సైనిక ఖర్చు 300 శాతానికి పైగా పెరిగింది. ఈ ఆరింటిలో ఈ క్రింది ఏ దేశం లేదు?

జర్మనీ; రష్యా; జపాన్; ఫ్రాన్స్; బ్రిటన్ జ. జపాన్

39. 1880 నుంచి 1914 నాటికి ఆరు ప్రధాన శక్తుల (జర్మనీ, రష్యా, ఆస్ట్రియా, ఇటలీ, ఫ్రాన్స్, బ్రిటన్) సైనిక ఖర్చు 132 మిలియన్ పౌండ్ల నుంచి ఇంతకు పెరిగింది? జ. 397 మిలియన్ పౌండ్ల కు

40. సైనిక వాద నేపథ్యంలో ముఖ్యమైన విషయం

పెద్ద సంఖ్యలో శాశ్వత సైన్యాన్ని పెంచడం; ఆయుధాల సేకరణలో పోటీ;

ప్రజలను మానసికంగా యుద్ధానికి సంసిద్ధం చేయడం; పై పైవన్నీ జ. పై వన్నీ

41. వర్సయిల్స్ ఏ దేశంలో ఉంది? జ. ఫ్రాన్స్
42. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన సంధి ఏది? జ. వర్సయిల్స్ సంధి
43. వర్సయిల్స్ సంధి ఏ సంవత్సరంలో జరిగింది? జ. 1919 లో
44. వర్సయిల్స్ సంధి లో ఎన్ని దేశాలు పాల్గొన్నాయి? జ. 32 దేశాలు
45. మొదటి ప్రపంచ యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని భిన్నమైన దేశాన్ని గుర్తించండి.

అమెరికా, బ్రిటన్, జర్మనీ రష్యా, టర్కీ, జ. రష్యా

(వివరణ:- యుద్ధంలో అమెరికా, బ్రిటన్ లు గెలిచాయి. జర్మనీ, టర్కీ లు ఓడిపోయాయి. రష్యా మధ్యలో విరమించుకొంది)

46. ఈ క్రింది దేశాలలో ఏది వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొంది?

అమెరికా, జర్మనీ, ఆస్ట్రియా, టర్కీ, రష్యా జ. అమెరికా

47. ఈ క్రింది దేశాలలో ఏది వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గోలేదు?

అమెరికా; బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇటలీ, జపాన్ జ. రష్యా

48. ఆల్సాస్, లోరైన్ ప్రాంతాలను జర్మనీ, ఫ్రాన్స్ నుండి ఎప్పుడు స్వాధీనం చేసుకుంది? జ. 1871 లో
49. "వర్సయిల్స్ సంధి షరతులలో" జర్మనీ కి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరియైనది కాదు?

"ఆల్సాస్, లోరైన్" ప్రాంతాలను ఫ్రాన్స్ కి ఇచ్చివేయాలి; తన సైనిక బలగాన్ని 1 లక్ష కు తగ్గించుకోవాలి;

ఒక జలాంతర్గామి మాత్రమే కలిగి ఉండాలి. ఆరు యుద్ధనౌకలను మాత్రమే కలిగి ఉండాలి.

జవాబు:- ఒక జలాంతర్గామి మాత్రమే కలిగి ఉండాలి. (సరియైనది – జలాంతర్గాములను కలిగి ఉండకూడదు)

50. వర్సయిల్స్ ఒప్పంద ఫలితంగా ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఏది? జ. నానాజాతి సమితి
51. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ఏర్పడిన సంస్థ ఏది? జ. నానాజాతి సమితి
52. ఈ క్రింది వాటిలో ఏది నానాజాతి సమితి లో వ్యవస్థాపక సభ్యదేశం?

అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ

జ. ఫ్రాన్స్ (వివరణ:- సోవియట్ యూనియన్ 1934లో చేరింది. జర్మనీ 1926లో చేరింది. అమెరికా అసలు చేరలేదు)

53. నానాజాతి సమితిలో చేరడానికి ఆహ్వానించబడని రెండు దేశాలు

ఇంగ్లాండ్, ఫ్రాన్స్; చైనా, రష్యా; జర్మనీ, రష్యా; ఫ్రాన్స్, జర్మనీ జ. జర్మనీ, రష్యా

54. నానాజాతి సమితి స్థాపనలో ముఖ్యపాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు ఎవరు? జ. ఉడ్రోవిల్సన్

55. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
ఇండియా : పార్లమెంట్ : : అమెరికా : ? జ. కాంగ్రెస్

56. అమెరికా "నానాజాతి సమితి" లో చేరాలని ప్రతిపాదించిన అమెరికా అధ్యక్షుడు ఎవరు? జ. ఉడ్రోవిల్సన్

57. అమెరికా "నానాజాతి సమితి" లో చేరాలనే ప్రతిపాదనను ఎవరు తిరస్కరించారు? జ. అమెరికా కాంగ్రెస్

58. 1934 లో నానాజాతి సమితి లో సభ్య దేశాల సంఖ్య ఎంత? జ. 58

59. ILO ని విస్తరింపుము. జ. అంతర్జాతీయ కార్మిక సంఘం (International Labour Organisation)

60. WHO ని విస్తరింపుము. జ. ప్రపంచ ఆరోగ్య సంస్థ (World Health Organisation)

61. ICJ ని విస్తరింపుము. జ. అంతర్జాతీయ న్యాయస్థానం (International Court of Justice)

62. "కానీ అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘించకుండా, ఇతర దేశాలపై దండెత్తకుండా జర్మనీ, ఇటలీలను ఇది నివారించలేకపోయింది." ఈ వాక్యంలో "ఇది" దేనిని సూచిస్తుంది? జ. నానాజాతి సమితి

63. USSR ని విస్తరింపుము. జ. సోవియట్ సోషలిస్ట్ దేశాల సమాఖ్య (Union of Soviet Socialist Republics)

64. రష్యాలో ఎప్పుడు విప్లవం వచ్చింది? జ. 1917 లో

65. సోవియట్ సోషలిస్ట్ దేశాల సమాఖ్య (USSR) ఎప్పుడు ఏర్పడింది? జ. 1924 లో

66. రష్యా మొదటి ప్రపపంచ యుద్ధం నుంచి ఎప్పుడు వైదొలగింది? జ. 1917 లో

67. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
రష్యా : కమ్యునిస్టు దేశం : : బ్రిటన్ : ? జ. పెట్టుబడిదారీ దేశం

68. బ్రిటన్ వంటి పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు హిట్లర్ ని "సంతృప్తి పరచటం" అనే విధానాన్ని ఎందుకు అవలంబించాయి?
జ. సోవియట్ సోషలిజానికి వ్యతిరేక శక్తి గా ఉంటుందని

69. జర్మనీ, రష్యా పరస్పరం దండెత్తకుండా ఉండటానికి ఎప్పుడు ఒప్పందం చేసుకున్నాయి? జ. 1939 లో

70. రష్యా పై జర్మనీ ఎప్పుడు దండెత్తింది? జ. 1941 లో

71. జపాను అమెరికా పై ఎప్పుడు దాడి చేసింది? జ. 1941 లో

72. పెరల్ హార్బర్ పై జపాను ఎప్పుడు దాడి చేసింది? జ. 1941 లో

73. రష్యా, అమెరికా లు రెండవ ప్రపంచ యుద్ధం లో ఏ సంవత్సరంలో భాగస్వాములయ్యాయి? జ. 1941 లో

74. అవి అంతమైన కాలాన్ని బట్టి ఈ క్రింది వాటిలో భిన్నమైన సామ్రాజ్యాన్ని గుర్తించండి.
ఆస్ట్రో హంగేరియన్ సామ్రాజ్యం; రష్యన్ సామ్రాజ్యం; ఒట్టోమాన్ సామ్రాజ్యం ; జర్మన్ సామ్రాజ్యం జ. రష్యన్ సామ్రాజ్యం
(వివరణ:- రష్యన్ సామ్రాజ్యం 1917 లో అంతమయింది. మిగిలినవి మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత అంతమయ్యాయి.)

75. వైమర్ గణతంత్రం ఏ దేశంలో ఏర్పడింది? జ. జర్మనీ లో

76. UNO ని విస్తరింపుము. జ. ఐక్యరాజ్యసమితి (United Nations Organisation)

77. ఐక్యరాజ్యసమితి యొక్క సిద్ధాంతాలలో ఈ క్రిందివాటిలో ఏది లేదు?
మానవ హక్కులను కాపాడటం; అంతర్జాతీయ చట్టాలను గౌరవించటం;
వలసపాలన నుండి దేశాలను విముక్తి చేయడం; సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం
జవాబు:- వలసపాలన నుండి దేశాలను విముక్తి చేయడం

78. UNICEF ని విస్తరింపుము.
జ. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (United Nations International Children's Emergency Fund)

79. UNESCO ని విస్తరింపుము. జ. ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ
(United Nations Educational, Scientific and Cultural Organisation)

80. బ్రిటిష్ మహిళలకు ఎప్పుడు ఓటు హక్కు లభించింది? జ. 1918 లో

81. హీరోషిమా పై అణుబాంబు ఎప్పుడు వేసారు? జ. 1945 ఆగస్టు 6 న

82. నాగసాకి పై అణుబాంబు ఎప్పుడు వేసారు? జ. 1945 ఆగస్టు 9 న

83. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది? జ. న్యూయార్క్

84. క్రింది పేర్కొన్న సంస్థలలో నానాజాతి సమితిలో ఏర్పడిన సంస్థలు ఈ నాటికీ పనిచేస్తున్నాయి.
అంతర్జాతీయ కార్మికుల సంఘం; అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ;
అంతర్జాతీయ న్యాయస్థానం; పైవన్నీ జ. పైవన్నీ

85. ప్రపంచ శాంతిని నెలకొల్పుటకు స్థాపింపబడి కొనసాగుతున్న సంస్థ
నాటో; నానాజాతి సమితి; ఐక్యరాజ్యసమితి; అంతర్జాతీయ కార్మిక సంస్థ జ. ఐక్యరాజ్యసమితి

# 14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 – 1950 : భాగం II

1. రష్యా ను చివరిగా పరిపాలించిన చక్రవర్తులు ఏ వంశానికి చెందినవారు? జ. రోమనోవ్ వంశానికి
2. రష్యా చక్రవర్తిని ఏమని పిలుస్తారు? జ. జార్
3. 1900 ప్రాంతంలో రష్యా జనాభా ఎంత ఉండేది? జ. 15.6 కోట్లు
4. 1900 ప్రాంతంలో జనాభా రీత్యా ప్రపంచం లో రష్యా ఎన్నవది? జ. మూడవది.
5. 1900 ప్రాంతంలో రష్యన్లలో అధిక శాతం యొక్క జీవనోపాధి ఏది? జ. వ్యవసాయం
6. జార్ ల పాలనాకాలంలో రష్యాలో వ్యవసాయరంగ పరిస్థితికి సంబంధించి తప్పుగా ఉన్నది ఏది?
ఎక్కువ మంది రష్యన్ల జీవనోపాధి వ్యవసాయం; భూమిపై నియంత్రణ ఫ్యూడల్ భూస్వాములకు ఉండేది;
భూస్వాములు, రైతులు సామరస్యంగా ఉండేవారు; రైతులలో అధిక శతం కౌలురైతులు
జవాబు:- భూస్వాములు, రైతులు సామరస్యంగా ఉండేవారు.
(సరియైనది:- భూస్వాములకు, రైతాంగానికీ మధ్య ఘర్షణలు జరుగుతూ ఉండేవి)
7. రష్యా యొక్క చివరి చక్రవర్తి ఎవరు? జ. జార్ నికొలాస్ II
గమనిక:-ఈ క్రింద ఇచ్చిన కొన్నింటిలో బ్రాకెట్ లో తెలిపిన నెలలు, తేదీలు గ్రెగోరియన్ క్యాలెండర్ కి చెందినవి)
8. 1917 ఫిబ్రవరి 23 (మార్చి 8) న 10,000 మంది మహిళలు ఏ పట్టణంలో నిరసన ఊరేగింపు చేపట్టారు? జ. సెంట్ పీటర్స్ బర్గ్
9. 1917 ఫిబ్రవరి 23 (మార్చి 8)న 10,000 మంది మహిళలు సెంట్ పీటర్స్ బర్గ్ లో చేపట్టిన ఊరేగింపు ఉద్దేశం ఏమిటి?
జ. రొట్టె, శాంతి కావాలని కోరారు.
10. జార్ నికోలాస్ II ఎప్పుడు పరారీ అయ్యాడు? లేదా జార్ నికొలాస్ II ఎప్పుడు పదవిని వదిలిపెట్టాడు?
జ. 1917 మార్చి 2 (మార్చి 15)
11. తొలి రష్యన్ విప్లవం ఎప్పుడు జరిగింది? జ. 1917 ఫిబ్రవరి లో (మార్చిలో)
12. రష్యాలో రాచరికం ఏ విప్లవంతో అంతమైంది? జ. 1917 ఫిబ్రవరి విప్లవం (మార్చి విప్లవం)
13. ఫిబ్రవరి విప్లవం (మార్చి విప్లవం) వచ్చిన తర్వాత రష్యాని ఎవరు పరిపాలించారు?
జ. రాచరికానికి చెందని రష్యన్లు తో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం
14. మలి రష్యన్ విప్లవం ఎప్పుడు జరిగింది? జ. 1917 అక్టోబర్ లో (నవంబర్ లో)
15. రష్యాను పాలిస్తున్న తాత్కాలిక ప్రభుత్వం మొదటి ప్రపంచ యుద్ధం విషయంలో తీసుకున్న నిర్ణయం ఏమిటి?
జ. యుద్ధాన్ని కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు.
16. రష్యా జులియన్ క్యాలెండర్ ను ఎంతవరకూ (ఏ తేదీవరకూ) అనుసరించింది? జ. 1918 ఫిబ్రవరి 1 వరకూ
17. రష్యా ఎప్పటినుండి గ్రెగోరియన్ క్యాలెండర్ ను ఉపయోగిస్తోంది? జ. 1918 ఫిబ్రవరి 14 నుండి
(వివరణ:- గ్రెగోరియన్ తేదీలు జులియన్ తేదీల కంటే 13 రోజులు ముందు ఉంటాయి. జులియన్ క్యాలెండర్ ప్రకారం 1918 జనవరి 31 తర్వాత ఫిబ్రవరి 1 రావాలి. కాని ఆ రోజు నుంచి గ్రెగోరియన్ క్యాలెండర్ అనుసరిస్తున్నారు కాబట్టి ఫిబ్రవరి 14 వచ్చింది. ఫిబ్రవరి 1 నుండి 13 వరకూ తేదీలు రష్యా చరిత్ర లో ఉండవు.)
18. గ్రెగోరియన్ తేదీలు జులియన్ తేదీల కంటే ఎన్ని రోజులు ముందు ఉంటాయి? జ. 13 రోజులు
19. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి విప్లవం (ఫిబ్రవరి 27 న వచ్చిన విప్లవం) ఎప్పుడు జరిగింది? జ. 1917 మార్చి 12 న

(వివరణ:- గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 12 అంటే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 27. అయితే ఆ రోజు ఏమి జరిగిందో text book లో ఇవ్వలేదు. 1917 ఫిబ్రవరి 27 న పెట్రోగ్రాడ్ (ఇప్పుడు సెంట్ పీటర్స్ బర్గ్) లో కార్మికుల, సైనికుల ప్రతినిధులు సోవియట్ (సఘం) గా ఏర్పడ్డారు. ఆ రోజున పోలీస్ హెడ్ క్వార్టర్స్ ను స్వాధీనపరచుకొన్నారు.)

20. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అక్టోబరు విప్లవం (అక్టోబరు 25న వచ్చిన విప్లవం) ఎప్పుడు జరిగింది? జ. 1917 నవంబరు 7 న
21. బోల్షివిక్కుల నాయకుడెవరు? జ. వ్లాడిమీర్ లెనిన్
22. సోవియట్ల (రైతాంగ, కార్మిక, సైనిక సంఘాల) డిమాండ్ ల లో ఇది లేదు.
యుద్ధాన్ని కొనసాగించడం; భూమినంతటినీ జాతీయం చేసి రైతాంగానికి పంచిపెట్టడం;
ధరలను నియంత్రించడం; అన్ని కర్మాగారాలు, బ్యాంకుల జాతీయీకరణ జ. యుద్ధాన్ని కొనసాగించడం
23. బోల్షివిక్కులు రష్యాలో ఎప్పుడు అధికారం లోకి వచ్చారు? జ. 1917 అక్టోబరు 25 న (నవంబరు 7 న)
24. రష్యాలో పౌర యుద్ధం ఎప్పుడు జరిగింది? జ. 1918 – 1920
25. బోల్షివిక్కుల సైన్యాన్ని ఏమంటారు? జ. ఎర్ర సైన్యం
26. రాచరిక వాదుల, కమ్యూనిస్ట్ వ్యతిరేక వాదుల సైన్యాన్ని ఏమంటారు? జ. తెల్ల సైన్యం
27. రష్యాలో పౌర యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది? జ. ఎర్ర సైన్యం, తెల్ల సైన్యం మధ్య
28. రష్యాలో పౌర యుద్ధం ఎప్పటికి ముగిసింది? జ. 1920 నాటికి
29. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్య (USSR – Union of Soviet Socialist Republics) ఎప్పుడు ఏర్పడింది? జ. 1924 లో
30. వ్లాడిమీర్ లెనిన్ ఎప్పుడు చనిపోయారు? జ. 1924 లో
31. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

| | | |
|---|---|---|
| రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ | - | 1898 |
| రక్తసిక్త ఆదివారం విప్లవం | - | 1905 |
| జార్ చక్రవర్తి పరారీ | - | 1917 |
| కొమిన్ టర్న్ ఏర్పాటు | - | 1918 |

జవాబు:- సరికాని జత : -కొమిన్ టర్న్ ఏర్పాటు – 1918 (సరియైనది కొమిన్ టర్న్ ఏర్పాటు – 1919)

32. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

| అంశము | | జరిగిన తేదీ |
|---|---|---|
| సెంట్ పీటర్స్ బర్గ్ లో మహిళల ప్రదర్శన | - | 1917 ఫిబ్రవరి 23 (మార్చి 8) |
| పెట్రోగ్రాడ్ లో బోల్షివిక్కుల తిరుగుబాటు | - | 1917 అక్టోబరు 24 (నవంబరు 6) |
| జార్ చక్రవర్తి పరారీ | - | 1917 ఫిబ్రవరి 28 (మార్చి 13) |
| తొలి విప్లవం | - | 1917 ఫిబ్రవరి 27 (మార్చి 12) |

జవాబు:- సరికానిజత : - జార్ చక్రవర్తి పరారీ - 1917 ఫిబ్రవరి 28 (మార్చి 13)
సరియైనది: జార్ చక్రవర్తి పరారీ -1917 మార్చి 2 (మార్చి 15)

33. "రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ" నుండి వ్లాడిమీర్ లెనిన్ నాయకత్వంలో విడిపోయిన బృందంని ఏమంటారు?
జ. బోల్షివిక్కులు
34. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
వ్లాడిమీర్ లెనిన్ : 1917 : : జోసెఫ్ స్టాలిన్ : ? జవాబు:- 1924
35. యు ఎస్ ఎస్ ఆర్ పంచవర్ష ప్రణాళికలను ఎప్పుడు ప్రవేశపెట్టింది? జ. 1928 లో
36. రష్యాలో భూముల ఏకీకరణ ఎప్పుడు ప్రారంభం అయింది? జ. 1929 లో
37. స్టాలిన్ నాయకత్వం లో రష్యా అవలంబించిన జోడు విధానాలలో ఒకటి "వేగవంతమైన పారిశ్రామికీకరణ" మరొకటి ____
జ. వ్యవసాయంలో భూముల ఏకీకరణ
38. ఉమ్మడి క్షేత్రాలు కి సంబంధించి తప్పుగా ఉన్న వాక్యం
భూములు, పరికరాలు, యంత్రాలు, పశువులు అన్నీ ఉమ్మడి సొత్తు అయింది;

ఆధునిక పద్ధతులు, యంత్రాలను ఉపయోగించి వ్యవసాయం చేయడం అనేది ఉద్దేశం;
పెద్ద రైతులు వీటిని వ్యతిరేకించారు;
మొదట్లో వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.
జవాబు:- మొదట్లో వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.
(వివరణ:- మొదట్లో వ్యవసాయ ఉత్పత్తి తగ్గింది, తరువాత పెరిగింది)

39. మాగ్నిటోగోర్స్క్ లోని ఉక్కు కర్మాగారం కి సంబంధించిన సరికాని వాక్యం ఏది?
దీనిని 5 సంవత్సరాలలో నిర్మించారు;
మొదటి సంవత్సరంలోనే ఉత్పత్తి 550 సార్లు నిలిచిపోయింది;
సరికాని వాక్యం - దీనిని 5 సంవత్సరాలలో నిర్మించారు. ( సరియైనది 3 సంవత్సరాలలో నిర్మించారు)

40. లోరెంజ్ టెలిఫోన్ కర్మాగారంలో సమ్మెకు ప్రోత్సహించిన నాయకురాలెవరు? జ. మార్పా వాసిలేవా

41. "ది హిస్టరీ ఆఫ్ ఎ సోవియట్ కలెక్టివ్ ఫాం" ను రచించినదెవరు? జ. ఫెడార్ బెలోవ్

42. "ఎకోస్ ఆఫ్ ఎ నేటివ్ ల్యాండ్ – టు సెంచరీస్ ఆఫ్ ఎ రష్యన్ విలేజ్" (1997)ను ఎవరు రాసారు? జ. సెర్జ్ ష్మెమాన్

43. యు ఎస్ ఎస్ ఆర్ "తీవ్ర మాంద్యం" ప్రభావానికి గురి కాక పోవడానికి కారణం
అంతర్జాతీయ మార్కెట్ తో అనుసంధానమై లేకపోవడం; ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం అనుసరించడం;
డిమాండు-గిరాకి మధ్య సమతౌల్యం సాధించడం; పైవన్నీ జ. పైవన్నీ

44. "కొమిన్ టర్న్" లో ముఖ్యపాత్ర పోషించిన బారతీయుడు ఎవరు? జ. ఎం ఎన్ రాయ్

45. రష్యాలో కమ్యూనిస్ట్ పార్టీ పై ఉన్న విమర్శలలో ఈ క్రింది వాటిలో ఏది లేదు?
కమ్యూనిస్ట్ నాయకుల చేతులలో కేంద్రీకృత అధికారం; పౌరులకు స్వేచ్ఛ లేకపోవడం;
బహుళ పార్టీ విధానానికి ప్రోత్సాహం జ. బహుళ పార్టీ విధానానికి ప్రోత్సాహం
(వివరణ:- ప్రతిపక్షాన్ని హింసాత్మకంగా నిర్మూలించారు. అంటే బహుళ పార్టీ విధానం లేదు)

46. "యానిమల్ ఫాం" అన్న వ్యంగ్య నవలా రచయిత ఎవరు? జ. జార్జ్ ఆర్వెల్

47. "యానిమల్ ఫాం" నవల లో చిత్రీకరించిన అంశం ఏది? జ. రష్యన్ విప్లవ ఆదర్శాలను నీరుగార్చడం

48. ఐరోపాలోని ఇతర రాజదానులతో పోలిస్తే మాస్కో అంత శుభ్రంగా అనిపించదు. బజారులో వెళుతున్న వాళ్ళెవరూ డాబుసరిగా లేరు..... ఈ మాటలను అన్నదెవరు? జ. రవీంద్రనాథ్ టాగూర్

49. తీవ్ర ఆర్థిక మాంద్యం (తీవ్ర మాంద్యం) యొక్క కాలమేది? జ. 1929 నుడి 1939 వరకూ

50. తీవ్ర ఆర్థిక మాంద్యం ఏ దేశంలో మొదలైంది? జ. అమెరికాలో

51. తీవ్ర ఆర్థిక మాంద్యానికి కారణం ఏమిటి? జ. అమెరికాలో స్టాక్ మార్కెట్ కుప్పకూలటం

52. తీవ్ర ఆర్థిక మాంద్యం యొక్క ప్రభావాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరియైనది కాదు?
నిరుద్యోగం పెరిగింది; అనేక ఫ్యాక్టరీలు మూతపడ్డాయి;
ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది; ధరలు తగ్గాయి. జ. ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది
(వివరణ:- ప్రజల వేతనాలు, ఆదాయాలు తగ్గాయి కాబట్టి కొనుగోలు శక్తి తగ్గింది)

53. ఇప్పటివరకూ ఆధునిక ఆర్థిక విధానం చూసిన అత్యంత దీర్ఘకాల క్షీణత ఏది? జ. 1929 – 39 మధ్య వచ్చిన తీవ్ర మాంద్యం

54. ఆర్థిక విధానం పురోగమించటంలో ప్రభుత్వానికి కీలకపాత్ర ఉందని, అది ప్రభావవంతంగా జోక్యం చేసుకోకపోతే మాంద్యానికి దారితీస్తుందని అన్న ఆర్థిక వేత్త ఎవరు? జ. జె. ఎం. కీన్స్

55. కొత్త ఒప్పందాన్ని (న్యూ డీల్ ) ను ప్రవేశపెట్టిన అమెరికా అధ్యక్షుడు ఎవరు? జ. ఫ్రాంక్లిన్ డి. రూస్ వెల్ట్

56. తీవ్ర మాంద్య పరిస్థితుల నుంచి బయటపడటానికి అమెరికా అధ్యక్షుడు రూస్ వెల్ట్ ప్రకటించిన పథకం ఏమిటి?
జ. కొత్త ఒప్పందం (న్యూ డీల్)

57. ఈ క్రిందివాటిలో కొత్త ఒప్పందం (న్యూ డీల్ ) లోని అంశం
మాంద్యానికి గురైనవారికి పునరావాసం; ఆర్థిక సంస్థల సంస్కరణ;
ఆర్థిక పరిస్థితి కోలుకోవటానికి చర్యలు పైవన్నీ జ. పైవన్నీ

58. ఈ క్రింది వాటిలో ఏది సామజిక భద్రతా విధానం లో భాగం కాదు?

నిరుద్యోగ భీమా; పదవీ విరమణ పించను; ఆర్ధిక సంస్థల సంస్కరణ; వికలాంగులకు సంక్షేమ కార్యక్రమాలు

జవాబు:- ఆర్ధిక సంస్థల సంస్కరణ;

59. దీర్ఘ కాలంగా ధరలు పెరుగుతూ ఉండే పరిస్థితిని ఏమంటారు? జ. ద్రవ్యోల్బణం

60. దీర్ఘ కాలంగా ధరలు తగ్గుతూ ఉండే పరిస్థితిని ఏమంటారు? జ. ఆర్ధిక మాంద్యం

61. తీవ్ర మాంద్యం వల్ల అన్ని దేశాలకంటే ఎక్కువగా ప్రభావితం అయిన దేశమేది? జ. జర్మనీ

62. జర్మనీ లో తీవ్ర మాంద్య పరిస్థితులకు సంబంధించి ఈ క్రిందివాటిలో ఏది సరియైనది కాదు?

పారిశ్రామిక ఉత్పత్తి 40 శాతానికి పడిపోయింది; కార్మికుల వేతనాలు తగ్గాయి;

నిరుద్యోగుల సంఖ్య 60 లక్షలకు చేరింది; కరెన్సీ విలువ పెరిగింది జ. కరెన్సీ విలువ పెరిగింది

63. ఈ క్రింది వాటిలో ఏది నాజీ సిద్ధాంతం కాదు?

జర్మన్ జాతి గొప్పది; హిట్లర్ పట్ల విశ్వాసం; యుద్ధం పట్ల ద్వేషం; యూదుల పట్ల విద్వేషం జ. యుద్ధం పట్ల ద్వేషం

64. “ది రైజ్ ఎండ్ ఫాల్ ఆఫ్ థర్డ్ రీచ్” ని ఎవరు రచించారు? జ. డబ్ల్యు షిరెర్

65. జర్మనీ పార్లమెంట్ ని ఏమంటారు? జ. రీచ్ స్టాగ్

66. 1928 లో నాజీ పార్టీ కి రీచ్ స్టాగ్ లో ఎంత శాతం ఓట్లు వచ్చాయి? జ. 2.6 శాతం

67. 1937 నాటికి నాజీ పార్టీ కి రీచ్ స్టాగ్ లో ఎంత శాతం ఓట్లు వచ్చాయి? జ. 37 శాతం

68. హిట్లర్ జర్మన్ ప్రజలకు చేసిన వాగ్దాలలో ఈ క్రింది వాటిలో ఏది లేదు?

వర్సయిల్స్ ఒప్పందపు అన్యాయం రద్దు; కమ్యూనిజం స్థాపన;

యువతకు ఉపాధి కల్పన; విదేశీ కుట్రలను తిప్పికొట్టడం;

జవాబు:- కమ్యూనిజం స్థాపన; (కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం రెండింటికీ హిట్లర్ వ్యతిరేకం)

69. “ముందు వాళ్ళు కమ్యూనిస్టులకోసం వచ్చారు.

నేను కమ్యూనిస్టుని కాదు కదా

అందుకనే నేను ఏమీ అనలేదు” ........

ఈ కవిత ను ఎవరు రాసారు? జ. పాస్టర్ నీమొల్లర్

70. జర్మనీ జనాభా లో యూదులు ఎంత శాతం మంది ఉండేవారు? జ. 0.75 శాతం

71. జర్మనీ లో హిట్లర్ నియంతృత్వం ఏర్పడడానికి దోహదపడిన చట్టం ఏది? జ. ఎనేబ్లింగ్ యాక్ట్

72. జర్మన్ పార్లమెంట్ ఎనేబ్లింగ్ యాక్ట్ ను ఎప్పుడు ఆమోదించింది? జ. 1933 మార్చి 24 న

73. పార్లమెంట్ తో సంబంధం లేకుండా డిక్రీ ల ద్వారా పాలించే అధికారం హిట్లర్ కు ఏ చట్టం ద్వారా లభించింది? జ. ఎనేబ్లింగ్ యాక్ట్

74. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన - నవంబర్ 9, 1918

హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావడం - మార్చి 24, 1933

పోలెండ్ పై జర్మనీ దండెత్తడం - సెప్టెంబర్ 1, 1939

యు. యస్. యస్. ఆర్. పై జర్మనీ దండెత్తడం - జూన్ 22, 1941

జవాబు:- హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావడం - మార్చి 24, 1933 (సరియైనది జనవరి 30, 1933)

75. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

యూదులపై సామూహిక హత్యాకాండ - జూన్ 23, 1941

యు.యస్.ఎ. 2 వ ప్రపంచ యుద్ధం లో చేరడం - డిసంబరు 8, 1941

రష్యా “ఔష్ విడ్జ్” (ఆష్విట్జ్) కు విముక్తి కపించడం - జనవరి 27, 1945

యూరప్ లో మిత్రరాజ్యాల విజయం - ఆగస్టు 8, 1945

జవాబు:- యూరప్ లో మిత్రరాజ్యాల విజయం - ఆగస్టు 8, 1945 (సరియైనది మే 8, 1945)

76. “వైమర్ గణతంత్రం” ఏ దేశానికి చెందినది? జ. జర్మనీ

77. గెస్టాపో అంటే ఏమిటి? జ. రహస్య పోలీసు బృందం
78. ఆకుపచ్చ యూనిఫాం లో ఉన్న పోలీసు సిబ్బందిని (రెగ్యులర్ పోలీసు సిబ్బంది) ఏమంటారు?
జ. స్టార్మ్ ట్రూపర్స్ (Storm Troopers) లేదా ఎస్ ఎ (**S**turm**a**bteilung)
79. హిట్లర్ ఆర్థిక పునః నిర్మాణ బాధ్యత ను ఏ ఆర్థిక వేత్తకు అప్పగించాడు? జ. హజాల్మర్ షాకిక్ట్
80. జర్మనీ లో కీన్స్ భావనలను అనుసరించిన ఆర్థిక వేత్త ఎవరు? జ. హజాల్మర్ షాకిక్ట్
81. హజాల్మర్ షాకిక్ట్ "పూర్తి ఉపాధి, పూర్తి ఉత్పత్తి" అన్న లక్ష్యాలను ఏవిధంగా సాధించాలని అనుకున్నాడు?
జ. ప్రభుత్వ నిధులతో వివిధ పనులను చేపట్టడం ద్వారా
82. వోక్స్ వాగెన్ అంటే ఏమిటి? జ. ప్రజల కారు
83. జర్మనీ లో ఆర్థిక వ్యవస్థ పునః నిర్మాణం కోసం చేసిన పనులలో ఈ క్రిందివాటిలో ఏది ఉంది?
అత్యంత వేగంగా వెళ్ళే రహదారుల నిర్మాణం; వోక్స్ వాగెన్ ఉత్పత్తి;
ఆయుధ కర్మాగారాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు; పై వన్నీ జ. పైవన్నీ
84. ఏ యుద్ధం లో రష్యా చేతిలో జర్మన్ ఓడిపోయింది? జ. స్టాలిన్ గ్రాడ్ యుద్ధం
85. స్టాలిన్ గ్రాడ్ యుద్ధం ఎప్పుడు జరిగింది? జ. ఆగస్టు 23, 1942 నుండి ఫిబ్రవరి 2, 1943 వరకూ
86. మొదటి జతలోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
తూర్పు జర్మనీ : జర్మన్ గణతంత్ర ప్రజాస్వామ్యం : : పశ్చిమ జర్మనీ : ? జ. జర్మన్ గణతంత్ర సమాఖ్య
87. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి
యు యస్ యస్ ఆర్ : జర్మన్ గణతంత్ర ప్రజాస్వామ్యం : : యు ఎస్ ఎ : ? జ. జర్మన్ గణతంత్ర సమాఖ్య
88. జి.డి.ఆర్. ను విస్తరింపుము. జ. GDR - German Democratic Republic
89. ఎఫ్.ఆర్.జి. ను విస్తరింపుము. జ. FRG – Federal Republic of Germany
90. జర్మనీ తిరిగి ఎప్పుడు ఏకమయింది? జ. అక్టోబరు 3, 1990
91. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జపాను లోని రాజకీయ పరిస్థితి కి సంబంధించి తప్పుగా ఉన్న వాక్యం
రాచరిక పాలన రద్దు అయింది. రాజ్యాంగబద్ధ రాచరికం ఏర్పడింది.
డైట్ కి బాధ్యత వహించే ఎన్నికైన ప్రభుత్వ పాలన ఏర్పడింది. జ.రాచరిక పాలన రద్దు అయింది
92. "న్యూరెంబర్గ్" ఎక్కడ ఉంది? జ. జర్మనీ లో
93. నాజీ సైన్యాదిపతులను, నాయకులను ఏ న్యాయస్థానం లో విచారించారు? జ. న్యూరెంబర్గ్ న్యాయస్థానం లో
94. న్యూరెంబర్గ్ న్యాయస్థానం ఎంతమందికి మరణ శిక్ష విధించింది? జ. 11 మందికి
95. జర్మనీ, జపాను దేశాలకు ఏ ప్రణాళిక కింద అమెరికా నిధులు అందజేసింది? జ. మార్షల్ ప్రణాళిక
96. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వెలసిన రెండు అగ్రరాజ్యాలు ఏవి? జ. అమెరికా, రష్యా
97. క్రిందివారిలో కమ్యూనిజంనిజం తో ప్రేరణ పొందనివారు
ఎమ్. ఎన్. రాయ్; టాగూర్; జవహరలాల్ నెహ్రూ; సుభాష్ చంద్రబోస్ జ. సుభాష్ చంద్రబోస్
98. హిట్లర్ రచించిన పుస్తకమేది? జ. మైన కాంఫ్ (Main Kampf)
99. యుద్ధాన్ని నివారించవలసిందిగా హిట్లరుకు విన్నపాన్ని పంపిన భారత జాతీయ నాయకుడెవరు? జ. మహాత్మాగాంధీ
100. ఈ క్రిందివానిలో సరికాని జత ఏది?
జర్మనీ పార్లమెంట్ - రీచ్ స్టాగ్
జర్మనీ రహస్య పోలీసు - గెస్టాపో
ఆష్విట్జ్ - రక్షణ దళాలు
హోలోకాస్ట్ - మూకుమ్మడి హత్య జ. ఆష్విట్జ్ - రక్షణ దళాలు (సరియైనది:- ఆష్విట్జ్ – హత్యాకేంద్రం)
101. ఈ క్రిందివానిలో సరికాని జత ఏది?
బ్రిటన్ - విన్ స్టన్ చర్చిల్
అమెరికా - రూస్ వెల్ట్

రష్యా - స్టాలిన్

జర్మనీ - ముస్సోలినీ జ. జర్మనీ - ముస్సోలినీ (సరియైనది:-జర్మనీ -హిట్లర్)

102. యల్టా సమావేశంలో పాల్గొనని వారు

ముసోలినీ; చర్చిల్; రూస్ వెల్ట్; స్టాలిన్ జ. ముసోలినీ

# 15. వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

1. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

బ్రిటన్ వలస పాలిత ప్రాంతం - ఇథియోపియా

హాలండ్ వలస పాలిత ప్రాంతం - ఇండోనేషియా

ఫ్రాన్స్ వలస పాలిత ప్రాంతం - వియత్నాం జ. బ్రిటన్ వలస పాలిత ప్రాంతం - ఇథియోపియా

(ఆఫ్రికా ఖండంలో ఇథియోపియా, లైబీరియా అనే దేశాలు ఏ దేశానికీ వలస పాలిత ప్రాంతాలు కావు)

2. వలస పాలనను దృష్టిలో పెట్టుకొని ఈ క్రింది వాటిలో భిన్నమైన దేశాన్ని గుర్తించండి.

ఇండియా; నైజీరియా; కంబోడియా; బంగ్లాదేశ్

జవాబు:- కంబోడియా (వివరణ:- ఫ్రాన్స్ వలసపాలిత ప్రాంతం కంబోడియా; మిగిలినవి బ్రిటన్ వలసపాలిత ప్రాంతాలు)

3. ఈ క్రిందివాటిలో ఏది లాటిన్ అమెరికా దేశం కాదు?

మెక్సికో; బ్రెజిల్; చిలీ; కెనడా జ. కెనడా

(వివరణ:- ఉత్తర అమెరికాలోని మెక్సికో, మధ్య అమెరికాలోని అన్ని దేశాలు, కరీబియన్ ప్రాంతంలోని అన్ని దేశాలు, మరియూ దక్షిణ అమెరికాలోని అన్ని దేశాలనూ కలిపి లాటిన్ అమెరికా అంటారు)

4. చైనాను ఏ వంశం చక్రవర్తుల పరిపాలించేవారు? జ. మంచూ వంశం

5. చైనాను పరిపాలించిన చివరి మంచూ చక్రవర్తి ఎవరు? జ. "పూయి" (Puyi)

6. చైనాలోని వివిధ ప్రాంతాలలో "ప్రాభవ ప్రాంతాలను" ఏర్పరచుకున్న వలసపాలక శక్తులకు చైనా చక్రవర్తి ఇచ్చిన మినహాయింపులు ఏవి?

తక్కువ దిగుమతి పన్నులు చెల్లించడం, చైనా చట్టాలు తమకు వర్తించకపోవడం;

సైనిక దళాలను కలిగి ఉండటం; పై వన్నీ జ. పైవన్నీ

7. చైనా గణతంత్ర రాజ్యం ఎప్పుడు ఏర్పడింది? జ. 1911 లో

8. ఆధునిక చైనా నిర్మాత గా ఎవరిని పరిగణిస్తారు? జ. "సన్ యెట్ సెన్"

9. "సన్ యెట్ సెన్" గురించి సరికాని వాక్యము

మిషనరీ స్కూల్స్ లో చదివాడు. వైద్యశాస్త్రాన్ని అభ్యసించాడు;

క్రైస్తవ మతంతోటి ప్రభావితం అయ్యాడు; నిరంకుశ భావాలు గలవాడు.

జవాబు:-నిరంకుశ భావాలు గలవాడు. (సరియైనది – ప్రజాస్వామ్య భావాలు గలవాడు)

10. "సన్ యెట్ సెన్" రూపొందించిన సన్, మిన్, చుయి అనే కార్యాచరణ పథకాన్ని ఏమంటారు? జ."మూడు సిద్ధాంతాలు"

11. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

సన్ - జాతీయతావాదం

మిన్ - గణతంత్రం

చుయి - సామ్యవాదం జ. మిన్ - గణతంత్రం (సరియైనది: మిన్ – ప్రజాస్వామ్యం)

12. ఈ క్రిందివాటిలో సరికాని జత ఏది?

జాతీయతావాదం - మంచూ వంశాన్ని, విదేశీ సామ్రాజ్యవాద శక్తులను పారదోలటం

ప్రజాస్వామ్యం - ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం

సామ్యవాదం - పరిశ్రమలపై నియంత్రణలను తీసివేయడం

జవాబు:- సామ్యవాదం - పరిశ్రమలపై నియంత్రణలను తీసివేయడం

(సరియైనది: సామ్యవాదం - పరిశ్రమలపై నియంత్రణలను విధించడం)

13. యుద్ధ ప్రభువులు అంటే ఎవరు? జ. స్థానిక సైనిక శక్తులు (కొంతమంది సైన్యాన్ని నిర్వహించే సైన్యాధికారులు)
14. వర్సయిల్స్ శాంతి సమావేశం ఎప్పుడు జరిగింది? జ. 1919 లో
15. వర్సయిల్స్ శాంతి సమావేశం ఏ దేశంలో జరిగింది? జ. ఫ్రాన్స్ లో
16. వర్సయిల్స్ శాంతి సమావేశం నిర్ణయాలను నిరసిస్తూ బీజింగ్ లో ఎప్పుడు నిరసన ప్రదర్శన చేపట్టారు? జ. 1919 మే 4 న
17. చైనా రాజధాని ఏది? జ. బీజింగ్
18. వర్సయిల్స్ శాంతి సమావేశం యొక్క ఏ నిర్ణయాన్ని చైనా ప్రజలు నిరసించారు?

    జ. చైనాలోని జపాను ఆక్రమించిన ప్రాంతాలను చైనాకు స్వాధీనం చేయలేదని.
19. 1919 మే 4 న జరిగిన నిరసన ప్రదర్శన ఒక ఉద్యమంగా రూపొందింది. ఈ ఉద్యమాన్ని ఏమంటారు? జ. మే నాలుగు ఉద్యమం
20. మే నాలుగు ఉద్యమం కి సంబంధించి సరికానిది ఏది?

    పాత సాంప్రదాయాలను వదిలివేయాలి; సాధారణ భాష, లిపిలను అనుసరించాలి;

    మహిళల సాధికారతను వ్యతిరేకించాలి; వివాహంలో సమానత్వాన్ని పాటించాలి.

    జవాబు:- మహిళల సాధికారతను వ్యతిరేకించాలి (సరియైనది: మహిళల పరాధీనతను వ్యతిరేకించాలి)
21. మే నాలుగు ఉద్యమం కి గల మరొక పేరేమి? జ. కొత్త సాంస్కృతిక ఉద్యమం
22. ఈ క్రింది వాటిలో భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి.

    గుయోమిండాంగ్ పార్టీ; జాతీయ ప్రజాపార్టీ;

    చైనా కమ్యూనిస్టు పార్టీ; కుయో మింటాంగ్ పార్టీ జ. చైనా కమ్యూనిస్టు పార్టీ

    (వివరణ: (GMD –Guomindang) పార్టీ; కుయో మింటాంగ్ (KMT-Kuomintang; జాతీయ ప్రజాపార్టీ (National People's Party) ఈ మూడూ ఒకే పార్టీకి వివిధ పేర్లు)
23. గుయోమిండాంగ్ పార్టీ గుర్తించిన నాలుగు ప్రధాన అవసరాలు ఏవి? జ. కూడు, గుడ్డ, ఇల్లు, రవాణా
24. గుయోమిండాంగ్ పార్టీ రాజకీయ సిద్ధాంతానికి ఎవరి భావనలు ఆధారమయ్యాయి? జ. సన్ యెట్ సెన్ భావనలు
25. గుయోమిండాంగ్ సామాజిక మూలాలు ఎక్కడ ఉన్నాయి? జ. పట్టణ ప్రాంతాలలో
26. సన్ యెట్ సెన్ ఎప్పుడు మరణించెను? జ. 1925 లో
27. సన్ యెట్ సెన్ మరణం తర్వాత గుయోమిండాంగ్ పార్టీ నాయకుడెవరు? జ. చియాంగ్ కై షేక్
28. యుద్ధ ప్రభువులను అదుపులో పెట్టి దేశాన్ని ఐక్యం చేసిన నాయకుడెవరు? జ. చియాంగ్ కై షేక్
29. సియావో షిమిన్ (xiao shimin) అంటే ఏమిటి? జ. మధ్య తరగతి పట్టణ వాసులు
30. పెకింగ్ విశ్వవిద్యాలయం ఎప్పుడు ఏర్పడింది? జ. 1902 లో
31. పెకింగ్ విశ్వవిద్యాలయం ఎక్కడ ఉంది? జ. బీజింగ్ లో
32. చియాంగ్ కై షేక్ మహిళలకు ఉండాలని పేర్కొన్న నాలుగు గుణాలేవి? జ. పాతివ్రత్యం, రూపం, మాట, పని
33. చియాంగ్ కై షేక్ కి సంబంధించి సరికాని వాక్యం ఏది?

    ఇతడు కమ్యూనిస్టుల వ్యతిరేకి; ఇతడు సాంప్రదాయవాది;

    దేశాన్ని సైనిక దేశంగా మలచటానికి ప్రయత్నించాడు; ఫ్యాక్టరీ యజమానులను అణిచివేసాడు.

    జవాబు:- ఫ్యాక్టరీ యజమానులను అణిచివేసాడు.

    (సరియైనది:- ఇతడు ఫ్యాక్టరీ యజమానులకు ప్రోత్సాహకంగా కార్మిక సంఘాలను అణిచివెయ్యటానికి పూనుకున్నాడు)
34. ఈ క్రిందివారిలో ఎవరిని సియావో షిమిన్ (మధ్య తరగతి పట్టణ వాసులు) గా పరిగణిస్తారు?

    కార్మికులు, మహిళలు; రైతులు, భూస్వాములు; వ్యాపారస్తులు, దుకాణదారులు; యజమానులు, సేవకులు

    జవాబు:- వ్యాపారస్తులు, దుకాణదారులు
35. షాంఘై వంటి నగరాలలో 1919 నాటికి ఎంతమంది శ్రామికులు ఉండేవారు? జ. 5 లక్షల మంది
36. సన్ యెట్ సెన్ కార్యక్రమం లోని ఏ ఏ అంశాలను చియాంగ్ కై షేక్ అమలు చేయలేదు?

    జ. పెట్టుబడి నియంత్రణ, భూమి సమాన పంపిణీ
37. చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఎప్పుడు ఆవిర్భవించింది? జ. 1921 లో

38. కొమిన్ టర్న్ ఎప్పుడు ఆవిర్భవించింది? జ. 1919 మార్చి2 న
39. కొమిన్ టర్న్ అనే సంస్థను ఎవరు స్థాపించారు? జ. "వ్లాదిమిర్ లెనిన్"
40. కొమిన్ టర్న్ సంస్థ గురించి సరికానిది ఏది?
వివిధ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలకు మద్దతు ఇచ్చింది;
గ్రామాలలోని రైతాంగం ద్వారానే విప్లవం వస్తుందని నమ్మింది;
దోపిడీని అంతం చేసే ప్రపంచ ప్రభుత్వాన్ని ఏర్పాటుకు కృషి చేసింది
జవాబు:- గ్రామాలలోని రైతాంగం ద్వారానే విప్లవం వస్తుందని నమ్మింది;
(సరియైనది:-పట్టణాలలోని శ్రామిక వర్గం ద్వారానే విప్లవం వస్తుందని నమ్మింది)
41. చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడెవరు? జ. మావో జెడాంగ్
42. మావో జెడాంగ్ విప్లవం తీసుకురావడానికి ఎంచుకున్న భిన్నమైన పంథా ఏమిటి? జ. రైతాంగాన్ని సంఘటితం చేయడం ద్వారా
43. చైనా కమ్యూనిస్ట్ పార్టీ సామాజిక మూలాలు ఎక్కడ ఉన్నాయి? జ. పల్లె ప్రాంతాలలో
44. 1928 నుంచి 1934 వరకూ చైనా కమ్యూనిస్ట్ పార్టీ యొక్క స్థావరం ఎక్కడ ఉంది? జ. జియాంగ్ క్సి పర్వతాలలో
45. చైనా లోని రైతాంగ సంఘాలను ఏమంటారు? జ. సోవియట్లు
46. జియాంగ్ క్సి పర్వత ప్రాంతంలో మావో జెడాంగ్ పాలన కు సంబందించిన సరికానిదేది?
భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకొని రైతులకు పంచిపెట్టాడు;
గ్రామీణ మహిళాసంఘాల ఏర్పాటును ప్రోత్సహించాడు;
వివాహ ఒప్పంద పత్రాల కొనుగోలు, అమ్మకాలను రద్దుచేశాడు.
విడాకుల విధానాన్ని కటినతరం చేసాడు.
జవాబు: విడాకుల విధానాన్ని కఠినతరం చేసాడు (సరియైనది: విడాకుల విధానాన్ని సరళతరం చేసాడు)
47. "జియాంగ్ క్సి" నుండి "షాంక్సి" కి ఎంత దూరం? జ. 6000 మైళ్ళు (9,656 కి.మీ.)
48. మావో జెడాంగ్ తన స్థావరాన్ని "జియాంగ్ క్సి" నుండి "షాంక్సి" కి మార్చటానికి చేసిన ప్రయాణాన్ని ఏమంటారు?
జ. లాంగ్ మార్చ్
49. లాంగ్ మార్చ్ జరిగిన కాలమేది? జ.1934 అక్టోబరు, 16 నుండి 1935 అక్టోబరు 22 వరకూ (ఒక సంవత్సరం పాటు)
50. మావో జెడాంగ్ ఏర్పరచుకొన్న కొత్త స్థావరం పేరేమిటి? జ. యానాన్ ("షాంక్సి" పర్వత ప్రాంతంలో ఉంది)
51. మావో జెడాంగ్ తన స్థావరాన్ని "జియాంగ్ క్సి" నుండి "షాంక్సి" కి ఎందుకు మార్చవలసి వచ్చింది?
జ. గుయో మిండాంగ్ సైన్యం "జియాంగ్ క్సి" స్థావరాన్ని చుట్టుముట్టడం వల్ల
52. చైనా కమ్యూనిస్ట్ పార్టీకి బలమైన సామాజిక పునాది ఏర్పడడానికి తోడ్పడిన అంశాలు ఏవి? జ. భూసంస్కరణలు, జాతీయకరణ
53. చైనా, జపాన్ ల మధ్య ఎప్పుడు యుద్ధం జరిగింది? జ. 1937 – 1945 ల మధ్య
54. జపాన్ దురాక్రమణను ఎదుర్కోవడానికి గుయోమిండాంగ్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ లు ఏం చేశాయి?
జ. గుయోమిండాంగ్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ లు కలిసి జపాన్ ను ఎదుర్కొన్నాయి.
55. గుయోమిండాంగ్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం ఎప్పుడు జరిగింది? జ. 1945 – 1949 ల మధ్య
56. గుయోమిండాంగ్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ ల మధ్య జరిగిన పూర్తిస్థాయి యుద్ధంలో ఎవరు గెలిచారు? జ. చైనా కమ్యూనిస్ట్ పార్టీ
57. చైనా ప్రజల గణతంత్రం (The Peoples Republic of China) ఎప్పుడు ఏర్పడింది? జ. 1949 అక్టోబరు, 1 న
58. గుయోమిండాంగ్ ప్రభుత్వం లేదా చైనా గణతంత్రం (The Republic of China) ఏ ప్రాంతానికి పరిమితమైంది?
జ. "తైవాన్" దీవి కి మాత్రమే పరిమితమైంది.
59. చైనా ప్రజల గణతంత్రం ఏ సిద్ధాంతం పై ఆధారపడి ఏర్పడింది? జ. నూతన ప్రజాస్వామ్యం
60. నూతన ప్రజాస్వామ్యం అంటే ఏమిటి?
కొత్తగా ఏర్పడిన ప్రజాస్వామ్యం;
భూస్వాములచే స్థాపింపబడిన ప్రజాస్వామ్యం;
సామ్రాజ్యవాదులచే స్థాపింపబడిన ప్రజాస్వామ్యం;

భూస్వామ్య విధానాన్ని, సామ్రాజ్య విధానాన్ని వ్యతిరేకించే వర్గాల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్యం
జవాబు:- భూస్వామ్య విధానాన్ని, సామ్రాజ్య విధానాన్ని వ్యతిరేకించే వర్గాల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్యం

61. 1949 లో అధికారంలోకి వచ్చిన సిసిపి ప్రభుత్వం చేసిన సంస్కరణలు
ఆర్థిక విధానంలోని కీలకాంశాలు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి;
భూస్వాముల భూమిని జప్తు చేసి పేద రైతాంగానికి పంచిపెట్టారు;
బహు భార్యత్వాన్ని నిషేధించారు;
పై వన్నీ జ. పై వన్నీ

62. 1949లో అధికారంలోకి వచ్చిన సిసిపి ప్రభుత్వం భూసంస్కరణలను ఎప్పటి నుండి అమలులో పెట్టింది? జ.1950–1951 నుండి

63. చైనా లో భూసంస్కరణలను అమలు చేసే ప్రక్రియ లో ప్రధాన పాత్ర పోషించిన వారెవరు?
జ. పని బృందాలు ("ప్రాంత స్థాయి భూ సంస్కరణల సంఘం" పంపించిన "పని బృందాలు")

64. చైనా సాగుభూమి లో ఎంత శాతం భూమిని గ్రామీణ ప్రజలలో 60 శాతానికి పంచిపెట్టారు? జ. 43 శాతం

65. చైనా ప్రగతికి దోహదపడిన అంశాలేవి? జ. భూసంస్కరణలు, ప్రాథమిక విద్య

66. చైనాలో సిసిపి పాలనకు సంబంధించి సరికానిది ఏది?
సిసిపి పాలనలో పాత సంపన్న వర్గానికి చెందిన వారితో కొత్త కులీన వర్గం ఏర్పడింది;
సిసిపి కి చెందిన అధినాయకులు లేదా చైర్మన్ చాలా శక్తిమంతులుగా ఎదిగారు;
సిసిపి పాలన ఏక పార్టీ పాలనకు దారితీసింది;
ప్రతిపక్ష కార్యకలాపాలు అణగదొక్కబడ్డాయి.
జవాబు:- సిసిపి పాలనలో పాత సంపన్న వర్గానికి చెందిన వారితో కొత్త కులీన వర్గం ఏర్పడింది (వివరణ:- సిసిపి ద్వారా రాజకీయ రంగంలోకి వచ్చిన పేద, మధ్య తరగతికి చెందిన గ్రామ కార్యకర్తల నుంచి కొత్త కులీన వర్గం ఏర్పడసాగింది)

67. ఈ క్రిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మావో జెడాంగ్ | - | 1893 – 1976 | చైనా-జపానుల యుద్ధం | - | 1927 – 1935 |
| చియాంగ కై షేక్ | - | 1887 - 1975 | సన్ యెట్ సెన్ | - | 1866 - 1925 |

జవాబు:- చైనా-జపానుల యుద్ధం - 1927 – 1935 (సరియైనది :- చైనా-జపానుల యుద్ధం - 1937 – 1945)

68. ఈ క్రిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మావో జెడాంగ్ | - | చైనా కమ్యూనిస్ట్ పార్టీ | కొమిన్ టర్న్ | - | రష్యా కమ్యూనిస్ట్ పార్టీ |
| చియాంగ కై షేక్ | - | గుయోమిండాంగ్ పార్టీ | సన్ యెట్ సెన్ | - | ఆధునిక చైనా నిర్మాత |

జవాబు:- కొమిన్ టర్న్ - రష్యా కమ్యూనిస్ట్ పార్టీ (సరియైనది:- కొమిన్ టర్న్- అంతర్జాతీయ కమ్యూనిస్ట్ సంస్థ)

69. ఈ క్రింది సంఘటనల సరియైన కాలక్రమమేది?
బీజింగ్ లో పెకింగ్ యూనివర్సిటీ ఏర్పాటు; జపాన్ చైనాపై దాడి;
చైనా కమ్యూనిస్ట్ పార్టీ స్థాపన; లాంగ్ మార్చ్
జవాబు:- బీజింగ్ లో పెకింగ్ యూనివర్సిటీ ఏర్పాటు (1902); చైనా కమ్యూనిస్ట్ పార్టీ స్థాపన (1921);
లాంగ్ మార్చ్ (1934-1935); జపాన్ చైనాపై దాడి (1937)

70. ఈ క్రింది సంఘటనల సరియైన కాలక్రమమేది?
చైనా లో నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు; చైనా లో భూసంస్కరణల అమలు ప్రారంభం;
జియాంగ్ క్సి పర్వత ప్రాంతంలో మావో జెడాంగ్ స్థావరం; అమెరికా చేతిలో జపాన్ ఓటమి.
జవాబు:- జియాంగ్ క్సి పర్వత ప్రాంతంలో మావో జెడాంగ్ స్థావరం (1928 – 1934); అమెరికా చేతిలో జపాన్ ఓటమి (1945);
చైనా లో నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు (1949); చైనా లో భూసంస్కరణల అమలు ప్రారంభం (1950-1951)

71. 19వ శతాబ్దం మధ్యకాలం నాటికి వియత్నాం ఏ దేశ ప్రత్యక్ష పాలన కిందకు వచ్చింది? జ. ఫ్రాన్స్

72. వియత్నాం ని వరిని ఎగుమతి చేసే దేశంగా అభివృద్ధి చేయడానికి ఫ్రెంచివారు అనుసరించిన పద్ధతులు
సాగునీటి సదుపాయాన్ని మెరుగుపరచటం; భూస్వాములను ప్రోత్సహించడం;

మార్కెటింగ్ కి సహకరించటం; పైవన్నీ జ. పైవన్నీ
73. మెకాంగ్ డెల్టా ఎక్కడ ఉంది? జ. వియత్నాం లో
74. ఫ్రెంచి వారి పరిపాలనాకాలంలో వియత్నాం తన వారి ఉత్పత్తిలో ఎంత ఎగుమతి చేసేది?
జ. మూడింట రెండు వంతులు (2 / 3 వ వంతు)
75. 1931 నాటికి వియత్నాం ప్రపంచంలో బియ్యం ఎగుమతిలో ఎన్నవ స్థానంలో ఉంది? జ. మూడవ స్థానం లో
76. "ఇండో-చైనా ఖండాంతర రైలుమార్గ నిర్మాణం ఏ ఏ ప్రాంతాలను కలుపుతుంది?
జ. వియత్నాం ఉత్తర, దక్షిణ ప్రాంతాలను, చైనాను కలుపుతుంది.
77. లావోస్, వియత్నాం, కంబోడియా లను కలిపి ఏమంటారు? జ. ఇండో-చైనా
78. వియత్నాం వలస పాలిత ఆర్థిక పరిస్థితి ప్రధానంగా ఏ ఏ పంటలపై ఆధారపడి ఉంది? జ. వరి, రబ్బరు
79. వియత్నాం లో ఫ్రెంచి వారి వలస పాలనా ఫలితము కానిది
గ్రామాలలో భూస్వామ్యం పెరిగింది; సాగునీటి సదుపాయాలు మెరుగుపడ్డాయి.
పరిశ్రమలు అభివృద్ధి చెందాయి; రైతాంగ జీవన ప్రమాణం పడిపోయింది.
జవాబు:-పరిశ్రమలు అభివృద్ధి చెందాయి (వివరణ:- ఆర్థిక వ్యవస్థ పారిశ్రామికీకరణ చెందటానికి ఫ్రెంచివాళ్ళు ఏమీ చెయ్యలేదు)
80. భూమిలేని కుటుంబాలను బట్టి ఈ క్రింది ప్రాంతాలను ఆరోహణ క్రమం లో రాయండి.
టోన్ కిన్; కోచిన్ చినా; అన్నాం జ. అన్నాం; టోన్ కిన్; కోచిన్ చినా
(వివరణ:- అన్నాంలో 53% టోన్ కిన్ లో 58%, కోచిన్ చినాలో 79% కుటుంబాలకు అసలు భూమిలేదు)
81. వియత్నాంకు చెందిన ప్రజలను ఏమని అంటారు? జ. "స్థానికులు"(Natives)
82. వియత్నాంలో స్థిరపడిన ఫ్రెంచివాళ్ళను ఏమని అంటారు? జ. కలోన్స్(Colons)
83. ఫ్రెంచివారు వియత్నాం ప్రజలను నాగరికులుగా చెయ్యటానికి ఏ మార్గాన్ని ఎంచుకున్నారు?
జ. వియత్నామీయులకు విద్యను అందించడం ద్వారా
84. వియత్నామీయులకు పూర్తి ఫ్రెంచి విద్యను అందించే విధానాలను ఎవరు వ్యతిరేకించారు?
జ. వియత్నాంలో స్థిరపడిన ఫ్రెంచివారు ( కలోన్స్)
85. వియత్నాం లో ఫ్రెంచి వారు ప్రవేశపెట్టిన ఉన్నత విద్య అంతా ఏ భాషలో ఉండేది? జ. ఫ్రెంచి భాష లో
86. వియత్నాం లో 1920 ల నాటికి విద్యార్థులు ఏర్పాటుచేసిన పార్టీ ఏది? జ. యువ అన్నాం
87. వియత్నాం లో 1920 ల నాటికి విద్యార్థులు ప్రచురించిన పత్రిక ఏది? జ. అన్నామీస్ స్టూడెంట్
88. 20వ శతాబ్ది ఆరంభంలో ఆధునిక విద్య కోసం వియత్నాం విద్యార్థులు ఏ దేశానికి వెళ్ళసాగారు? జ. జపాను
89. వియత్నాం పై 1930 ల నాటి ఆర్థిక మాంద్యం ప్రభావం
రబ్బరు, బియ్యం ధరలు పడిపోయాయి; గ్రామీణ రుణభారం పెరిగిపోయింది;
నిరుద్యోగం పెరిగిపోయింది; పైవన్నీ జ. పైవన్నీ
90. 1930 ఫిబ్రవరిలో "హో చి మిన్" అనే వ్యక్తి ఏర్పాటుచేసిన పార్టీ ఏది?
జ. వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ (వియత్నాం కాంగ్ సాన్ డాంగ్)
91. వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ తరువాత ఏ పార్టీగా మారింది? జ. ఇండో-చైనా కమ్యూనిస్ట్ పార్టీ
92. జపాను వియత్నాం ను ఎప్పుడు ఆక్రమించింది? జ. 1940 లో
93. జపనీయుల ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన వియత్నాం లోని సంస్థ ఏది?
జ. వియత్నాం స్వాతంత్ర్య సమితి (వియత్ నాం డాక్ లాప్ డాంగ్ మిన్)
94. వియత్నాం స్వాతంత్ర్య సమితి (వియత్ నాం డాక్ లాప్ డాంగ్ మిన్) ని ఏమని పిలుస్తారు? జ. "వియత్ మిన్"
95. వియత్నాం స్వాతంత్ర్య సమితిని (వియత్ నాం డాక్ లాప్ డాంగ్ మిన్) ఏర్పాటు చేసినదెవరు? జ. "హో చి మిన్"
96. "వియత్ మిన్"జపనీయుల ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడి "హనాయ్"ను ఎప్పుడు స్వాధీనం చేసుకుంది?జ.1945 సెప్టెంబర్ లో
97. వియత్నాం రాజధాని ఏది? జ. "హనాయ్"
98. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రం (Democratic Republic of Vietnam) ఎప్పుడు ఏర్పడింది? జ. 1945 సెప్టెంబర్ లో

(వివరాణ:- "వియత్ మిన్" 1945 ఆగస్టు లో అధికారంలోకి వచ్చింది. కాని ప్రజాస్వామ్య గణతంత్రం గా ప్రకటించడం1945 సెప్టెంబర్ లో జరిగింది)

99. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రం (Democratic Republic of Vietnam) కి అధ్యక్షుడు లేదా చైర్మన్ఎవరు? జ. "హో చి మిన్"

100. 1945 ఆగస్ట్ లో "వియత్ మిన్" అధికారంలోకి వచ్చిన వెంటనే భూమి కౌలును ఎంత శాతం తగ్గించారు? జ. 25%

101. 1945 ఆగస్ట్ లో "వియత్ మిన్" అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన భూ సంస్కరణలకు సంబంధించి తప్పుగా ఉన్న వాక్యము ఏది?

దేశంలోని భూస్వాములందరి భూములను స్వాధీనం చేసుకున్నారు; భూమి కౌలును 25% శాతం తగ్గించారు;
మారు కౌలుకి ఇవ్వటాన్ని నిషేధించారు; కౌలుదార్ల బకాయిలను మాఫీ చేసారు.

జవాబు:- దేశంలోని భూస్వాములందరి భూములను స్వాధీనం చేసుకున్నారు.

(వివరణ:- ఉమ్మడి భూమిని, ఫ్రెంచివాళ్ళ ఆధీనంలో ఉన్న భూమిని, వియత్నాం విద్రోహుల (దేశానికి ద్రోహం చేసి ఫ్రెంచి వాళ్ళతోనూ, జపాను వాళ్లతోనూ చేతులు కలిపిన వారి) భూమిని స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకోలేదు)

102. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వియత్నాంను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఫ్రెంచివారు ఎవరిని ఉపయోగించుకున్నారు?
జ. చక్రవర్తి అయిన బావో దాయి

103. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రంకి, ఫ్రెంచివారికి మధ్య ఎన్ని సంవత్సరాలపాటు యుద్ధం జరిగింది?
జ. 8 సంవత్సరాలపాటు (1946 నుండి 1954 వరకూ)

104. 1954 లో వియత్నాం లోని "డీన్ బీన్ ఫు" వద్ద జరిగిన యుద్ధం లో ఎవరు ఓడిపోయారు? జ. ఫ్రెంచివారు

105. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రంకి, ఫ్రెంచివారికి మధ్య శాంతి సంప్రదింపులు ఎప్పుడు, ఎక్కడ జరిగాయి?
జ. 1954 లో జెనీవా లో (స్విట్జర్లాండ్ లో ఉంది)

106. వియత్నాంకి, ఫ్రెంచివారికి మధ్య జెనీవా లో జరిగిన శాంతి సంప్రదింపులకు సంబంధించి సరికాని వాక్యం ఏది?
వియత్నాం "ఉత్తర వియత్నాం", "దక్షిణ వియత్నాం" గా విడిపోయింది;
ఉత్తర వియత్నాంలో కమ్యూనిస్టులు అధికారం లోకి వచ్చారు;
దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి వారు అధికారం లోకి వచ్చారు.
జవాబు:- దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి వారు అధికారం లోకి వచ్చారు.
(సరియైనది:- దక్షిణ వియత్నాంలో చక్రవర్తి అయిన బావో దాయి అధికారంలోకి వచ్చాడు)

107. 1955 లో దక్షిణ వియత్నాంలో చక్రవర్తి అయిన బావో దాయి ని పడదోసి అధికారంలోకి వచ్చిన నియంత ఎవరు?
జ. ఎన్ గో డిన్ డీం

108. దక్షిణ వియత్నాంలో ఎన్ గో డిన్ డీం నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఏర్పడిన సంస్థ ఏది?
జ. "జాతీయ విముక్తి సమాఖ్య" ( National Liberation Front)

109. ఉత్తర వియత్నాంలో భూసంస్కరణలలో కొత్త యుగం ఎప్పటినుండి అమలు చేసారు? జ. 1954 తరువాత నుండి
(వివరణ:- 1945 ఆగస్ట్ లో "వియత్ మిన్" అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి భూమిని, ఫ్రెంచివాళ్ళ ఆధీనంలో ఉన్న భూమిని, వియత్నాం విద్రోహుల (దేశానికి ద్రోహం చేసి ఫ్రెంచి వాళ్ళతోనూ, జపాను వాళ్లతోనూ చేతులు కలిపిన వారి) భూమిని స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకోలేదు. అయితే వీరి భూమిని కూడా1954 తరువాత నుండి స్వాధీనం చేసుకున్నారు)

110. "జాతీయ విముక్తి సమాఖ్య" ( National Liberation Front) ఉత్తర, దక్షిణ వియత్నాం లను ఏకం చేయటానికి ఎవరి సహాయంతో పోరాడసాగింది? జ. ఉత్తర వియత్నాం లోని హోచి మిన్ ప్రభుత్వ సహాయంతో

111. అమెరికా వియత్నాంతో ఎందుకు యుద్ధం చేసింది? జ. కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతుందన్న భయంతో

112. అమెరికా వియత్నాంల మధ్య యుద్ధం ఎప్పుడు మొదలయింది? జ. 1955 నవంబరు 1 న

113. ఆకులు రాలిపోయేలా చేసి మొక్కలను చంపే విషం ఏది? జ. ఏజెంట్ ఆరెంజ్

114. ఏజెంట్ ఆరెంజ్ కి ఆ పేరెలా వచ్చింది? జ. దీన్ని నారింజ (ఆరెంజ్) రంగు పట్టీ ఉన్న డ్రమ్ము లో నిల్వ చేయడం వల్ల

115. ఏజెంట్ ఆరెంజ్ కి సంబంధించి సరికానిది ఏది?

అమెరికా 500 లక్షల లీటర్ల ఏజెంట్ ఆరెంజ్ ను చల్లింది;

వియత్నామీయులను చంపటం కోసం దీన్ని ఉపయోగించారు;

వియత్నాం లో 14 శాతం సాగుభూమి దీని వల్ల ప్రభావితం అయింది;

దీనిలోని రసాయనిక అంశమైన డై ఆక్సిన్ పిల్లల్లో అనారోగ్యాన్ని కలిగించింది.

జవాబు:- వియత్నామీయులను చంపటం కోసం దీన్ని ఉపయోగించారు

(వివరణ:- అడవులను, పొలాలను నిర్మూలించటం ద్వారా ప్రజలు దాక్కోవడానికి అవకాశం లేకుండా చేయడం కోసం)

116. 1965 నుంచి 1972 మధ్య కాలంలో వియత్నాం యుద్ధంలో పాల్గొన్న అమెరికా సైనికులు ఎంతమంది? జ. 34,00,000

117. అమెరికా వియత్నాం యుద్ధంలో ఎంతమంది చనిపోయారు? జ. 47,244 మంది.

118. అమెరికా వియత్నాం యుద్ధంలో ఎంతమంది గాయపడ్డారు? జ. 3,03,704 మంది.

119. అమెరికా వియత్నాం యుద్ధంలో గాయపడినవారిలో ఎంత మంది 100శాతం వైకల్యం పొందారు? జ.23,014 మంది.

120. వియత్నాం యుద్ధంలో అమెరికా ఏ విమానాలను ఉపయోగించింది? జ. బి 52 విమానాలను

121. వియత్నాం యుద్ధంలో అమెరికా ఉపయోగించిన రసాయనిక ఆయుదాలేవి?

 జ. నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ మరియు భాస్వరం బాంబులు

122. అమెరికా వియత్నాంల మధ్య యుద్ధం ఎప్పుడు ముగిసింది? జ. 1974 జనవరిలో

123. 1974 జనవరిలో అమెరికా వియత్నాంల మధ్య శాంతి ఒప్పందం ఎక్కడ జరిగింది? జ. పారిస్ లో

124. ఏ ఒప్పందంతో అమెరికా వియత్నాంల మధ్య యుద్ధం ముగిసింది? జ. పారిస్ శాంతి ఒప్పందం

125. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి,

ఉత్తర వియత్నాం : హనాయ్ : : దక్షిణ వియత్నాం : ? జ. సైగాన్

(వివరణ:- ఉత్తర వియత్నాంకి రాజధాని "హనాయ్"; దక్షిణ వియత్నాంకి రాజదాహని "సైగాన్")

126. వియత్నాం యుద్ధం నుంచి అమెరికా వైదొలగిన తర్వాత ఎవరెవరి మధ్య యుద్ధం కొనసాగింది?

 జ. సైగాన్ ప్రభుత్వానికి, జాతీయ విముక్తి సమాఖ్య (ఎన్ ఎల్ ఎఫ్ ) మధ్య

(వివిరణ:- సైగాన్ ప్రభుత్వం అంటే దక్షిణ వియత్నాం ని పరిపాలించే ప్రభుత్వం)

127. జాతీయ విముక్తి సమాఖ్య (ఎన్ ఎల్ ఎఫ్ ) సైగాన్ లోని అధ్యక్ష భవనాన్ని ఎప్పుడు స్వాధీనం చేసుకుంది?

 జ. 1975 ఏప్రిల్ 30 న

128. ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాలు ఎప్పుడు ఒకటి అయ్యాయి? జ. 1975 ఏప్రిల్ 30 న

(వివరణ:- 1975 ఏప్రిల్ 30న జాతీయ విముక్తి సమాఖ్య (ఎన్ ఎల్ ఎఫ్ ) సైగాన్ లోని అధ్యక్ష భవనాన్ని స్వాధీనం చేసుకుని అంతిమంగా వియత్నాం లను ఒకటిగా చేసారు. అని పాఠం లో ఉంది. అంటే ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాలు 1975 ఏప్రిల్ 30 న ఒకటి అయ్యాయి అనే అర్ధం వస్తుంది. కాని వాస్తవంగా అయితే 1975 ఏప్రిల్ 30 న దక్షిణ వియత్నాం లో తాత్కాలిక విప్లవ ప్రభుత్వం ఏర్పడింది. జాతీయ ఎన్నికలు అయిన తర్వాత 2, జులై 1976 న ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం లు కలిసి వియత్నాం (సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం) గా ఏర్పడ్డాయి)

129. ఈ క్రిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ | - | 1930 | వియత్నాం పై జపాన్ ఆక్రమణ | - | 1942 |
| వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రం | - | 1945 | ఫ్రెంచ్ ఓటమి | - | 1954 |

జవాబు:- వియత్నాం పై జపాన్ ఆక్రమణ – 1942 (సరియైనది:- వియత్నాం పై జపాన్ ఆక్రమణ – 1940)

130. ఈ క్రిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| హోచిమిన్ | - | ఉత్తర వియత్నాం | ఎన్ గో డిన్ డీం | - | దక్షిణ వియత్నాం |
| డీన్ బీన్ ఫు | - | శాంతి సమావేశం | బావో దాయి | - | చక్రవర్తి |

జవాబు:- డీన్ బీన్ ఫు - శాంతి సమావేశం (సరియైనది:- డీన్ బీన్ ఫు - ఫ్రెంచ్ ఓటమి లేదా జెనీవా - శాంతి సమావేశం)

131. నైజీరియా (Nigeria) ఆఫ్రికా ఖండానికి ఏ తీరంలో ఉంది? జ. పశ్చిమ తీరంలో

132. నైజీరియా రాజధాని ఏది? జ. "అబూజా" (Abuja)
133. నైజీరియా దేశంలో ఎక్కువ జనాభా గల పట్టణం ఏది? జ. లాగోస్ (Lagos)
134. ప్రస్తుతం నైజీరియా గా మనకు తెలిసిన దేశాన్ని ఎవరు ఏర్పరిచారు? జ. బ్రిటిష్ వారు
135. నైజీరియా అనే దేశం ఏ నదీ వ్యవస్థ క్రింద ఉన్న ప్రాంతాలతో కలిపి ఏర్పడింది? జ. నైజర్ నదీ వ్యవస్థ
136. ఉత్తర నైజీరియా లో ఉన్న ప్రజలు ఏ తెగకు చెందిన వారు? జ. హౌసా-ఫులాని
137. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి,
ఆగ్నేయ నైజీరియా : ఈబో : : నైరుతి నైజీరియా : ? జ. యొరుబా
138. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి,
ఉత్తర నైజీరియా : ముస్లింలు : : దక్షిణ నైజీరియా : ? జ. క్రైస్తవులు
139. నైజీరియా యొక్క ప్రధాన సహజవనరు ఏది? జ. చమురు
140. 16 వ శతాబ్దం నాటినుండి అమెరికాకు బానిసలను సరఫరా చెయ్యటంలో ఏ ప్రాంతం ప్రధాన కేంద్రంగా ఉండేది?
జ. నైజర్ నదీ ప్రాంతం
141. ఏ శతాబ్దంలో బానిసల వ్యాపారాన్ని నిషేధించారు? జ. 19 వ శతాబ్దంలో
142. ఆఫ్రికా ఖండంలో మూడవ పెద్ద నది ఏది? జ. నైజర్ ("నైల్", "కాంగో" నదుల తరువాత మూడవ పెద్ద నది నైజర్)
143. నైజర్ నది ఏ సముద్రంలో కలుస్తుంది? జ. అట్లాంటిక్ మహాసముద్రంలో
("గినియా", "మాలి", "నైజర్", బెనిన్, నైజీరియా దేశాల గుండా ప్రవహిస్తూ అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది)
144. ప్రస్తుతం ఆఫ్రికాలోని అధిక జనాభా గల దేశం ఏది? జ. "నైజీరియా."
145. నైజీరియా లో ఎక్కువగా పండే వ్యవసాయ ఉత్పత్తులు ఏవి? జ. కోకో, పామాయిల్
146. ఆఫ్రికా పశ్చిమ తీరప్రాంతాలపై ఎప్పుడు బ్రిటన్ తన పాలనను ఏర్పాటుచేసింది? జ. 1861 లో
147. బ్రిటిష్ వారు మొట్టమొదటిసారిగా నైజీరియా లోని ఏ పట్టణంలో వలస పాలనను ఏర్పాటుచేశారు? జ. లాగోస్ లో
148. ఒక జాతి వారు, తమ జాతి ఇతర జాతులకంటే గొప్పదని భావించడం, ఇతర జాతులపట్ల వివక్షత చూపించడాన్ని
ఏమంటారు? జ. "జాత్యహంకారం" (racism)
149. వలస సామ్రాజ్యంలో బ్రిటిష్ వారు చూపించిన జాత్యహంకారానికి ఒక ఉదాహరణ ఇవ్వండి?
జ. విద్యావంతులైన ఆఫ్రికా వాసులకు సివిల్ సేవలకు (పెద్ద ఉద్యోగాలకు) అనుమతించకపోవడం
150. వలస సామ్రాజ్యంలో బ్రిటిష్ వారు చూపించిన జాత్యహంకారానికి ఒక ఉదాహరణ ఇవ్వండి?
జ. ఆఫ్రికా వ్యాపారవేత్తల పట్ల వివక్షత చూపడం
151. బ్రిటిష్ వారు పశ్చిమ, తూర్పు నైజీరియాలను ఎప్పుడు ఏర్పరిచారు? జ. 1939 లో
152. బ్రిటిష్ వారు పశ్చిమ, తూర్పు నైజీరియాలను ఏర్పరచడం ద్వారా ఏ ఏ తెగల మధ్య విభజనలు సృష్టించారు?
జ. యొరుబా, ఈబు తెగల మధ్య
153. బ్రిటిష్ వారు తమ వలసపాలనను కొనసాగించడానికి లేదా జాతీయతావాదాన్ని నీరుగార్చడానికి అనుసరించిన సిద్ధాంతం
ఏది? జ. విభజించి – పాలించు సిద్ధాంతం
154. నైజీరియా లో ఏర్పడిన మొదటి రాజకీయ పార్టీ ఏది?
జ. "నైజీరియా జాతీయ ప్రజాస్వామిక పార్టీ " (NNDP - Nigerian National Democratic Party)
155. "నైజీరియా జాతీయ ప్రజాస్వామిక పార్టీ " ని 1923 లో ఎవరు స్థాపించారు? జ. హెర్బర్ట్ మెకాలే
156. నైజీరియా లో 1923, 1928, 1933 లలో జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ అన్ని స్థానాలను గెలుచుకొంది?
జ. నైజీరియా జాతీయ ప్రజాస్వామిక పార్టీ (NNDP)
157. 1936 లో "నైజీరియా యువ ఉద్యమాన్ని" (NYM – Nigerian Youth Movement) ఎవరు స్థాపించారు?
జ. **"ఎస్ నంది అజికివె"**
158. 1944 లో హెర్బర్ట్ మకాలే, ఎన్ నంది అజికివె కలిసి ఏ సంఘాన్ని ఏర్పరిచారు?
జ. "నైజీరియా, కామెరూన్ ల జాతీయ సంఘం" (NCNC – National Council for Nigeria and Cameroons)

159. దేశ, తెగ తేడాలు లేకుండా ఆఫ్రికా ప్రజలందరినీ ఒకటి గా చెయ్యడాన్ని ఏమంటారు?

 జ. ఖండాంతర ఆఫ్రికావాదం (Pan-Africanism)

160. ఖండాంతర ఆఫ్రికావాదాన్ని ఆఫ్రికా ప్రజలలో తీసుకెళ్ళడానికి ప్రముఖ పాత్ర పోషించిన నాయకుడెవరు?

 జ. "క్వామె న్ క్రుమా"

161. "క్వామె న్ క్రుమా" ఏ దేశపు స్వాతంత్ర్య సమరయోధుడు? జ. ఘనా దేశం.

162. నైజీరియా జాతీయతావాదం తీవ్రవాద భావనలకు ఎప్పుడు గురయ్యింది? జ. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత

163. నైజీరియా తీవ్రవాద (అతివాద) జాతీయతావాదానికి వెన్నుదన్నుగా నిలిచినవారెవరు?

 జ. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ తరపున పోరాడి తిరిగి వచ్చిన సైనికులు, కార్మిక సంఘ నాయకులు

164. నైజీరియా లో అతివాద జాతీయతావాద కార్మిక సంఘనాయకుల అధ్వర్యంలో జాతీయ సాధారణ సమ్మె ఎప్పుడు నిర్వహించారు? జ. 1945 లో

165. నైజీరియా ఉత్తర ప్రాంతంలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీ ఏది?

 జ. "ఉత్తర ప్రజల కాంగ్రెస్" (NPC – Northern People's Congress)

166. నైజీరియా తూర్పు ప్రాంతంలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీ ఏది?

 జ. "నైజీరియా, కామెరూన్ల జాతీయ సంఘం" ((NCNC – National Council for Nigeria and Cameroons)

167. నైజీరియా పశ్చిమ ప్రాంతంలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీ ఏది? జ. యాక్షన్ గ్రూపు (AG – Action Group)

168. నైజీరియా లో ని ప్రాంతీయ పార్టీలలో ఏ పార్టీ సాంప్రదాయ భావాలు గలది?

జ. "ఉత్తర ప్రజల కాంగ్రెస్" (NPC – Northern People's Congress)

169. బ్రిటిష్ వారు నైజీరియా లో ఎటువంటి రాజకీయ వ్యవస్థను నెలకొల్పారు? జ. సమాఖ్య వ్యవస్థను

(వివరణ:- మూడు ప్రధాన ప్రాంతాల స్వయంప్రతిపత్తిని గుర్తిస్తూ సంక్లిష్ట సమాఖ్య వ్యవస్థను నెలకొల్పారు)

170. నైజీరియా కు ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1963 అక్టోబరు 1 న

171. స్వాతంత్ర్యం పొందిన తర్వాత నైజీరియా దేశ అధ్యక్షుడు ఎవరు? జ. "ఎన్ నంది అజికివె"

172. నైజీరియా లో ఎప్పటినుండి ప్రజాస్వామిక ప్రభుత్వం పరిపాలిస్తోంది? జ. 1999 నుండి.

173. నైజర్ డెల్టాలో చమురును ఎప్పుడు కనుగొన్నారు? జ. 1950లలో

174. నైజర్ డెల్టాలో చమురును వెలికితీసే హక్కులు ఏ కంపెనీకి ఇవ్వబడ్డాయి?

 జ. "డచ్ షెల్ కంపెనీ" నేతృత్వంలోని వివిధ బహుళజాతి కంపెనీలు

175. నైజీరియా లో చమురు వెలికితీత వల్ల ఏర్పడిన ఫలితాలలో సరికానిది ఏది?

బహుళజాతి సంస్థలు లాభాలను ఆర్జించాయి; సాధారణ ప్రజలు లాభం పొందారు;

సైనిక పాలకులు లాభం పొందారు; జీవావరణ వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమయింది.

జవాబు:- సాధారణ ప్రజలు లాభం పొందారు (సరియైనది:- సాధారణ ప్రజలకు ఎటువంటి ప్రయోజనమూ కలగలేదు)

176. చమురును వెలికితీసేటప్పుడు సముద్రపు నీటిలో కలిసే చమురు వల్ల ఏ అడవులు దెబ్బతింటున్నాయి?జ. మడ అడవులు

177. నైజీరియా లోని మిలటరీ ప్రభుత్వం 1995 లో ఎవరికి మరణ శిక్ష విధించింది? జ. "కెన్ సారో వివా"

178. "కెన్ సారో వివా" ఎవరు? జ. ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త, పర్యావరణవాది

179. నైజీరియాలోని చమురు వనరులలో అధిక భాగం ఆగ్నేయ భాగంలో ఉన్నాయి. చమురు లాభాలలో అధిక భాగం తమకు చెందాలని ఆ ప్రాంత ఈబూలు భావిస్తారు. ఈ సమస్యకో సరైన పరిష్కారం

చమురు లాభాలు బహుళజాతి కంపెనీలు పొందటం;

సహజవనరులు దేశ సంపద కాబట్టి దేశ ప్రజలందరికీ చెందటం;

ఆ ప్రాంత ప్రజలే అధిక లాభాలు పొందటం;

ఒక ప్రాంత సహజవనరులను ఆ ప్రాంత అభివృద్ధికే ఉపయోగించడం

జవాబు:- సహజవనరులు దేశ సంపద కాబట్టి దేశ ప్రజలందరికీ చెందటం;

180. ప్రజాస్వామ్య స్థాపనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశం ............

వియత్నాం; అమెరికా; నైజీరియా; చైనా జ. నైజీరియా

# 16. భారతదేశ జాతీయోద్యమం – దేశ విభజన, స్వాతంత్ర్యం : 1939 – 1947

1. "భారత ప్రభుత్వ చట్టం-1935" ను ఆమోదించినదెవరు లేదా చేసినదెవరు? జ. బ్రిటిష్ పార్లమెంటు
2. "భారత ప్రభుత్వ చట్టం-1935" ప్రకారం "బ్రిటిష్ ఇండియా" లో ఎప్పుడు ఎన్నికలు జరిగాయి? జ. 1937 లో
3. "భారత ప్రభుత్వ చట్టం-1935" ప్రకారం "రాష్ట్ర శాశనసభలకు" ఓటు వేసే హక్కు ఎంతమంది ప్రజలకు లభించింది?
   జ. 10% ప్రజలకు మాత్రమే
4. "భారత ప్రభుత్వ చట్టం-1935" ప్రకారం "కేంద్ర శాశనసభకు" ఓటు వేసే హక్కు ఎంతమంది ప్రజలకు లభించింది?
   జ. కేవలం 1% ప్రజలకు మాత్రమే
5. 1937 నాటికి "బ్రిటిష్ ఇండియా" లో ఎన్ని రాష్ట్రాలు (ప్రావిన్సెస్) ఉండేవి? జ. 11 రాష్ట్రాలు
6. "బ్రిటిష్ ఇండియా" లో 1937 లో ఎన్నికలు జరిగినపుడు కాంగ్రెస్ పార్టీ ఎన్ని రాష్టాలలో అధికారంలోకి వచ్చింది? జ. 8 రాష్ట్రాలలో
7. 1937 లోరాష్ట్ర ప్రభుత్వ అధినేతను (మంత్రిమండలి నాయకుడిని) ఏమనేవారు? జ. ప్రధానమంత్రి
8. "భారత ప్రభుత్వ చట్టం-1935" ప్రకారం రాష్ట్రాల "ప్రధానమంత్రులు" ఎవరి పర్యవేక్షణ లో పనిచేయాలి? జ. గవర్నర్
9. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అక్ష రాజ్యాల కూటమి లో ఉన్న ప్రధాన దేశాలేవి? జ. జర్మనీ, జపాన్, ఇటలీ
10. బ్రిటన్ లోని ప్రధాన పార్టీలేవి? జ. కన్సర్వేటివ్ పార్టీ; లేబర్ పార్టీ
11. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ ప్రధానమంత్రి ఎవరు? జ. విన్ స్టన్ చర్చిల్
12. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ లో ఏర్పడిన ప్రభుత్వం ఏది?
    కన్సర్వేటివ్ పార్టీ ప్రభుత్వం; లేబర్ పార్టీ ప్రభుత్వం; వివిధపార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం
    జ. వివిధపార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం
13. విన్ స్టన్ చర్చిల్ ది ఏ పార్టీ? జ. కన్సర్వేటివ్ పార్టీ
14. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలనే విషయంలో బ్రిటన్ లోని ఏ పార్టీ సుముఖంగా ఉండేది? జ. లేబర్ పార్టీ
15. బ్రిటన్ లో లేబర్ పార్టీ ఎప్పుడు అధికారం లోకి వచ్చింది? జ. 1945 జులై లో
    (వివరణ:- రెండవ ప్రపంచ యుద్ధం లో 1945 మే లో యూరప్ లో మిత్ర రాజ్యాలు విజయం సాధించాయి. 1945 జులై లో బ్రిటన్ లో ఎన్నికలు అయ్యాయి. ఆ ఎన్నికలలో లేబర్ పార్టీ గెలిచింది.)
16. భారత దేశానికి స్వాతంత్ర్యం బ్రిటన్ లో ఏ పార్టీ అధికారంలో ఉన్నపుడు వచ్చింది? జ. లేబర్ పార్టీ
17. డొమినియన్ ప్రతిపత్తి అంటే ఏమిటి?
    జ. బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ పూర్తి స్వయం ప్రతిపత్తితో పరిపాలించుకోవడాన్నే డొమినియన్ ప్రతిపత్తి అంటారు. అంటే భారత దేశం మీద సార్వభౌమాధికారం బ్రిటిష్ వారికే ఉంటుంది.
18. భారత దేశానికి "డొమినియన్ ప్రతిపత్తి" కావాలని భారత జాతీయ కాంగ్రెస్ ఏ సమావేశంలో తీర్మానించింది?
    జ. 1928 కలకత్తా సమావేశంలో
19. భారత దేశానికి "సంపూర్ణ స్వరాజ్యం" కావాలని భారత జాతీయ కాంగ్రెస్ ఏ సమావేశంలో తీర్మానించింది?
    జ. 1929 లాహోర్ సమావేశంలో
    (వివరణ:- భారతదేశానికి "డొమినియన్ ప్రతిపత్తి" కావాలని 1928 ఆగస్టులో తయారైన నెహ్రూ కమిటీ రిపోర్టులో ఉంది. భారతదేశానికి "డొమినియన్ ప్రతిపత్తి" ని రెండు సంవత్సరాలలోగా ఇవ్వాలని, 1928 కలకత్తా సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ నిర్ణయించింది. తరువాత వివిధ కారణాల వల్ల ఈ గడువును 1 సంవత్సరానికి తగ్గించారు. గడువులోగా బ్రిటిష్ ప్రభుత్వం స్పందించలేదు కాబట్టి 1929 లాహోర్ సమావేశంలో "డొమినియన్ ప్రతిపత్తి" డిమాండు ను విడిచిపెట్టి, "సంపూర్ణ స్వరాజ్యం" కావాలని డిమాండ్ చేసారు)
20. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భారత దేశానికి "డొమినియన్ ప్రతిపత్తి" ఇవ్వడానికి బ్రిటిష్ వారు ఎందుకు సిద్ధపడ్డారు?
    జ. రెండవ ప్రపంచయుద్ధంలో కాంగ్రెస్ మద్దతు పొందడానికి
21. 1937 లో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడు రాజీనామా చేశాయి? జ. 1939 అక్టోబరు లో
22. 1939 అక్టోబరు లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు రాజీనామా చేశాయి?

జ. బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం ఇవ్వడానికి తిరస్కరించడం

23. రెండవ ప్రపంచ యద్ధానికి కాంగ్రెస్ మద్దతు విషయంలో ఈ క్రిందివాటిలో సరికానిది ఏది?
భారతదేశానికి "డొమినియన్ ప్రతిపత్తి" ఇవ్వడానికి బ్రిటిష్ వారు సిద్ధపడ్డారు;
కేంద్ర కార్య నిర్వాహక వర్గాన్ని పూర్తిగా భారతీయులతో ఏర్పరచాలి అని కాంగ్రెస్ కోరింది;
కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్యం కోరింది;
వెంటనే జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని కాంగ్రెస్ కోరింది.
జవాబు:- సరికానిది:- కేంద్ర కార్య నిర్వాహక వర్గాన్ని పూర్తిగా భారతీయులతో ఏర్పరచాలి అని కాంగ్రెస్ కోరింది.

24. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భారత దేశంలో శాంతి భద్రతలను కాపాడటానికి బ్రటిష్ ప్రభుత్వం పొందిన ప్రత్యేక అధికారాలేవి?
జ. ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ఎవరినైనా వెంటనే జైలుకి పంపించి, కోర్టుకి వెళ్ళకుండా కావలసినంతకాలం బందీగా ఉంచవచ్చు. వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా పరిమితం చేసారు.
(వివరణ:-భారత రక్షణ చట్టం-1939 (Defence of India Act, 1939) ద్వారా ఈ అధికారాలు ఇవ్వబడ్డాయి)

25. 1940, 1941 లలో కాంగ్రెస్ నిర్వహించిన ఉద్యమం ఏది? జ. వ్యక్తిగత సత్యాగ్రహాలను నిర్వహించింది
(వివరణ:- దేశమంతా ఒకేసారి అందరూ కలిసి సత్యాగ్రహం చేస్తే, అది హింసాయుతంగా మారుతుందేమో ననే భయంతో, యుద్ధ సమయంలో కాంగ్రెస్ "పెద్ద ప్రజా ఉద్యమాలు" చేయలేదు. కాని వ్యక్తిగత సత్యగ్రహాలను 1940, 1941 సంవత్సరాలలో నిర్వహించింది. అంటే ఒక్కొక్కరు సత్యాగ్రహం చేసి యుద్ధానికి వ్యతిరేకంగా మాట్లాడడం. మొదటి సత్యాగ్రహి ఆచార్య వినోభాభావే. రెండవ సత్యాగ్రాహి జవహర్ లాల్ నెహ్రూ, మూడవ సత్యాగ్రాహి బ్రహ్మదత్)

26. బ్రిటిష్ ప్రభుత్వం "ముస్లిం లీగ్" ప్రణాళికలకు మద్దతు ఇచ్చి, ప్రోత్సహించడం అనేది బ్రిటిష్ ప్రభుత్వం యొక్క ఏ సిద్ధాంతంలో భాగం? జ. "విభజించి, పాలించు" అనే సిద్ధాంతం

27. 1945 లో రాయల్ నౌకాదళం (భారతదేశానికి చెందిన బ్రిటిష్ నౌకాదళం) "ఇరవాడి" నదిని దాటి జపాన్ తో జరిగిన యుద్ధం లో పాల్గొంది. "ఇరవాడి" నది ఎక్కడ ఉంది? జ. మయన్మార్ లో (బర్మాలో)

28. భారతదేశంలో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో సరుకులను తీసుకెళ్ళడానికి ఏ విమానాలను ఉపయోగించారు?
జ. సి-46 విమానాలను

29. ముస్లిం లీగ్ పార్టీ ఎప్పుడు ఏర్పడింది? జ. 1906 లో ఏర్పడింది.

30. ముస్లిం లీగ్ పార్టీ నాయకులలో ప్రధానమైన వ్యక్తి ఎవరు? జ. మహమ్మద్ ఆలీ జిన్నా

31. మొదట్లో ముస్లిం లీగ్ పార్టీ ఎవరి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించేది?
జ. ఉత్తరప్రదేశ్ లోని ముస్లిం భూస్వాముల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించేది.

32. ముస్లింలకు ప్రతేక నియోజకవర్గాలను ఎప్పటి నుండి ఏర్పాటు చేసారు? జ. 1909 నుంచి

33. ముస్లింలకు రిజర్వు చేయబడిన ప్రతేక నియోజకవర్గాల విషయంలో తప్పుగా ఉన్న వాక్యం
1909 నుంచి ఇవి ఏర్పాటుచేయబడ్డాయి;
ఈ నియోజక వర్గాలలో ముస్లింలు మాత్రమే పోటీ చేయాలి;
ఈ నియోజక వర్గాలలో ముస్లింలు మాత్రమే ఓటువేయాలి;
ఈ నియోజక వర్గాల ఏర్పాటుకు కాంగ్రెస్ వ్యతిరేకం.
జవాబు:- ఈ నియోజక వర్గాల ఏర్పాటుకు కాంగ్రెస్ వ్యతిరేకం
(వివరణ:- ఈ నియోజక వర్గాల ఏర్పాటుకు కాంగ్రెస్ అంగీకరించింది)

34. 1937 లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికలు జరిగినపుడు దేశంలోని మొత్తం నియోజక వర్గాలలో ఎన్ని నియోజకవర్గాలను ముస్లిం లకు కేటాయించారు? జ. 482
( వివరణ:- దేశంలోని 11 రాష్ట్రాలలో ఉన్న మొత్తం నియోజకవర్గాలు 1585. వాటిలో 482 స్థానాలను ముస్లిం లకు కేటాయించారు)

35. 1937 లో రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలలో ముస్లిం లీగు గెలుచుకున్న స్థానాలెన్ని? జ. 102

36. 1937 లో రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలలో ఎన్ని ముస్లిం నియోజక వర్గాలలో కాంగ్రెస్ పోటీ చేసింది? జ. 58

37. 1937 లో రాష్ట్రాల ఎన్నికలలో ఎన్ని ముస్లిం నియోజక వర్గాలలో కాంగ్రెస్ గెలిచింది? జ. 28

38. 1937 లో రాష్ట్రాల ఎన్నికలలో మొత్తం ముస్లిం ఓట్లలో ముస్లిం లీగు కి వచ్చిన ఓట్ల శాతం ఎంత? జ. 4.4 %

39. 1937 లో రాష్ట్రాల ఎన్నికలలో ఏ ఏ రాష్టాలలో ముస్లిం లీగు బలహీనంగా ఉంది?
జ. బెంగాల్, నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్ (NWFP), పంజాబ్, సింద్ లలో
(వివరణ:- పది సంవత్సరాల తర్వాత అంటే 1947 లో ఈ రాష్ట్రాలే (తూర్పు బెంగాల్, నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్ (NWFP), పశ్చిమ పంజాబ్, సింద్) పాకిస్తాన్ గా ఏర్పడ్డాయి)

40. 1937 లో రాష్ట్రాల ఎన్నికలలో ఏ ఏ రాష్టాలలో ముస్లిం లీగుకు కొంత ఆదరణ లభించింది?
జ. యునైటెడ్ ప్రావిన్సెస్, బాంబే, మద్రాసు లలో

41. కాంగ్రెస్ సభ్యులు "హిందూ మహాసభ" లో సభ్యులు గా ఉండడాన్ని ఎప్పటి నుండి నిషేధించారు? జ. 1938 లో

42. 1937 లో ఏ రాష్ట్రం లో ముస్లిం లీగు తో కలిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ తిరస్కరించింది?
జ. యునైటెడ్ ప్రావిన్స్ లో
(వివరణ:- 1937 ఎన్నికలలో "యునైటెడ్ ప్రావిన్సెస్" లో కాంగ్రెస్ కు మెజారిటీ సీట్లు ( మొత్తం 228 సీట్లు లో 133 సీట్లు) వచ్చాయి. ముస్లిం లీగు కూడా కొన్ని సీట్లు (27 సీట్లు) గెలుచుకుంది. కాంగ్రెస్, ముస్లిం లీగు కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ముస్లిం లీగ్ నాయకులు, కాంగ్రెస్ నాయకులను కోరారు. తమకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగినంత మెజారిటీ వచ్చింది కాబట్టి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు కాంగెస్ ఒప్పుకోలేదు)

43. హిందూ మహా సభ ఎప్పుడు ఏర్పడింది? జ. 1915 లో

44. రాష్టీయ స్వయం సేవక్ సంఘం (RSS) ఎప్పుడు ఏర్పడింది? జ. 1925 లో

45. కులం, వర్గాలను అధిగమించి హిందువులను ఏకం చేసి సామాజిక జీవితంలో సంస్కరణలు తీసుకురావాలని ఆశించిన సంఘాలేవి? జ. హిందూ మహా సభ, రాష్టీయ స్వయం సేవక్ సంఘం (RSS)

46. భారతదేశం అధిక సంఖ్యలో ఉన్న హిందువుల భూమి అన్న అభిప్రాయాన్ని కలిగించిన సంఘాలేవి?
జ. హిందూ మహా సభ, రాష్టీయ స్వయం సేవక్ సంఘం (RSS)

47. క్రిందివానిలో లౌకిక అవగాహనను పెంచటానికి ప్రయత్నించినది ఏది?
హిందూ మహా సభ, రాష్టీయ స్వయం సేవక్ సంఘం (RSS), ముస్లిం లీగు, కాంగ్రెస్ జ. కాంగ్రెస్

48. "సారే జహాసే అచ్చా హిందూస్తాన్ హమారా" అనే కవితను ఎవరు రాసారు? జ. మొహ్మద్ ఇక్బాల్ అనే ఉర్దూ కవి

49. ఏ సంవత్సరంలో జరిగిన ముస్లిం లీగు వార్షిక సమావేశానికి మొహ్మద్ ఇక్బాల్ అధ్యక్షుడు? జ. 1930లో

50. "**వాయవ్య ముస్లిం రాష్ట్ర**" ఆవశ్యకత గురించి మాట్లాడిన ఉర్దూ కవి ఎవరు? జ. మొహ్మద్ ఇక్బాల్

51. పాకిస్తాన్ లేదా పాక్ స్తాన్ అన్న పేరును రూపొందించిన వారెవరు? జ. "చౌదరీ రెహ్మత్ ఆలీ"

52. "చౌదరీ రెహ్మత్ ఆలీ" గురించి సరికాని వాక్యం
ఇతడు పంజాబీ ముస్లిం; కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో చదివాడు;
పాక్ స్తాన్ అన్న పేరును రూపొందించాడు; 1930 లో పాక్ స్తాన్ గురించి కరపత్రాలు వేసాడు.
జవాబు:- 1930 లో పాక్ స్తాన్ గురించి కరపత్రాలు వేసాడు.
(వివరణ:- 1933, 1935 లలో రాసిన కరపత్రాలలో ఈ యువ విద్యార్థి ఈ రాష్ట్రాలకు ప్రత్యేక జాతీయ ప్రతిపత్తిని ఆశించాడు)

53. "చౌదరీ రెహ్మత్ ఆలీ" ఏ ఏ ప్రాంతాల పేర్లతో పాక్ స్తాన్ అన్న పేరును రూపొందించాడు?
జ. **P**unjab, **A**fghan, **K**ashmir, **S**ind and Baluchis**tan** అనే ప్రాంతాలలోని ఇంగ్లీషు అక్షరాల నుండి "పాక్ స్తాన్" అనే పేరును రూపొందించాడు.

54. ముస్లిం లీగు "పాకిస్తాన్ తీర్మానాన్ని" ఎప్పుడు ఆమోదించింది? జ. 1940 మార్చి 23 న
(వివరణ:-ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాలలో కొంత స్వయం ప్రతిపత్తిని కోరుతూ ముస్లిం లీగు **1940 మార్చి 23 న లాహోర్** (ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉంది) ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అస్పష్టంగా ఉన్న ఈ తీర్మానం దేశ విభజనను కానీ,

పాకిస్తాన్ ను కానీ పేర్కొనలేదు. అయితే, ఆ తరువాత సంవత్సరాలలో దీనిని "**పాకిస్తాన్ తీర్మానం" గా** పేర్కొనటం మొదలు పెట్టారు)

55. జపాను 1941 నాటికి ఏ ప్రాంతంలోకి విస్తరించసాగింది? జ. ఆగ్నేయ ఆసియాలోకి
56. జపానుకు వ్యతిరేక యుద్ధంలో భారతీయులు పాల్గొనేలా గాంధీజీని ఒప్పించే బాధ్యతను బ్రిటన్ ఎవరికి అప్పగించింది?
    జ. **సర్ స్టాఫర్డ్ క్రిప్స్**
57. సర్ స్టాఫర్డ్ క్రిప్స్ భారతదేశానికి ఎప్పుడు వచ్చారు? జ. 1942 వసంత కాలంలో (మార్చిలో)
58. సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఎవరు? జ. బ్రిటన్ దేశపు ఒక మంత్రి లేదా విన్ స్టన్ చర్చిల్ మంత్రివర్గం లోని ఒక మంత్రి
59. సర్ స్టాఫర్డ్ క్రిప్స్, కాంగ్రెస్ తో జరిపిన చర్చలను ఏమంటారు? జ. క్రిప్స్ రాయబారం లేదా క్రిప్స్ మిషన్
60. **సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తో** జరిగిన చర్చలు ఎందుకు విఫలమయ్యాయి? లేదా క్రిప్స్ రాయబారం (దౌత్యం) ఎందుకు విఫలమయింది?
    **జ.** వైస్రాయ్ తన కార్య నిర్వాహక వర్గంలో రక్షణ సభ్యునిగా భారతీయుడిని ముందుగా నియమించాలని కాంగ్రెస్ పట్టుబట్టడంతో **సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తో** జరిగిన చర్చలు విఫలమయ్యాయి.
61. మహాత్మా గాంధీ కాంగ్రెస్ తరపున మొత్తం మూడు ఉద్యమాలను నడిపాడు.
    మొదటిది సహాయ నిరాకరణ ఉద్యమం;
    రెండవది శాసనోల్లంఘన ఉద్యమం;
    మూడవది ____________ జ. క్విట్ ఇండియా ఉద్యమం
62. క్విట్ ఇండియా ఉద్యమానికి కారణం ఈ క్రిందివాటిలో ఏది?
    పూనా ఒడంబడిక విఫలం అగుట; మితవాదుల ఒత్తిడి; క్రిప్స్ దౌత్యం విఫలం అవ్వడం; అతివాదుల ఒత్తిడి
    జ. క్రిప్స్ దౌత్యం విఫలం అవ్వడం
63. క్విట్ ఇండియా ఉద్యమం ఎప్పుడు మొదలయింది? జ. 1942 ఆగస్టులో
64. క్విట్ ఇండియా అంటే అర్థం ఏమిటి? జ. భారతదేశం వదిలి వెళ్ళండి
65. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా గాంధీజీ ఇచ్చిన నినాదం ఏమిటి?
    జ. "చేయండి లేదా చావండి" (do or die) (1942 ఆగస్టు 8 న ఇచ్చిన పిలుపులో ఈ నినాదాన్ని ఇచ్చాడు)
66. క్విట్ ఇండియా కోసం పిలుపునిచ్చిన గాంధీజీ ని బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పుడు అరెస్టు చేసింది? జ. 1942 ఆగస్టు 9 న
67. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రహస్య ఉద్యమం నడిపిన నాయకుడెవరు? జ. జయప్రకాష్ నారాయణ్
    (వివరణ:- గాంధీజీతో పాటు అనేకమంది కాంగ్రెస్ నాయకులను బ్రిటిష్ ప్రభుత్వం జైలులో పెట్టింది. కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడైన జయప్రకాష్ నారాయణ్ మరో ఐదు మందితో కలిసి జైలునుంచి తప్పించుకొని రహస్యంగా ఉద్యమం నడిపాడు. ఈ రహస్య ఉద్యమంలో సోషలిస్టు సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు)
68. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఏ ఏ ప్రాంతాలలో స్వతంత్ర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి?
    జ. సతారా (మహారాష్ట్రలో ఉంది), మేదినిపూర్ (పశ్చిమ బెంగాల్ లో ఉంది)
69. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ కు మద్దతు ఇవ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎందుకు నిర్ణయించింది?
    జ. రష్యా పై జర్మనీ (నాజీ సైన్యం) దండెత్తడం
70. రెండవ ప్రపంచ యుద్ధాన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏ విధంగా పేర్కొంది? జ. ప్రజల యుద్ధం గా
71. బ్రిటన్ భారతదేశాన్ని విడిచి వెళ్ళిపోతే అది సొంతంగా జపానును ఎదుర్కోగలదని ఎవరు భావించారు? జ. గాంధీజీ
72. 1941 లో సుభాష్ చంద్ర బోస్ రహస్యంగా కి ఏ ఏ దేశాలకు వెళ్ళాడు? జ. జర్మనీకి, అక్కడి నుంచి జపానుకు
    (వివరణ:- సుభాష్ చంద్ర బోస్ 1940 జులై లో అరెస్టు కాబడి 1940 డిసెంబర్ లో విడుదల కాబడ్డాడు. జైలు నుంచి విడుదల అయిన తరువాత అతనిపై బ్రిటిష్ ప్రభుత్వం పోలీసుల నిఘా ఉంచింది. పోలీసుల నిఘా నుంచి తప్పించుకొని 1941 లో సుభాష్ చంద్ర బోస్ రహస్యంగా జర్మనీకి, అక్కడి నుంచి జపాను కి వెళ్ళాడు.)
73. భారత జాతీయ సైన్యం (Indian National Army) ను ఎవరు స్థాపించారు? జ. సుభాష్ చంద్ర బోస్
74. భారత జాతీయ సైన్యం (Indian National Army) లో ఉన్న సైనికులు ఎవరు?
    జ. బర్మా, మలయా దేశాలలో బ్రిటన్ ను జపాను ఓడించినప్పుడు, బందీలుగా పట్టుబడ్డ బ్రిటిష్ సైన్యంలోని భారతీయ సైనికులు

75. POWs అనగా ఎవరు? జ. యుద్ధ ఖైదీలు (Prisoners of War)

76. స్టాలిన్ గ్రాడ్ యుద్ధంలో (తేది.23.08.1942 నుండి తేది.02.02.1943 వరకూ) ఏ దేశం ఓడిపోయింది?
జ. రష్యా, జర్మనీని ఓడించింది

77. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్టు చేసిన గాంధీజీ ని తిరిగి ఎప్పుడు విడుదల చేసారు? జ. 1944 మే 6 న

78. బొంబాయి రేవు లోని నౌకా దళం పేరేమిటి? జ. "రాయల్ నౌకా దళం"

79. "రాయల్ నౌకా దళం" లోని భారత సైనికులు ఎప్పుడు నిరాహార దీక్ష (సమ్మె) చేసారు? జ. 1946 ఫిబ్రవరి 18 న

80. "రాయల్ నౌకా దళం" లోని భారత సైనికులు ఎందుకు నిరాహార దీక్ష (సమ్మె) చేసారు?
జ. నాసిరకం ఆహారం, తమ పట్ల బ్రిటిష్ అధికారుల ప్రవర్తనకు నిరసనగా భారత సైనికులు నిరాహార దీక్ష చేపట్టారు.

81. నౌకాదళ తిరుగుబాటుదారులు నౌకలపై ఏ ఏ జెండాలను ఎగురవేశారు?
జ. మూడు రంగుల జండా (కాంగ్రెస్), నెలవంక జండా (ముస్లిం లీగు), కత్తి, సుత్తీ జండా (భారత కమ్యునిస్టు పార్టీ)

82. "నౌకాదళ కేంద్రీయ సమ్మె సంఘం" నాయకుడు ఎవరు? జ. ఎం ఎస్ ఖాన్

83. "నౌకాదళ కేంద్రీయ సమ్మె సంఘం" యొక్క డిమాండ్లు లో ఇది సరియైనది కాదు.
మెరుగైన ఆహారం ఇవ్వాలి.
తెల్ల సైనికుల కంటే భారతీయ సైనికులకు అధిక వేతనాలు ఇవ్వాలి.
భారత జాతీయ సైనికులను, ఇతర రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి.
ఇండోనేషియా నుంచి భారతీయ సైకులను ఉపసంహరించాలి.
జ. తెల్ల సైనికుల కంటే భారతీయ సైనికులకు అధిక వేతనాలు ఇవ్వాలి.
(సరియైనది:-తెల్ల సైనికులకు, భారతీయ సైనికులకు సమాన వేతనాలు ఇవ్వాలి)

84. నౌకాదళ తిరుగుబాటు (సమ్మె) కు సంబంధించి ఖాళీ పూరించండి

| | | |
|---|---|---|
| సమ్మె మొదలైన ప్రాంతం | : | బొంబాయి |
| సమ్మె లో పాల్గొన్న ఓడలు | : | ________ |
| సమ్మెలో పాల్గొన్న తీరప్రాంత కార్యలయాలు | : | 20 |
| సమ్మెలో పాల్గొన్న సైనికులు | : | 20,000 |

జ. 78

85. బొంబాయి లోని మూడు లక్షల కార్మికులు ఎప్పుడు సమ్మె చేసారు? జ. 1946 ఫిబ్రవరి 22 న

86. 1946 లో దేశంలో పలు ప్రాంతాలలో మిల్లులు, కర్మాగారాలలో సమ్మె జరిగింది. ఈ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న పార్టీలేవి?
జ. భారతీయ కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలు

87. బెంగాల్ లో భూస్వాముల నుంచి భూమిని సాగుకు తీసుకున్న "కౌలు రైతులు" పండిన పంటలో తమ వాటాను మూడింట రెండు వంతులకు పెంచాలని చేసిన ఉద్యమం ఏది? జ. తెభాగా ఉద్యమం

88. తెభాగా ఉద్యమం ఎక్కడ జరిగింది? జ. బెంగాల్ లో

89. తెభాగా ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించారు? జ. బెంగాల్ రాష్ట్ర కిసాన్ సభ
(వివరణ:- అఖిల భారత కిసాన్ సభ అనేది భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ యొక్క రైతుల విభాగం)

90. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ ఏది? జ. భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ

91. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం లో రైతుల డిమాండ్లు ఏవి?
వెట్టిచాకిరీని నిర్మూలించాలి; దున్నే వాడికి భూమి ఇవ్వాలి;
రుణాలు మాఫీ చేయాలి: పై వన్నీ జ. పై వన్నీ

92. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ఏ సంస్థానంలో జరిగింది? జ. హైదరాబాదు సంస్థానంలో

93. పున్నప్రా – వాయలార్ ప్రాంతం ఏ సంస్థానం లో ఉండేది? జ. ట్రావెన్ కోర్ సంస్థానం

94. ట్రావెన్ కోర్ సంస్థానం ప్రస్తుతం ఏ రాష్ట్రంలో భాగంగా ఉంది? జ. కేరళ రాష్ట్రం

95. పున్నప్రా – వాయలార్ ప్రాంతం లో రైతులు సాయుధ పోరాటం ఎవరి నాయకత్వం లో చేసారు? జ. భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ

96. 1945లో బ్రిటిష్ ప్రభుత్వం, అగ్రనాయకులతో జరిపిన "అధికార బదిలీకి సంబంధించిన చర్చలు" లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదన ఏమిటి?

 జ. వైస్రాయ్, సైనికా దళాల కమాండర్-ఇన్-చీఫ్ మినహా కేంద్ర కార్య నిర్వాహక వర్గాన్ని పూర్తిగా భారతీయులతోనే ఏర్పరచడానికి బ్రిటన్ సంసిద్ధం వ్యక్తం చేసింది.

97. 1945లో బ్రిటిష్ ప్రభుత్వం, అగ్రనాయకులతో జరిపిన "అధికార బదిలీకి సంబంధించిన చర్చలు" ఎందుకు విఫలమయ్యాయి?

 జ. కేంద్ర కార్య నిర్వాహక వర్గం లో ముస్లిం సభ్యులను ఎంపిక చేసే సంపూర్ణ అధికారం ముస్లిం లీగుకే ఉండాలని జిన్నా పట్టుబట్టడం

98. 1945లో బ్రిటిష్ ప్రభుత్వం, అగ్రనాయకులతో జరిపిన "అధికార బదిలీకి సంబంధించిన చర్చలు" లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరు ప్రాతినిధ్యం వహించారు? జ. మౌలానా అబుల్ కలాం ఆజాద్

99. 1945లో బ్రిటిష్ ప్రభుత్వం, అగ్రనాయకులతో జరిపిన "అధికార బదిలీకి సంబంధించిన చర్చలు" లో ముస్లిం లీగు డిమాండును ఏ ఏ పార్టీలు అంగీకరించలేదు? జ. కాంగ్రెస్ పార్టీ మరియు యూనియనిస్ట్ పార్టీలు

100. 1946 ఎన్నికలలో ముస్లిం లీగు విజయాన్ని దృష్టిలో పెట్టుకొని మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతలోని ఖాళీని పూరించండి.

కేంద్ర శాశన సభ : 30 : : రాష్ట్రాల శాసనసభలు : ? జ. 442

101. 1946 ఎన్నికలలో ముస్లిం నియోజకవర్గాలను దృష్టిలో పెట్టుకొని మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతలోని ఖాళీని పూరించండి.

కేంద్ర శాశన సభ : 30 : : రాష్ట్రాల శాసనసభలు : ? జ. 509

(వివరణ:- కేంద్ర శాసనసభ లో మొత్తం 102 స్థానాలు ఉన్నాయి. వాటిలో 30 స్థానాలను ముస్లింలకు రిజర్వు చేసారు. ఈ 30 స్థానాలలో ముస్లిం లీగు గెలిచింది. మొత్తం 11 రాష్టాలలో, రాష్ట్ర శాశనసభలకు ఎన్నికలు జరిగాయి. అన్ని రాష్ట్రాలలోని మొత్తం స్థానాలు 1585. వీటిలో 509 స్థానాలను ముస్లింలకు రిజర్వు చేసారు. ఈ 509 స్థానాలలో **442** స్థానాలను ముస్లిం లీగు గెలుచుకుంది)

102. ముస్లిం లీగుకి లభించిన ఓట్లు ఆధారంగా మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతలోని ఖాళీని పూరించండి.

1937 ఎన్నికలు : 4.4 శాతం : : 1946 ఎన్నికలు : ? జ. 86 శాతానికి పైగా

103. 1946 ఎన్నికలలో సాధారణ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ముస్లిమేతర ఓట్లలో ఎంత శాతం లభించింది? జ. 91%

104. క్యాబినెట్ మిషన్ భారతదేశానికి ఎప్పుడు వచ్చింది? జ. 1946 మార్చిలో

105. క్యాబినెట్ మిషన్ లోని సభ్యులు 1. ఎ.వి. అలెగ్జాండర్ 2. పెథిక్ లారెన్స్ 3.___________ జ. సర్ స్టాఫర్డ్ క్రిప్స్

106. క్యాబినెట్ మిషన్ భారతదేశానికి ఎందుకు వచ్చింది?

 జ. భారతదేశ స్వాతంత్ర్యానికి అనువైన రాజకీయచట్రం రూపొందించడానికి

107. క్యాబినెట్ మిషన్ యొక్క ప్రతిపాదన ఏది?

 జ. "**భారతదేశాన్ని విభజించకుండా మూడంచెల సమాఖ్యను**" క్యాబినెట్ మిషన్ ప్రతిపాదించింది.

108. ముస్లిం లీగు ఏ రోజును "**ప్రత్యక్ష కార్యాచరణ దినం**" గా ప్రకటించింది? జ. 1946 ఆగస్టు 16 ను

109. ముస్లిం లీగు 1946 ఆగస్టు 16 ను "**ప్రత్యక్ష కార్యాచరణ దినం**" గా ఎందుకు ప్రకటించింది?

 జ. "క్యాబినెట్ మిషన్" కూడా దేశాన్ని విభజించడానికి ఇష్టపడలేదు. అందుచేత, తమ కోరిక అయిన పాకిస్తాన్ ని సాధించుకోవటానికి 1946 ఆగస్టు 16 ను "**ప్రత్యక్ష కార్యాచరణ దినం**" గా ముస్లిం లీగు ప్రకటించింది.

110. 1947 మార్చిలో ఏ రాష్ట్రాలను రెండేసి భాగాలుగా విభజించటానికి కాంగ్రెస్ ఒప్పుకొంది?

జ. పంజాబ్ ను రెండుభాగాలుగా , బెంగాల్ ను రెండు భాగాలుగా విభజించటానికి కాంగ్రెస్ ఒప్పుకొంది.

111. భారత దేశానికి వైస్రాయ్ గా "**లార్డ్ వావెల్**" పనిచేసిన కాలమేది? జ. 1 అక్టోబరు, 1943 నుండి 21 ఫిబ్రవరి, 1947 వరకూ

112. భారత దేశానికి వైస్రాయ్ గా **లార్డ్ మౌంట్ బాటన్** ఎప్పుడు నియమింపబడ్డాడు? జ. 1947 ఫిబ్రవరి, 21 న

113. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తామని దానితోపాటు దేశాన్ని విభజిస్తామని ప్రకటించిన వైస్రాయ్ ఎవరు?

జ. **లార్డ్ మౌంట్ బాటన్** (జూన్ 3, 1947 న ప్రకటించాడు)

114. లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళిక ప్రకారం పాకిస్తాన్ గా ఏర్పడిన రాష్ట్రాలలో ఈ క్రిందిది లేదు.

ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న పంజాబు ప్రాంతం; N.W.F.P.; సింధ్; బలూచిస్తాన్; జమ్ముకాశ్మీర్

జవాబు:- జమ్ముకాశ్మీర్

(వివరణ:- ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న పంజాబు ప్రాంతం, N.W.F.P., సింధ్, బలూచిస్తాన్, తూర్పు బెంగాల్ లతో కలిసి పాకిస్తాన్ ఏర్పడుతుందని లార్డ్ మౌంట్ బాటన్ ప్రకటించాడు)

115. భారతదేశానికి చివరి వైస్రాయ్ ఎవరు? జ. **లార్డ్ మౌంట్ బాటన్**

116. పాకిస్తాన్ కి ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1947 ఆగస్టు 14 న

117. భారతదేశానికి ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1947 ఆగస్టు 15 న

118. భారత దేశ విభజన వల్ల ఎంత మంది నిర్వాసితులయ్యారు? జ. 1.5 కోట్ల మంది హిందువులు, ముస్లింలు

119. భారత దేశ విభజనవల్ల ఎంత మంది చంపబడ్డారు? జ . హిందువులు, ముస్లింలు కలిపి 2 నుండి 5 లక్షల మంది

120. రెండు దేశాల సిద్ధాంతాన్ని పాటించిన పార్టీ ఏది? జ. ముస్లిం లీగు

121. స్వాతంత్ర్యం వచ్చిన రోజున గాంధీజీ ఎక్కడ ఉన్నారు? జ. "నోవఖలీ" (ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉంది)

122. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు నిరాహార దీక్ష చేసిన నాయకుడెవరు? జ. గాంధీజీ

123. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గాంధీజీ ఎప్పుడు డిల్లీ కి చేరుకున్నారు? జ. 1947 సెప్టెంబర్ 9 న

124. **"ఒక పిచ్చివాడి చేతిలో తుపాకీకి నేను బలి కావలసి వస్తే, నవ్వుతూ అందుకు సిద్ధమవుతాను. నాలో ఎటువంటి కోపమూ ఉండకూడదు. నా హృదయంలో, పెదాల మీద దేవుడే ఉండాలి."** అని గాంధీజీ ఎప్పుడు అన్నారు? **జ.** 1948 జనవరి 28 న

125. గాంధీజీ హత్య ఎప్పుడు జరిగింది? జ. 1948 జనవరి 30 న (డిల్లీ లో)

126. గాంధీజీని హత్య చేసిందెవరు? జ. **"నాథూరాం గాడ్సే"**

127. **"నాథూరాం గాడ్సే"** ఎక్కడ పట్టుబడ్డాడు? జ. ముంబయి లో

128. **"నాథూరాం గాడ్సే"** ఏ సంస్థ లో సభ్యుడుగా ఉండేవాడు? జ. హిందూ మహాసభ

129. అఖిల భారత హిందూ మహాసభ రాజకీయ కార్యక్రమాన్ని ఎప్పుడు త్యజించింది? జ. 1948 ఫిబ్రవరి 14 న

130. అఖిల భారత హిందూ మహాసభ రాజకీయ కార్యక్రమాన్ని ఎందుకు త్యజించింది?

జ. **"నాథూరాం గాడ్సే"** హిందూ మహాసభలో సభ్యుడుగా ఉండడం వలన, ఆ సంఘంపై వ్యతిరేకత వెల్లువెత్తడం.

131. బ్రిటిష్ పరిపాలనా కాలం లో భారతదేశంలో ఎన్ని సంస్థానాలు ఉండేవి? జ. సుమారు 550 సంస్థానాలు

132. "రాచరిక కుటుంబాల పాలన" అంతం కోసం, "ప్రజాస్వామిక హక్కుల" సాధన కోసం సంస్థానాలలో ఉద్యమం చేసిన సంస్థలు ఏవి? జ. "ప్రజా మండలులు"

133. సంస్థానాలు, భారత దేశంలో విలీనం అయ్యేటట్లు చూసే బాధ్యతను 1947 జులై లో ఎవరికి అప్పగించారు?

జ. సర్దార్ వల్లభభాయి పటేల్ కు అప్పగించారు.

134. 1947 ఆగస్టు 15 నాటికి ఏ ఏ సంస్థానాలు భారతదేశంలో విలీనం కాలేదు? జ. కాశ్మీరు, హైదరాబాదు, జునాగడ్

135. సంస్థానాలు భారతదేశంలో కలవడానికి సంతకాలు చేసిన పత్రాన్ని ఏమంటారు?

జ. విలీన ఒప్పంద పత్రం (Instrument of Accession)

136. కాశ్మీరు, హైదరాబాదు, జునాగడ్ లు భారతదేశంలో ఎప్పడు విలీనమయ్యాయి?

జ. స్వాతంత్ర్యం వచ్చిన రెండు సంవత్సరాలలోపు

(వివరణ:- కాశ్మీర్ 26 అక్టోబరు, 1947న; జునాగడ్ 9 నవంబర్, 1947 న; హైదరాబాద్ 18 సెప్టెంబరు, 1948 న భారతదేశంలో విలీనం అయ్యాయి)

137. సంస్థానాల రాచరిక కుటుంబాలకు వ్యక్తిగత ఖర్చులకు భారత ప్రభుత్వం ఇచ్చిన పెన్షను ను ఏమంటారు?

జ. రాచరిక భరణం

138. భారత దేశంలో భాషా ప్రతిపదికన రాష్ట్రాల పునర్విభజన ఎప్పుడు జరిగింది? జ. 1956 నవంబరు 1 న

139. భారత ప్రభుత్వం రాచరిక భరణం ను, రాచరిక కుటుంబాల బిరుదులను ఎప్పుడు రద్దుచేసింది? జ. 1971 లో

140. మొదటి జత లోని పదాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

ముస్లిం లీగు : 1906 : : భారతజాతీయ కాంగ్రెస్ : ? జ. 1885

# 17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

1. నేపాల్ లో పూర్తిస్థాయి రాజ్యాంగం ఎప్పటి నుండి అమలు లోకి వచ్చింది? జ. 2015 సెప్టెంబర్ 29 నుండి.
2. "బహుళ పార్టీ వ్యవస్థ" గురించి ఏ దేశ రాజ్యాంగ ప్రవేశిక లో ఉంది? జ. నేపాల్ మధ్యంతర రాజ్యాంగ ప్రవేశిక.
3. నేపాల్ మధ్యంతర రాజ్యాంగం ఏ సంవత్సరంలో అమలులో కి వచ్చింది? జ. 2007 లో
4. సరికాని జతను గుర్తించి రాయండి.

   భారత దేశ రాజ్యాంగం – 1950; నేపాల్ రాజ్యాంగం – 2007; జపాన్ రాజ్యాంగం – 1946

   **జవాబు:** సరికాని జత : నేపాల్ రాజ్యాంగం – 2007. ఎందుకంటే నేపాల్ మధ్యంతర రాజ్యాంగం 2007లో అమలు లోకి వచ్చింది. కాని నేపాల్ రాజ్యాంగం 2015 లో అమలు లోకి వచ్చింది.
5. లింగం అన్న పదం ఏ దేశ రాజ్యాంగ ప్రవేశిక పేర్కొంది? జ. నేపాల్
6. శాంతి కాముకతను ఏ దేశ రాజ్యాంగ ప్రవేశిక కనపరిచింది? జ. జపాన్
7. గత పాలకుల దృష్ట్యా ఈ క్రింది దేశాల రాజ్యాంగాలలో ఏది భిన్నమైనది?

   భారత దేశం, నేపాల్, జపాన్.

   జవాబు:- భారతదేశం. (నేపాల్, జపాన్ లను రాజులు పరిపాలించారు. భారత దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించారు.)
8. జపాన్ దేశ పార్లమెంటు పేరు ఏమిటి? జ. డైట్ లేదా నేషనల్ డైట్
9. "ప్రభుత్వం అన్నది ప్రజల పవిత్ర నమ్మకం, దీనికి అధికారం ప్రజల నుండి సంక్రమిస్తుంది. దీని అధికారాలను ప్రజా ప్రతినిధుల ద్వారా అమలుచేస్తారు. దీని ఫలాలను ప్రజలు అనుభవిస్తారు." ఈ వాక్యాలు ఏ దేశ రాజ్యాంగం లో ఉన్నాయి? జ. జపాన్
10. ఈ క్రిందివాటిలో ఏ దేశంలో రాజ్యాంగబద్ధ రాజరికం కొనసాగుతోంది?

    భారతదేశం, నేపాల్, జపాన్. జ. జపాన్ లో
11. 1959 లో నేపాల్ రాజు ఎవరు? జ. మహేంద్ర
12. నేపాల్ రాజు మహేంద్ర జారీ చేసిన రాజ్యాంగం ప్రకారం నేపాల్ లో మొదటి ఎన్నికలు ఎప్పుడు జరిగాయి? జ. 1959 లో
13. నేపాల్ లో 1991 లో జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది? జ. నేపాల్ కాంగ్రెస్ పార్టీ.
14. నేపాల్ లో రాచరికాన్ని రద్దు చేయాలని ఏ పార్టీ ఆందోళన చేసింది? జ. నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ.
15. నేపాల్ లో రాచరికం ఎప్పుడు రద్దు అయింది? జ. 2007 లో
16. భారత రాజ్యాంగ సభకు ఎప్పుడు ఎన్నికలు జరిగాయి? జ. 1946 లో
17. బ్రిటిష్ ఇండియా నుండి సభ్యులను భారత రాజ్యాంగ సభకు ఎవరు ఎన్నుకున్నారు? జ. ఆయా రాష్ట్రాల శాసన సభ సభ్యులు
18. కేబినెట్ మిషన్ ఎప్పుడు ఏర్పాటయింది? జ. 1946 లో
19. భారత రాజ్యాంగ సభ ఏ ప్రణాళిక ప్రకారం ఏర్పడింది? జ. కేబినెట్ మిషన్ ప్రణాళిక
20. భారత రాజ్యాంగ సభ లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు ఎందరు ఉన్నారు? జ. 26 మంది
21. భారత రాజ్యాంగ సభ లో మహిళలు ఎంతమంది ఉన్నారు? జ. 9 మంది.
22. భారత రాజ్యాంగ సభ లో భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సీట్ల శాతం ఎంత? జ. 69%
23. భారత రాజ్యాంగ సభ లో ఎక్కువ స్థానాలు కలిగిన పార్టీ ఏది? జ. భారత జాతీయ కాంగ్రెస్
24. దేశ విభజన కు ముందు భారత రాజ్యాంగ సభ లో సభ్యుల సంఖ్య ఎంత? జ. 389 మంది.
25. దేశ విభజన తర్వాత భారత రాజ్యాంగ సభ లో సభ్యుల సంఖ్య ఎంత? జ. 299 మంది.
26. దేశ విభజన తర్వాత పాకిస్తాన్ రాజ్యాంగ సభ లో సభ్యుల సంఖ్య ఎంత? జ. 86 మంది.
27. ప్రస్తుతం భారతదేశం లో ఓటుహక్కు పొందడానికి కనీస వయసు ఎంత? జ. 18 సంవత్సరాలు.
28. భారత రాజ్యాంగ సభ సభ్యులకు సంబందించి మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

సంస్థానాలు : సంప్రదిపులు : : బ్రిటిష్ ఇండియా : ? జ. పరోక్ష ఎన్నికలు
29. జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగసభలో చేసిన ముఖ్యమైన ప్రకటన ప్రకారం భారతదేశ జనాబా ఎంత? జ. 40 కోట్లు
30. ముసాయిదా సంఘం లేదా డ్రాఫ్టింగు కమిటీ లేదా రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు ఎవరు? జ. డా. బి.ఆర్. అంబేద్కర్
31. భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఎప్పుడు ఆమోదించింది? జ. 1949 నవంబరు 26 వ తేదీన
32. భారత రాజ్యాంగం ఎప్పటి నుండి అమలు లోకి వచ్చింది? జ. 1950 జనవరి 26 వ తేదీనుండి
33. డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సభ లో చేసిన ఉపన్యాసం దేంట్లో నమోదు అయ్యింది?
జ. భారత దేశ రాజ్యాంగ సభ ప్రొసీడింగ్స్
34. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఎన్ని రోజులకు ముసాయిదా సంఘాన్ని ఏర్పాటు చేసారు? జ. 14 రోజులకు
35. ముసాయిదా సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసారు? జ. తేది. 1947, ఆగస్టు 29 న
36. భారత రాజ్యాంగ సభ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది? జ. 1946 డిసెంబర్ 9 న
37. భారత రాజ్యాంగ సభ ఏర్పరచిన సంఘాలలో (కమిటీలలో) అతి ముఖ్యమైనది ఏది? జ. ముసాయిదా సంఘం
38. ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ కి ఎప్పుడు అందజేశారు? జ. 1948 లో
39. ముసాయిదా రాజ్యాంగం మీద చర్చలు రాజ్యాంగ సభ లో ఎప్పటి నుండి మొదలు అయ్యాయి? జ. 1948 నవంబరు 4 నుండి
40. "అధ్యక్షా, ముసాయిదా సంఘం తయారు చేసిన ముసాయిదా రాజ్యాంగాన్ని మీ ముందు ఉంచి దీనిని పరిగణనలోకి తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను". ఈ మాటలను అంబేద్కర్ గారు ఎప్పుడు అన్నారు?
జవాబు:- 1948 నవంబరు 4 గురువారం నాడు.
41. ఏ భారత ప్రభుత్వ చట్టం లోని కొన్ని అంశాలను ముసాయిదా రాజ్యాంగం లో పొందుపరిచారు? జ. భారత ప్రభుత్వ చట్టం 1935
42. ముసాయిదా రాజ్యాంగం లో ఎన్ని అధికరణాలు ఉన్నాయి? జ. 315 అధికరణాలు
43. ముసాయిదా రాజ్యాంగం లో ఎన్ని షెడ్యూళ్ళు ఉన్నాయి? జ. 8 షెడ్యూళ్ళు
44. ప్రజల పరిశీలన కోసం ముసాయిదా రాజ్యాంగాన్ని ఎన్ని నెలలపాటు అందుబాటులో ఉంచారు? జ. 8 నెలలు
45. ముసాయిదా రాజ్యాంగం సూచించిన భారత ప్రభుత్వ రూపం ఏమిటి? జ. పార్లమెంటరీ ప్రభుత్వం
46. అమెరికా లోని ప్రభుత్వ రూపం ఏమిటి? జ. అధ్యక్ష తరహా ప్రభుత్వం
47. భారత సమాఖ్య అధిపతి ఎవరు? జ. అధ్యక్షుడు లేదా రాష్ట్రపతి లేదా ప్రెసిడెంట్
48. అమెరికా లో కార్యనిర్వాహక వర్గానికి అధిపతి ఎవరు? జ. అధ్యక్షుడు
49. భారత సమాఖ్య అధ్యక్షుడు ఎవరి సలహాలను పాటించాలి? జ. మంత్రిమండలి సలహాలను
50. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
భారత రాష్ట్రపతి : మంత్రులు : : అమెరికా అధ్యక్షుడు : ? జ. సెక్రటరీలు
51. వారికి గల అధికారాలను బట్టి ఈ క్రింది వాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.
భారత అధ్యక్షుడు, అమెరికా అధ్యక్షుడు, బ్రిటన్ రాజు
జవాబు:- అమెరికా అధ్యక్షుడు. (భారత అధ్యక్షుడికి, బ్రిటన్ రాజుకి నామమాత్రపు అధికారాలు ఉంటాయి)
52. ముసాయిదా రాజ్యాంగం యొక్క రాజ్యాంగ రూపం ఏమిటి? జ. సమాఖ్య విధాన రాజ్యాంగం
53. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
సమాఖ్య విధానం : ద్వంద్వ రాజ్య తంత్రం : : ఏకీకృత విధానం : ? జ. ఏక రాజ్య తంత్రం
54. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
భారత రాజ్యాంగం : కేంద్ర ప్రభుత్వం : : అమెరికా రాజ్యాంగం : ? జ. ఫెడరల్ ప్రభుత్వం
55. ఈ క్రింది వాటిలో భారత రాజ్యాంగానికి సంబంధించి ఏది సరియైనది కాదు?
ద్వంద్వ రాజ్యతంత్రం; ద్వంద్వ న్యాయ వవ్యస్థ; ఏక పౌరసత్వం జ. ద్వంద్వ న్యాయ వవ్యస్థ
56. భారత దేశ న్యాయ వ్యవస్థ ఈ క్రింది వాటిలో ఏ దేశ న్యాయ వవస్థ కు దగ్గరగా ఉంటుంది?
అమెరికా; ఆస్ట్రేలియా; కెనడా జ. కెనడా
57. దేశంతటా పరిపాలన పరంగా కీలకమైన పదవులలో ఏ ఉద్యోగులను నియమిస్తారు?

జ. అఖిల భారత సివిల్ సర్వీసు ఉద్యోగులను

58. I.A.S. ను విస్తరింపుము. జ. Indian Administrative Service
59. I.P.S. ను విస్తరింపుము. జ. Indian Police Service
60. I.C.S. ను విస్తరింపుము. జ. Indian Civil Service
61. ఈ క్రింది వాటిలో ఏది సరియైనది కాదు.
    ఉభయ జాబితా లోని అంశాలపై రాష్ట్రాలు, కేంద్రం చట్టాలు చేయవచ్చు.
    ఉభయ జాబితా లోని అంశాలపై కేంద్రం, రాష్టాలు చట్టాలు చేస్తే రాష్ట్రాలు చేసిన చట్టం మాత్రమే చెల్లుతుంది.
    ఉభయ జాబితా లోని అంశాలు సమాఖ్య వ్యవస్థ ను కాపాడడానికి ఉద్దేశించినవి.
    జవాబు: ఉభయ జాబితా లోని అంశాలపై కేంద్రం, రాష్టాలు చట్టాలు చేస్తే రాష్ట్రాలు చేసిన చట్టం మాత్రమే చెల్లుతుంది.
62. ముసాయిదా రాజ్యాంగం 1935 భారత ప్రభుత్వ చట్టానికి నకలు మాత్రమే అని ఎవరు విమర్శించారు?
    జవాబు:- శ్రీ మౌలానా హస్రత్ మోహానీ
63. "మన భారత గణతంత్రం స్వయం ప్రతిపత్తి గల చిన్న చిన్న గణతంత్ర సమాఖ్య గా ఉండవలసింది". అని ఎవరు చెప్పారు?
    జవాబు:- శ్రీ దామోదర్ స్వరూప్ సేథ్.
64. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు కొంతవరకు స్వయం ప్రతిపత్తి కల్పించారు? జ. 73 వ సవరణ ద్వారా
65. భారత రాజ్యాంగ సభకు సంబంధించి ఈ క్రింది వానిలో వేరుగా ఉన్న వ్యక్తిని గుర్తించండి.
    మౌలానా హస్రత్ మొహానీ; డి. యస్. సేథ్; డా. రాజేంద్ర ప్రసాద్; శ్రీ ప్రొమథ రంజన్ టాకూర్
    జవాబు: డా. రాజేంద్ర ప్రసాద్. (రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభకి అధ్యక్షుడు. మిగిలిన ముగ్గురూ ఆ సభలో సభ్యులు)
66. "అంటరానితనం నేరం" అనేది ఏ ప్రాధమిక హక్కు లో భాగం? జ. సమానత్వ హక్కు
67. "అంటరానితనం నేరం" అని ఏ ఆర్టికల్ లో ఉంది? జ. 17 వ ఆర్టికల్ లో
68. "అంటరానితనం అనేది కుల వ్యవస్థ అనే వ్యాధి యొక్క లక్షణం మాత్రమే" అని ఎవరు అన్నారు? జ. శ్రీ ప్రొమథ రంజన్ టాకూర్
69. "అంటరానితనం" అన్న పదానికి వివరణ ఇవ్వాలి" అని ఎవరు అడిగారు? జ. శ్రీ ఎస్. సి. బెనర్జీ
70. మతం, కులం, లేదా చట్టబద్ధ జీవనోపాధి ఆధారంగా వివక్షత చూపే ఏ చర్యనైనా అంటరానితనం అంటారు. అని అంటరానితనం కి నిర్వచనం చెప్పినదెవరు? జ. రోహిణీ కుమార్ చౌదరి
71. రోహిణీ కుమార్ చౌదరి గారు అంటరానితనం కి ఇచ్చిన నిర్వచనాన్ని ఎవరు వ్యతిరేకించారు? జ. శ్రీ కె. ఎం. మున్షి
72. "అంటరానితనం" అనే పదానికి కేంద్ర శాశన సభ నిర్వచిస్తుందని ఆశిస్తున్నాను" అని ఎవరు అన్నారు? జ. శ్రీ ధీరేంద్ర నాథ్ దత్త
73. "అంటరానితనం" గురించి రాజ్యాంగ సభ లో ఎప్పుడు చర్చ జరిగింది? జ. 1947, ఏప్రిల్, 29 మంగళవారం నాడు
74. "అంటరానితనం" అనే పదానికి రాజ్యాంగ సభ ఇచ్చిన నిర్వచనమేమిటి? జ. ఎటువంటి నిర్వచనమూ ఇవ్వలేదు.
75. "గత రాజకీయ, సామాజిక నిర్మాణాన్ని తిరస్కరించి ముందుకు కదులుతూ తనకు తాను కొత్త వస్త్రాలను రూపొందించుకుంటున్న దేశానికి రాజ్యాంగ సభ ప్రాతినిధ్యం వహిస్తుంది" ఈ మాటలు ఎవరు అన్నారు?
    జవాబు:- జవహర్ లాల్ నెహ్రూ
76. "ప్రభుత్వ విధానాలకు ఆదేశిక సూత్రాలు" (Directive Principles of State Policy) ఏ ఆర్టికల్స్ లో ఉన్నాయి?
    జవాబు:- ఆర్టికల్ 36 నుండి 51 వరకూ
77. "ప్రభుత్వ విధానాలకు ఆదేశిక సూత్రాలు" రాజ్యాంగం లోని ఏ భాగం (PART) లో ఉన్నాయి?
    జవాబు:- రాజ్యాంగం లోని నాలుగవ భాగం లో ఉన్నాయి.
78. రాజ్యాంగ సభ ఆమోదించినప్పటి రాజ్యాంగం లో ఎన్ని నిబంధనలు (ఆర్టికల్స్, అధికరణాలు) ఉన్నాయి? జ. 395
79. రాజ్యాంగ సభ ఆమోదించినప్పటి రాజ్యాంగం లో ఎన్ని షెడ్యూల్స్ (అనుబంధాలు) ఉన్నాయి? జ. 8 అనుబంధాలు
80. రాజ్యాంగం కి 2013 నాటికి ఎన్ని సవరణలు జరిగాయి? జ. 99 సవరణలు
81. రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఎవరికి ఉంది? జ. పార్లమెంట్ కి
82. పార్లమెంట్ చేసిన సవరణలను ఎవరు ఆమోదించాలి? జ. దేశ అధ్యక్షుడు (రాష్ట్రపతి లేదా ప్రెసిడెంట్)
83. రాజ్యాంగ ప్రవేశిక లో లౌకిక, సామ్యవాద అనే పదాలను ఎన్నవ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు? జ. 42వ సవరణ

84. 42 వ రాజ్యాంగ సవరణను ఏ సంవత్సరం లో చేసారు? జ. 1976 లో
85. రాజ్యాంగంలోని మౌళిక అంశాలను లేదా మౌలిక సూత్రాలను మార్చటానికి వీలు లేదని సుప్రీం కోర్టు ఏ కేసు లో తీర్పు చెప్పింది?
జవాబు: కేశవానంద భారతి కేసు
86. ఇప్పటికి రాజ్యాంగానికి ఎన్ని సవరణలు చేసారు? జ. 103
87. జమ్మూ&కాశ్మీర్ రాష్ట్రాన్ని రాజ్యాంగం లోని ఏ ఆర్టికల్ ప్రకారం విడగొట్టారు? జ. ఆర్టికల్ 3 ప్రకారం.
88. క్రింది రాజ్యంగాలను సరైన కాలక్రమంలో అమర్చండి.
భారతదేశ రాజ్యాంగం; నేపాల్ రాజ్యాంగం; జపాన్ రాజ్యాంగం.
సరియైన క్రమం:- జపాన్ రాజ్యాంగం (1946); భారత రాజ్యాంగం (1950)`; నేపాల్ రాజ్యాంగం (2015)
89. ప్రస్తుత భారత రాష్ట్రపతి ఎవరు? జ. శ్రీ రామ్ నాథ్ కోవింద్
90. ఈ క్రిందివాటిలో సామజిక నిర్మాణానికి (సామజిక ఇంజనీరింగ్) సంబంధించని అంశమేది?
షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు; అంటరానితనాన్ని నిషేధించడం;
సార్వత్రిక వయోజన ఓటు హక్కు; అల్ప సంఖ్యాక వర్గాల హక్కుల పరిరక్షణ జ. సార్వత్రిక వయోజన ఓటు హక్కు
91. ఏ రకమైన రాజ్యాంగం కింద కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఉంటాయి? జ. ఏకీకృత రాజ్యాంగం
92. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఖచ్చితమైన అధికారాలను ఏ రకమైన రాజ్యాంగం ఇస్తుంది? జ. సమాఖ్య విధాన రాజ్యాంగం

# 18. స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్పై సంవత్సరాలు-1947-1977)

1. రాజ్యాంగం ఎప్పటి నుంచి అమలు లోకి వచ్చింది? జ. 1950, జనవరి 26 న
2. “రాజకీయాల్లో ఒక వ్యక్తి – ఒక ఓటు, ఒక ఓటు – ఒకే విలువ అన్న సూత్రాన్ని గురించబోతున్నాం. అయితే సామాజిక, ఆర్ధిక జీవితంలో మనకున్న సామజిక, ఆర్ధిక వ్యవస్థ వల్ల ________________ అన్న సూత్రాన్ని తిరస్కరిస్తూనే ఉంటాం” డా. అంబేద్కర్ గారి ఉపన్యాసం లోని కొంత భాగం ఇది. దీనిలోని ఖాళీని పూరించండి. జ. ఒక వ్యక్తి – ఒక విలువ
3. స్విట్జర్లాండ్ లో మహిళలకు ఓటు హక్కు ను ఎప్పుడు కల్పించారు? జ. 1971 లో
4. బ్రిటన్ లో మహిళలకు ఓటు హక్కు ను ఎప్పుడు కల్పించారు? జ. 1918 లో
5. భారత దేశ ఎన్నికల సంఘాన్ని (Election Commission of India) ఎప్పుడు ఏర్పాటుచేసారు? జ. 1950 జనవరి 25
6. భారతదేశంలో మొట్టమొదటి ఎన్నికలకు సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరియైనది కాదు.
రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్ధులకు రోజువారీ జీవితం నుంచి కొన్ని గుర్తులను కేటాయించారు;
ప్రజలు తాము ఓటు వేసిన పేపర్లను వేయడానికి అభ్యర్ధులందరికీ కలిపి ఒక బ్యాలెట్ పెట్టెను వాడారు;
మొట్టమొదటి సారిగా ఈ ఎన్నికలలో మహిళలు ఓటుహక్కు వినియోగించుకున్నారు;
21 సంవత్సరాలు దాటిన వారందరికీ ఓటు హక్కు కల్పించబడింది.
జవాబు:- సరి కాని వాక్యం :- ప్రజలు తాము ఓటువేసిన పేపర్లను వేయడానికి అభ్యర్ధులందరికీ కలిపి ఒక బ్యాలెట్ పెట్టెను వాడారు. (సరియైనది – ప్రతి అభ్యర్ధికి బయట వైపు వాళ్ళ గుర్తు అంటించిన వేరు వేరు బ్యాలెట్ పెట్టెలు కేటాయించారు.)
7. భారతదేశంలో మొట్టమొదటి ఎన్నికలు ఎప్పుడు జరిగాయి? జ. 1952 లో
8. భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి ఎవరు? జ. జవహర్ లాల్ నెహ్రూ
9. భారత దేశంలో జరిగిన మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏది సరియైనది కాదు.
ఈ ఎన్నికలు వరుసగా 1952, 1957, 1962 లలో జరిగాయి;
మొత్తం పోలయిన ఓట్లలో కాంగ్రెస్ కు సుమారు 55% ఓట్లు వచ్చాయి;
మొత్తం సీట్లు లో కాంగ్రెస్ 70% కు పైగా స్థానాలు గెలుచుకుంది;
మొత్తం పోలయిన ఓట్లలో ఏ కాంగ్రెసేతర పార్టీకీ 11 శాతానికి మించి ఓట్లు రాలేదు.
జవాబు: సరికాని వాక్యం - మొత్తం పోలయిన ఓట్లలో కాంగ్రెస్ కు సుమారు 55% ఓట్లు వచ్చాయి;
(సరియైనది - మొత్తం పోలయిన ఓట్లలో కాంగ్రెస్ కు సుమారు 45% ఓట్లు వచ్చాయి)
10. 1952 లో లోక్ సభలోని (మొదటి లోక్ సభ లోని) స్థానాలు ఎన్ని? జ. 489
11. 1952 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకొన్న స్థానాలెన్ని? జ. 364

12. 1952 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకొన్న స్థానాల శాతం ఎంత? జ. 74%
13. 1952 సార్వత్రిక ఎన్నికలలో రెండవ స్థానంలో ఉన్న పార్టీ ఏది? జ. భారత కమ్యూనిస్ట్ పార్టీ
14. 1952 సార్వత్రిక ఎన్నికలలో భారత కమ్యూనిస్ట్ పార్టీ గెలుచుకొన్న స్థానాలెన్ని? జ. 16
15. 1962 లో లోక్ సభలోని (మూడవ లోక్ సభ లోని) స్థానాలు ఎన్ని? జ. 494
16. 1962 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకొన్న స్థానాలెన్ని? జ. 361
17. 1962 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకొన్న స్థానాల శాతం ఎంత? జ. 73%
18. 1962 సార్వత్రిక ఎన్నికలలో రెండవ స్థానంలో ఉన్న పార్టీ ఏది? జ. భారత కమ్యూనిస్ట్ పార్టీ
19. 1962 సార్వత్రిక ఎన్నికలలో భారత కమ్యూనిస్ట్ పార్టీ గెలుచుకొన్న స్థానాలెన్ని? జ. 29
20. బ్రిటిష్ ఇండియా లోని పరిపాలనా విభాగాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో భిన్నమైనదానిని గుర్తించండి.
    మద్రాస్, బాంబే, కలకత్తా, సెంట్రల్ ప్రావిన్సెస్ మరియు బీదర్ జ. "సెంట్రల్ ప్రావిన్సెస్ మరియు బీదర్"
    వివరణ ("సెంట్రల్ ప్రావిన్సెస్ మరియు బీదర్" అనేది ఒక రాష్ట్రము (ప్రావిన్స్). మిగిలిన మూడింటినీ "ప్రెసిడెన్సీలు" అంటారు. ఈ మూడింటినీ "ప్రావిన్సెస్" అని కూడా అంటారు. కాని "సెంట్రల్ ప్రావిన్సెస్ మరియు బీదర్" ని "ప్రెసిడెన్సీ" అని అనరు.
21. ఆంధ్ర మహా సభ ఎప్పుడు ఏర్పడింది? జ. 1930 లో
22. బ్రిటిష్ పాలన లో మద్రాస్ ప్రెసిడెన్సీ లోని తెలుగు మాట్లాడే ప్రజలను ఒక్క తాటి కిందకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేసిన సంస్థ ఏది? జ. ఆంధ్ర మహా సభ
23. మొదటి సార్వత్రిక ఎన్నికలలో తెలుగు మాట్లాడే ప్రాంతాలలో కాంగెస్ ఎక్కువ స్థానాలు గెలుచుకోలేకపోవటానికి కారణం ఈ క్రింది వాటిలో ఏది?
    భాషా ప్రాతిపదికన రాష్ట్రాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయకపోవడం;
    తెలుగు మాట్లాడే ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ తరపున బలమైన అభ్యర్ధులు పోటీలో లేకపోవడం;
    తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించటం;
    తెలుగు మాట్లాడే ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ తక్కువ స్థానాలలో పోటీ చేయడం.
    జవాబు:- తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించటం
24. ప్రత్యేక తెలుగు రాష్టం కోరుతూ నిరాహార దీక్ష చేస్తూ చనిపోయిన వ్యక్తి ఎవరు? జ. శ్రీ పొట్టి శ్రీరాములు
25. పొట్టి శ్రీరాములు ఎన్ని రోజులు నిరాహార దీక్ష చేసారు? జ. 58 రోజులు
26. పొట్టి శ్రీరాములు ఎప్పటినుండి ఎప్పటివరకు నిరాహార దీక్ష చేసారు? జ. 19 అక్టోబర్, 1952 నుండి 15 డిసెంబర్, 1952 వరకూ
27. ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 1953 అక్టోబరు 1 న
28. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతాలు ఏ రాష్ట్రం లో ఉండేవి? జ. మద్రాసు రాష్ట్రంలో
29. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘాన్ని (States Reorganisation Committee – S.R.C.) ని ఎప్పుడు ఏర్పాటు చేసారు?
    జవాబు:- 1953 ఆగస్టు లో
30. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘాన్ని దేని కోసం ఏర్పాటు చేసారు?
    జవాబు:- భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించేందుకు
31. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ సంఘం లోని సభ్యులు – ఫజల్ ఆలీ, కె.ఎం. ఫణిక్కర్, ________ (ఖాళీని పూరించండి)
    జవాబు:- హృదయనాథ్ కుంజ్రు
32. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టాన్ని (States Reorganisation Act ) పార్లమెంటు ఎప్పుడు చేసింది? జ. 1956 లో
33. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం-1956 ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు ఏర్పడింది? జ.1956 నవంబరు 1 న.
34. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం-1956 ప్రకారం దేశంలో ఎన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి?
    జవాబు:- 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు.
    (14 రాష్ట్రాలు:- ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, బొంబాయి, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాస్, మైసూర్, ఒరిస్సా, పంజాబ్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూకాశ్మీర్; 6 కేంద్ర పాలిత ప్రాంతాలు :- డిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, లక్ష దీవులు)

35. భాషా ప్రాతిపదిక రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.

సంథాలి; ఒరావన్; తమిళం; గోండి

జవాబు:- తమిళం. (వివరణ: భాషా ప్రాతిపదిక రాష్ట్రాలను ఏర్పాటు చేసేటప్పుడు తెలుగు, తమిళం వంటి భాషలను పరిగణనలోకి తీసుకొన్నారు. గోండి, సంథాలి, లేదా ఒరావన్ వంటి గిరిజన భాషలను పరిగణనలోకి తీసుకోలేదు.)

36. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం-1956 ను దృష్టిలో పెట్టుకొని క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.

ఆంధ్రప్రదేశ్; అస్సాం; జార్ఖండ్; ఉత్తర ప్రదేశ్ జ. జార్ఖండ్

37. భారత దేశంలో ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాలు ఉన్నాయి? జ. 28 రాష్ట్రాలు

(వివరణ:- అక్టోబరు 31, 2019 నుండి 28 రాష్ట్రాలు అయ్యాయి. ఆ రోజునుండి జమ్ముకాశ్మీర్ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారాయి.)

38. భారత దేశంలో ప్రస్తుతం ఎన్ని కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి? జ. 9 కేంద్ర పాలిత ప్రాంతాలు

(వివరణ:- అక్టోబరు 31, 2019 నుండి 9 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. అవి- డిల్లీ, ఛండీఘర్, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షదీవులు, జమ్ముకాశ్మీర్, లడఖ్ )

39. ప్రణాళికా సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసారు? జ. 1950 మార్చి 15

40. ప్రస్తుతం ప్రణాళికా సంఘం స్థానంలో ఏ సంస్థ ఏర్పడింది? జ. నీతి ఆయోగ్ (NITI Aayog)

41. NITI Aayog ని విస్తరించండి. జ. National Institute for Transforming India Aayog

(వివరణ:- "నీతి" అనే హిందీ పదానికి అర్థం విధానం; "ఆయోగ్" అనే హిందీ పదానికి కమిటీ అని అర్థం)

42. NITI Aayog ఎప్పుడు ఏర్పడింది? జ. 2015 జనవరి 1 వ తేదీన.

43. నీతి ఆయోగ్ కి చైర్మన్ గా ఎవరు ఉంటారు? జ. ప్రధానమంత్రి.

44. మొదటి పంచవర్ష ప్రణాళిక ఎప్పుడు అమలు అయింది? జ. 1951 – 1956 సంవత్సరాల మధ్య

45. మొదటి పంచవర్ష ప్రణాళిక లో దేనికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు? జ. వ్యవసాయ రంగానికి

46. భాక్రా ఆనకట్ట ఏ నది మీద ఉంది? జ. సట్లెజ్ నది మీద

(వివరణ:- హిమాచల్ ప్రదేశ్ లో సట్లెజ్ నది మీద భాక్రా ఆనకట్ట ను నిర్మించారు. 1948 లో నిర్మాణం మొదలు పెట్టారు. 1963 లో ప్రారంభించారు)

47. రెండవ పంచవర్ష ప్రణాళిక ఎప్పుడు అమలు అయింది? జ. 1956 – 1961 సంవత్సరాల మధ్య

48. రెండవ పంచవర్ష ప్రణాళిక లో దేనికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు? జ. పారిశ్రామిక రంగానికి

49. ప్రచ్ఛన్న యుద్ధం లోని రెండు కూటములేవి? జ. రష్యా కూటమి, అమెరికా కూటమి

50. USSR ని విస్తరించండి.. జ. Union of Soviet, Socialist Republics

51. USSR ఎప్పుడు ఏర్పడింది? జ. 1924 లో

52. USSR ఎప్పుడు రద్దు అయింది? జ. 1991 లో

53. ప్రచ్ఛన్న యుద్ధం ఏ ఏ శిబిరాల మధ్య జరిగింది? జ. రష్యా శిబిరం, అమెరికా శిబిరం

54. రష్యా శిబిరం, అమెరికా శిబిరం లలో ఏ వైపునా చేరకుండా రెండింటికీ సమ దూరంలో ఉండే విదేశీ విధానాన్ని ఏమంటారు?
జ. అలీన విధానం

55. పంచశీల సూత్రాలను ఎవరు రూపొందించారు? జ. జవహర్ లాల్ నెహ్రూ

56. పంచశీల సూత్రాలు లేదా పంచశీల ఒప్పందం ఎప్పుడు జరిగింది? జ. 1954 ఏప్రిల్ లో

57. పంచశీల ఒప్పందం ఏఏ దేశాల మధ్య జరిగింది? జ. ఇండియా, చైనాల మధ్య

58. పంచశీల ఒప్పంద సమయం లో భారత ప్రధాని ఎవరు? జ. జవహర్ లాల్ నెహ్రూ

59. 1948 లోపాకిస్తాన్ తో యుద్ధం రావడానికి కారణం ఏమిటి? జ. కాశ్మీర్ విషయంలో

60. చైనా తో యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది? జ. 1962 లో

61. భారతదేశానికి, చైనా కి యుద్ధం రావడానికి ప్రధాన కారణమేమిటి? జ. సరిహద్దు సమస్య

62. జవహర్ లాల్ నెహ్రూ ఏ సంవత్సరంలో చనిపోయారు? జ. 1964లో (తేది.27.05.1964)

63. లాల్ బహదూర్ శాస్త్రి ఎప్పుడు ప్రధానమంత్రి అయ్యారు? జ. 1964లో (తేది.09.06.1964)
(వివరణ:- తేది.27.05.1964 నుండి తేది.09.06.1964 వరకూ తాత్కాలికంగా శ్రీ గుల్జారీ లాల్ నందా ప్రధానమంత్రి గా వ్యవహరించారు)
64. లాల్ బహదూర్ శాస్త్రి ఏ సంవత్సరంలో మరణించారు? జ.1966 లో (తేది.11.01.1966)
65. హిందీ వ్యతిరేక ఉద్యమం ఏ పార్టీ చేపట్టింది? జ. డి. ఎం. కె. (ద్రవిడ మున్నేట్ర కజగం)
66. హిందీ వ్యతిరేక ఉద్యమం ఏ రాష్ట్రం లో జరిగింది? జ. తమిళనాడు రాష్ట్రం లో
67. పాకిస్తాన్ తో రెండవ సారి యుద్ధం ఎప్పుడు వచ్చింది? జ. 1965 లో
68. హిందీ వ్యతిరేక ఉద్యమం సమయం లో భారత ప్రధాని ఎవరు? జ. లాల్ బహదూర్ శాస్త్రి
69. 1965 లో పాకిస్తాన్ తో రెండవ సారి యుద్ధం వచ్చినపుడు భారత ప్రధాని ఎవరు? జ. లాల్ బహదూర్ శాస్త్రి
70. లాల్ బహదూర్ శాస్త్రి గురించి ఈ క్రింది వాటిలో సరికానిది ఏది?
ఇతను ప్రధానమంత్రి గా ఉన్నపుడు పాకిస్తాన్ తో యుద్ధం వచ్చింది;
ఇతను రెండు సార్లు ప్రదానమంత్రి గా చేసారు;
ఇతను జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు;
ఇతను నెహ్రూ మంత్రివర్గం లో మంత్రి గా పనిచేసారు.
జవాబు:- సరికాని వాక్యం - ఇతను రెండు సార్లు ప్రదానమంత్రి గా చేసారు.
71. అధికార భాషా చట్టాన్ని ఎప్పుడు ఆమోదించారు? జ. 1963 లో (10, మే 1963 న చట్టం అయింది)
72. అధికార భాషా చట్టం ఎప్పటి నుండి అమలు లోకి వచ్చింది? జ. తేది.26.01.1965 నుండి
(వివరణ:- రాజ్యాంగం లో ఆర్టికల్ 343 లో "రాజ్యాంగం అమలు లోకి వచ్చిన తేదీకి ముందు ఇంగ్లీషు భాషను దేనికోసం ఉపయోగించేవారో", దానికోసం ఇంగ్లీషు ను 15 సంవత్సరాలపాటు వాడుకోవచ్చని ఉంది. 15 సంవత్సరాలు 25.01.1965 తో ముగిసింది. కాబట్టి అధికార భాషా చట్టం తేది.26.01.1965 నుండి అమలు లోకి వచ్చింది)
73. నాలుగవ లోక్ సభ ఎన్నికలు ఎప్పుడు జరిగాయి? జ. 1967 లో
74. 1967 లో లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఎన్ని స్థానాలు గెలుచుకుంది? జ. 284 స్థానాలు
(వివరణ:- మొత్తం స్థానాలు 520. ఇందులో కాంగ్రెస్ గెలుచుకున్నవి 284. గెలుచుకున్న స్థానాల శాతం 54.6%)
75. 1967 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈ క్రిందివాటిలో భిన్నమైనది ఏది?
బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ జ. ఆంధ్రప్రదేశ్
{వివరణ:- 1967 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 8 రాష్ట్రాలలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజారిటీ కాంగ్రెస్ కు రాలేదు. అవి బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, మద్రాస్, కేరళ.)
76. 1967 ఎన్నికలలో తమిళనాడు లో ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయి? జ. డి.యమ్'కె. (ద్రవిడ మున్నేట్ర కజగం)
(వివిరణ:- 1967 ఎన్నికలలో తమిళనాడులో ద్రవిడ మున్నేట్ర కజగం కి మొత్తం 234 సీట్ల లో 137 సీట్లు వచ్చాయి)
77. 1967 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ రెండు రాష్ట్రాలలో ఘోరంగా ఓడిపోయింది. అవి 1. తమిళనాడు. 2._____ జ. కేరళ
(వివరణ:- తమిళనాడులో మొత్తం 234 సీట్ల లో 51 సీట్లు, కేరళ లో మొత్తం 133 సీట్ల లో 9 సీట్లు మాత్రమే కాంగ్రెస్ గెలుచుకొంది)
78. 1967 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో తమిళనాడు లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోవడానికి కారణమేమిటి?
 జ. హిందీ వ్యతిరేక ఉద్యమం వల్ల ఓడిపోయింది.
79. డి.యమ్'కె. యొక్క నాయకులలో ప్రముఖ సినిమా హీరో ఎవరు? జ. యం.జి.రామ చంద్రన్ (యంజిఆర్)
80. SVD ని విస్తరించండి. జ. సంయుక్త విధాయక దళ్ (Joint Legislative Parties)
81. 1967 ఎన్నికలలో వివిధ రాష్ట్రాలలో కొన్ని మధ్య స్థాయి కులాలు రాజకీయ అధికారం పొందాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి.
హర్యానా - కొయిరి; మధ్య ప్రదేశ్ – లోధ్; కర్ణాటక – ఒక్కళిగా; తమిళనాడు – వెల్లల.
సరికాని జత :- హర్యానా - కొయిరి

(వివరణ:- హర్యానా – జాట్, యాదవ్; ఉత్తర ప్రదేశ్ – జాట్, యాదవ్; బీహార్ – కుర్మి, కొయిరి, యాదవ్;
ఆంధ్రప్రదేశ్ – రెడ్డి, కమ్మ; కర్నాటక - ఒక్కళిగా; తమిళనాడు – వెల్లల)

82. 1969 లో తెలంగాణా ఉద్యమానికి ఏ విశ్వ విద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహించారు? జ. ఉస్మానియా విశ్వ విద్యాలయం

83. 1969 లో తెలంగాణా ఉద్యమానికి కారణం ఏమిటి? జ. అభివృద్ధి ఫలాలు రాష్ట్రం లోని కొన్ని వర్గాలకే చెందుతుండడం

84. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణా ఏ చట్టం ప్రకారం విడిపోయింది? జ. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం

85. తెలంగాణా రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 2 జూన్, 2014 న

86. మొదటి జత లోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.
మద్రాసు : ఆంధ్రప్రదేశ్ : : ఆంధ్రప్రదేశ్ : ? జ. తెలంగాణా

87. మేఘాలయ రాష్ట్రం ఏ రాష్ట్రం నుండి ఏర్పడింది? జ. అసోం రాష్ట్రం నుండి

88. మేఘాలయ రాష్ట్రం ఏ ఏ ప్రాంతాలతో ఏర్పడింది? జ. అసోం లోని ఖాసి, జైంతియా, గారో గిరిజన ప్రాంతాలతో

89. మేఘాలయ రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 1969 డిసెంబర్ లో
(వివరణ: "మేఘాలయ" స్వయం ప్రతిపత్తి రాష్ట్రం గా 29 డిసంబర్, 1969 న చేసిన చట్టం ద్వారా 2, ఏప్రిల్, 1970 న ఏర్పడింది.
పూర్తిస్థాయి రాష్ట్రం గా 21, జనవరి, 1972 న ఏర్పడింది)

90. పంజాబ్ రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 1966 లో (1, నవంబర్, 1966)

91. హర్యానా రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 1966 లో (1, నవంబర్, 1966)

92. పంజాబ్, హర్యానా ల ఉమ్మడి రాజధాని ఏది? జ. ఛండీఘర్

93. 1968 – 69 లో పంజాబ్ ప్రజలు ఎందుకు ఆందోళనలు చేసారు? జ. ఛండీఘర్ ని తమకు ఇచ్చివేయమని

94. బొంబాయి మహారాష్ట్ర వాసులకే చెందాలన్న వాదన ఏ పార్టీ తీసుకొచ్చింది? జ. శివసేన

95. బొంబాయి మహారాష్ట్ర వాసులకే చెందాలన్న వాదనను శివసేన పార్టీ ఎందుకు తీసుకొచ్చింది?
జవాబు:- బొంబాయి నగరం లోని ఉద్యోగాలన్నీ దక్షిణాది రాష్ట్రాల వాళ్ళు చేజిక్కించుకుంటున్నారని

96. ఈ క్రింది వానిలో సరికాని జత ఏది?
రాంచి – బీహార్; అహమ్మదాబాద్ - మధ్యప్రదేశ్; జలగావ్ – మహారాష్ట్ర; అలీఘర్ – ఉత్తర ప్రదేశ్
జవాబు:- సరికాని జత - అహమ్మదాబాద్ - మధ్యప్రదేశ్ ( సరియైనది అహమ్మదాబాద్ - గుజరాత్ )

97. జమ్ముకాశ్మీర్ సంస్థానానికి రాజు ఎవరు? జ. హరి సింగ్

98. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన కాలంలో జమ్ముకాశ్మీర్ లో నడిచిన ప్రజా ఉద్యమం ఏమిటి?
జ. అఖిల జమ్ము & కాశ్మీర్ కాన్ఫరెన్స్ ఉద్యమం

99. అఖిల జమ్ము & కాశ్మీర్ కాన్ఫరెన్స్ ఉద్యమానికి నాయకుడెవరు? జ. షేక్ మొహమ్మద్ అబ్దుల్లా

100. అఖిల జమ్ము & కాశ్మీర్ కాన్ఫరెన్స్ ఉద్యమం తర్వాత దేనిగా పరిణమించింది? జ. నేషనల్ కాన్ఫరెన్స్

101. జమ్ముకాశ్మీర్ సంస్థానం మీదకి పాకిస్తాన్ మద్దతుతో 1947 చివర్లో దాడులు చేసిన వారెవరు? జ. రజాకార్లు

102. ఐక్యరాజ్యసమితి ముందు జమ్ముకాశ్మీర్ విషయం గురించి భారత దేశం ఎప్పుడు ఉంచింది? జ. 1948 లో

103. జమ్ముకాశ్మీర్ కి సంబంధించిన "ఢిల్లీ ఒప్పందాన్ని" అంగీకరించిన నాయకుడెవరు? జ. షేక్ మొహమ్మద్ అబ్దుల్లా

104. ఢిల్లీ ఒప్పందంలోని అనేక విషయాలు రాజ్యాంగం లోని ఏ అధికరణ లో చోటు చేసుకున్నాయి? జ. 370

105. ఆర్టికల్ 370 ప్రకారం జమ్ముకాశ్మీర్ కి కల్పించబడిన స్వయం ప్రతిపత్తిని ఎప్పుడు రద్దు చేసారు? జ. 5, ఆగస్టు, 2019 న
(వివరణ:- The Constitution (Application to Jammu and Kashmir) Order,2019 ను ప్రెసిడెంట్ జారీ చేసారు.
దీనిని రాజ్యసభ 5 ఆగస్టు, 2019 న; లోక్ సభ తేది. 6 ఆగస్టు, 2019 న ఆమోదించాయి)

106. "జమ్ముకాశ్మీర్ రాష్ట్రం" ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏ చట్టం ద్వారా విభజించారు?
జవాబు:- జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2019 ప్రకారం.

107. "జమ్ముకాశ్మీర్ రాష్ట్రం" ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. అందులో మొదటిది జమ్మూ మరియు
కాశ్మీర్. రెండవది ఏది? జ. లడఖ్

108. “జమ్ముకాశ్మీర్ రాష్ట్రం” ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. ఈ విభజన ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది?
జ. 31 అక్టోబరు, 2019 నుండి.

109. కాశ్మీర్ స్వతంత్రం కావాలంటూ ఉద్యమం ఎప్పుడు మొదలయింది? జ. 1990 లలో

110. 1967 ఎన్నికల తర్వాత ఇందిరాగాంధీ ఏ మార్గం వైపు మొగ్గు చూపింది? జ. వామపక్ష పంథా వైపు

111. 1970 లో పాకిస్తాన్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తూర్పు పాకిస్తాన్ లో విజయం సాధించిన పార్టీ ఏది? జ. అవామీ లీగ్

112. అవామీ లీగ్ నాయకుడెవరు? జ. షేక్ ముజిబుర్ రహమాన్

113. ముజిబుర్ రహమాన్ మద్దతుదారులు తూర్పు పాకిస్తాన్ లో చేపట్టిన ఉద్యమం పేరేమిటి? జ. ముక్తి బాహిని

114. భారత దేశం, పాకిస్తాన్ ల మధ్య 1971 లో యుద్ధం ఎందుకు వచ్చింది? జ. బంగ్లాదేశ్ విముక్తి కోసం.

115. 1971 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నినాదం ఏది? జ. “గరీబీ హటావో”

116. 1971 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని స్థానాలు గెలుచుకొంది? జ. 352 (మొత్తం సీట్లు 518 లో 68%)

117. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రైవేట్ బ్యాంకులను ఎప్పుడు జాతీయం చేసింది? జ. 1969 లో

118. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రాజ భరణాలను ఎప్పుడు రద్దు చేసింది? జ. 1971 లో

119. “జెపి ఉద్యమం” లో జెపి అంటే ఎవరు? జ. జయ ప్రకాష్ నారాయణ్

120. జెపి ఉద్యమం ఏ ఏ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున జరిగింది? జ. బీహార్, గుజరాత్ లలో

121. 1971 లో “లోక్ సభకు ఇందిరాగాంధీ ఎన్నిక” చెల్లదంటూ ఏ కోర్టు తీర్పు చెప్పింది? జ. అలహాబాద్ హైకోర్టు

122. 1971 లో “లోక్ సభకు ఇందిరాగాంధీ ఎన్నిక” చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు ఎప్పుడు తీర్పు చెప్పింది?
జ. 12, జూన్, 1975 న

123. 1971 లో లోక్ సభ కు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ హై కోర్టు ఇచ్చిన తీర్పును ఎవరు నిలుపుదల చేసారు? జ. సుప్రీం కోర్టు
(వివరణ:- సుప్రీం కోర్టు 24, జూన్, 1975 న అలహాబాద్ హై కోర్టు తీర్పు పై “స్టే” ఇచ్చింది)

124. దేశంలో ఇందిరాగాంధీ ప్రభుత్వ హాయాం లో అత్యవసర పరిస్థితి ఎంత కాలం అమలులో ఉంది?
జ. సుమారు 1 సంవత్సరం 9 నెలలు (తేది. 25, జూన్, 1975 నుండి తేది. 21, మార్చి, 1977 వరకు)

125. రాజ్యాంగానికి 42 వ సవరణ ఎప్పుడు చేసారు? జ. 1976 లో

126. 42 వ రాజ్యాంగ సవరణ కు ఉన్న మరో పేరేమిటి? జ. చిన్న రాజ్యాంగం (Mini Constitution)

# 19. రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977 – 2000

1. ఆరవ సార్వత్రిక ఎన్నికల ప్రకటన ఎప్పుడు వెలువడింది? జ. 1977 జనవరి లో
2. ఆరవ సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగాయి? జ. 1977 మార్చి లో
3. 1977 జనవరి 23 న కాంగ్రెస్ (ఓ), స్వతంత్ర పార్టీ, భారతీయ జనసంఘ్, భారతీయ లోక్ దళ్, సోషలిస్టు పార్టీలు విలీనమయ్యి ఏ పార్టీగా ఏర్పడ్డాయి? జవాబు:- జనతా పార్టీ గా ఏర్పడ్డాయి
4. కాంగ్రెస్ వ్యతిరేక, అత్యవసర పరిస్థితి వ్యతిరేక పార్టీలు అన్నీ ఒక తాటికిందకు వచ్చి 1977 ఎన్నికలలో పోటీ చేయటం లో ముఖ్యపాత్ర పోషించిన నాయకులు - జయప్రకాష్ నారాయణ్ మరియు ___________. జ. ఆచార్య జెబి కృపలాని
5. స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా కాంగ్రెస్ ఏ సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయింది? జ. 1977 ఎన్నికలలో
6. 1977 లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఎన్ని స్థానాలు వచ్చాయి? జ. మొత్తం 542 స్థానాలలో 154
7. 1977 లోక్ సభ ఎన్నికలలో జనతా పార్టీకి ఎన్ని స్థానాలు వచ్చాయి? జ. మొత్తం 542 స్థానాలలో 295
8. కొత్తగా ఏర్పడిన ఆరవ లోక్ సభ కు స్పీకర్ గా ఎవరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు? జ. నీలం సంజీవరెడ్డి
9. ఆరవ లోక్ సభ కు స్పీకర్ గా నీలం సంజీవరెడ్డి ఎప్పుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు? జ. 1977 మార్చి 26 న
10. ఆరవ లోక్ సభ కు స్పీకర్ గా నీలం సంజీవరెడ్డి ఎంతకాలం పదవిలో ఉన్నారు?
జ. 1977 మార్చి 26 నుండి 1977 జులై 13 వరకూ
11. ఇంతవరకూ లోక్ సభ స్పీకర్ గా అతితక్కువ కాలం పనిచేసింది ఎవరు? జ. నీలం సంజీవరెడ్డి

12. భారత ఆరవ రాష్ట్రపతి ఎవరు? జ. నీలం సంజీవరెడ్డి
13. భారత ఆరవ రాష్ట్రపతి గా నీలం సంజీవరెడ్డి ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేసారు? జ. 1977 జులై 25 న
14. భారత ఆరవ రాష్ట్రపతి గా నీలం సంజీవరెడ్డి పదవీకాలం ఎంత? జ. 1977 జులై 25 నుండి 1982 జులై 25 వరకూ
15. మొట్టమొదటి సారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భారత రాష్ట్రపతి ఎవరు? జ. నీలం సంజీవరెడ్డి
16. నీలం సంజీవరెడ్డి గురించి ఈ క్రింది వాటిలో సరియైనది కానిది ఏది?
ఐదవ భారత రాష్ట్రపతి గా పనిచేసారు. మొదట్లో ఈయన కాంగ్రెస్ పార్టీ నాయకుడు.
లోక్ సభ స్పీకర్ గా చేసారు. భారత రాష్ట్రపతి గా 5 సంవత్సరాలు పనిచేసారు.
జవాబు:- సరికాని వాక్యం - ఐదవ భారత రాష్ట్రపతి గా చేసారు. (సరియైనది – 6 వ రాష్ట్రపతి)
17. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి గా ఉన్న కాలంలో ఈ క్రిందివారిలో ఎవరు ప్రధానమంత్రిగా పనిచేయలేదు?
మొరార్జీ దేశాయ్; వి.పి. సింగ్; చరణ్ సింగ్; ఇందిరాగాంధీ జ. వి.పి. సింగ్
18. 1977 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం ఎన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను తొలగించింది?
జవాబు:- తొమ్మిది రాష్ట్రాలలో
19. 1977 లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చింది? జ. సి.పి.ఐ. (ఎం)
20. 1977 లో తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చింది?
జ. డి.ఎం.కె. (10 వ తరగతి Text Book ప్రకారం) కాని వాస్తవానికి A.I.A.D.M.K.
21. A.I.A.D.M.K. ని ఎవరు స్థాపించారు? జ. ఎమ్. జి. రామచంద్రన్
22. A.I.A.D.M.K. ఎప్పుడు స్థాపించబడింది? జ. తేది. 17-10-1972 న
23. బి ల్ డి ని విస్తరింపుము. జ. భారతీయ లోక్ దళ్
24. భారతీయ లోక్ దళ్ ప్రధానంగా ఏ రాష్ట్రంలో ఉండేది? జ. ఉత్తరప్రదేశ్
25. ఇందిరాగాంధీ విధానాలను వ్యతిరేకించిన కాంగ్రెస్ లోని సాంప్రదాయ వర్గం తో ఏర్పడిన పార్టీ ఏది?
జ. కాంగ్రెస్ (ఓ) (కాంగ్రెస్ (ఆర్గనైజేషన్)
26. సిపిఐ(ఎం) ను విస్తరింపుము. జ. భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) – Communist Part of India( Marxist)
27. డి ఎం కె ను విస్తరింపుము. జ. ద్రవిడ మున్నేట్ర కజగం
28. ద్రవిడ మున్నేట్ర కజగం ప్రధానంగా ఏ రాష్ట్రంలో ఉంది? జ. తమిళనాడు
29. యస్ ఎ డి ని విస్తరింపుము. జ. శిరోమణి అకాలీ దళ్
30. శిరోమణి అకాలీ దళ్ ఏ రాష్ట్రానికి పరిమితమై ఉంది? జ.పంజాబ్
31. ప్రజలకు ఇచ్చిన ఏ వాగ్దానం వల్ల 1977 లో జనతాపార్టీ అధికారం లోకి వచ్చింది?
జ. ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛ ను పునరుద్దరిస్తామన్న వాగ్దానం.
32. 1977 లో ఏర్పడిన జనతా ప్రభుత్వం ఎన్నాళ్ళు పరిపాలించింది? జ. సుమారు 3 సంవత్సరాలు
33. 1977 లో ఏర్పడిన జనతా ప్రభుత్వం ఎప్పటి నుంచి ఎంతవరకు పరిపాలించింది?
జ. తేది.24-03-1977 నుండి 14-01-1980 వరకూ
34. మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి ఎవరు? జ. మొరార్జీ దేశాయ్
35. మొరార్జీ దేశాయ్ ఎప్పటి నుంచి ఎంతవరకు ప్రధానమంత్రి గా ఉన్నారు?
జ. తేది. 24-03-1977 నుండి తేది. 28-07-1979 వరకూ
36. మొరార్జీ దేశాయ్ తర్వాత ప్రధానమంత్రి ఎవరు? జ. చరణ్ సింగ్
37. చరణ్ సింగ్ ఎప్పటి నుంచి ఎంతవరకు ప్రధానమంత్రి గా ఉన్నారు?
జ. తేది. తేది. 28-07-1979 నుండి తేది. 14-01-1980 వరకూ
38. ఏడవ లోక్ సభ కు ఎప్పుడు ఎన్నికలు జరిగాయి? జ. 1980 జనవరి లో
39. ఏడవ లోక్ సభ ఎన్నికలలో ఏ పార్టీ గెలిచింది? జ. కాంగ్రెస్ పార్టీ
40. ఏడవ లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని స్థానాలు గెలుచుకొంది? జ. మొత్తం 542 సీట్లు కి 353 సీట్లు

41. 1980 లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రాష్ట్రాలలోని కాంగ్రెసేతర, జనతా ప్రభుత్వాలను 1980లో రద్దు చేసింది?
 జ. తొమ్మిది రాష్ట్రాలలో
42. 1982 లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చింది?
 జ. సి.పి.ఐ. (ఎం) ఆధ్వర్యంలోని లెఫ్ట్ ఫ్రంట్
43. 1980 లో తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చింది?
 జ. ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. (All India Anna Dravida Munnetra Kazhagam)
44. ఏదైనా ఒక రాష్ట్రం లో "రాష్ట్రపతి పాలన" రాజ్యాంగం లోని ఏ అధికరణ కింద విధించవచ్చు? జ. 356 వ అధికరణం
45. ఏదైనా ఒక రాష్ట్రం లో "రాష్ట్రపతి పాలన" రాజ్యాంగం లోని 356 వ అధికరణం కింద విధించాలంటే ఎవరి సిఫారసు అవసరం?
 జ. ఆ రాష్ట్ర గవర్నరు సిఫారసు
46. ఏదైనా ఒక రాష్ట్రం లో "రాష్ట్రపతి పాలన" విధించమని గవర్నరు సిఫారసు చేసిన తరువాత, రాష్ట్రపతి ఆ రాష్ట్రంలో "రాష్ట్రపతి పాలన" విధించాలంటే ఎవరి సలహా తీసుకోవాలి? జ. ప్రధానమంత్రి సలహా
47. కేంద్ర ప్రభుత్వం 356 వ అధికరణాన్ని ప్రయోగించడానికి ఖచ్చితమైన నియమాలను ఏ తీర్పులో పేర్కొన్నారు?
 జ. సుప్రీం కోర్టు 1994 లో ఇచ్చిన తీర్పు లో
48. తెలుగుదేశం పార్టీని ఎవరు స్థాపించారు? జ. N.T. రామారావు
49. తెలుగుదేశం పార్టీని N.T. రామారావు ఎప్పుడు స్థాపించారు? జ. 1982 లో (29, మార్చి, 1982)
50. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మొట్టమొదటి సారిగా తెలుగు దేశం పార్టీ ఎప్పుడు పోటీ చేసింది?
జవాబు:- 1983 జనవరి లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో
51. 1983 లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ ఘన విజయం సాధించింది? జ. తెలుగు దేశం పార్టీ
52. 1983 లో ఎన్నికలు జరిగిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రి అయ్యారు? జ. N.T. రామారావు
53. N.T. రామారావు మొదటిసారి ముఖ్యమంత్రిగా ఎప్పటి నుంచి ఎంతవరకూ పనిచేసారు?
జ. 9, జనవరి 1983 నుండి 16 ఆగస్టు, 1984 వరకూ
54. N.T. రామారావు ప్రభుత్వాన్ని గవర్నరు బర్తరఫ్ చేసేపుడు N.T. రామారావు ఎక్కడ ఉన్నారు? జ. అమెరికాలో
55. N.T. రామారావు ప్రభుత్వాన్ని గవర్నరు ఎప్పుడు బర్తరఫ్ చేసాడు? జ. 1984 ఆగస్టు లో
56. N.T. రామారావు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఎవరు? జ. టాకూర్ రామ్ లాల్
57. N.T. రామారావు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన తరువాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఎవరిని గవర్నర్ నియమించాడు?
జ. నాదెండ్ల భాస్కరరావు
58. N.T. రామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండవసారి ఎప్పుడు నియమితులయ్యారు? జ. 16 సెప్టెంబర్, 1984 న
59. AASU ని విస్తరించండి. జ. అఖిల అస్సాం విద్యార్థి సంఘం (All Assam Students Union)
60. ఈ క్రింది వానిలో ఏది AASU యొక్క ప్రధాన కోరిక కాదు?
ఉపాధిలో స్థానిక ప్రజలకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం; బయటివాళ్ళ ను రాష్ట్రం నుండి తొలగించడం;
జమ్మూ కాశ్మీర్ తరహా ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడం; వనరులను స్థానిక ప్రజల ప్రయోజనం కోసం వినియోగించడం.
జవాబు:- జమ్మూ కాశ్మీర్ తరహా ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడం
61. "స్థానిక ప్రజలు తమ సాంస్కృతిక మూలాలు కోల్పోతామనీ, అంతేకాకుండా బయటివాళ్ళు ఎక్కువైపోయి జనాభాలో తమ సంఖ్య తగ్గుతుందనీ అస్సామీయులు భయపడసాగారు". దీంట్లో బయటివాళ్ళు అంటే ఎవరు?
జ. బంగ్లాదేశ్ నుండి వలస వచ్చిన ప్రజలు.
62. కేంద్ర ప్రభుత్వం, AASU మధ్య ఒప్పందం ఎప్పుడు జరిగింది? జ. 1985 లో (15 ఆగస్టు, 1985 న)
63. ఏ ప్రధానమంత్రి చొరవ వల్ల కేంద్ర ప్రభుత్వం, AASU మధ్య ఒప్పందం కుదిరింది? జ. రాజీవ్ గాంధీ
64. అస్సాం లో 1983 లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 1985 లో ఎందుకు దిగిపోయింది?
 జ. కేంద్ర ప్రభుత్వం, AASU మధ్య కుదిరిన ఒప్పందం లో భాగంగా తిరిగి ఎన్నికలు నిర్వహించడం కోసం
65. AGP ని విస్తరించండి. జ. అస్సాం గణ పరిషత్ – Assam Gana Parishad

66. AASU కి అనుబంధంగా ఏర్పడిన పార్టీ ఏది? జ. అసోం గణ పరిషత్
67. 1985 లో అసోం లో జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చింది? జ. అసోం గణ పరిషత్
68. 1970 లలో అసోం లో వచ్చిన సామాజిక ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించారు?
    జ. అఖిల అసోం విద్యార్థి సంఘం (ఎ ఎ ఎస్ యు)
69. పంజాబ్ రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 1, నవంబరు, 1966 న
70. భాషాప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరిగినపుడు అంటే 1956 నవంబరు 1 న పంజాబ్ రాష్ట్రంలో ఏ ఏ ప్రాంతాలు ఉండేవి?
    జ. ప్రస్తుత హర్యానా, ప్రస్తుత హిమాచల్ ప్రదేశ్ లోని కొన్ని ప్రదేశాలు ఉండేవి.
71. పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి రాజధాని ఏది? జ. ఛండీఘర్
72. భాక్రానంగల్ ఆనకట్ట ఎక్కడ ఉంది? జ. సట్లెజ్ నది మీద హిమాచల్ ప్రదేశ్ లో ఉంది.
73. 1978 లో కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంది? జ. జనతా పార్టీ ప్రభుత్వం
74. 1977 పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అధికారం లో కి వచ్చిన శిరోమణి అకాలీదళ్ ప్రభుత్వాన్ని కేంద్రం లోని కాంగెస్ ప్రభుత్వం ఎప్పుడు రద్దు చేసింది? జ. 1980 లో
75. 1980 పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చింది.? జ. కాంగ్రెస్ పార్టీ
76. తీవ్రవాద సిక్కుల బృందానికి నాయకుడు ఎవరు? జ. భింద్రేన్ వాలా
77. తీవ్రవాద సిక్కుల బృందానికి నాయకుడైన భింద్రేన్ వాలా కోరిక ఏమిటి? జ. సిక్కులకు ప్రత్యేక దేశం ఖలిస్తాన్ కావాలని
78. సిక్కుల పవిత్ర స్థలమేది? జ. గోల్డెన్ టెంపుల్ (పంజాబ్ లోని అమృత్ సర్ లో ఉంది)
79. గోల్డెన్ టెంపుల్ యొక్క అసలు పేరేమిటి? జ. హర్ మందిర్ సాహిబ్
80. గోల్డెన్ టెంపుల్ ని ఆక్రమించుకొన్న సిక్కు తీవ్రవాదులను ఖాళీ చేయించటానికి చేసిన ఆపరేషన్ పేరేమిటి?
    జ. ఆపరేషన్ బ్లూ స్టార్
81. ఆపరేషన్ బ్లూ స్టార్ ఎప్పుడు జరిగింది? జ.1984 జూన్ 1 – 8 మధ్య
82. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎప్పుడు హత్యకు గురి అయ్యారు? జ. 1984 అక్టోబరు 31 న
83. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్య తర్వాత ఎవరు ప్రధానమంత్రి అయ్యారు? జ. రాజీవ్ గాంధీ 1984 అక్టోబరు 31 న
84. ఎనిమిదవ లోక్ సభకు ఎప్పుడు ఎన్నికలు జరిగాయి? జ. 1984 డిసంబరు లో
85. ఎనిమిదవ లోక్ సభ ఎన్నికలలో ఏపార్టీ గెలిచింది? జ. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ
86. ఎనిమిదవ లోక్ సభ ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి ఎన్ని స్థానాలు వచ్చాయి?
    జవాబు:- మొత్తం 543 స్థానాలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి 415 స్థానాలు వచ్చాయి
87. రాజీవ్ గాంధీ 1984 ఎన్నికలలో గెలిచిన తర్వాత ప్రధానమంత్రిగా ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేసారు? జ. 1984 డిసెంబర్ 31 న
88. ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, శిరోమణి అకాలీ దళ్ (ఎస్ ఎ డి) అధ్యక్షుడైన సంత్ లాంగోవాల్ తో ఎప్పుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు? జ. 1985 లో (24, జులై 1985 న)
89. 1985 సెప్టెంబరు లో పంజాబ్ శాశనసభకు జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ గెలిచింది? జ. శిరోమణి అకాలీ దళ్
90. శిరోమణి అకాలీ దళ్ (ఎస్ ఎ డి) అధ్యక్షుడైన సంత్ లాంగోవాల్ ని తీవ్రవాదులు ఎప్పుడు హత్యచేసారు?జ.20, ఆగస్టు, 1985 న
91. సిక్కు వేర్పాటువాదులు పంజాబ్ ను ఖలిస్తాన్ అనే స్వతంత్ర దేశంగా ఎప్పుడు, ఎక్కడ ప్రకటించారు?
    జ. 1986 ఏప్రిల్ లో అకల్ తఖ్త్ వద్ద
92. అకల్ తఖ్త్ అంటే ఏమిటి? జ. అకల్ తఖ్త్ అంటే పంజాబీలో "కాలాతీతుడి సింహాసనం" అని అర్థం
93. అకల్ తఖ్త్ ఎక్కడ ఉంది? జ. అకల్ తఖ్త్ అనే భవనం పంజాబ్ లోని గోల్డెన్ టెంపుల్ సముదాయం లో ఉంది.
94. మిజో నేషనల్ ఫ్రంట్ కి, కేంద్ర ప్రభుత్వం కి మధ్య ఎప్పుడు ఒప్పందం కుదిరింది? జ. 1986 జూన్ 30 న
95. 1986 లో మిజో నేషనల్ ఫ్రంట్ తో ఒప్పందం కుదుర్చుకోవడానికి కృషి చేసిన అప్పటి ప్రధానమంత్రి ఎవరు? జ. రాజీవ్ గాంధీ
96. ఇండియా, శ్రీలంకతో శాంతి ఒప్పందం ఎప్పుడు కుదుర్చుకుంది? జ. 1987 జులై 29 న
97. శ్రీలంక లో శాంతిని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం పంపిన సైన్యం పేరేమిటి?
    జ. భారత శాంతి పరిరక్షక దళం (Indian Peace Keeping Force)

98. రాజీవ్ గాంధీ ఎప్పుడు హత్యకు గురయ్యారు? జ. 21, మే 1991

99. శ్రీలంక నుంచి "భారత శాంతి పరిరక్షక దళాన్ని" భారతదేశం ఎప్పుడు వెనక్కి తీసేసుకుంది? జ. 1989 లో

100. పేదలకోసం ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయిలో ఎంత మొత్తం వారికి చేరటం లేదని రాజీవ్ గాంధీ అన్నారు?

జ. 15 పైసలు కూడా వారికి చేరటం లేదని రాజీవ్ గాంధీ అన్నారు.

(వివరణ:- అంటే సుమారు 15 పైసలు పేదలకు చేరుతుంది. మిగతా 85 పైసలు పేదలకు చేరటం లేదు అని అర్థం)

101. అభివృద్ధి ఫలాలు పేదలకు చేరాలంటే పంచాయితీ సంస్థలను క్రియాశీలకం చేయాలని ఏ ప్రధానమంత్రి భావించారు?

జ. రాజీవ్ గాంధీ

102. రాజీవ్ గాంధీ ప్రభుత్వం మొదటి బడ్జెట్ ను ఎప్పుడు ప్రవేశ పెట్టింది? జ. 1985 లో

103. రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1985లో ప్రవేశపెట్టిన మొదటిబడ్జెట్ లో ఎటువంటి ఆర్థికవిధానంకి ప్రాధాన్యత ఇచ్చారు?

జ. సరళీకృత ఆర్థిక విధానం

104. భారత దేశంలో టెలికం విప్లవానికి కారకుడైన ప్రధానమంత్రి ఎవరు? జ. రాజీవ్ గాంధీ

105. 1984 లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల విషయంలో ఏ ప్రధానమంత్రి క్షమాపణలు చెప్పారు? జ. మన్మోహన్ సింగ్

106. 1984 లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల విషయంలో మన్మోహన్ సింగ్ ఎప్పుడు క్షమాపణలు చెప్పారు?

జ. రాజ్యసభ లో 2005 ఆగస్టు 11 న

107. షా బానో కేసు లో, ఆమె మాజీభర్త ఆమెకు భరణం చెల్లించాలని సుప్రీంకోర్టు ఎప్పుడు తీర్పు ఇచ్చింది? జ. 1985 లో

108. 1986 లో పార్లమెంట్ చేసిన కొత్త చట్టం ప్రకారం విడాకులు పొందిన మహిళలకు ఎన్నాళ్ళు పాటు భరణం ఇస్తే సరిపోతుంది?

జ. మూడు నెలలపాటు

109. షా బానో కేసు లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం 1986 లో కొత్త చట్టం చేసినపుడు ఎవరు ప్రదానంత్రిగా ఉన్నారు? జ. రాజీవ్ గాంధీ.

110. బాబ్రీ మసీదు ఎక్కడ ఉంది? జ. అయోధ్య లో (ఉత్తరప్రదేశ్ లోని ఫైజాబాద్ అనే జిల్లాలో అయోధ్య ఉంది)

111. బాబ్రీ మసీదు ను కరసేవకులు ఎప్పుడు కూల్చివేశారు? జ. 6 డిసెంబర్ 1992

112. బోఫోర్స్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొన్న ప్రధానమంత్రి ఎవరు? జ. రాజీవ్ గాంధీ.

113. బోఫోర్స్ శతఘ్నులను ఏ దేశం నుంచి కొన్నారు? జ. స్వీడన్

114. 1989 లో "లోక్ సభకు" జరిగిన ఎన్నికలలో కాంగ్రెసేతర పార్టీలు ప్రధానంగా ప్రచారం చేసిన అంశమేమిటి?

జ. పరిపాలన, రాజకీయ రంగాలలో అవినీతి

115. తొమ్మిదవ లోక్ సభకు ఎప్పుడు ఎన్నికలు జరిగాయి? జ. 1989 లో

116. తొమ్మిదవ లోక్ సభ లో అతిపెద్ద పార్టీ ఏది? జ. భారత జాతీయ కాంగ్రెస్

117. తొమ్మిదవ లోక్ సభ లో అతిపెద్ద పార్టీ గా భారత జాతీయ కాంగ్రెస్ అవతరించినప్పటికీ ఎందుకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది? జ. లోక్ సభ లో మెజారిటీ సీట్లు గెలుచుకోలేదు కాబట్టి

118. భారత రాజకీయ చరిత్ర లో ఏర్పడిన మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏది? జ. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం

119. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఎవరు? జ. వి. పి. సింగ్ (విశ్వనాథ్ ప్రతాప్ సింగ్)

120. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడింది? జ. 1989 లో

121. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం లో ఏ పార్టీ అతి పెద్ద పార్టీ? జ. జనతాదళ్

122. N D A ని విస్తరించండి. జ. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్

123. U P A ని విస్తరించండి. జ. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

124. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ కి నేతృత్వం వహిస్తున్న పార్టీ ఏది? జ. భారతీయ జనతా పార్టీ

125. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ కి నేతృత్వం వహిస్తున్న పార్టీ ఏది? జ. భారత జాతీయ కాంగ్రెస్

126. పార్టీ విధానాలను బట్టి ఈ క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ); భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సిపిఎం);

భారతీయ జనతా పార్టీ; రివల్యుషనరీ సోషలిస్టు పార్టీ

జ. భారతీయ జనతా పార్టీ (బిజెపి తప్ప మిగిలిన పార్టీలు వామపక్ష పార్టీలు)

127. 1977 లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాశనసభ ఎన్నికలలో గెలిచి, వామపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎవరు? జ. జ్యోతి బసు

128. ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది?

పంజాబ్ - లాంగోవాల్

పశ్చిమ బెంగాల్ - జ్యోతి బసు

మహారాష్ట్ర - మహేంద్ర సింగ్ తికాయత్

ఆంధ్ర ప్రదేశ్ - N T రామారావు

జవాబు:- సరికాని జత - మహారాష్ట్ర - మహేంద్ర సింగ్ తికాయత్ (సరియైనది మహారాష్ట్ర - శరద్ జోషి)

129. కౌలుదార్లను బెంగాలీ లో ఏమంటారు? జ. బర్గాదార్లు

130. "ఆపరేషన్ బర్గా" ను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎప్పుడు చేపట్టింది? జ. జూన్, 1978 లో

131. "ఆపరేషన్ బర్గా" ను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎవరి హక్కులను కాపాడటం కోసం చేసింది? జ. కౌలుదార్ల హక్కులను

132. ఆపరేషన్ బర్గాకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరియైనది కానిది ఏది?

దీనిని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది; కౌలుదారుకు పండిన పంటలో సగం లేదా 2/3 వ వంతు వాటా దక్కింది;

వ్యవసాయ ఉత్పత్తి 30% దాకా పెరిగింది; దీనిని ఎవరూ విమర్శించలేదు.

జవాబు:- సరికానిది "దీనిని ఎవరూ విమర్శించలేదు"

(వివరణ:- పశ్చిమ బెంగాల్ లో అధిక శాతం కౌలుదార్లు (70% దాకా) ఇంకా నమోదు కాలేదని, ఈ పాక్షిక అమలు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ధనిక వర్గం ఏర్పడిందని విమర్శకులు భావిస్తారు.)

133. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఎవరు? జ. మమతా బెనర్జీ

134. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ లో అధికారంలో ఉన్న పార్టీ ఏది? జ. తృణమూల్ కాంగ్రెస్ (TMC)

135. ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది?

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం - 1989 -1990

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం - 1991 – 1996

నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వం - 1998 – 2004

యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వం - 2004 – 2014

జవాబు:- సరికాని జత:- యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం - 1991 – 1996

(సరియైనది:- యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం - 1996 – 1998

136. ప్రభుత్వ ఉద్యోగాలలోనూ, విద్యా సదుపాయాల్లోనూ ఇతర వెనుకబడిన తరగతులకు (ఒబిసిలకు) రిజర్వేషన్లు ఉండాలని సిఫారసు చేసిన కమీషన్ ఏది? జ. మండల్ కమీషన్

137. మండల్ కమీషన్ సిఫారసును అమలు చేసిన ప్రభుత్వం ఏది? జ. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం

138. మండల్ కమీషన్ ఒబిసిలకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎంత శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేసింది? జ. 27%

139. మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేసిన ప్రధానమంత్రి ఎవరు? జ. వి పి సింగ్

140. 73వ, 74 వ రాజ్యాంగ సవరణలను ఎప్పుడు చేసారు? జ. 1992 లో

141. 73వ, 74 వ రాజ్యాంగ సవరణల సమయంలో ప్రధానమంత్రి ఎవరు? జ. పి వి నరసింహారావు

142. పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ గుర్తింపు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా లభించింది? జ. 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా

143. మున్సిపాలిటీలకు రాజ్యాంగ గుర్తింపు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా లభించింది? జ. 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా

144. 73 వ రాజ్యాంగ సవరణ ఎప్పటి నుండి అమలు లోకి వచ్చింది? జ. 24 ఏప్రిల్ 1993 నుండి

145. 74 వ రాజ్యాంగ సవరణ ఎప్పటి నుండి అమలు లోకి వచ్చింది? జ. 1 జూన్ 1993 నుండి

146. ఈ క్రిందివాటిలో 73వ, 74 వ రాజ్యాంగ సవరణలకు సంబంధించి ఏది సరియైనది కాదు?

స్త్రీలకు 1/3 వ వంతు స్థానాలు కేటాయించారు; SC లకు కొన్ని స్థానాలను రిజర్వ్ చేసారు;

దేశ వ్యాప్తంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు ఒకే విధమైన అధికారాలు ఇచ్చారు; ST లకు కొన్ని స్థానాలను రిజర్వ్ చేసారు;
జవాబు:- సరికానిది ;- దేశ వ్యాప్తంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు ఒకే విధమైన అధికారాలు ఇచ్చారు;
(వివరణ:- రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను గౌరవిస్తూ స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వాలకు ఉండే విధులు, అధికారాలను రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వదలిపెట్టారు. అందువలన దేశ వ్యాప్తంగా పని చేసే స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వాల అధికారాలలో తేడాలుంటాయి)

147. BSP ని విస్తరించండి. జ. బహుజన్ సమాజ్ పార్టీ

148. 1984 లోక్ సభ ఎన్నికలలో బిజెపి కి ఎన్ని సీట్లు వచ్చాయి? జ. 2

149. 1990 లలో సోమనాథ్ నుండి అయోధ్య వరకూ రథయాత్ర చేసిన బిజెపి నాయకుడెవరు? జ. ఎల్ కె అద్వానీ

150. రథయాత్ర చేస్తున్న ఎల్ కె అద్వానీని ఏ రాష్ట్రంలో అరెస్టు చేసారు? జ. బీహార్ లో

151. వి పి సింగ్ ప్రభుత్వానికి బి జె పి ఎందుకు మద్దతు ఉపసంహరించుకొంది? జ. ఎల్ కె అద్వానీ ని అరెస్టు చేసారని

152. LTTE ని విస్తరించండి. జ. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (Liberation Tigers of Tamil Elam)

153. 1991 లోక్ సభ ఎన్నికలలో బిజెపి కి ఎన్ని సీట్లు వచ్చాయి? జ. 120

154. IMF ను విస్తరించండి. జ. అంతర్జాతీయ ద్రవ్య నిధి (International Monetary Fund)

155. సరళీకృత ఆర్థిక విధానంలో ఈ క్రింది వాటిలో ఏది సరియైనది కాదు?
ప్రభుత్వ ఖర్చును తీవ్రంగా తగ్గించుకోవడం; దిగుమతుల మీద పన్నులను తగ్గించడం;
విదేశీ పెట్టుబడులపై పరిమితులను పెంచడం; ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం
జవాబు:- విదేశీ పెట్టుబడులపై పరిమితులను పెంచడం (వివరణ:- విదేశీ పెట్టుబడులపై పరిమితులను తగ్గించడం)

156. మన దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు ఎప్పటి నుండి అమలులో కి వచ్చాయి? జ. 1991 నుండి.

157. మన దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను అమలులో కి తెచ్చిన ప్రధానమంత్రి ఎవరు? జ. పి వి నరసింహారావు

158. ఈ క్రిందివాటిలో సరళీకృత ఆర్థిక విధానాల ఫలితం కానిదేది?
విదేశీ కంపెనీలు అనేకం స్థాపించబడ్డాయి; ప్రభుత్వం సబ్సిడీలలో కోత విధించింది;
విదేశీ సరుకులు చౌకగా లభించాయి; ఉత్పత్తి, వ్యాపార రంగాలలో పోటీ తగ్గింది.
జవాబు:- ఉత్పత్తి, వ్యాపార రంగాలలో పోటీ తగ్గింది. (వివరణ:- ఉత్పత్తి, వ్యాపార రంగాలలో పోటీ పెరిగింది.)

159. ఈ క్రిందివారిని వారు ప్రధానమంత్రిగా పనిచేసిన కాలాన్ని బట్టి కాలక్రమంలో అమర్చండి.
హెచ్. డి. దేవెగౌడ; పి వి నరసింహారావు; వి పి సింగ్; రాజీవ్ గాంధీ
జవాబు:- రాజీవ్ గాంధీ; వి పి సింగ్; పి వి నరసింహారావు; హెచ్. డి. దేవెగౌడ

160. ఈ క్రింది ప్రధానమంత్రులలో బిజెపి ప్రధానమంత్రి ఎవరు?
హెచ్. డి. దేవెగౌడ; ఎ.బి. వాజ్ పేయి; పి వి నరసింహారావు; వి పి సింగ్; జ. ఎ.బి. వాజ్ పేయి

161. ఈ క్రిందివాటిలో ఏది పి వి నరసింహారావు విషయంలో తప్పుగా ఉన్నది?
73, 74 రాజ్యాంగ సవరణలు చేసారు; అద్వానీ అరెస్టు సమయంలో ఇతను ప్రధానమంత్రి;
అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి అప్పులు తెచ్చారు; సరళీకృత ఆర్థిక విధానాలను అమలులో పెట్టారు.
జవాబు:- అద్వానీ అరెస్టు సమయంలో ఇతను ప్రధానమంత్రి
(సరియనైది - అద్వానీ అరెస్టు సమయంలో వి పి సింగ్ ప్రధానమంత్రి)

162. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశానికి అప్పు ఇస్తూ కొన్ని తీవ్రమైన షరతులను విధించింది. ఈ షరతులను ఏమంటారు?
జ. వ్యవస్థాగత మార్పుల కార్యక్రమం అంటారు.

163. ఈ క్రిందివాటిలో ఏది సంకీర్ణ ప్రభుత్వం?
ఇందిరాగాంధీ ప్రభుత్వం; మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం; రాజీవ్ గాంధీ ప్రభుత్వం; వి.పి. సింగ్ ప్రభుత్వం.
జవాబు:- వి.పి. సింగ్ ప్రభుత్వం

# 20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం

1. రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావానికి సంబంధించి ఈ క్రింది వాటిలో భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి.

యు.యస్. యస్.ఆర్; యుగోస్లావియా; అమెరికా; పోలాండ్.

జవాబు"- అమెరికా ( రెండవ ప్రపంచ యుద్ధం వల్ల అమెరికా కి జరిగిన నష్టం తక్కువ. మిగిలిన దేశాలు బాగా నష్టపోయాయి)

2. "యుద్ధం వలన మనం ప్రపంచంలో కెల్లా శక్తివంతమైన దేశంగా అవిర్భవించాం – చరిత్ర మొత్తంలోనే ఇంతటి శక్తిమంత దేశం మరొకటి లేదు" ఈ మాటలు ఎవరు అన్నారు? జ. అమెరికా అధ్యక్షుడు "హారీ ట్రమన్"

3. రెండవ ప్రపంచ యుద్ధం వల్ల అమెరికా కు జరిగిన నష్టం తక్కువ. ఎందుకు? జ. అమెరికా భూభాగం మీద యుద్ధం జరగలేదు

4. ఈ క్రిందివానిలో రెండవ ప్రపంచ యుద్ధానికి సంబంధించి సరికాని వాక్యము ఏది?

తీవ్రంగా నష్టపోయినవి ఐరోపా దేశాలు;

అమెరికా పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి;

వలసపాలక శక్తులు తమ వలస పాలనను ఇక సమర్థించుకోలేకపోయాయి;

వలస వ్యతిరేక పోరాటాలకు రష్యా పెద్ద దిక్కుగా అవతరించింది.

జవాబు:- అమెరికా పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి.

5. యుద్ధ వినాశనానికి గురయిన దేశాలు తమ ఆర్థికస్థితిని పునఃనిర్మించుకుంటున్నన్న క్రమంలో ప్రపంచం చూసిన కొత్త ప్రక్రియలలో గుర్తించదగినది ఏది?

సామ్రాజ్యవాదం; నియంతృత్వం; ఐక్యరాజ్యసమితి స్థాపన; వలస పాలన జ.. ఐక్యరాజ్యసమితి స్థాపన

6. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

నానాజాతిసమితి : 58 : : ఐక్యరాజ్యసమితి : ?

జవాబు:- 193 ( నానాజాతి సమితి లోని సభ్యదేశాలు గరిష్టంగా 58 ఉండేవి. ఐక్యరాజ్యసమితి లో ప్రస్తుతం గరిష్టంగా 193 దేశాలు ఉన్నాయి.)

7. ఐక్యరాజ్యసమితి ఎప్పుడు ఏర్పడింది? జ. 1945 అక్టోబరు 24 న

8. ఐక్యరాజ్యసమితి ఏర్పడినపుడు అందులో ఎన్ని సభ్య దేశాలు ఉండేవి? జ. 54

9. ఈ క్రిందివాటిలో ఏది ఐక్యరాజ్యసమితి యొక్క ఆశయం కాదు?

శాంతిని నెలకొల్పడం: మానవహక్కులను కాపాడడం;

పేదరికం నిర్మూలన; తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం జ. తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం

10. ఐక్యరాజ్యసమితికి సంబంధించి ఈ క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి?

సర్వ సభ్య సభ; భద్రతా మండలి; ప్రపంచ ఆరోగ్య సంస్థ; ఆర్థిక, సాంఘిక మండలి

జవాబు:- ప్రపంచ ఆరోగ్య సంస్థ. (మిగిలిన మూడు ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన అంగాలు)

11. ఈ క్రిందివాటిలో సరికాని జతనుగుర్తించి రాయండి.

అంతర్జాతీయ న్యాయస్థానం - హేగ్

ప్రపంచ ఆరోగ్య సంస్థ - వార్సా

ఐక్యరాజ్య బాలల అత్యవసర నిధి - న్యూయార్క్

ఐక్యరాజ్యసమితి విద్య, విజ్ఞాన శాస్త్ర, సాంస్కృతిక సంస్థ - పారిస్

జవాబు:- సరికాని జత - ప్రపంచ ఆరోగ్య సంస్థ – వార్సా ( సరియైనది ప్రపంచ ఆరోగ్య సంస్థ – జెనీవా)

12. ప్రస్తుత ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఎవరు? జ. ఆంటోనియో గుటెరస్

13. భద్రతా సమితి తీసుకున్న నిర్ణయాలను దాని శాశ్వత సభ్య దేశాలలోని ఏ దేశానికైనా తిరస్కరించే అధికారం ఉంది. ఈ అధికారాన్ని ఏమంటారు? జ. వీటో

14. వీటో అధికారం ఈ దేశాలకు ఉంది?

భద్రతా మండలి లోని అన్ని సభ్యదేశాలకు; భద్రతా మండలి లోని శాశ్వత సభ్యదేశాలకు;

భద్రతా మండలి లోని తాత్కాలిక సభ్యదేశాలకు; ఐక్యరాజ్యసమితిలోని అన్ని సభ్యదేశాలకు

జవాబు:- భద్రతా మండలి లోని శాశ్వత సభ్యదేశాలకు

15. భద్రతా సమితికి సంబంధించి ఈ క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

అమెరికా; కెనడా : ఫ్రాన్స్; బ్రిటన్

జవాబు:- కెనడా (కెనడా తప్పించి మిగిలిన మూడు దేశాలు భద్రతా సమితి లో శాశ్వత సభ్యదేశాలు)

16. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

మొదటి ప్రపంచ యుద్ధం : నానాజాతిసమితి : : రెండవ ప్రపంచ యుద్ధం : ? జ. ఐక్యరాజ్యసమితి

17. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

నానాజాతిసమితి : రెండవ ప్రపంచ యుద్ధం : : ఐక్యరాజ్యసమితి : ?

జవాబు:- ప్రచ్ఛన్న యుద్ధం (వివరణ:- నానాజాతి సమితి ఏర్పడినప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధం వచ్చింది. ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పటికీ ప్రచ్ఛన్న యుద్ధం వచ్చింది)

18. యుద్ధం జరుగకుండా మాటలు, ప్రచారం ద్వారా యుద్ధం చేసే వాతావరణం .........

ప్రచ్ఛన్న యుద్ధం; ప్రత్యక్ష యుద్ధం; పౌర యుద్ధం; అణ్వస్త్ర యుద్ధం జ. ప్రచ్ఛన్న యుద్ధం

19. ప్రచ్ఛన్న యుద్ధ సమయానికి సంబంధించి ఈ క్రిందివాటిలో రష్యా కు సరిపోనిది ఏది?

సమానత్వం; పలుపార్టీల ప్రజాస్వామ్యం; ప్రభుత్వ నియంత్రిత అభివృద్ధి; పంచ వర్ష ప్రణాళికలు

జవాబు: పలుపార్టీల ప్రజాస్వామ్యం

20. ప్రచ్ఛన్న యుద్ధ కాలానికి సంబంధించి మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

యు.ఎస్. ఎస్. ఆర్. : పోలాండ్ : : అమెరికా : ?

జవాబు: బ్రిటన్ (అమెరికా శిబిరం లో చేరిన ఏ దేశం పేరు రాసినా సరియైన జవాబు అవుతుంది.)

21. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత 45 సంవత్సరాల పాటు ఈ రెండు శిబిరాల మధ్య ఒక వింత యుద్ధం జరిగింది. దీంట్లో ముఖ్యమైన పోటీదారులు ఒకదానిపై ఒకటి భౌతిక దాడులకు దిగలేదు, ఒకదానితో ఒకటి నేరుగా యుద్ధంలోకి దిగలేదు. ఇందులో పేర్కొన్న ముఖ్యమైన పోటీదారులు ఎవరు?

జ. యు.ఎస్. ఎస్. ఆర్. ; అమెరికా

22. ప్రచ్ఛన్న యుద్ధం గురించి కింద ఉన్న వ్యాఖ్యానాలలో ఏది సరియైనది కాదు?

అమెరికా, యు ఎస్ ఎస్ ఆర్ ల మధ్య విరోధం; అమెరికా, యు యస్ యస్ ఆర్ లు ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొనటం; ఆయుధ పోటీకి కారణం అవ్వటం; రెండు అగ్రరాజ్యాల మధ్య సైద్ధాంతిక పోరు

జవాబు:- అమెరికా, యు యస్ యస్ ఆర్ లు ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొనటం;

23. ప్రచ్ఛన్న యుద్ధం అనగా .........

సాంప్రదాయ యుద్ధం; అణుయుద్ధం; మాటలు, ప్రచారం ద్వారా యుద్ధం; అంతరిక్ష యుద్ధం

జవాబు:- మాటలు, ప్రచారం ద్వారా యుద్ధం.

24. వలస పాలనకు సంబంధించి మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

బెల్జియం : కాంగో : : పోర్చుగల్ : ?

జవాబు: అంగోలా (బెల్జియం, కాంగో ని పాలించింది. పోర్చుగల్, అంగోలా ని పాలించింది)

25. కాంగో కి ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1960 లో

26. అంగోలా కి ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1975 లో

27. అమెరికా గూడచారి సంస్థ ఏది? జ. సిఐఏ (సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజెన్సీ)

28. 1961 లో చంపివేయబడ్డ కాంగో కి చెందిన కమ్యూనిస్ట్ నాయకుడు ఎవరు? జ. పాట్రిస్ లుముంబా

29. పాట్రిస్ లుముంబా హత్య లో ఎవరిపాత్ర ఉందని అంటారు? జ. సిఐఏ (సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజెన్సీ)

30. అంగోలా లో కమ్యూనిస్టులు అధికారాన్ని చేజిక్కించుకోవడానికి సహాయం చేసిన లాటిన్ అమెరికా దేశమేది? జ. క్యూబా

31. లాటిన్ అమెరికా లో అమెరికా మద్దతు ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవానికి నాయకత్వం వహించిన నాయకుడెవరు?

జ. ఫిడెల్ కాస్ట్రో లేదా చేగువేరా (వీళ్ళిద్దరి లో ఎవరిపేరు రాసినా సరియైన జవాబే అవుతుంది)

32. సోషలిస్టుల నాయకత్వంలో ఎన్నికైన ప్రభుత్వాలను కూడా అమెరికా మద్దతు తో ఆ దేశాల సైన్యాధిపతులు పడదోశారు. ఒక పడదోయబడ్డ ప్రభుత్వాన్ని ఉదహరించండి. జ. చిలీ లో ఎస్. అల్లెండీ ప్రభుత్వం
33. ఆఫ్ఘనిస్తాన్ పై రష్యా ఎప్పుడు దాడి చేసింది? జ. 1971 లో
34. ఆఫ్ఘనిస్తాన్ నుంచి రష్యా తన సైన్యాలను ఎప్పుడు ఉపసంహరించుకొంది? జ. 1985 లో
35. తాలిబన్లు ఎవరు? జ. ఆఫ్ఘనిస్తాన్ లోని మతతీవ్రవాదులు
36. నాటో (NATO) ని విస్తరించండి జ. ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (**N**orth **A**tlantic **T**reaty **O**rganisation)
37. సీటో (SEATO) ని విస్తరించండి జ. ఆగ్నేయ ఆసియా ఒప్పంద వ్యవస్థ (**S**outh **E**ast **A**sian **T**reaty **O**rganisation)
38. సెంటో (CENTO) ని విస్తరించండి జ. మధ్య ఒప్పంద వ్యవస్థ (**CEN**tral **T**reaty **O**rganisation)
39. ఈ క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి?

NATO; Warsaw Pact; SEATO; CENTO

జవాబు:- Warsaw Pact (వార్సా ఒప్పందం కమ్యునిస్టులు కుదుర్చుకున్నది. మిగిలిన మూడూ అమెరికా కుదుర్చుకున్న ఒప్పందాలు)

40. ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (**N**orth **A**tlantic **T**reaty **O**rganisation) ని ఎప్పుడు స్థాపించబడింది? జ. 1949 లో
41. వార్సా ఒప్పందం ఎప్పుడు కుదిరింది? జ. 1955 లో
42. NATO లో 1949 లో ఈ క్రింది దేశాలలో ఏది సభ్య దేశం కాదు?

బ్రిటన్; పోర్చుగల్; టర్కీ; ఇటలీ జ. టర్కీ (టర్కీ 1952 లో నాటో లో చేరింది)

43. రష్యా ప్రయోగించిన మొదటి ఉపగ్రహం ఏది? జ. స్పుట్నిక్
44. అంతరిక్షంలోకి రష్యా పంపించిన మొదటి వ్యక్తి ఎవరు? జ. యూరి గగారిన్
45. చంద్రమండలం మీద 1969 లో అడుగు పెట్టిన మొదటి వ్యక్తి ఎవరు? జ. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్
46. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్, మరో ఇద్దరు కలిసి చంద్రమండలానికి ఏ అంతరిక్ష నౌక లో ప్రయాణించారు ? జ. అపోలో 11
47. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ ఏ దేశానికి చెందిన వ్యక్తి? జ. అమెరికా
48. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ : చంద్రుడు : : యూరి గగారిన్ : ? జ. అంతరిక్షం

49. తప్పుగా జతపరిచిన దానిని గుర్తించి రాయండి.

శాశ్వత సభ్య దేశాలు - ప్రతిషేధిత అధికారం (వీటో పవర్)
వార్సా సంధి - రష్యా
కాంగో స్వాతంత్ర్యం - హోచిమిన్
నెహ్రూ - అలీనోద్యమం

జవాబు:- కాంగో స్వాతంత్ర్యం - హోచిమిన్ (సరియైనది : వియత్నాం స్వాతంత్ర్యం – హోచిమిన్)

50. వలసపాలన నుంచి విముక్తిపొందిన ఆసియా-ఆఫ్రికా దేశాలు మొదటి సారిగా ఎక్కడ సమావేశమయ్యాయి?

జ. ఇండోనేషియాలోని బాండుంగ్ లో

51. బాండుంగ్ సమావేశం ఎప్పుడు జరిగింది? జ. 1955 లో
52. బాండుంగ్ సమావేశానికి ఆసియా-ఆఫ్రికా దేశాలు ఎన్ని హాజరయ్యాయి? జ. 29
53. 1955 బాండుంగ్ సమావేశం ఏ సంస్థ ఏర్పడడానికి దారితీసింది?

అలీన దేశాల కూటమి; పాలస్తీనా విముక్తి సంఘం; ఐక్యరాజ్యసమితి; ప్రపచ బ్యాంకు

జవాబు:- అలీన దేశాల కూటమి

54. మూడవ ప్రపంచ దేశాల కూటమి ............

వార్సా; నాటో (NATO); సీటో (SEATO); నామ్ (NAM) జ. నామ్ (NAM – Non Aligned Movement)

55. ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది?

భారతదేశం - పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

ఈజిప్టు - గమల్ అబ్దుల్ నాసర్

ఘనా - కెన్ సారో వివా

అమెరికా - హారీ ట్రుమన్

జవాబ్:- సరికాని జత : ఘనా - కెన్ సారో వివా (సరియైనది ఘనా - క్వామె ఎన్ కృమా)

56. అలీనోద్యమం కి సంబంధించిన సమాచారాన్ని పూరించండి

మొదటి సమావేశం - 1961

1961 లో సభ్య దేశాలు - 25

2012 నాటికి సభ్య దేశాలు - ? జ. 120

57. అలీనోద్యమం మొదటి సామావేశం ఎక్కడ జరిగింది? జ. యుగోస్లావియా లోని బెల్ గ్రేడ్ లో

58. అలీనోద్యమ లక్ష్యం కానిది

ఏదైనా ఒక శక్తివంతమైన కూటమిలో చేరి ప్రయోజనం పొందటం; సభ్యదేశాల మధ్య సహకారమును పెంపొందించటం; ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించటం; అగ్రదేశాల మధ్య సమదూరం పాటించడం

జవాబు:- ఏదైనా ఒక శక్తివంతమైన కూటమిలో చేరి ప్రయోజనం పొందటం

59. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

బెల్ గ్రేడ్ : అలీనోద్యమ మొదటి సమావేశం : : బాండుంగ్ : ? జ. ఆసియా-ఆఫ్రికా దేశాల మొదటి సమావేశం

60. పశ్చిమ ఆసియా లేదా మధ్య ప్రాచ్యం అని దేనిని అంటారు? జ. యూరపు, ఆసియా మధ్య ప్రాంతాన్ని

61. అరబ్బులు, యూదుల మధ్య ఏర్పడిన ఘర్షణలను ఏమంటారు? జ. పశ్చిమ ఆసియా సంక్షోభం

62. పశ్చిమ ఆసియా సంక్షోభం వీరికి సంబంధించినది

అరబ్బులు-చైనీయులు అరబ్బులు-క్రైస్తవులు అరబ్బులు-యూదులు అరబ్బులు-హిందువులు

జవాబు:- అరబ్బులు-యూదులు

63. యూదులు పాలస్తీనాను ఏవిధంగా పరిగణిస్తారు? జ. వాగ్దత్త భూమి గా

64. తమకు ప్రతేక దేశం నిర్మించుకోవడానికి యూదులు చేపట్టిన ఉద్యమం పేరేమిటి? జ. జియానిస్ట్ ఉద్యమం

65. జియానిస్ట్ ఉద్యమం దీని కోసం పిలుపునిచ్చింది.

యూదులను ఏకం చేయడం; క్రైస్తవులపై దాడులు చేయడం;

యూదులను దోచుకోవడం; ఆత్మాహుతి బృందాలు జ. యూదులను ఏకం చేయడం

66. ఈ క్రిందివాటిలో "జియానిస్ట్ ఉద్యమ" లక్ష్యం ఏమిటి?

అరబ్బులకు ప్రత్యేక దేశం ఏర్పాటు; చమురు నిల్వలు పొందుట;

యూదులకు ప్రతేక దేశం ఏర్పాటు; ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ మత విస్తరణ

జవాబు:- యూదులకు ప్రతేక దేశం ఏర్పాటు

67. ఈ క్రిందివాటిలో యూదులు చేపట్టిన జియానిస్ట్ ఉద్యమం ఉద్దేశం ఏమిటి?

చమురు నిల్వల కోసం; ఇజ్రాయిల్ స్వాతంత్ర్యం కోసం;

పాలస్తీనా తిరిగి పొందడం కోసం; ఇజ్రాయిల్ నుండి పాలస్తీనాను వేరు చేయడం

జవాబు:- పాలస్తీనా తిరిగి పొందడం కోసం

68. రెండవ ప్రపంచ యుద్ధం కి ముందు పాలస్తీనా ఏ దేశం ఆధీనంలో ఉండేది? జ. బ్రిటన్

69. అరబ్బులు, యూదుల మధ్య ఘర్షణలకు కారణమైన ప్రాంతం ఏది? జ. పాలస్తీనా ప్రాంతం

70. యూదుల కోసం ఏర్పడిన దేశం ఏది? జ. ఇజ్రాయిల్

71. సూయజ్ కాలువను జాతీయం చేసిన ఈజిప్టు అధ్యక్షుడు ఎవరు? జ. గమల్ అబ్దుల్ నాసర్

72. ఆస్వాన్ ఆనకట్ట ఏ దేశం లో ఉంది? జ. ఈజిప్టు

73. ఆస్వాన్ ఆనకట్ట ఏ నది మీద కట్టారు? జ. నైలు నది

74. మధ్యధరా సముద్రాన్ని, ఎర్ర సముద్రాన్ని కలిలేది ఏది? జ. సూయజ్ కాలువ

75. పి ఎల్ ఒ ను విస్తరించండి. జ. పాలస్తీనా విముక్తి సంఘం (Palestinian Liberation Organisat

76. పాలస్తీనా విముక్తి సంఘం ప్రధాన ఉద్దేశం

కోల్పోయిన భూమిని శాంతియుతంగా తిరిగి పొందడం; కోల్పోయిన భూమిని హింస ద్వారా తిరిగి పొందడం;

జుడాయిజాన్ని విస్తరింప చేయటం; క్రైస్తవ మతాన్ని విస్తరింప చేయటం

జవాబు:- కోల్పోయిన భూమిని శాంతియుతంగా తిరిగి పొందడం

77. 1964 లో పాలస్తీనా విముక్తి సంఘం ఎక్కడ ఆవిర్భవించింది? జ. జోర్డాన్ లో

78. ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా ఉగ్రవాద చర్యలకు పాలడిన పి. ఎల్. ఓ. నాయకుడెవరు? జ యాసర్ అరాఫత్

79. యాసర్ అరాఫత్ ఎప్పుడు మరణించాడు? జ. 2004 లో

80. పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి అంతిమంగా యాసర్ అరాఫత్ ఈ క్రింది వాటిలో చేయనిది ఏది?

ఉగ్రవాదాన్ని విడిచిపెట్టాడు; పాలస్తీనా విముక్తి సంఘాన్ని రద్దు చేసాడు.

ఇజ్రాయిల్ ను గుర్తించాడు; పాలస్తీనియన్ల స్వయంపాలనకు ఒప్పందాలు కుదుర్చుకున్నాడు;

జవాబు:- పాలస్తీనా విముక్తి సంఘాన్ని రద్దు చేసాడు.

81. ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసినప్పటికీ ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి ఇవ్వటానికి ఇజ్రాయిల్ నిరాకరించింది, అయితే యుద్ధ విరమణకు మాత్రం అంగీకరించింది. ఈ ఆక్రమిత ప్రాంతాలు బఫర్ ప్రాంతంగా పనిచేస్తుందని ఇజ్రాయిల్ బావించింది.

పై పేరాలో ఉన్న "ఆక్రమిత ప్రాంతాలు" లోకి ఈ క్రింది వాటిలో ఏది రాదు?

గాజా; హెబ్రాన్; గోలాన్ హైట్స్; వెస్ట్ బ్యాంక్ జ. హెబ్రాన్

82. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించి రాయండి.

1956 - ఈజిప్టు పై ఇజ్రాయిల్ దాడి

1964 - పాలస్తీనా విముక్తి సంఘం ఏర్పాటు

1976 - మ్యూనిచ్ ఒలింపిక్స్

2004 - యాసర్ అరాఫత్ మరణం

జవాబు:- సరికాని జత: 1976 - మ్యూనిచ్ ఒలింపిక్స్ ( సరియైనది : 1972 - మ్యూనిచ్ ఒలింపిక్స్)

83. 1967 లో అరబ్బులు, ఇజ్రాయిల్ మధ్య జరిగిన యుద్ధం లో ఈ క్రింది వాటిలో ఏది ఫలితం కాదు?

ఈజిప్టు వాయుదళం విధ్వంసం అయింది; అరబ్బుల ఉద్యమం మరింత బలపడింది;

గాజా, గోలాన్ హైట్స్, వెస్ట్ బ్యాంక్ లను ఇజ్రాయిల్ ఆక్రమించింది; ఐక్యరాజ్యసమితి జోక్యం వలన యుద్ధం ఆగింది.

జవాబు:- అరబ్బుల ఉద్యమం మరింత ఊపందుకుంది;

(సరియైనది ఏమంటే అరబ్బుల ఉద్యమం కుంటుపడింది)

84. అరాఫత్, ఇజ్రాయిల్ మధ్య జరిగిన ఒప్పందం లో ఈ క్రింది వాటిలో ఏది లేదు?

పాలస్తీనియన్ల స్వయం పాలనకు ఒప్పందం కుదిరింది;

పాలస్తీనా ఇజ్రాయిల్ కు నష్టపరిహారం చెల్లించడానికి ఒప్పందం కుదిరింది.

వెస్ట్ బ్యాంక్ నుంచి ఇజ్రాయిల్ తన సైన్యాన్ని ఉపసంహరించుకొంది;

పాలస్తీనాలోని అరబ్ వాసులకు ఓటుహక్కు ఇవ్వటానికి ఇజ్రాయిల్ అంగీకరించింది;

జవాబు:- పాలస్తీనా ఇజ్రాయిల్ కు నష్టపరిహారం చెల్లించడానికి ఒప్పందం కుదిరింది.

85. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా వ్యతిరేక భావాలూ వ్యాప్తి చెందడానికి ఈ క్రిందివాటిలో ఏది కారణం కాదు?

ఇజ్రాయిల్ కు అమెరికా మద్దతు ఇవ్వడం; గల్ఫ్ ప్రాంతంలో అప్రజాస్వామిక ప్రభుత్వాలకు మద్దతు ఇవ్వడం;

అరబ్బు జాతీయతవాదానికి మద్దతు ఇవ్వడం; చమురు వనరులపై అమెరికా ఆధిపత్యాన్ని కలిగి ఉండడం.

జవాబు:- అరబ్బు జాతీయతవాదానికి మద్దతు ఇవ్వడం;

86. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

ఇరాక్ : సద్దాం హుస్సేన్ : : లిబియా : ? జ. మువమ్మర్ గడాఫీ

87. 1968 లో సద్దాం హుస్సేన్ ఏ నినాదాలతో అధికారం లోకి వచ్చాడు? జ. జాతీయతావాదం, సోషలిజం

88. 1969 లో లిబియాలో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎవరు? జ. మువమ్మర్ గడాఫీ

89. 1979 లో ఇరాన్ లో విప్లవం సంభవించే నాటికి ఉన్న రాచరిక ప్రభుత్వానికి ఏ దేశ మద్దతు ఉండేది? జ. అమెరికా

90. 1979 లో విప్లవం వచ్చి మతపరమైన ప్రభుత్వం ఏర్పడిన దేశం ఏది?

ఇరాక్; లిబియా; ఇరాన్; ఆఫ్ఘనిస్తాన్ జ. ఇరాన్

91. 1979 లో ఇరాన్ లో వచ్చిన విప్లవం వలన ఏ రకమైన ప్రభుత్వం రద్దు అయింది? జ. రాచరిక ప్రభుత్వం (పాలన)

92. 1979 లో ఇరాన్ లో విప్లవం రావడానికి మతపరమైన కారణమేమిటి?

జ. అమెరికా పట్ల వ్యతిరేకత మతపరమైనది గా మారడం వలన

93. అరబ్బు ఉగ్రవాదులు ప్రపంచ వాణిజ్య కేంద్రం పై ఎప్పుడు దాడి చేసారు? జ. 11, సెప్టెంబర్ 2001 న

94. 11, సెప్టెంబర్ 2001 న ప్రపంచ వాణిజ్య కేంద్రం పై దాడి చేసిన ఉగ్రవాద సంస్థ ఏది? జ. అల్ ఖైదా

95. ప్రపంచ వాణిజ్య కేంద్రం పై దాడి చేసిన ఉగ్రవాద సంస్థ అల్ ఖైదా నాయకుడెవరు? జ. ఒసామా బిన్ లాడెన్

96. ప్రపంచ వాణిజ్య కేంద్రం ఎక్కడ ఉంది? జ. అమెరికాలోని న్యూయార్క్ లో

97. యు. ఎస్. ఎస్. ఆర్. లో గ్లాస్ నోస్త్, పెరిస్త్రోయికా లను ఎవరు ప్రవేశపెట్టారు? జ. మిహాయిల్ గోర్బచేవ్

98. మిహాయిల్ గోర్బచేవ్ తో సంబంధం లేనిది ఏది?

అణు పరీక్షల నిషేధం; ఉదారవాదం: ఆర్థిక వ్యవస్థ లో సంస్కరణలు; ఛాందసవాద కమ్యూనిస్టు

జవాబు:- ఛాందసవాద కమ్యూనిస్టు

99. మిహాయిల్ గోర్బచేవ్ ప్రవేశ పెట్టిన సంస్కరణలను ఏమంటారు? జ. పెరిస్త్రోయికా, గ్లాస్ నోస్త్

100. పశిమ జర్మనీ నుండి తూర్పుజర్మనీ ని వేరు చేసేది ఏది? జ. బెర్లిన్ గోడ

101. బెర్లిన్ గోడ ను ఎప్పుడు కూల్చివేసారు? జ. 9, నవంబర్ 1989 న

102. యు.ఎస్.ఎస్.ఆర్. లో గోర్బచేవ్ కి వ్యతిరకంగా చెలరేగిన తిరుగుబాటును అడ్డుకున్న నాయకుడెవరు? జ. బోరిస్ ఎల్సిన్

103. ఈ క్రిందివాటిలో సరి కాని జత ఏది?

యాసర్ అరాఫత్ - పాలస్తీనా విముక్తి సంఘం అధ్యక్షుడు

గోర్బచేవ్ - యు.ఎస్.ఎస్.ఆర్. చివరి అధ్యక్షుడు

బోరిస్ ఎల్సిన్ - గోర్బచేవ్ కి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన నాయకుడు

చైనా గణతంత్రం - చియాంగ్ కై షేక్

జవాబు:- సరికాని జత - బోరిస్ ఎల్సిన్ - గోర్బచేవ్ కి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన నాయకుడు

(సరియైనది బోరిస్ ఎల్సిన్ - గోర్బచేవ్ కి వ్యతిరేకంగా చేసిన తిరుగుబాటు అణిచివేసిన నాయకుడు)

104. యు.ఎస్.ఎస్.ఆర్. ఎప్పుడు రద్దు అయింది? జ. 1991 లో

105. యు.ఎస్.ఎస్.ఆర్. ఎన్ని దేశాలుగా విడిపోయింది? జ. 15

106. పంచశీల సూత్రాలను రచించింది ఎవరు? జ. జవహర్ లాల్ నెహ్రూ

107. ఈ క్రిందివాటిలో ఏది పంచశీల సూత్రాలలోనిది కాదు?

శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహించటం; ఒకరి సర్వసత్తాకతను, భౌగోళిక సమగ్రతను మరొకరు గౌరవించడం; ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం; వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం

జవాబు:- ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం;

108. చైనా ప్రజల గణతంత్ర రాజ్యం లేదా చైనా కమ్యూనిస్ట్ గణతంత్ర రాజ్యం ఎప్పుడు ఏర్పడింది? జ. 1949 లో

109. చైనా కమ్యూనిస్ట్ గణతంత్ర రాజ్యం ఏర్పడటానికి ముందు చైనాకి అధ్యక్షుడు ఎవరు? జ. చియాంగ్ కై షేక్

110. పంచశీల ఒప్పందంపై చైనా, ఇండియా ఎప్పుడు సంతకాలు చేశాయి? జ. 1954 ఏప్రిల్ 29 న

111. చైనా, ఇండియా ల మధ్య సరిహద్దు రేఖ ఏది? జ. మెక్ మోహన్ రేఖ

112. చైనా ఆధీనంలో ఉన్న జమ్ముకాశ్మీర్ లోని ప్రాంతాన్ని, భారతదేశ ఆధీనంలోని జమ్ముకాశ్మీర్ రాష్ట్రాన్ని విభాజించే రేఖ ఏది?

జ. వాస్తవ నియంత్రణ రేఖ (Line of Actual Control)

113. టిబెట్ ను చైనా ఎప్పుడు ఆక్రమించుకొంది? జ. 1950 లో

114. 1950 కంటే ముందు చైనా, ఇండియాల మధ్య బఫర్ ప్రాంతంగా ఏది ఉండేది? జ. టిబెట్

115. ప్రస్తుతం దలైలామా ఎక్కడ ఉంటున్నారు? జ. భారతదేశం లోని హిమాచల ప్రదేశ్ లో

116. ప్రస్తుతం ఆక్సాయి-చిన్ ప్రాంతం ఏ దేశ ఆధీనంలో ఉంది? జ. చైనా

117. భారత్, చైనా ల మధ్య యుద్ధం ఎప్పుడు జరిగింది? జ. 1962 లో

118. భారత్, చైనా ల మధ్య పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు ఎప్పటి నుండి నెలకొన్నాయి? జ 1976 నుండి

119. ఈ క్రింది వాటిలో ఏది చైనా, భారత్ దేశాల మధ్య వివాదానికి కారణం కాదు?

టిబెటన్లకు భారత్ ఆశ్రయం కల్పించడం; టిబెటన్ల స్వాతంత్ర్య పోరాటానికి ఆయుధాలు సమకూర్చుట;

భారత్, చైనాల మధ్య సరిహద్దు వివాదం;

జ. టిబెటన్ల స్వాతంత్ర్య పోరాటానికి ఆయుధాలు సమకూర్చుట

120. ప్రస్తుతం ఆసియా లో ఏ రెండు దేశాలు బలపడుతున్న శక్తులుగా గుర్తింపబడుతున్నాయి? జ. ఇండియా, చైనా

121. పాకిస్తాన్, భారతదేశం ల మధ్య మొట్టమొదటి యుద్ధం ఎప్పుడు జరిగింది?

జ. 1947 – 1948 మధ్య (22 అక్టోబరు, 1947 నుండి 5, జనవరి 1948 వరకూ)

122. పి.ఓ.కె. ను విస్తరింపుము. జ. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (Pak Occupied Kashmir)

123. పాకిస్తాన్, భారతదేశం ల మధ్య సరిహద్దు రేఖ ఏది? జ. రాడ్ క్లిఫ్ రేఖ

124. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ను, భారతదేశం ఆధీనంలో ఉన్న జమ్ముకాశ్మీర్ రాష్టం లను విడదీసే రేఖ ఏది?

జ. వాస్తవాధీన రేఖ లేదా నియంత్రణ రేఖ (Line of Control)

125. పాకిస్తాన్, భారతదేశం ల మధ్య రెండవసారి యుద్ధం ఎప్పుడు జరిగింది? జ. 1965 లో

126. కింది సమాచారాన్ని పూరించండి

భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం – 1965 లో

భారత ప్రధాన మంత్రి - లాల్ బహదూర్ శాస్త్రి

పాకిస్తాన్ అధ్యక్షుడు - ? జ. ఆయుబ్ ఖాన్

127. 1965 లో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఎవరు? జ. యుథాంట్.

128. 1965 లో భారత్, పాకిస్తాన్ లు యుద్ధాన్ని విరమించేటట్లు ఒప్పించిన ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఎవరు?

జ. యుథాంట్.

129. ఈ క్రింది వాటిలో భిన్నంగా ఉన్నదానిని గుర్తించండి.

లాల్ బహదూర్ శాస్త్రి; యాహ్యాఖాన్; ఆయుబ్ ఖాన్; యుథాంట్

జవాబు:- యాహ్యాఖాన్ (మిగిలిన ముగ్గురూ 1965 భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం తో సంబంధం ఉన్నవారు)

130. 1966 లో భారత్, పాకిస్తాన్ ల మధ్య ఒప్పందం ఎక్కడ జరిగింది? జ. తాష్కెంట్ లో

131. తాష్కెంట్ ఎక్కడ ఉంది? జ. ఉజ్బెకిస్తాన్ లో (తాష్కెంట్ అనేది ఉజ్బెకిస్తాన్ కి రాజధాని)

132. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

పశ్చిమ పాకిస్తాన్ : జుల్ఫికర్ ఆలీ భుట్టో : : తూర్పు పాకిస్తాన్ : ? జ. షేక్ ముజిబుర్ రహ్మాన్

133. మొదటి జత లోని రెండు అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి

జుల్ఫికర్ ఆలీ భుట్టో : పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ : : షేక్ ముజిబుర్ రహ్మాన్ : ? జ. అవామీ లీగ్

134. షేక్ ముజిబుర్ రహ్మాన్ మద్దతు దారులు తూర్పు పాకిస్తాన్ లో చేపట్టిన ఉద్యమం ఏమిటి? జ. ముక్తి బాహిని

135. 1971 లో పాకిస్తాన్, భారత్ ల మధ్య యుద్ధం ఎందుకు వచ్చింది? జ. బంగ్లాదేశ్ ( తూర్పు పాకిస్తాన్ ) విముక్తి కోసం

136. కింది సమాచారాన్ని పూరించండి

భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం – 1971 లో

భారత ప్రధాన మంత్రి - ?

పాకిస్తాన్ అధ్యక్షుడు - జుల్ఫికర్ ఆలీ భుట్టో

యుద్ధానంతర ఒప్పందం - సిమ్లా లో జ. ఇందిరాగాంధీ

137. కార్గిల్ యుద్ధం గురించి ఈ క్రిందివాటిలో ఏది సరియైనది కాదు?

భారత్, చైనా ల మధ్య జరిగింది; 1999 లో జరిగింది;

కార్గిల్ ను తిరిగి భారత్ స్వాధీనం చేసుకుంది; కార్గిల్ జమ్ముకాశ్మీర్ రాష్ట్రం లోని ప్రాంతం.

జవాబు:- భారత్, చైనా ల మధ్య జరిగింది (సరియైనది: భారత్, పాకిస్తాన్ ల మధ్య జరిగింది)

138. బంగ్లాదేశ్ ఎప్పుడు ఏర్పడింది? జ. 1971 లో

139. ఈ క్రింది వాటిలో ఏది భారతదేశం, బంగ్లాదేశ్ ల మధ్య వివాదం కాదు?

నదీజలాల పంపకం; సరిహద్దు ప్రాంతాలు;

సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం; అక్రమ వలసలు. జ. సరిహద్దు ప్రాంతాలు

140. శ్రీలంక కు ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1948 లో

141. స్వాతంత్ర్యం పొందిన కాలం ఆధారంగా ఈ క్రిందివాటిని సరైన కాలక్రమంలో రాయండి.

శ్రీలంక, పాకిస్తాన్, ఇండియా, బంగ్లాదేశ్. జ. పాకిస్తాన్, ఇండియా, శ్రీలంక, బంగ్లాదేశ్

142. భారతదేశం తో యుద్ధం ఆధారంగా ఈ క్రిందివాటిని వర్గీకరించండి.

పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా, శ్రీలంక

జవాబు:- భారతదేశంతో యుద్ధం చేసిన దేశాలు – పాకిస్తాన్, చైనా

భారత దేశంతో యుద్ధం చేయని దేశాలు – బంగ్లాదేశ్, శ్రీలంక

# 21. సమకాలీన సామాజిక ఉద్యమాలు

1. ఈ క్రింది వానిలో సరి కాని జతను గుర్తించండి.

చైనా - ఫ్రెంచి వారి వలస దేశం

ఇండోనేషియా - డచ్ వారి వలస దేశం

నైజీరియా - బ్రిటిష్ వారి వలస దేశం

ఈజిప్టు - బ్రిటిష్ వారి వలస దేశం

జవాబు:- చైనా - ఫ్రెంచి వారి వలస దేశం (సరియైనది:- చైనా - అర్ధ వలస దేశం, అనగా చైనాని ఏ వలస పాలక దేశమూ నేరుగా పరిపాలించలేదు. కాని చైనా చక్రవర్తి కొన్ని విదేశీ శక్తుల చేతిలో కీలుబొమ్మగా ఉండేవాడు)

2. 1960 లలో అమెరికాలో తీవ్రదశకు చేరుకున్న ఉద్యమం ఏది? జ. పౌర హక్కుల ఉద్యమం

3. 1960 లలో అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమ నాయకుడెవరు? జ. డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్

(వివరణ:- "డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్" యొక్క తండ్రి పేరు కూడా మార్టిన్ లూథర్ కింగ్. అందుకని అతని తండ్రి పేరును "మార్టిన్ లూథర్ కింగ్ సీనియర్" గా, ఇతని పేరును "మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్" గా వ్యవహరిస్తారు.)

4. అమెరికా లో ఎవరు, వారి పట్ల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమం చేసారు? జ. ఆఫ్రో-అమెరికన్లు లేదా నల్లజాతి అమెరికన్లు

5. అమెరికా లో ఆఫ్రో-అమెరికన్లు లేదా నల్లజాతి అమెరికన్లు పట్ల వివక్షత ఏ విధంగా ఉండేది?

జ. పాఠశాలల్లో, బస్సులలో, బహిరంగ ప్రదేశాలలో నల్లజాతి వాళ్ళను వేరుగా ఉంచేవారు.

ఉద్యోగాలలో, గృహవసతిలో, ఓటు హక్కులో వాళ్ళ పట్ల వివక్షత ఉండేది.

6. అమెరికా లో ఆఫ్రో-అమెరికన్లు లేదా నల్లజాతి అమెరికన్లు పట్ల ఏ విషయాలలో వివక్షత ఉండేది?

(i) ఉద్యోగాలు; (ii) గృహవసతి; (iii) ఓటుహక్కు

(ఎ) (i) లో మాత్రమే (బి) (i) మరియు (ii) లలో మాత్రమే (సి) (iii) లో మాత్రమే (డి) (i), (ii), (iii) లలో

జవాబు:- (i), (ii), (iii) లలో

7. అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమంలో అనుసరించని విధానం

పెద్దఎత్తున ప్రదర్శనలు, ఊరేగింపులు; పౌర నిరాకరణ; వివక్షతతో కూడిన సేవల బహిష్కరణ; బస్సుల ధ్వంసం

జవాబు:- బస్సుల ధ్వంసం

(వివరణ:- శ్వేత జాతి, నల్లజాతి వాళ్లకి వేరువేరుగా సీట్లు ఉన్న బస్సుల వంటి వాటిని సంవత్సరం పాటు బహిష్కరించారు. అంతేగాని ధ్వంసం చేయలేదు.)

8. అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమంలో భాగంగా చేసిన "పౌరనిరాకరణ" అంటే ఏమిటి?

   జ. వివక్షతతో కూడిన చట్టాలను శాంతియుతంగా ఉల్లంఘించడం.

9. అమెరికాలో "మాంటగోయెరీ" లో నల్లజాతి అమెరికన్లు ఎందుకు బస్సులను బహిష్కరించారు?

   జ. బస్సులలో శ్వేత జాతి వాళ్ళకి, నల్లజాతి వాళ్లకి వేరువేరుగా సీట్లు కేటాయించినందున.

   (వివరణ:- బస్సులలో ముందు 10 సీట్లు తెల్లజాతి వారికి, వెనుక 10 సీట్లు నల్లజాతి వారికి రిజర్వ్ చేయబడ్డాయి. మధ్యలో ఉండే సీట్లలో "ముందు నుంచి 11 వ సీటు" దగ్గర నుంచి తెల్లజాతి వారు కూర్చోవాలి. వెనుక నుంచి అంటే "నల్లజాతి వారికి రిజర్వ్ చేయబడిన సీట్లకు ముందు వరుస " నుంచి నల్లజాతి వారు కూర్చోవాలి. ఏ వరుసలోనూ తెల్లజాతివారు, నల్లజాతివారు కలిపి కూర్చోకూడదు. ఈ విధంగా బస్సులో సీట్లన్నీ నిండిపోయిన తర్వాత మార్గం మధ్యలో తెల్లజాతివారు ఎక్కితే ముందు సీట్లలో కూర్చొని ఉన్న నల్లజాతి వారు (ఆ వరుసలో ఉన్న నల్లజాతి వారందరూ) లేచి వెనుకకు వెళ్లి నిలుచోవాలి.)

10. అమెరికాలో "మాంటగోయెరీ" లో ఆఫ్రో-అమెరికన్లు ఎంతకాలం పాటు బస్సులను బహిష్కరించారు? జ. ఒక సంవత్సరం పాటు

    (వివరణ:- December 5, 1955 నుండి December 20, 1956 వరకూ మొత్తం ఒక సంవత్సరం 15 రోజుల పాటు బస్సుల బహిష్కరణ జరిగింది)

11. అమెరికాలో "మాంటగోయెరీ" లో బస్సుల బహిష్కరణ ఎవరి నాయకత్వంలో జరిగింది? జ. డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్

12. అమెరికాలో బస్సులలో ఆఫ్రో-అమెరికన్లు పట్ల వివక్షతను ఎప్పుడు న్యాయస్థానాలు నిషేధించాయి? జ. 1956 లో

13. 1957 సెప్టెంబర్ 4 న లిటిల్ రాక్ స్కూల్ లో ప్రవేశించటానికి ప్రయత్నించిన నల్లజాతి అమ్మాయి ఎవరు? జ. ఎలిజబెత్ ఎక్ ఫోర్డ్

14. అమెరికాలో పౌరహక్కుల ఉద్యమకారులు పెద్ద ఎత్తున వాషింగ్టన్ లో ఎప్పుడు ప్రదర్శన చేపట్టారు? జ. 1963 ఆగస్టు 28 న

15. అమెరికాలో పౌరహక్కుల ఉద్యమకారుల యొక్క కోరికలు ఏవి?

    జ. ఉపాధి కల్పనకు కార్యక్రమాలు, పూర్తి న్యాయమైన ఉపాధి, మంచి గృహవసతి, ఓటు హక్కు, శ్వేతజాతి, నల్లజాతి పిల్లలు కలిసి చదువుకొనే సమ్మిళిత విద్యాసదుపాయాలు వంటివి వీళ్ళ ప్రధాన కోరికలు.

16. 1963 ఆగస్టు 28 న వాషింగ్టన్ లో ఎంతమంది ప్రజలు ప్రదర్శన నిర్వహించారు? జ. రెండు లక్షలకు పైగా

17. 1963 ఆగస్టు 28 న వాషింగ్టన్ ప్రదర్శనలో పాల్గొన్న ప్రజలు ఏ చట్టాన్ని చేయవలసిందిగా కోరారు? జ. పౌరహక్కుల చట్టాన్ని

18. "నాకొక కల ఉంది........" అనే చారిత్రాత్మక ఉపన్యాసం ఇచ్చిన వారెవరు? జ. డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్

19. "నాకొక కల ఉంది........" అనే చారిత్రాత్మక ఉపన్యాసాన్ని డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ ఏ రోజు ఇచ్చాడు?

    జ. 1963 ఆగస్టు 28 న

20. అన్యాయపు మంటల్లో కాలిపోతున్న నల్లజాతీయులకు ఈ చారిత్రాత్మక పత్రం ఒక ఆశాదీపంలాగా కనిపించింది...... కానీ, వంద సంవత్సరాల తరువాత నల్లజాతి వాళ్ళు ఇంకా స్వేచ్ఛను పొందలేదు. .... ఇది డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ ఇచ్చిన ఉపన్యాసం లోని కొంత భాగం. ఇందులో పేర్కొన్న చారిత్రాత్మక పత్రం అంటే ఏది? జ. విముక్తి ప్రకటన

21. అమెరికా లో "విముక్తి ప్రకటన" ఎప్పుడు వెలువడింది? జ. 1863 లో

    (వివరణ:- 1863 లో అమెరికాలో బానిస వ్యవస్థను రద్దు చేసారు. అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ 1, జనవరి, 1863 న విముక్తి ప్రకటన (Emancipation Proclamation) పై సంతకం చేసారు)

22. నా నలుగురు చిన్న పిల్లలు ఒకనాడు వాళ్ళ చర్మం రంగుబట్టి కాకుండా వాళ్ళ వ్యక్తిత్వ లక్షణాలను బట్టి అంచనా వేసే దేశంలో ఉంటారని నాకొక కల ఉంది....... అని ఉపన్యసించిన నాయకడెవరు? జ. డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్

23. మొదటి జతలోని రెండు అంశాల ఆధారంగా రెండవ జతను పూరించండి.

    శాంతియుతమార్గం : డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ : : సాయుధ ఘర్షణ : ? జ. మాల్కం ఎక్స్

24. మొదటి జతలోని రెండు అంశాల ఆధారంగా రెండవ జతను పూరించండి.

    నల్లజాతీయులకు సమానత్వ సాధన : డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ : :

    నల్లజాతీయులకు స్వాతంత్ర్య సాధన : ? జ. మాల్కం ఎక్స్

25. నల్ల వాళ్ళు వేరే జాతి అని శ్వేత జాతీయుల పాలన నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడాలని భావించిన నాయకడెవరు?

    జ. మాల్కం ఎక్స్

26. నల్ల జాతీయుల స్వాతంత్ర్యం కోసం ఎటువంటి విధానాలను అవలంబించాలని మాల్కం ఎక్స్ వంటి వారు భావించారు?

జ. నల్ల జాతీయుల స్వాతంత్ర్యం కోసం సాయుధ ఘర్షణతో సహా అన్ని మార్గాలను వినియోగించాలని మాల్కం ఎక్స్ వంటి వారు భావించారు.

27. 1963 ఆగస్టు 28 న జరిగిన వాషింగ్టన్ ప్రదర్శనకు సంబంధించి సరికానిది
రెండు లక్షలకు పైగా ప్రజలు పాల్గొన్నారు;
నల్లజాతి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు;
డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ తో పాటు అనేక మంది మహిళలు ఉపన్యసించారు.
నాకొక కల ఉంది....... అనే ఉపన్యాసాన్ని డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ ఇచ్చాడు.
జవాబు:- డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ తో పాటు అనేక మంది మహిళలు ఉపన్యసించారు.
(వివరణ:- ప్రఖ్యాత వాషింగ్టన్ ప్రదర్శనలో ఒక్క మహిళను కూడా మాట్లాడనివ్వలేదు.)

28. యు ఎస్ ఎస్ ఆర్ లోనూ, దాని ప్రభావంలో ఉన్న తూర్పు యూరపు దేశాలలోనూ వేటికి అనుమతి ఉండేది కాదు?
స్వేచ్ఛాపూరిత బహుళ పార్టీ ఎన్నికలు; సెన్సారులేని స్వేచ్ఛాపూరిత పత్రికలు, ప్రసార సాధనాలు;
ప్రజల స్వేచ్ఛాపూరిత భావ ప్రకటన, కదలికలు; పైవన్నీ
జవాబు:- పైవన్నీ

29. యు ఎస్ ఎస్ ఆర్ లోని పలు ప్రాంతాలలోనూ, తూర్పు యూరపులోనూ ప్రజలు ఎందుకు ఉద్యమాలు చేసారు?
జ. భావప్రకటన, కదలికలకు స్వేచ్ఛ, స్వేచ్ఛాపూరిత పత్రికలూ వంటి మానవహక్కులకోసం

30. యు ఎస్ ఎస్ ఆర్ పెత్తనం నుంచి స్వేచ్ఛను కోరుకున్న దేశాలు ఏవి? జ. హంగరీ, చెకస్లోవేకియా, పోలాండ్

31. యు ఎస్ ఎస్ ఆర్ లోనూ, తూర్పు యూరపులోనూ మానవహక్కుల కోసం జరిగిన ఉద్యమాలలో కొన్నింటికి ఏ ఏ దేశాల మద్దతు ఉంది? జ. అమెరికా, ఇంగ్లాండు, కమ్యూనిస్ట్ వ్యతిరేక దేశాలు

32. యు ఎస్ ఎస్ ఆర్ లో మానవ హక్కుల కోసం జరిగిన ఉద్యమంలోని వివిధ ధోరణులకు సంబంధించిన క్రింది వాక్యాలను పరిశీలించండి.
i) కొన్ని ధోరణులు సాధారణ ప్రజలకు మరింత స్వేచ్ఛను కోరాయి.
(ii) మరికొన్ని ధోరణులు సోషలిస్టు వ్యవస్థకు అంతం పలకాలని ప్రయత్నించాయి.
పై వాక్యాలలో సరైనది ఏది?
ఎ) (i) మాత్రమే బి) (ii) మాత్రమే సి) (i) మరియు (ii) డి) రెండూ కావు.
జవాబు: సి) (i) మరియు (ii)

33. యు ఎస్ ఎస్ ఆర్ లో సోషలిస్టు వ్యవస్థకు అంతం పలకాలని ఉద్యమించిన నాయకులు ఎవరు?
జ. అలెగ్జాండర్ సోల్జ్ నిత్సిన్ మరియు ఆండ్రే సఖరోవ్

34. మొదటి జతలోని రెండు అంశాల ఆధారంగా రెండవ జతను పూరించండి.
అలెగ్జాండర్ సోల్జ్ నిత్సిన్ : రచయిత : : ఆండ్రే సఖరోవ్ : ? జ. అణు శాస్త్రవేత్త

35. గోర్బచేవ్ ఏ దేశానికి అధ్యక్షుడు గా ఉండేవాడు? జ. యు ఎస్ ఎస్ ఆర్ దేశానికి అధ్యక్షుడు గా ఉండేవాడు.

36. యు ఎస్ ఎస్ ఆర్ లో గోర్బచేవ్ ప్రవేశపెట్టిన గ్లాస్ నోస్త్ సంస్కరణలు ఎందుకోసం?జ. ప్రజలకు మరింత స్వేచ్ఛను కల్పించటానికి

37. మొదటి జతలోని రెండు అంశాల ఆధారంగా రెండవ జతను పూరించండి.
అమెరికా : పౌరహక్కుల ఉద్యమం : : యు ఎస్ ఎస్ ఆర్ : ? జ. మానవహక్కుల ఉద్యమం

38. అమెరికా-వియత్నాం యుద్ధంలో ఏ దేశ పౌరులు చనిపోలేదు?
వియంత్నాం, లావోస్, కంబోడియా, అమెరికా జ. అమెరికా

39. అమెరికా-వియత్నాం యుద్ధంలో వియత్నాం అనుసరించిన యుద్ధ పంథా ఏది? జ. గెరిల్లా యుద్ధ పంథా

40. వియత్నామీయులు గెరిల్లా యుద్ధ పంథాను అనుసరించడానికి సహకరించిన భౌగోళిక అంశమేది?
జ. వియత్నాం విస్తృతంగా అడవులు కలిగి ఉండడం.

41. అమెరికా వియత్నాంతో యుద్ధాన్ని ఆపివేయడానికి కారణం
(i) అమెరికా సైనికులలో యుద్ధం పట్ల సందేహం పెరగడం

(ii) తమ పిల్లలను యుద్ధానికి పంపించటానికి ఇష్టపడని అమెరికన్ల సంఖ్య పెరుగుతూ ఉండడం

(iii) ఐక్యరాజ్యసమితి అమెరికా పై ఆంక్షలు విధించడం

(ఎ) (i) మాత్రమే (బి) (i) మరియు (ii) మాత్రమే (సి) (iii) మాత్రమే (డి) (ii) మాత్రామే

జవాబు:- (బి) (i) మరియు (ii) మాత్రమే

42. వియత్నాంతో యుద్ధంపట్ల అమెరికన్ల నిరసనలను అమెరికాలోని ఏ పత్రికలో ప్రచురించింది? జ. హార్వర్డ్ క్రింసన్

43. వియత్నాంతో యుద్ధంలో పోరాడేందుకు సైన్యంలో చేరటానికి వేలాది అమెరికా పౌరులు నిరాకరించారు. వీరి పట్ల గల రెండు దృష్టికోణాలేవి?

జ. వీళ్ళు దేశభక్తి లేనివాళ్ళు అనేది ఒక దృష్టికోణం; అన్యాయమైన యుద్ధంలో పాల్గొకుండా ఉండాలనుకోవడం సమర్ధనీయమే అనేది మరొక దృష్టికోణం.

44. SALT ను విస్తరించండి. జ. Strategic Arms Limitation Talks వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు

45. వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు (SALT) ఏ ఏ దేశాల మధ్య జరిగాయి?

జ. అమెరికా, యు ఎస్ ఎస్ ఆర్ దేశాల మధ్య

46. START ను విస్తరించండి. జ. STrategic Arms Reduction Treaty వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం

47. వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (START) ఏ ఏ దేశాల మధ్య జరిగాయి? జ. అమెరికా, యు ఎస్ ఎస్ ఆర్

48. వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (START) మీద అమెరికా, యు ఎస్ ఎస్ ఆర్ లు ఎప్పుడు సంతకాలు చేశాయి?

జ. 1991 లో

49. యు ఎస్ ఎస్ ఆర్ ఎప్పుడు విచ్చిన్నం అయింది లేదా రద్దు అయింది? జ. 1991 లో (తేది. 26. డిసెంబర్ 1991 న)

50. వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (START) ఎప్పటి నుండి అమలు లోకి వచ్చింది? జ. 2001 లో

51. వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (START) యొక్క ఫలితం కానిది

2001 నాటికి ఉన్న వ్యూహాత్మక అణ్వాయుధాలలో 80 శాతాన్ని తొలగించారు.

యు ఎస్ ఎస్ ఆర్ రద్దు అయి దాని స్థానంలో కొత్తగా రష్యా దేశం ఏర్పడింది.

తూర్పు యూరపు, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ప్రాంతాల్లో కూడా యుద్ధాలు ఆగిపోయాయి.

ప్రచ్చన్న యుద్ధానికి తెరపడింది.

జవాబు:- తూర్పు యూరపు, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ప్రాంతాల్లో కూడా యుద్ధాలు ఆగిపోయాయి.

(వివరణ:- విధ్వంసకరమైన ప్రపంచ యుద్ధం ఎప్పుడు సంభవిస్తుందో అన్న భయం తొలగిపోయింది. అయితే దేశాల మధ్య యుద్ధాలు, హింస అంతమైపోలేదని తూర్పు యూరపు, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ వంటి ప్రాంతాల్లో విధ్వంసకర యుద్ధాలు తెలియచేశాయి)

52. చెర్నోబిల్ అణుకర్మాగార ప్రమాదం ఎప్పుడు సంభవించింది? జ. 1986 లో (26 ఏప్రిల్, 1986 న)

53. చెర్నోబిల్ అణుకర్మాగారం ఎక్కడ ఉంది? జ. యు యస్ యస్ ఆర్ లోని ఉక్రెయిన్ లో

(వివరణ:- ప్రస్తుతం యు యస్ యస్ ఆర్ లేదు కాబట్టి ఉక్రెయిన్ లో ఉంది అని భావించాలి)

54. చెర్నోబిల్ అణుకర్మాగార ప్రమాదం యొక్క ఫలితం కానిది

చెర్నోబిల్ లో కార్మికులు పెద్ద సంఖ్యలో చనిపోయారు. ప్రపంచవ్యాప్తంగా అణుకర్మాగారాల స్థాపనను నిషేధించారు.

యూరపు లోని అనేక దేశాలలో అణు కాలుష్యానికి కారణమైంది. పర్యావరణ పరిరక్షణ ఆందోళనలు చెలరేగాయి.

జవాబు:- ప్రపంచవ్యాప్తంగా అణుకర్మాగారాల స్థాపనను నిషేధించారు.

55. 1971 లో అమెరికా అణుపరీక్షలను ఎక్కడ చేపట్టింది? జ. అలాస్కా దగ్గర సముద్ర గర్భంలో

56. గ్రీన్ పీస్ ఉద్యమం ఏ సంవత్సరంలో మొదలయింది? జ. 1971 లో

57. గ్రీన్ పీస్ అనేది దేని పేరు? జ. పడవ పేరు

58. గ్రీన్ పీస్ ఉద్యమానికి ఆ పేరు ఎలా వచ్చింది?

జ. కొంతమంది స్వచ్చంద కార్యకర్తలు గ్రీన్ పీస్ అనే పడవ పై ప్రయాణించి అలాస్కా దగ్గర సముద్ర గర్భంలో అణు పరీక్షలు నిర్వహిస్తున్న ప్రదేశానికి వెళ్లి నిరసన తెలియజేసినందున ఈ ఉద్యమానికి గ్రీన్ పీస్ ఉద్యమం అనే పేరు వచ్చింది.

59. ప్రస్తుతం గ్రీన్ పీస్ ఉద్యమం ఎన్ని దేశాలలో విస్తరించి ఉంది? జ. 40 దేశాలలో
60. గ్రీన్ పీస్ ఉద్యమ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
జ. ఆమ్ స్టర్ డాం (ఆమ్ స్టర్ డాం అనే పట్టణం హాలండ్ లేదా నెదర్లాండ్స్ దేశంలో ఉంది)
61. గ్రీన్ పీస్ ఉద్యమ ప్రధాన ఉద్దేశం ఏమిటి? జ. అనంత వైవిధ్యతతో కూడిన జీవాన్ని భూమి పోషించే శక్తిని కాపాడటం
62. "సుస్థిర అభివృద్ధి" అనే భావనను ముందుకు తెచ్చిన ఉద్యమం ఏది? జ. గ్రీన్ పీస్ ఉద్యమం
63. భోపాల్ గ్యాస్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది? జ. 1984 లో
64. భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగిన కంపెనీ పేరేమిటి? జ. యూనియన్ కార్బైడ్ కంపెనీ
(వివరణ:- యూనియన్ కార్బైడ్ కంపెనీ అనేది పురుగుమందులు తయారు చేసే కంపెనీ. 1984 డిసెంబర్ 2 రాత్రి ఈ ప్లాంట్ లో నుంచి మిథైల్ ఐసోసైనేట్ అనే విషవాయువు లీక్ అవ్వడం వలన వేల మంది చనిపోయారు)
65. యూనియన్ కార్బైడ్ కంపెనీని ఏ కంపెనీకి అమ్మేశారు? జ. డౌ కంపెనీకి
66. యూనియన్ కార్బైడ్ కంపెనీ
ప్రభుత్వ కంపెనీ; స్వదేశీ కంపెనీ; బహుళ జాతి కంపెనీ; సహకార కంపెనీ జ. బహుళ జాతి కంపెనీ
67. యూనియన్ కార్బైడ్ కంపెనీ ఏ దేశానికి చెందినది? జ. అమెరికా
68. 2012 లో ఒలింపిక్ క్రీడలు ఎక్కడ జరిగాయి? జ. లండన్ లో
69. ఏ ఒలింపిక్ క్రీడలకు డౌ కంపెనీ స్పాన్సర్ చేసింది? జ. 2012 లో జరిగిన లండన్ ఒలింపిక్ క్రీడలకు
70. లండన్ ఒలింపిక్ క్రీడలకు డౌ కంపెనీ స్పాన్సర్ చెయ్యటాన్ని ఎందుకు ప్రజలు వ్యతిరేకించారు?
జ. 1984 లో భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు కారణమైన యూనియన్ కార్బైడ్ కంపెనీ ని డౌ కంపెనీ కొన్నందున.
71. క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి.
భాక్రానంగల్ - భాక్రా
హీరాకుడ్ - మహానది
నాగార్జునసాగర్ - కృష్ణా
సర్దార్ సరోవర్ - నర్మదా జ. భాక్రానంగల్ – భాక్రా (సరియైనది:- భాక్రానంగల్ - సట్లెజ్)
72. నర్మదా బచావో ఆందోళన్ లో ఈ క్రింది ధోరణులు ఉన్నాయి
(i) మూలవాసీ ప్రజల ఉద్యమం;
(ii) నయా-ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం;
(iii) భూములను కాపాడుకోవటానికి రైతులు చేస్తున్న ఉద్యమం;
(ఎ) (i) మాత్రమే (బి) (i) మరియు (ii) మాత్రమే (సి) (ii) (iii) మాత్రమే (డి) (i), (ii) మరియు (ii)
జవాబు:- (డి) (i), (ii) మరియు (ii)
73. నర్మదా బచావో ఆందోళన్ నాయకురాలు ఎవరు? జ. మేధా పాట్కర్
74. నర్మదా బచావో ఆందోళన్ కు సంబంధించి సరికాని వాక్యం
సర్దార్ సరోవర్ ఆనకట్టకు ప్రపంచబ్యాంకు నిధులు ఇవ్వకపోవడానికి కారణమైంది.
సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణాన్ని ఆపటంలో సఫలం అయింది.
పెద్ద ఆనకట్టల ప్రయోజనాల గురించి అందరూ ఆలోచించేలా చేసింది.
నిర్వాసితులైన వారికి చెల్లించే నష్టపరిహారం గురించి ప్రభుత్వం ఆలోచించేలా చేసింది
జవాబు:- సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణాన్ని ఆపటంలో సఫలం అయింది.
(వివరణ:- సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణాన్ని ఆపలేక పోయింది. 2017 సెప్టెంబర్ 17 న ఈ ఆనకట్ట ప్రారంభమైంది.)
75. విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ కేంద్రం (CSE – Centre for Science and Environment) ను ఎవరు స్థాపించారు? జ. అనిల్ అగర్వాల్
76. అనిల్ అగర్వాల్ "విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ కేంద్రం" (CSE) ను ఎప్పుడు స్థాపించారు? జ. 1980 లో
77. "విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ కేంద్రం" యొక్క ఉద్దేశం ఏది?
జ. భారతదేశంలోని అభివృద్ధి, పర్యావరణ అంశాలపై అధ్యయనం చేసి వాటి పట్ల అవగాహన కలిగేలా చెయ్యటం

78. “విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ కేంద్రం” 1982 లో దేనిని ప్రచురించింది? జ. భారతదేశ పర్యావరణ స్థితి పై పౌరుల నివేదికలు-1982
79. సైలెంట్ వ్యాలీ (నిశ్శబ్ద లోయ) లో ఉన్న అరుదైన జంతువు ఏది? జ. సింహపు తోక కోతి (లయన్ టేల్డ్ మకాక్)
80. సైలెంట్ వ్యాలీ (నిశ్శబ్ద లోయ) ఎక్కడ ఉంది? జ. కేరళలోని పశ్చిమ కనుమలలో
81. సైలెంట్ వ్యాలీ (నిశ్శబ్ద లోయ) కి ఆ పేరు ఎలా వచ్చింది? జ. ఇక్కడ కీచురాళ్ళు లేవు. అందుకే ఈ అడవి నిశ్శబ్దంగా ఉంటుంది.
82. సైలెంట్ వ్యాలీ ఉద్యమం ఎప్పుడు జరిగింది? జ. 1973-83 మధ్య
83. సైలెంట్ వ్యాలీ ఉద్యమం ఎందుకు జరిగింది?
జ. సైలెంట్ వ్యాలీలో ప్రవహిస్తున్న రెండు నదులపై నిర్మించ తలపెట్టిన ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది.
84. సైలెంట్ వ్యాలీలోని నదులపై ఆనకట్టల నిర్మాణం వల్ల జరిగే నష్టమేమి?
జ. సైలెంట్ వ్యాలీలో ఉన్న అరుదైన జంతువులు, మొక్కలు అంతరించిపోతాయి.
85. KSSP ని విస్తరించండి. జ. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్
86. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ యొక్క ప్రధాన ఉద్దేశం ఏమిటి? జ. ప్రజలలో విజ్ఞాన శాస్త్ర ప్రచారానికీ, విద్యకోసం పని చేయడం
87. సైలెంట్ వ్యాలీ ఉద్యమ ఫలితం ఏమిటి?
జ. ప్రభుత్వం సైలెంట్ వ్యాలీలో ఆనకట్టల నిర్మాణాన్ని విరమించుకొని, సైలెంట్ వ్యాలీని జాతీయ పార్కుగా 1985 లో ప్రకటించింది.
88. దూబగుంట లో “సారావ్యతిరేక ఉద్యమానికి” ప్రేరణ కలిగించిన అంశమేది?
జ. మహిళలు “రాత్రి బడి” లో చదివిన పాట్యపుస్తకంలోని “సీతమ్మ కథ”
89. దూబగుంట ఏ జిల్లాలో ఉంది? జ. నెల్లూరు జిల్లాలో
90. “సారావ్యతిరేక ఉద్యమం” ఎక్కడ మొదలైంది? జ. నెల్లూరు జిల్లాలోని దూబగుంట లో
91. “సారావ్యతిరేక ఉద్యమం” ఎప్పుడు మొదలైంది? జ. 1992 లో
92. ఆంధ్ర ప్రదేశ్ లో “సారా” ని అధికారికంగా ఎప్పుడు నిషేధించారు? జ. 1993 అక్టోబరు లో
93. ఆంధ్ర ప్రదేశ్ లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్నిఎప్పుడు విధించారు? జ. 1995 లో
94. విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన (UDHR – Universal Declaration of Human Rights) ఎప్పుడు వెలువడింది?
జ. 1948 డిసెంబర్ 10 న
95. విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన-1948 ను ఆమోదించినది ఎవరు? జ. ఐక్యరాజ్యసమితి (United Nations Organisation)
96. విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన-1948 లో ఎన్ని అధికరణాలు (ఆర్టికల్స్) ఉన్నాయి? జ. 30
97. విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన లోని హక్కులకు సంబంధించి క్రిందివాటిలో సరికాని జత ఏది?

| | |
|---|---|
| ప్రతి ఒక్కరికీ జీవితం, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రతలకు హక్కు ఉంది | అధికరణం 2 |
| ఎవరినీ క్రూర, అమానవీయ, అవమానకర శిక్షకు గురి చెయ్యకూడదు. | అధికరణం 5 |
| ఎవరినీ అకారణంగా అరెస్టు చేయ్యగూడదు, నిర్బంధించకూడదు. | అధికరణం 9 |
| చట్టం ముందు అందరూ సమానులే | అధికరణం 7 |

జవాబు:- ప్రతి ఒక్కరికీ జీవితం, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రతలకు హక్కు ఉంది - అధికరణం 2
(సరియైనది:- ప్రతి ఒక్కరికీ జీవితం, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రతలకు హక్కు ఉంది - అధికరణం 3)
98. దేశ సరిహద్దులకు లోబడి ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా సంచరించే హక్కు, నివాసం ఏర్పరచుకునే హక్కు ఉంటాయి. ఇది విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన లోని ఎన్నవ అధికరణ? జ. అధికరణం 13 (1)
99. విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన లోని ఏ అధికరణ ప్రకారం ప్రతి ఒక్కరికీ సొంత దేశంతో సహా ఏ దేశాన్నైనా వీడే హక్కు, తిరిగి సొంత దేశానికి చేరే హక్కు ఉంటాయి? జ. అధికరణం 13 (2)
100. విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన లోని ఏ అధికరణ ఏ అధికరణ ద్వారా ప్రతి ఒక్కరికీ స్వతంత్ర , నిష్పక్షపాత ట్రిబ్యునల్ ద్వారా బహిరంగ విచారణను కోరే హక్కు ఉంటుంది? జ. అధికరణం 10
101. మణిపూర్ ప్రస్తుతం రెండు విలక్షణ భౌగోళిక ప్రదేశాలను కలిగి ఉంది. అవి 1. కొండలు. 2._______ జ. లోయలు
102. మణిపూర్ పై బ్రిటిష్ వారు ఎప్పుడు నియంత్రణ సాధించారు? జ. 1891లో

103. మణిపూర్ రాజ్యాన్ని భారత దేశంలో విలీనం చేస్తూ రాజు ఎప్పుడు ఒప్పందం పై సంతకం చేసాడు?

జ. 1949 లో (21 సెప్టెంబర్ 1949 న మణిపూర్ భారతదేశంలో కలిసింది)

104. భారతదేశంలో మణిపూర్ విలీనం కావడాన్ని ఎవరు వ్యతిరేకించారు?

జ. మణిపూర్ లోని కొండప్రాంతాలలో నివసించే గిరిజన తెగల ప్రజలు

105. AFSPA ను విస్తరింపుము. జ. Armed Forces Special Powers Act - సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం

106. దేశ విద్రోహ చర్యలలో పాల్గొంటున్నారన్న అనుమానం వస్తే ఆ వ్యక్తిని అరెస్టు చెయ్యటానికి లేదా కాల్చి చంపటానికి అధికారం భద్రతా సిబ్బందికి ఏ చట్టం ద్వారా వచ్చింది? జ. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 ద్వారా

107. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 పై వచ్చిన ఆరోపణలు ఏమిటి?

జ. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 లోని అంశాలు దుర్వినియోగం అయ్యాయని, అమాయకులైన వ్యక్తులు తరచూ వేధింపులు, హింసకు గురయ్యారని, చంపబడ్డారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సాయుధ దళాలు మహిళలను దోపిడీ, అత్యాచారాలకు గురిచేశాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

108. సాయుధ దళాల నిర్బంధంలో ఉంటూ చనిపోయిన 32 ఏళ్ల మణిపూర్ మహిళ ఎవరు? జ. తంగజం మనోరమ

(వివరణ:- 11 జులై 2004 (10 వ తేదీ రాత్రి) తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో "తంగజం మనోరమ" ను ఆమె ఒక తీవ్రవాద సంస్థ సభ్యురాలిగా అనుమానించి అరెస్టు చేశారు. 5.30 గంటల ప్రాంతంలో ఆమెను తుపాకితో కాల్చి చంపేశారు. ఆమె తప్పించుకొని పారిపోతున్నందున చంపవలసి వచ్చిందని సాయుధ దళాల వాదన. కాని ఆమెను అత్యాచారం చేసి చంపేశారని ఆరోపణలు వచ్చాయి.)

109. మైరా పైబీ అంటే ఏమిటి? జ. మైరా పైబీ అంటే కాగడాలు పట్టుకున్నవాళ్ళు.

110. మైరా పైబీ అనేది ఏ భాషా పదం?

పైటే; మిజో; మైటై; వైఫై జ. మైటై (మైటై భాషను మణిపురి భాష అని కూడా అంటారు)

111. మైరా పైబీ ఉద్యమం ఎప్పుడు మొదలయింది? జ. 1970 ల చివరి కాలంలో

112. మైరా పైబీ ఉద్యమం ఏ ఉద్దేశంతో మొదలయింది?

జ. 1970 ల చివరి కాలంలో తాగి బజారులలో గొడవ చెయ్యకుండా నివారించటానికి ఇది మొదలయింది

113. మైరా పైబీ ఉద్యమంకి సంబంధించి సరికానిది

తాగి బజారులలో గొడవ చెయ్యకుండా నివారించటానికి ఇది మొదలయింది;

పహారా కాసే వాళ్ళు కర్రకు గుడ్డ చుట్టి, కిరోసిన్ తో తడిపి వెలిగించిన కాగడాలు పట్టుకునేవారు;

మహిళలు, పురుషులు కలిసి రాత్రుళ్ళు పహారా కాసేవారు;

1970 ల చివరి కాలంలో ఇది మొదలయింది.

జవాబు:- మహిళలు, పురుషులు కలిసి రాత్రుళ్ళు పహారా కాసేవారు

(సరియైనది:- మహిళలు మాత్రమే రాత్రుళ్ళు పహారా కాసేవారు)

114. మణిపురి స్వాతంత్ర్యానికి "సాయుధ ఉద్యమం" ఎప్పుడు మొదలయింది? జ. 1980 ల ఆరంభంలో

115. మణిపూర్ రాష్ట్రం ఎందుకు "కల్లోలిత ప్రాంతం" గా ప్రకటించబడింది?

జ. భారత దేశం నుంచి విడిపోయి మణిపూర్ స్వతంత్రంగా ఉండాలని తీవ్రవాద సంస్థలు ఉద్యమాలు చేయడం వలన

(వివరణ: మణిపూర్ రాష్ట్రాన్ని సెప్టెంబర్ 1980 లో కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 ను అమలు చేసారు)

116. "మైరా పైబీ ఉద్యమం" ఎందుకు "మానవ హక్కుల ఉద్యమంగా" మార్పు చెందింది?

జ. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 ద్వారా ప్రత్యేక అధికారాలు పొందిన సైన్యం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడటం వలన మైరా పైబీ ఉద్యమకారులు సైనిక చర్యలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం మొదలుపెట్టారు.

117. మైరా పైబీ ఉద్యమకారులు ఏ చట్టాన్ని రద్దు చేయమని ఉద్యమించారు?

జ. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 ను రద్దు చేయమని

118. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 రద్దు చేయమని 16 సంవత్సరాలు నిరాహార దీక్ష చేసిన మహిళ ఎవరు?

జ. ఇరోం షర్మిలా (ఈమెకు ఐరన్ లేడీ అనే పేరు వచ్చింది)

(వివరణ:- 02.11.2000 న నిరాహార దీక్ష మొదలు పెట్టింది. 09.08.2016 న నిరాహార దీక్షను విరమించింది. ఈమె నిరాహార దీక్ష చేయడం, కొద్దిరోజులకు పోలీసులు అరెస్టు చేయడం, కోర్టు శిక్ష వేయడం, పోలీసులు ఆమెకు హాస్పటల్ లో ఫ్లూయిడ్స్ ఎక్కించడం, శిక్షా కాలం పూర్తయిన తర్వాత మళ్ళీ నిరాహారదీక్ష చేయడం ఇలా ఈ 16 సంవత్సరాలు నిరాహార దీక్ష చేయడం జరిగింది.)

119. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 రద్దు చేయటానికి ఉన్న అవకాశాలను పరిశీలించటానికి ప్రభుత్వం ఎవరిని నియమించింది? జ. బి.పి. జీవన్ రెడ్డి (ఇతను సుప్రీం కోర్టు న్యాయమూర్తి)

(వివరణ:- 19, నవంబరు 2004 న బి.పి. జీవన్ రెడ్డి అధ్యక్షతన ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ తన నివేదికను 2005 లో సమర్పించింది. కాని ఇంతవరకు దానిని అమలు చేయలేదు.)

120. ప్రస్తుత సామాజిక ఉద్యమాలలో మౌళిక అంశం కానిదేది?

అణుకర్మాగారాలు,కాలుష్య పరిశ్రమలు; మానవ హక్కులు; కుటుంబ నియంత్రణ; పర్యావరణ రక్షణ

జవాబు:- కుటుంబ నియంత్రణ;

(వివరణ:- ప్రస్తుతం అణుకర్మాగారాలు, కాలుష్య పరిశ్రమలు కి వ్యతిరేకంగా, మానవ హక్కుల ఉల్లంఘునకు వ్యతిరేకంగా, పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా సామాజిక ఉద్యమాలు జరుగుతున్నాయి)

121. సామాజిక ఉద్యమాలన్నింటిలోనూ లేని సారూప్య అంశం

మార్పులను ప్రతిఘుటించడం; ఒక రాజకీయ పార్టీ అండతో ఉద్యమం చేపట్టడం;

మార్పులను కోరుకోవడం; భాగస్వామ్య, ప్రజాస్వామిక పద్ధతులలో ఉద్యమ నిర్వహణ;

జవాబు:- ఒక రాజకీయ పార్టీ అండతో ఉద్యమం చేపట్టడం

( వివరణ:- సామాజిక ఉద్యమాలు సాధారణంగా రాజకీయ పార్టీలకు దూరంగా ఉండి ఒక ఆశయం కోసం కలిసి పనిచేస్తాయి. దాంట్లో పాల్గొంటున్న వాళ్లు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వాళ్ళు కావచ్చు.)

122. క్రిందివానిలో సరికాని జతను గుర్తించండి.

నర్మదా బచావో ఆందోళన్ - మధ్యప్రదేశ్ సారా వ్యతిరేక ఉద్యమం - ఆంధ్ర ప్రదేశ్

సైలెంట్ వ్యాలీ ఉద్యమం - కర్ణాటక మైరా పైబీ ఉద్యమం - మణిపూర్

జవాబు:- సైలెంట్ వ్యాలీ ఉద్యమం – కర్ణాటక (సరియైనది:- సైలెంట్ వ్యాలీ ఉద్యమం – కేరళ)

123. క్రిందివాటిలో పర్యావరణ ఉద్యమం కానిది

నర్మదా బచావో ఆందోళన్; మైరా పైబీ ఉద్యమం; గ్రీన్ పీస్ ఉద్యమం; సైలెంట్ వ్యాలీ ఉద్యమం

జవాబు:- మైరా పైబీ ఉద్యమం

124. క్రిందివానిలో సరికాని జతను గుర్తించండి.

నర్మదా బచావో ఆందోళన్ - తంగజం మనోరమ

యు.ఎస్.ఎస్.ఆర్ లో మానవ హక్కుల ఉద్యమం - ఆండ్రే సఖరోవ్

అమెరికాలో పౌరహక్కుల ఉద్యమం - డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్

మమణిపూర్ లో మానవ హక్కుల ఉద్యమం - ఇరోం షర్మిలా

జవాబు:- నర్మదా బచావో ఆందోళన్ - తంగజం మనోరమ (సరియైనది:- నర్మదా బచావో ఆందోళన్ – మేధా పాట్కర్)

125. ఇందిరా సాగర్ డ్యాం ఏ నది పై ఉన్నది? జ. నర్మదా నది పై

# 22. పౌరులు, ప్రభుత్వాలు

1. సమాచార హక్కు చట్టం ఎప్పుడు ఆమోదించబడింది? జ. 2005 లో

(వివరణ:- సమాచార హక్కు చట్టాన్ని 15, జూన్, 2005 న పార్లమెంట్ ఆమోదించింది. 12, అక్టోబరు, 2005 నుండి అమలులోకి వచ్చింది)

2. కింది వాక్యాలను పరిశీలించండి.

(i) సమాచారం కోసం ప్రజలు ఉద్యమాలు చేయడం వలన కేంద్ర ప్రభుత్వం సమాచారహక్కు చట్టం చేసింది.

(ii) రాజ్యాంగం ప్రకారం పౌరులకు హక్కులను కల్పించవలసి ఉన్నందున అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమాచారహక్కు చట్టం చేసింది

పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) (i) మాత్రమే బి) (ii) మాత్రమే సి) (i) మరియు (ii) డి) రెండూ కావు జ. సి) (i) మరియు (ii)

3. కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ. ప్రతి ప్రభుత్వ శాఖ రికార్డులను నిర్వహించి, వాటిని అడిగిన పౌరులకు అందుబాటులో ఉంచాలి.

బి. ప్రతి ప్రభుత్వ శాఖ స్వచ్ఛందంగానే కొన్ని వివరాలను బహిర్గతం చేయాలి.

సమాచార హక్కు చట్టం కి సంబంధించి పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) ఎ మాత్రమే బి) బి మాత్రమే సి) ఎ మరియు బి డి) రెండూ కావు. జ. (సి) ఎ మరియు బి.

4. PWD ని విస్తరించండి. జ. ప్రజా పనుల శాఖ (Public Works Department)

5. ఒక వ్యక్తి తమ గ్రామంలో వేసిన రోడ్డుకు అయిన ఖర్చు వివరాలు కావాలని జిల్లా కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసాడు. దీనికి సంబంధించిన సమాచారం మండల కార్యాలయంలో ఉంది. అటువంటప్పుడు జిల్లా కార్యాలయంవారు ఏ విధంగా వ్యవహరించాలి?

మండల కార్యాలయం నుండి సమాచారం తెప్పించుకోమని చెప్పవచ్చు;

జిల్లా కార్యాలయంలో ఈ సమాచారం లేదు కాబట్టి అడిగిన సమాచారాన్ని ఇవ్వలేమని చెప్పవచ్చు;

మండల కార్యాలయం నుండి సమాచారాన్ని తెప్పించి ఇవ్వాలి;

జిల్లా కార్యాలయంలో ఈ సమాచారం లేదు కాబట్టి ఎటువంటి సమాధానం ఇవ్వనవసరం లేదు.

జవాబు:- మండల కార్యాలయం నుండి సమాచారాన్ని తెప్పించి ఇవ్వాలి.

6. ప్రభుత్వ పాఠశాలకు పౌర సమాచార అధికారి ఎవరు? జ. ప్రధానోపాధ్యాయుడు

7. సమాచార హక్కు చట్టం కిందకి వచ్చే సంస్థ కానిది

ప్రజా పనుల శాఖ కార్యాలయం; విద్యా శాఖ కార్యాలయం;

స్వంత నిధులతో నడుపబడుచున్న స్వచ్ఛంద సంస్థ కార్యాలయం; ముఖ్యమంత్రి కార్యాలయం

జవాబు:- స్వంత నిధులతో నడుపబడుచున్న స్వచ్ఛంద సంస్థ కార్యాలయం

(వివరణ:- ప్రభుత్వ సంస్థ, ప్రభుత్వ నియంత్రిత సంస్థ, ప్రభుత్వం నిధులు సమకూర్చిన సంస్థలు సమాచార హక్కు చట్టం కిందికి వస్తాయి. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ నిధులు అందే స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ చట్టం కిందికి వస్తాయి.)

8. ఏ రకమైన సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచుటలో మినహాయింపు ఉంది?

ప్రభుత్వ సంస్థ వివరాలు, విధులు, బాధ్యతలు;

వ్యక్తి జీవితానికి లేదా భౌతిక భద్రతకు భంగం కలిగించే సమాచారం;

ప్రభుత్వ సంస్థ లోని అధికారులు, ఉద్యోగస్తుల అధికారాలు, విధులు;

ప్రభుత్వ సంస్థ అమలు చేస్తున్న సబ్సిడీ పథకాల వివరాలు

జవాబు:- వ్యక్తి జీవితానికి లేదా భౌతిక భద్రతకు భంగం కలిగించే సమాచారం.

9. ఈ క్రింది వాటిలో ఏ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి?

శాసన సభల హక్కులకు భంగం కలిగించే సమాచారం;

గోప్యంగా ఉంచుతారన్న భావనతో విదేశ ప్రభుత్వాల నుంచి అందిన సమాచారం;

భారతదేశ సార్వభౌమత్వం, సమగ్రతలను ప్రభావితం చేసే సమాచారం;

ప్రభుత్వం రూపొందించిన వార్షిక బడ్జెట్ వివరాలు

జవాబు:- ప్రభుత్వం రూపొందించిన వార్షిక బడ్జెట్ వివరాలు

10. సమాచార హక్కు చట్టం ను ఎవరు చేసారు? జ. పార్లమెంట్

11. సమాచార హక్కు చట్టంను సవరించే అధికారం ఎవరికి ఉంది? జ. పార్లమెంట్ కి

12. సమాచార హక్కు చట్టంకి సవరణ చేసే అధికారంలో పార్లమెంట్ కి గల పరిమితి ఏది?

జ. రాజ్యాంగం అర్థం చేసుకుని నిర్వచించిన దానికి మద్దతుగా, సమాచారానికి ఉన్న మౌళిక హక్కుకు భంగం కలిగించేలా సమాచార హక్కు చట్టంకి సవరణ చేయరాదు.

13. సమాచార హక్కుకు సంబంధించిన కింది వాక్యాలను పరిశీలించి, ఏది సరియైనది కాదో గుర్తించండి.
సమాచారం తనకు ఎందుకు కావాలో వివరించాల్సిన అవసరం లేదు.
చేతితో రాసిన ఉత్తరం రూపంలో కాని, ఎలక్ట్రానిక్ మెయిల్ రూపంలో కానీ సమాచారాన్ని కోరవచ్చు.
మౌఖికంగా సమాచారాన్ని అడిగితే, "సమాచార అధికారి" సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం లేదు.
సమాచారాన్ని సేకరించే వ్యక్తి తాను ఎవరో తెలియచేయాల్సిన అవసరం లేదు.
జవాబు: మౌఖికంగా సమాచారాన్ని అడిగితే, "సమాచార అధికారి" సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం లేదు.
(వివరణ:- ఒక వేళ ఒక వ్యక్తి ఉత్తరం రాయలేకపోతే పౌర సమాచార అధికారి లేదా రాష్ట్ర పౌర సమాచార అధికారి వద్ద మౌఖికంగా చెప్పటం ద్వారా కూడా దరఖాస్తు ఇవ్వవచ్చు)
14. సమాచారం కోరే వ్యక్తులలో ఎవరికి రుసుము చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది?జ. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి
15. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు సమాచారం కావాలనుకుంటే ఎంత రుసుము చెల్లించాలి? జ. 5 – 10 రూపాయల మధ్య
16. పౌర సమాచార అధికారి సమాచారం ఇవ్వకపోతే ఎవ్వరికి ఫిర్యాదు చేయాలి? జ. అప్పిలేట్ అధికారి వారికి
17. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పౌర సమాచార అధికారి అవుతాడు. అప్పిలేట్ అధికారి ఎవరు అవుతారు?
జ. మండల విద్యాశాఖాదికారి
18. PIO ని విస్తరించండి. జ. Public Information Officer - పౌర సమాచార అధికారి
19. SPIC ని విస్తరించండి.
జ. State Public Information Commissioner రాష్ట్ర సమాచార కమీషనర్ / రాష్ట్ర పౌర సమాచార కమీషనర్
20. CPIC ని విస్తరించండి.
జ. Central Public Information Commissioner కేంద్ర సమాచార కమీషనర్ / కేంద్ర పౌర సమాచార కమీషనర్
21. SIO ని విస్తరించండి. జ. State Public Information Office/ రాష్ట్ర పౌర సమాచార కార్యాలయం
22. CIO ని విస్తరించండి. జ. Central Information Office/ కేంద్ర సమాచార కార్యాలయం
23. రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులు ఎవరికి జవాబుదారీగా ఉంటారు?
జ. రాష్ట్ర పౌర సమాచార కార్యాలయానికి
24. కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులు ఎవరికి జవాబుదారీగా ఉంటారు?
జ. కేంద్ర సమాచార కార్యాలయానికి
25. రాష్ట్ర ప్రభుత్వ శాఖకు చెందిన పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి ఇద్దరూ సమాచారాన్ని ఇవ్వకపోతే ఎవరిని సంప్రదించాలి? జ. రాష్ట్ర సమాచార కమీషనర్
26. కేంద్ర ప్రభుత్వ శాఖకు చెందిన పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి ఇద్దరూ సమాచారాన్ని ఇవ్వకపోతే ఎవరిని సంప్రదించాలి? జ. కేంద్ర సమాచార కమీషనర్
27. క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి
కేంద్ర సమాచార కమీషనర్; ప్రధాన ఎన్నికల కమీషనర్; ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి; సుప్రీం కోర్టు ప్రధాన న్యామూర్తి.
జవాబు:- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
(వివరణ:- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్వయం ప్రతిపత్తి ఉండదు. మిగిలిన వారికి స్వయం ప్రతిపత్తి ఉంటుంది.)
28. కింది వాక్యాలను పరిశీలించండి.
(i) ఒక ప్రభుత్వ శాఖ చట్టాలను ఉల్లంఘించిందని వెల్లడించిన సమాచారం ద్వారా తెలిసినపుడు ఆ శాఖ అధికారులపై చర్య తీసుకొనే అధికారం సమాచార కమీషనర్ కి ఉంటుంది.
(ii) ఒక ప్రభుత్వ శాఖ చట్టాలను ఉల్లంఘించిందని వెల్లడించిన సమాచారం ద్వారా తెలిసినపుడు ఆ శాఖ అధికారులపై చర్య తీసుకొనే అధికారం న్యాయస్థానానికి ఉంటుంది.
పై వాక్యాలలో సరైనది ఏది?

ఎ) (i) మాత్రమే బి) (ii) మాత్రమే సి) (i) మరియు (ii) డి) రెండూ కావు జ. (బి) (ii) మాత్రమే

29. సమాచార హక్కు చట్టం (స.హ. చట్టం) యొక్క ఉదేశం ఏమి?
    జ. ప్రభుత్వ పాలన లో పారదర్శకత. జవాబుదారీతనం కల్పించడానికి
30. న్యాయ సేవల పీఠాల చట్టం లేదా న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టం ని మొదటి సారిగా ఎప్పుడు చేసారు? జ. 1987 లో
31. న్యాయ సేవల పీఠాల చట్టం లేదా న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టం ని ఏ ఏ సంవత్సరాలలో సవరించారు?
    జ. 1994 లో మరియు 2002 లో
32. ఏ చట్టం ప్రకారం "ప్రజా న్యాయ పీఠాలను" లేదా "లోక్ అదాలత్" లను ఏర్పాటు చేసారు?
    జ. న్యాయ సేవల ప్రాధికార సంస్థ చట్టం-1987 ప్రకారం.
33. "లోక్ అదాలత్" ల ఉపయోగమేమిటి? జ. ఖర్చు లేకుండా త్వరితగతిన న్యాయం పొందవచ్చు
34. ఆర్థిక లేక ఏ ఇతర కారణాల వల్ల నైనా ఏ పౌరుడికి కూడా న్యాయం లభించకుండా ఉండకూడదన్న ఉద్దేశంతో ఏర్పరచిన సంస్థ ఏది? జ. న్యాయ సేవా పీఠం లేదా న్యాయ సేవా ప్రాధికార సంస్థ
35. న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఉద్దేశం కానిది
    అన్ని వర్గాల ప్రజలకు ఉచిత, సమర్థ న్యాయ సేవలను అందించటం
    ఆర్థిక లేక ఏ ఇతర కారణాల వల్ల నైనా ఏ పౌరునికీ న్యాయం అందని పరిస్థితి లేకుండా చూడడం;
    లోక్ అదాలత్ లను ఏర్పాటు చేయడం
    కోర్టుల బయట సమర్థ, ప్రత్యామ్నాయ, సృజనాత్మక వివాద పరిష్కార విధానాన్ని రూపొందించటం
    జవాబు:- అన్ని వర్గాల ప్రజలకు ఉచిత, సమర్థ న్యాయ సేవలను అందించటం
    (సరియైనది:- బలహీన వర్గాల ప్రజలకు ఉచిత, సమర్థ న్యాయ సేవలను అందించటం)
36. NALSA ను విస్తరించండి. జ. National Legal Services Authority – జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ
37. జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (NALSA) కి ప్యాట్రన్-ఇన్-చీఫ్ (అధిపతి) గా ఎవరు ఉంటారు?
    జ. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ (సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి)
38. జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ కి కార్యనిర్వాహక చైర్మన్ (ఎగ్జిక్యూటివ్ చైర్మన్) గా ఎవరు ఉంటారు?
    జ. సుప్రీం కోర్టు లో సీనియర్ జడ్జి
39. SLSA ను విస్తరించండి. జ. State Legal Services Authority – రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ
40. రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ (SLSA) కి ప్యాట్రన్-ఇన్-చీఫ్ (అధిపతి) గా ఎవరు ఉంటారు?
    జ. రాష్ట్ర హై కోర్టు చీఫ్ జస్టిస్ (రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి)
41. రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ (SLSA) కి కార్యనిర్వాహక చైర్మన్ (ఎగ్జిక్యూటివ్ చైర్మన్) గా ఎవరు ఉంటారు?
    జ. పదవిలో ఉన్న లేదా పదవీ విరమణ చేసిన రాష్ట్ర హై కోర్టు జడ్జి
42. DLSA ను విస్తరించండి. జ. District Legal Services Authority – జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ
43. జిల్లాన్యాయ సేవల ప్రాధికార సంస్థ కి ఎక్స్ అఫీషియో చైర్మన్ (అధిపతి) గా ఎవరు ఉంటారు? జ. జిల్లా జడ్జి
44. మండల (తాలుకా) న్యాయ సేవల ప్రాధికార సంస్థకు (Mandal (Taluk) Legal Services Authority) ఎక్స్ అఫీషియో చైర్మన్ (అధిపతి) గా ఎవరు ఉంటారు? జ. సంఘ (సంస్థ) పరిధి లో పనిచేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి
45. లోక్ అదాలత్ లో చేపట్టగూడని వ్యాజ్యాలు (కేసులు)
    వైవాహిక విభేదాలకు సంబంధించిన కేసులు; భరణానికి సంబంధించిన కేసులు;
    అన్ని రకాల క్రిమినల్ కేసులు; అన్ని రకాల సివిల్ కేసులు;
    జవాబు:- అన్ని రకాల క్రిమినల్ కేసులు
    (సరియైనది:-కొన్ని రకాల క్రిమినల్ కేసులు మాత్రమే చట్ట రీత్యా రాజీకి అర్హత కలిగి ఉంటాయి. వాటిని మాత్రమే లోక్ అదాలత్ చేపడుతుంది)
46. న్యాయ సేవల సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడానికి అర్హత లేని వ్యక్తులు
    అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వ్యక్తులు; షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ జాతులకు (ST) చెందిన వ్యక్తులు;

స్త్రీలు, పిల్లలు; పారిశ్రామిక కార్మికులు.

జవాబు:- అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వ్యక్తులు

47. న్యాయ సేవల సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడానికి వార్షిక ఆదాయ పరిమితి ఎంత? జ. లక్ష రూపాయలు

48. క్రిందివానిలో సరికాని జత ఏది?

| | | |
|---|---|---|
| వ్యభిచార వృత్తి (నివారణ) చట్టం | - | 1956 |
| బాల నేరస్తుల న్యాయ చట్టం | - | 1976 |
| న్యాయ సేవల ప్రాధికార సంస్థ చట్టం | - | 1987 |
| మానసిక ఆరోగ్య చట్టం | - | 1987 |

జవాబు: బాల నేరస్తుల న్యాయ చట్టం – 1976 (సరియైనది:- బాల నేరస్తుల న్యాయ చట్టం – 1986)

49. లోక్ అదాలత్ కి సంబంధించి సరియైనది కానిది ఏది?

అడ్వకేట్ల ద్వారా ఉచిత న్యాయ సలహా అందిస్తారు;

సివిల్ కోర్టు ఇచ్చే తీర్పుకి ఉండే విలువ లోక్ అదాలత్ ఇచ్చే తీర్పుకి ఉంటుంది.

లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పు పై అప్పీలుకు అనుమతిస్తారు;

పౌర విచారణ స్మృతి, సాక్ష్యాల చట్టం వంటి వాటిల్లో పేర్కొన్న విధానాలను ఖచ్చితంగా పాటించాలని లేదు.

జవాబు:- లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పు పై అప్పీలుకు అనుమతిస్తారు;

(వివరణ:- లోక్ అదాలత్ యొక్క ఉద్దేశాలలో ఒకటి వివాదాలను త్వరితంగా పరిష్కరించడం. కాబట్టి లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పు పై అప్పీలుకు అనుమతించరు)

50. కోర్టుల బయట తగాదాల పరిష్కారానికి ఉన్న ప్రత్యామ్నాయ విధానమేది? జ. లోక్ అదాలత్